పోతన భాగవతము -
భాషాతత్త్వ సమాలోచనము

494.8275
అ-- పోత
63,967

డా॥ వై. ఆదెప్ప, ఎం. ఏ., ఎం. ఇడి., పిహెచ్ డి.

పోతన భాగవతము -
భాషాతత్త్వ సమాలోచనము

వై. ఆదెప్ప, ఎం. ఏ., ఎం. ఇడి, పిహెచ్. డి.

1985 లో నాగార్జున విశ్వవిద్యాలయమువారిచే పిహెచ్. డి. పట్టముపొందిన సిద్ధాంత గ్రంథము.

ప్రథమ ముద్రణ : ఫిబ్రవరి 1987

ప్రతులు : 1000

మూల్యము : రు. 75/-

హక్కులు రచయితవి.

తె.వ్యా.5
C.7695

ప్రతులకు :-

నాగరాజా పబ్లికేషన్స్

Prop : వై. నాగరాజమ్మ
31-16-30 A
బుల్లెమ్మ వీధి
మాచవరం
విజయవాడ—520004.

ముద్రణ : శ్రీ రాఘవేంద్ర ప్రింటింగ్ వర్క్స్,
విజయవాడ-1.

తెలుగు విశ్వవిద్యాలయము

కళాభవన్

హైదరాబాదు

వారి

ఆర్థిక సహాయముచే

ఈ సిద్ధాంత గ్రంథము

ముద్రింపబడినది.

శ్రీమతి & ప్రొఫెసర్ తూమాటి దోణప్పగారి

ఆశీస్సులతో

ఈ సిద్ధాంత గ్రంథము ముద్రింపబడినది.

63967

పోతన భాగవతం—శృంగారం: రచన : డాక్టర్ శేళ్ళ చెర్వు భానుప్రసాదరావు, పేజీలు: 200, వెల: 80 రూపాయలు, ప్రతులకు: శ్రీమతి మేళ్ళచెర్వుల లక్ష్మి కుమారి, భరద్వాజ, 4—2—6, బండలబజారు, మునిసిపల్ హైస్కూలు వెనక, నరసరావుపేట—522 601.

రచయిత సతీమణితో

అభిప్రాయములు

తెలుగు విశ్వవిద్యాలయం

ఆచార్య తూమాటి దొణప్ప
ఎమ్.ఎ., పిహెచ్.డి., డి.లిట్
కులపతి

కళాభవనం
హైదరాబాదు-500 004

తేది -2-1987

అర్థార్థులకు విపులార్థాలను ప్రసాదించగల విజ్ఞానసర్వస్వం వైయాసికమైన భాగవతం. దీనిని తెనిగించిన పోతన బాణీచిత్రవశీకరణైకవాణి ఏతద్వాణీ విలాసాల వివరణమే ప్రకృతకృతి 'పోతన భాగవతము-భాషాతత్త్వ సమాలోచనము' నాగార్జున విశ్వవిద్యాలయంనుంచి పి ఎచ్. డి పట్టం పొందిన సిద్ధాంత ప్రబంధమిది.

ఏతత్కర్త వర్ధిష్ణువు, పై అదెప్ప శాస్త్రసంసేవనం వల్లనూ, ఆచార్యోపదేశం వల్లనూ, స్వయుక్తి సంపత్తి వల్లనూ, మంచి వ్యుత్పత్తిని సంతరించుకొన్న బుద్ధిశాలి ప్రాచీన వ్యాకరణ మర్యాదలనూ, ఆధునిక భాషావిజ్ఞాన మర్మాలనూ వలసినంత ఆకళించుకొన్న వ్యుత్పన్నుడు పుష్కరకాలంపైగా డిగ్రీ కళాశాలలలో పైతరగతుల విద్యార్థులకు తెలుగు భాషాసాహిత్యాలను బోధిస్తున్న అధ్యాపకుడు

విచారణనిపుణత్వం, శాస్త్రీయ విశ్లేషణం, సమగ్ర నిరూపణం ఈ రచనయందలి ముఖ్యలక్షణాలు నాగార్జున విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో నా పర్యవేక్షణలో చిరంజీవి అదెప్పచేసిన పరిశ్రమకు ఫలంగా రూపొందిన ఈ రచనను గూర్చినేను ఎక్కువగా చెప్పడం శ్రేయంగాదు.

సత్యంజ్ఞాన మనంతం నిరంతరం జయతి' అని గురుచరణుల వాక్కు తథాస్తు.

తూమాటి దొణప్ప

Dr. C. R. SARMA, *M A, M Litt, Ph D,*
Professor & Head,
Department of Te ugu
Madura Kamaraj Univers ty,
MADURAI–625 021

బమ్మెర పోతన ప్రసాదించిన భాగవతం మందార మకరంద మాధుర్యానికి మారు పేరు. ఆ మాధుర్యాన్ని చవి చూసేందుకు రచయితలు పలువురు ప్రయత్నించారు, కృతకృత్యులయ్యారు. కాని ఆ భక్త కవి భాషాతత్త్వాన్ని పరిశీలించిన వారు చాలా మంది లేరు. అందులోను నిశితంగా పరిశీలించినవారు అసలు లేరన్నా అతిశయోక్తి కాదనుకుంటాను. కాగా, సుప్రసిద్ధ పరిశోధక విద్వాంసులు ఆచార్య తూమాటి దోణప్పగారి పర్యవేక్షణలో మిత్రులు డాక్టర్ వై. ఆదెప్పగారు సాగించిన పరిశోధనకు ఫలితంగా వెలువడిన యీ బృహద్గ్రంథం భాషా సేవకుల్ని బహుథా అలరించగలదనడంలో నా కెలాంటి సందేహమూ లేదు.

ఈ సిద్ధాంత గ్రంథంలో ఎన్నో వ్యాకరణాంశాలు సాధికారంగా చర్చించబడ్డాయి. వర్ణవిచారం మొదలుకొని వాక్య విజ్ఞానం దాకా గల విభిన్న విషయాలను ఆదెప్పగారు పరిశీలించారు. అవసరమైన సందర్భాలలో ఇతర ద్రావిడ భాషలలోని అంశాలను కూడా వివరించారు. ఇలా తులనాత్మకంగా పరిశీలించడం అవసరమే కాక అభిలషణీయం కూడా. ఇందువల్ల గ్రంథం విలువ పెరుగుతుందని నా నమ్మకం.

ఈ వివిధ విషయాలతో పాటు, పోతన కృతిలో ప్రయుక్తమైన లోకోక్తులు నుడికారాలు మొదలైన వాటిని కూడా వివరించడం జరిగింది. అందువల్ల పోతన ఉపయోగించిన భాషా విశేషాల నన్నిటిని రచయిత ప్రస్తావించినట్లు భావించవచ్చు. ఆసక్తిగొలిపే అంశాలు ఎన్నో చోటు చేసుకోవడం వల్ల, సిద్ధాంత గ్రంథమే అయినా, ఇది సాహిత్యోపాసకుల్ని అలరించగలదని నేను భావిస్తున్నాను.

మిత్రులు ఆదెప్పగారు సాహిత్యంలో అమంబితంగా ఉన్న విషయాలను గ్రహించి యీ కోవకు చెందిన రచనలు చేయవలెనని నా కోరిక, ఇందుకు ఆయన అర్హులని కూడా భావిస్తున్నాను.

మధుర   చల్లా రాధాకృష్ణ శర్మ
23-1-87

Prof. V. Ramachandra
M A., Ph. D.,

Professor
Department of Telugu,
University of Madras,
MADRAS-600 005

Madras-5
19-1-87.

ప్రియమైన డా ఆదెప్పకు,

మీ సిద్ధాంత గ్రంథమైన 'పోతన భాగవతము-భాషాతత్త్వ సమాలోచనము''ను చదివితిని

పురాణ కవులలో సహజ పాండిత్య బిరుదాంకితుడై అతి స్వతంత్రుడైన బమ్మెరపోతన భాగవత భాషాతత్త్వమును విశదీకరించెడి ప్రయత్నమెంతో ప్రశంసనీయమైనది స్వతంత్రులైన కవుల ప్రయోగములు భాషాతత్త్వ ప్రదర్శనమునకు మఱింతగా నుపకరింపఁగలవు

శాస్త్రీయమైన మీ గ్రంథరచనా ప్రణాళిక పోతన భాగవత భాషాతత్త్వ నిరూపణమున కనుకూలమైయుండి మెప్పు గొల్పుచున్నది.

పోతన కవిత్వ తత్త్వము తెలియుటకాయన భాగవతమును చదువవలెను ఆ భాగవత భాషా తత్త్వము తెలియుటకు మీ గ్రంథము పరిశీలించవలెను అందును చదివిన వారే భాగవతమును చదివినవారు.

శుభాశంసనములతో,

పి. రామచంద్ర చౌదరి

Dr. Smt I. Susheela M A, Ph. D,
READER M I L DEPT
DELHI UNIVESITY DELHI-7

శ్రీ ఆదెప్పగారి పిహెచ్ డి సిద్ధాంత వ్యాసానికి నేను కూడా ఒక పరీక్షకు రాలినిగా ఉన్నాను అప్పుడా వ్యసాన్నిసమగ్రంగా చదివాను ఇప్పుడేముద్రిత ప్రతిని మరల పఠించే అవకాశం కలిగినందువల్ల చాలా ఆనందంగా వుంది భాషా శాస్త్ర కోవిదులు, సాహిత్యతత్త్వవేత్తలు అయిన శ్రీ తూమాటి దొణప్పగారి పర్య వేక్షణలో రూపొందిన ఈ గ్రంథం తెలుగు సాహితీ సంస్కృతికి మరోనూత్నాలం కారంగా అమరింది ఆదెప్పగారి భాషాశాస్త్ర, వ్యాకరణ విషయ జ్ఞానములు మెచ్చుకోదగ్గవి పోతన భాగవతంలో వర్ణముల నిర్వచన నిరూపణనుంచి సామెతలు నుడికారముల వరకు వున్న భాషని చక్కగా కూలంకషంగా పరిశీలించారు ఈ పరిశీలన తెలుగు భాషా చరిత్రక్రమ వికాస పరిణామాల అధ్యయనానికి బాగా తోడ్పడుతుంది తెలుగు భాషా పరిణామ దశలో పోతన కాలం సంధియుగం అని అనవచ్చును ఇతని భాగవతంలో ప్రాచీన అర్వాచీన రూపాల ప్రయోగాలు రెండూ మేలు కలయికను పొందాయి కాబట్టి ఇతని భాషానుశీలనం ఎంతో అవసరం పోతన భాగవత భాషానుశీలనం చేసిన వారిలో వీరే ప్రథములను కుంటాను ఈ గ్రంథం సాహితీ విద్యార్థులందరికీ ఉపకరించడం మాత్రం కాక, సాహితీ ప్రియుల మన్ననలందు కొంటుందనడంలో ఏమాత్రం సందేహం లెదు

పుస్తకంచివర జోడించినమూడు అనుబంధాలు 1 వైకృతపదములు 2 సమాస ములు 3 ధాతువులు ఎంతో ఉపయోగపడేవిగా ఉన్నాయి వైకృతపదములలోవైకృత పదములు సంస్కృత భవములతో కూడిన పట్టికతోపాటు తులనాత్మక పరిశీలనకొరకు ప్రాకృత రూపాలని కూడాయిచ్చారు అలాగే "సమాసములు"లో, విభిన్నప్రకారముల సమాసాల వివరణయిచ్చారు ఇక 'ధాతువుల' లోధాతువుల వర్గీకరణతోపాటువాటిఅర్థా లనికూడా వివరించారు ఈఅనుబంధాలు వెంటనేసంప్రదించడానికి ఎంతోవుపయోగకరం గావుంటాయి ఇటువంటి ఉత్తమ గ్రంథంరచించిన శ్రీఆదెప్పగారినిఅభినందిస్తూశుభాశం సనలనందిస్తున్నాను వీరు ముందుముందు విద్యార్థులకు, విద్వజ్జనులకూ ఉపయోగపడే ఎన్నోగ్రంథాలు రచించేటట్లు సరస్వతీదేవి కృపచూపాలని ప్రార్థిస్తున్నాను

కొత్తఢిల్లీ
1-2-87.

సుశీల.

Dr. R. V. S. SUNDARAM
I K S University of Mysore,
Manasagangothri, MYSORE- 570006

"పోతన భాగవతము - భాషాతత్త్వ సమాలోచనము' అనే సిద్ధాంతగ్రంథం భాషాసాహిత్యవేత్తల దృష్టిని ఆకర్షిస్తుందనడంలో సందేహం లేదు. అర్థప్రధానంగా వికాసం చెందుతూ వచ్చిన ప్రాచీన తెలుగు సాహిత్యంలో శబ్దానికికూడా తగినంత ప్రాధాన్యాన్ని ఇచ్చిన పోతన భాగవతం ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. భాషాతత్త్వ సమాలోచనానికి అర్హమైన విశేషాలను అందించగల విశిష్టకావ్యం భాగవతం. ఈ కారణంవల్ల డా. పై ఆదెప్ప రచించిన ఈ సిద్ధాంతగ్రంథం ఆసక్తికరమైంది

ఆధునిక భాషాశాస్త్ర దృష్టితో ప్రాచీన కావ్యాలను పరిశీలించే పని ఇటీవలే మొదలైంది ఇలాంటి సిద్ధాంత గ్రంథాలు కొన్ని వెలువడినా, విభిన్న సాహిత్య ప్రక్రియలద్వారా అభివ్యక్తమైన తెలుగు భాషా స్వరూపాన్ని విస్తృతంగా పరిశీలించవలసి ఉంది. ఈ మార్గంలో డా॥ పై ఆదెప్పగారి ప్రకృత పరిశీలన విద్వాంసులనూ, పరిశోధకులనూ ఆకర్షించగలదని నమ్ముతున్నాను.

ఆర్వీ యస్. సుందరం

అవతరణిక

197 వ సంవత్సరము ఆంధ్ర విశ్వవిద్యాలయమందు యం ఏ పూర్తి చేసితిని 1972 వ సంవత్సరము శ్రీ చింతలపాటి బాపిరాజు ఓరియంటల్ కాలేజీ (లేపాక్షి)లో తెలుగు ఉపన్యాసకులుగా చేరితిని 1974 వ సంవత్సరము అక్టోబరు 0 వ తేదీన ప్రైవేటు కాలేజి ఉద్యోగమునకు స్వస్తి చెప్పి రాయదుర్గము ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు జూనియర్ లెక్చరరుగా చేరితిని ఉన్నత విద్యపై గల గాఢాభిలాషతో 1975 వ సంవత్సరము రీజనల్ కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషను, మైసూరులో Summer School Cum Correspondence Course నందు ప్రైవేటుగా బి ఇడి పూర్తి చేసితిని తదుపరి 1977వ సంవత్సరములో రాయదుర్గము నుండి పశ్చిమ గోదావరి జిల్లా నిడదవోలుకు బదిలీ అయితిని ఆ సమయమున హిమాచల్ ప్రదేశ్ యూనివర్శిటీ వారు నిర్వహించు యం ఇడి పరీక్ష ప్రైవేటుగాSummer School cum CorreSpondence Courseలో చేరి పూర్తిచేసితిని పూజ్యులు, గురువులు, శ్రేయోభిలాషులు అయిన ఆచార్య తూమాటి దొణప్పగారు ఒక సారి అకస్మాత్తుగా హైదరాబాదులో కనిపించిరి నేను పిఎచ్ డి చేయవలయునను తృష్ణను వారికి వ్యక్తము చేసితిని వారు దానికి ఆమోదముద్ర వేసిరి 1982 వ సంవత్సరము నాగార్జున యూనివర్సిటీలో ఆచార్య తూమాటి దొణప్పగారి ఆధ్వర్యమున పిఎచ్ డి రిజిస్ట్రేషను చేసితిని వారు ఎప్పటికప్పుడు నా యెడ వాత్సల్యములో తగిన సలహాలు ఇచ్చుచు వ్రాసిన విషయములను సరిదిద్దు చుండిరి దైవ వశాత్తు వారు తెలుగు విజ్ఞాన పీఠమునకు ప్రత్యేకాధికారిగా 1985 జనవరిలో నియమితులైరి హైదరాబాదులో ప్రత్యేకాధికారి పదవితోపాటు, అంతర్జాతీయ తెలుగు సంస్థ నిర్దేశక పదవిని స్వీకరించిన నాటి నుండి వారు విరామములేని కార్యక్రమములలో మునిగిరి ఎప్పుడు విరామము లభించిన అప్పుడు రాత్రివేళలలో ఎంతో శ్రమతో నేను వ్రాసిన విషయములను సరిదిద్దుట జరిగినది.

ఆగష్టు 1985లో ఈ సిద్ధాంతగ్రంథమును నాగార్జున విశ్వవిద్యాలయము వారికి పిహెచ్. డి పట్టము కొరకు సమర్పించుట జరిగినది డిసెంబరు 1985లో నాగార్జున విశ్వవిద్యాలయము వారు డాక్టరేటు పట్టమును ప్రకటించిరి తెలుగువిశ్వవిద్యాలయము వారు అందించిన రూ 5000 - ఆర్థికసహాయముతో ఈగ్రంథమును ముద్రించుచున్నాను ముద్రణసమయములో ఎన్నిసార్లు సవరించినను అక్కడక్కడ తప్పులు దొర్లుట సంభవించినది పాఠకులు దీనిని మన్నించ గలరని కోరుచున్నాను "పోతన భాగవతము-భాషాతత్త్వ సమాలోచనము" అను ఈ గ్రంథము పాఠకులకు ప్రయోజన కారి కాగలదని నమ్ముచున్నాను

డా వై. ఆదెప్ప.

కృతజ్ఞతాభివందనములు

నా పరిశోధనమునకు అవకాశమును కల్పించి, సమయానుకూలముగా తగిన సలహాలను అందించుచు తమ కార్యక్రమములందు తలమున్కలగుచున్నప్పటికిని నేను వ్రాసిన విషయములను మొదటినుండి చివరివరకు ఎంతో సహనముతో సరిదిద్దుచు పరిశోధన పూర్తి అగుటకు సహకరించి గ్రంథ ముద్రణము తరువాత ఆశీస్సులందించిన పూజ్యులు గురువర్యులు వాత్సల్యపూరితులు ఆచార్య తూమాటి దొణప్పగారికి మనఃపూర్వక నమోవాకములు తమ విధిని నిర్వర్తించుచు అడిగిన వెంటనే సందేహములను నివృత్తిచేసి సహకారమందించిన డాక్టర్ ఆకురాతి పున్నారావుగారికి నా హృదయపూర్వక నమస్సులు కొద్దిపాటి పరిచయముతో నేనడిగిన సందేహములను తీర్చిన మాన్యులు అంతర్జాతీయ తెలుగు సంస్థ ఉప నిర్దేశకులు డా యస్ శివరామమూర్తిగారికి నాకృతజ్ఞతాభివందనములు పరిశోధన ప్రైవేటుగా చేయుటకు అనుమతించిన ఉన్నత విద్యాశాఖ నిర్దేశకులవారికి నా కృతజ్ఞతా సుమాంజలులు. అవసరమైన పుస్తకములను అడిగిన వెంటనే ఇచ్చిన అంతర్జాతీయ తెలుగు సంస్థ గ్రంథాలయాధికారి గారికి, సిబ్బందికి, సకాలములో గ్రంథమును ముద్రించి యిచ్చిన శ్రీ రాఘవేంద్ర ప్రింటింగ్ వర్క్స్ అధినేత శ్రీ సుకుమంచి మోహనరావుగారికి, ఈ సిద్ధాంత గ్రంథమును ముద్రించుటకు ఆర్థిక సహాయము రు 5000/- అందించిన తెలుగు విశ్వవిద్యాలయము వారికి నా కృతాజ్ఞతాపూర్వక నమస్సులు.

ఈ సిద్ధాంత గ్రంథమును పరిశీలించి అభిప్రాయము అందించి ఆశీర్వదించిన విద్వాంసులు ఆచార్య చల్లారాధాకృష్ణశర్మగారికి, భాషాశాస్త్రనిపుణులైన శ్రీమతి T సుశీల గారికి, శ్రేయోభిలాషి గురుతుల్యులైన ఆచార్య వి రామచంద్ర చౌదరి గారికి మిత్రులు డా ఆర్ వి యస్ సుందరంగారికి నానమస్సుమాంజలులు

పరిశోధన ముద్రణ సమయములలో సహాయ సహకారము లందించిన నా సహధర్మ చారిణి శ్రీమతి వై నాగరాజమ్మకు నా కృతజ్ఞతలు.

విజయవాడ

13 2 87

డా వై ఆదెప్ప

విషయానుక్రమణిక

	అభిప్రాయములు —	i
	అవతరణిక	vi
	కృతజ్ఞతాభివందనములు	vii
	విషయ సూచిక	viii
-౧-	ప్రవేశిక	x
	వర్ణ విచారము	
1 0	వర్ణ వ్యవస్థ	1
1 2 0	ధ్వని పరిణామములు	30
7.	సంధి వివేచనము	
2 0 0	నిర్వచనము	39
2 1 0	సంధుల రకములు	42
2 1 1	అచ్చు+అచ్చు	42
2 2.0	అచ్చు+హల్లు	49
2 3 0	హల్లు+అచ్చు	53
2 4 0	హల్లు+హల్లు	56
2 5 0	ఆగమ సంధులు	57
2 6 0	ఆదేశములు	63
2 7 0	ఆమ్రేడితములు	63
2 8 0	ప్రాతాదుల సంధి	64
2 9 0	ఇతరములు	65
3.	నామరూప విజ్ఞానము	
3.1 0	నామ ప్రాతిపదికలు	66
3 2.0	తత్సమ పద నిర్మాణము	75
3 3 0	వైకృత పద నిర్మాణము	84
3.4 0	అన్య దేశ్యములు	107
3 5 0.	సర్వనామములు	114
3 6 0	సంఖ్యా వాచకములు	129
3 7 0	విశేషణములు	140
3 8 0	లింగము-వచనము	156
3 9 0	నామ విభక్తి ప్రత్యయములు-రూపనిష్పత్తి	167
3.10.0.	సమాస నిర్మాణము	200

4. క్రియారూప విజ్ఞానము

4 1 0	క్రియా వ్యవస్థ	213
4 2 0.	సామాన్య ధాతువులు	219
4 3 0	సంశ్లిష్ట ధాతువులు	239
4 4 0	సంయుక్త ధాతువులు	251
4 5 0	సార్వనామికాను బంధములు	262
4 6 0	సామాన్య సమాపక క్రియలు	265
4 7 0	సంయుక్త సమాపకక్రియలు	27
4 8 0	అనిర్దిష్ట-సంభావ్యత-ప్రేరణార్థకములు	283
4 9 0	అసమాపక క్రియలు	293
4 0 0	క్రియా విశేషణములు	303
4 0	పదకల్పములు	307

5 వాక్య విజ్ఞానము

5 0	వాక్యనిర్వచనము	317
5 1 1	సామాన్య వాక్యములు	319
5 2 0	సంశ్లిష్ట వాక్యములు	332
5.3 0.	సంయుక్త వాక్యములు	336
5 4 0	అనుకృతి వాక్యములు	337

6 లోకోక్తులు-నుడికారములు

6 1 0	లోకోక్తులు	338
6 2 0	నుడికారములు	345

అనుబంధములు

1 అనుబంధము

1 0	వైకృతములు	354

2 అనుబంధము

2 0	సమాసములు	362

3 అనుబంధము

3 1 0	ధాతువులు	389

4. అనుబంధము

ఉపయుక్త గ్రంథ సూచిక	1 తెలుగు	439
	2 ఇంగ్లీషు	444
	3 ఇతరములు	445
గ్రంథ సంకేత పదవివరణము	1. తెలుగు	445
	2 ఇంగ్లీషు ..	448

0. ప్రవేశిక

పోతన భాగవతము - భాషాతత్త్వ సమాలోచనము

భారత భాగవత రామాయణములు ఆంధ్ర వాఙ్మయమున గల ఉత్తమోత్తమ గ్రంథములు అందు వ్యాసకృత సంస్కృత భాగవతమును సహజ పాండిత్య బిరుదలాంఛనుడగు బమ్మెర పోతనామాత్యుడు తెనుగున అనువదించినాడు పరిణతోచితముగా సంస్కృతాంధ్రములు మేళవించి అందరను మెప్పించిన ఆతడు భాషా రచనాకోవిదుడాయెను

నివాస ప్రాంత విషయమున భేదాభిప్రాయములున్నను పోతన పదునైదవ శతాబ్దమువాడని పరిశోధకులు నిర్ధారించిరి వీరభద్ర విజయము, భోగినీదండకము, నారాయణ శతకము కర్తృత్వపరముగా వాదోపవాదములు గలవు ఆంధ్ర భాగవత భాగములు అనేక కారణములచే పలువురిచే అనువదింపబడి అపూర్ణ రూపమును పొందినవి పంచమస్కంధమును బొప్పరాజు గంగయయు, షష్ఠస్కంధమును ఏర్చూరి సింగనయు, పదునొకండు, పండ్రెండు స్కంధములను వెలిగందల నారయయు పూరించినట్లు ప్రత్యక్ష ప్రమాణములు ఆధారముగా పరిశోధకులు నిర్ణయించిరి మిగిలిన భాగములందు తృతీయ చతుర్థ స్కంధములలోను దశమ స్కంధము ఉత్తర భాగమునందును ఇతర కవుల చేయి కొంతలో కొంత గలదను అభిప్రాయమును గలదు, ప్రకృత సమీక్షా వ్యాసమునకు ఆంధ్ర భాగవతము నందలి ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ, సప్తమ, అష్టమ, నవమ, దశమ స్కంధములలోని భాషా ప్రయోగములు ఆధారముగా స్వీకరింపబడినవి

భగవంతుడు శబ్ద శాస్త్రమునకు కారణుడని పోతన మనసార నమ్ముట వలన-

> పలికెడిది భాగవతమట
> పలికించు విభుండు రామభద్రుండట నే
> బలికిన భవహరమగునట
> పలికెద వేఱొండు గాథ పలుకఁగ నేలా అని

భాగవత రచన తనది కాదని సంకోచోక్తిగా వ్యక్తీకరించుట అతని వినయ సంపదకు వివేక పరిపాకమునకు నిదర్శనముగా భావింపనగును.

పోతన ప్రాచీనుడైన నన్నయాదులకు అనంతరుడైన పెద్దనాదులకు నడిమి కాలము వాడైనందున అటు ప్రాచీన లక్షణములు ఇటు అర్వాచీన లక్షణములు పోతన రచనలో కన్పట్టుచుండుట వలన ప్రస్తుత పరిశోధనము పోతన రచించిన భాగవతములో నైన పేర్కొనదగిన భాగములందలి భాషా విశిష్టతల స్వభావ స్వరూపములను సాపేక్షికముగ, సోదాహరణముగ నిర్ధారించుటకు పరిమితము చేయబడినది.

ఈ పరిశోధనా ఫలితములు ఆరు అధ్యాయములందు విషయానుగుణ క్రమమున విభాగింపబడినవి.

మొదటి అధ్యాయము   వర్ణ విచారము

ఇందు పోతన భాగవత భాగమున ప్రయోగింపబడిన తత్సమ తద్భవ, దేశ్య పదములందలి వర్ణముల నిర్వచన నిరూపణము, వాని వ్యుత్పత్తి పరిణామముల వివరణములు ప్రదర్శితములైనవి

రెండవ అధ్యాయము సంధి వివేచనము

సంధి నిర్వచనము దాని భేదములు, పోతన పాటించిన విధానములును ఉదాహరణ పూర్వకముగా ఇందు వివరితములైనవి

మూడవ అధ్యాయము నామవాచక విజ్ఞానము

నామ ప్రాతిపదికలు   ఇందు ప్రాథమిక, నిష్పన్న నామములు
విభక్తి ప్రత్యయములు, భావార్థక
వ్యతిరేక భావార్థకములు

తత్సమ పద నిర్మాణము   అజంత ప్రాతిపదికలు
హలంత ప్రాతిపదికలు

వైకృతి పద నిర్మాణము, అన్య దేశ్యములు, సర్వనామ, సంఖ్యావాచక, విశేషణ, లింగవచన, నామ విభక్తులు వాని రూప నిష్పత్తి, విభక్తి విపర్యయము, సమాసము మొదలగునవి ఉదాహరణ పూర్వకముగా విశ్లేషింపబడినవి

నాల్గవ అధ్యాయము క్రియా రూప విజ్ఞానము

ఇందు ధాతు నిర్మాణము, సామాన్య సంశ్లిష్ట సంయుక్త ధాతువుల స్వరూప స్వభావములు, సార్వనామికానుబంధములు, కాలబోధక ప్రత్యయములు, సామాన్య సంయుక్త సమాపక క్రియలు, అకర్మక, సకర్మక, ప్రేరణార్థకములు, అసమాపక క్రియలు, క్రియా విశేషణములు మొదలగు విషయములు పరామర్శింపబడినవి

ఐదవ అధ్యాయము వాక్య విజ్ఞానము

సామాన్య వాక్యములు క్రియారహిత వాక్యములు, క్రియా సహిత వాక్యములు, సంశ్లిష్టవాక్యములు, సంయుక్త వాక్యములు, అనుకృతివాక్యములు ఉపపత్తులతో పరిశీలించుట జరిగినది

పోతన ప్రయోగించిన ప్రధాన లోకోక్తులు, నుడికారములు ఆరవ అధ్యాయమున వివరింపబడినవి.

ఈ సిద్ధాంత గ్రంథమున నిర్ధారితమైన సారాంశము సింహావలోకనముగ సమీక్షింపబడినవి.

ఈ సిద్ధాంత వ్యాసమునకు నాలుగు అనుబంధములు జోడింపబడినవి వైకృత పదములు - మాతృకలతో కూడిన పద పట్టిక మొదటి అనుబంధమందును, రెండు మూడు నాలుగైదు ఆరు మొదలగు అంకముల సమాసముల వర్గీకరణము రెండవ అనుబంధమందును, అచ్చికములైన సామాన్య, సంశ్లిష్ట, సంయుక్త ధాతువులు తత్సమ సంశ్లిష్ట ధాతువులు వాని అర్థ వివరణము మూడవ అనుబంధమందును. ఉపయుక్త గ్రంథపట్టిక నాల్గవ అనుబంధమందును ప్రదర్శింపబడినవి.

1. వర్ణవిచారము [PHONOLOGY]

1.0 వర్ణ వ్యవస్థ :

పోతన భాగవత భాషయందలి వర్ణముల తీరుతెన్నులను పరిశీలించిన ఈ క్రింది స్వరూపము వ్యక్తమగును. ఈ వర్ణములను రెండు భాగములుగా విభజింపవచ్చును.

1. దేశ్య పదఘటితములైన వర్ణములు
2. తత్సమ పదఘటితములైన అదనపు వర్ణములు

1.1 పోతన భాషలో గల దేశ్య పదఘటితములైన వర్ణములను అచ్చుల, హల్లుల విభాగము ననుసరించి పరిశీలింతము.

1. అచ్చులు . 10 :

అ ఇ ఉ ఎ ఒ అను అచ్చులు ఐదు, వాని దీర్ఘములైన ఆ ఈ ఊ ఏ ఓ అనునవి ఐదు మొత్తము పది. హ్రస్వ, దీర్ఘము లనెడు భేదమేకాని నిజమునకు అది ఒక అచ్చే; ఆ పక్షమున అ, ఇ, ఉ, ఎ, ఒ లతో పాటు దీర్ఘమును చేరిన ఆరచ్చులు మాత్రమే తెలుగున నున్నట్లు లెక్క

అచ్చుల పట్టిక :

ఇందు కొన్ని వివృతములు, అర్థవివృతములు మరికొన్ని సంవృతములు, అర్ధసంవృతములు కొన్ని అగ్రస్వరములు మరికొన్ని పశ్చాత్ స్వరములు. వీని వివరణము క్రింది పట్టికలో రూపితము.

	అగ్రస్వరము (Front Vowel)	పశ్చాత్ స్వరము (Back Vowel)
సంవృతము	ఇ	ఉ
అర్ధ సంవృతము	ఎ	ఒ
వివృతము	అ	

ఐ, ఔ లను సంధ్యక్షరములని అందురు. ఈ రెండును తెలుగున గల అచ్చులలో వ్యాకరణకారు లందరును పఠించిరి. కాని, ఇవి ప్రత్యేక వర్ణములు కావు. అర్థము భేదించు స్వభావము వానికి లేదు. ఐ ఔ లలో తొలుత అ కారమును స్వరవ్యంజనముల పిమ్మట య కార వ కారములును క్రమముగా సమాహారములయి యున్నవి. అనగా తొలుత స్వరధర్మమును, ఆ మీద వ్యంజన ధర్మమును కలిపినవి. కావున వీనిని ప్రత్యేక వర్ణములుగా స్వీకరింపలేదు. ఇవి క్రమముగా అయి (అయ్) అవు (అవ్) లు వాని రూపాంతరములని చెప్పవచ్చును.

పోతన ప్రయోగములు :

ఐ : 'మంద బుద్ధులమైన మమ్ము' 1-320

అయి : 'శోకంబయిన లోకంబు' 1-295

ఔ : 'నమతన్ విన్న నయంబెనేని విజనంత శ్రీకరుండౌదుడిన్' 7-351

2. హల్లులు : పోతన భాషలో ప్రయుక్తములైన హల్లులు మొత్తము 21 :

దేశ్య తత్సమ పద ఘటితములైన హల్లులు ఇక్కడ ఈయబడినవి.

అవి :	ప బ	త ద	ట డ	చ జ	క గ
	ఫ భ	థ ధ	ఠ ఢ	ఛ ఝ	ఖ ఘ
	మ	న	ణ		
	వ	ర ల	ఱ ళ	య	
		స	ష	శ	హ

1.1.1. పోతన భాగవతమున వచ్చు అచ్చుల నిర్ధారణమును క్రింది విధముగా పరిశీలింపవచ్చును.

/అ, ఇ/ ప్రథమాచ్చు ద్వితీయాచ్చు

అజాది హలాది

అది 4-220 మమ్ము 3-528

	ఇది 4-394	మిమ్ము 4-607	—
	అట్టి 8-76	నన్ను 4-161	
	ఇట్టి 4-404	నిన్ను 4-358	—
/అ, ఉ/	అండ్రు 3-944	మద్దు 10.పూ.1328	నడపు 1-224
	ఉండ్రు 4-816	ముద్దు 9-168	నడుపు 10.ఉ.7
/అ, ఎ/	అట్టి 7-53	చలి 9-171	
	ఎట్టి 10 పూ 676	చెలి 9-320	—
	అద్ది 4-256	రండు 10.పూ.1269	
	ఎద్ది 4-67	రెండు 10.పూ.1228	—
/అ, ఒ/	అక్కు 8-182	చక్కు 10 ఉ,523	—
	ఒక్కు 10 పూ.1738	తొక్కు 10 ఉ 1031	—
/ఇ, ఉ/	ఇంట 4-86	చిట్టు 10 ఉ 1172	వాడి 10.పూ 867
	ఉంట 8-61	చుట్టు 10 ఉ 568	వాఁడు 1-99
/ఇ, ఎ/	ఇంత 3-397	చిక్కు 3-309	అది 3-721
	ఎంత 8-389	చెక్కు 10 పూ 1082	అదె 9-405
	ఇన్ని 8-565		వారి 1-304
	ఎన్ని 10 పూ 1709		వారె 10 ఉ.502
/ఇ, ఒ/	ఇత్తు 4-289	చిక్కు 3-309	—
	ఒత్తు 7-259	చొక్కు 10.ఉ.1031	—
/ఉ, ఎ/	ఉక్కు 10.ఉ 403	తొలి 10.పూ.807	అదరు 10.ఉ 55
	ఎక్కు 10.ఉ 1292	తెలి 9-432	అదరె 9-455
/ఉ, ఒ/	ఉండు 7-184		
	ఒండు 4-890	—	—
/ఎ, ఒ/	ఎల్ల 10 పూ.801	మెఱుగు 3-604	—
	ఒల్ల 10 పూ.678	మొఱుగు 8-87	

1.1.1.2 అచ్చులందు హ్రస్వదీర్ఘముల భేదక ప్రవృత్తి: ప్రథమాచ్చుగా

	అజాది	హలాది
/అ, ఆ/		వలు 4-492 పాలు 4-418
/ఇ, ఈ/	ఇరు 4-219 ఈరు 4-402	విను 3-20 వీను 8-452
/ఉ, ఊ/	— —	కుడు 9-438 కూడు 8-331

1.1.1.3 దీర్ఘముల మధ్య అచ్చులు

/ఆ, ఈ/	ఆ 2-85 ఈ 10 పూ.1033	మాకు 7-43 మీకు 4-733
/ఆ, ఊ/	ఆర్చు 3-620 ఊర్చు 10.పూ 1756	మాయరు 8-448 మూయరు 8-448
/ఆ, ఓ/	ఆ 3-227 ఓ 9-283	క్రాలు 10.పూ.213 క్రోలు 3-194
/ఈ, ఊ/	ఈరు 4-402 ఊరు 10 పూ.725	
/ఈ, ఏ/	ఈరు 4-402 ఏరు 2-9	నీరు 10.ఉ.114 నేరు 10.పూ.656
/ఈ, ఓ/	ఈరు 4-402 ఓరు 7-95	
/ఏ, ఓ/	ఏరు 2-9 ఓరు 7-95	

1.1 2.1. హల్లుల శ్వాసనాద భేదము

	పదాది	అపదాది
/క, గ/	కట్టె 10.ఉ 140	చనక 9-230
	గట్టి 10 పూ 838	చనగ 1-50
/చ, జ/	చలము 10 పూ 140	చల్లు
	జలము 8-600	జల్లు 9-315
/ట, డ/	పాటు 2-33	
	పాడు 10 పూ.725	
/త, ద/	—	—

1.1.2.2 ద్విత్వరూపములు :

/క్క, గ్గ/	—	అక్క 8-182
		అగ్గ 10 పూ 1214
		ఎక్కు 10 ఉ 1292
		ఎగ్గు 3-130
/చ్చ, జ్జ/	—	—
/ట్ట, డ్డ/	—	గట్టు 10.పూ 838
		గడ్డి 1 420
		పట్టు 10 ఉ 84
		పడ్డ 3-623
/త్త, ద్ద/	—	ఎత్తు 10 పూ 145
		ఎద్దు 10 ఉ.521
/ప్ప, బ్బ/	—	అప్పు 1-406
		అబ్బు 1-173
/వ్వ, మ్మ/	—	
		తెవ్వ 10 పూ 150
		అమ్మ 10 పూ.150
		కమ్మ 1-347
		కవ్వ 3-130

/య్య, ల్ల/ — ఒయ్యన 10 పూ 609
ఒల్లన 3-158

1.1.3 వర్ణముల నిర్వచన వ్యాప్తులు :

1.1.3 1 అచ్చులు (OWELS) :

/అ/ సంపూర్ణ వివృత అగ్ర హ్రస్వ స్వరము :
(OPEN SHORT FRONT VOWEL)

పదాది	పద మధ్యము	పదాంతము
అది 4-220	గనపు 10 పూ 881	చిలుక 10 పూ 224
అల్లుడు 10 పూ 50	కదమ 10 పూ 848	త్రొక్కట 10 పూ 368
కమ్మ 8-652	చెనకు 10 ఉ 566	దొరగ 10.ఉ 417

/ఆ/ సంపూర్ణ వివృత అగ్ర దీర్ఘ స్వరము :
(Open Long Front Vowel)

ఆటము 10 పూ 624	మూలాలు 9-610	అకటా 1-162
నాలుగు 9-8	పొల్పారు 10 పూ 355	ఎబ్బెట్రా 10 పూ.1257

/ఇ/ తాలవ్య సంవృత విస్తారిత హ్రస్వస్వరము :
(Close Front Spread Short Vowel)

ఇద్దఱు 10 పూ 1082	కోరిక 3-507	ఎలమి 10 ఉ 180
చిలుక 10 పూ 224	తేనిడు 10.పూ.951	తొయ్యలి 10 పూ 1454

/ఈ/ తాలవ్య సంవృత విస్తారిత దీర్ఘస్వరము :
(Close Front Spread long Vowe)

ఈవియు 3-589	కన్నీరు 10 ఉ 344	చుమ్మీ 4-20
చీకటి 9-132	పన్నీరు 10 ఉ.241	

/ఉ/ సంపూర్ణ సంవృత పశ్చాదోష్ఠ్య హ్రస్వ స్వరము :
(Back Close Rounded Short - Vowel)

ఉరుకు 10 పూ.635	కినుక 10 ఉ 912	ఎగ్గు 1-517
చుట్టము 3-146	పడుగు 10 పూ.706	మలపు 10.పూ.224

/ఊ/ సంపూర్ణ సంవృత పశ్చాదోష్ఠ్య దీర్ఘస్వరము :

(Back Close Rounded long – Vowe)

ఊర్పు 10 ఉ 741

కూడు 9–299 — —

అపదాది దీర్ఘము ఉండవు

/ఎ/ అర్ధ సంవృత విస్తారిత అగ్ర హ్రస్వ స్వరము :

(Half Close Front Spread Short - Vowel)

ఎంత 8–389 — ఒక్కెత 4–47

పెక్కు 10 ఉ 541 —

/ఏ/ అర్ధ సంవృత విస్తారిత అగ్ర దీర్ఘ స్వరము :

(Half Close Front Spread Long - Vowe)

ఏము 9–118

మేలు 10 ఉ.328 — —

అపదాది దీర్ఘము ఉండవు.

/ఒ/ అర్ధ సంవృత పశ్చాదోష్ఠ్య హ్రస్వ స్వరము :

(Half Close Back Rounded Short - Vowel)

ఒరలు 10 పూ.1658

చొక్కు 7–150 — —

/ఓ/ అర్ధ సంవృత పశ్చాదోష్ఠ్య దీర్ఘ స్వరము :

(Half Close Back Rounded Long - Vowel)

ఓడు 7–93 పద మధ్య దీర్ఘము సమస్త

పోరు 8-67 పదములలో మాత్రమే కన్పించును

నెమ్మోము 10 పూ.346

1.1.3.2 హల్లులు : (CONSONANTS)

దేశ్య వర్ణములైన క గ చ జ ట డ ణ త ద న ప బ మ య ర ఱ ల ళ వ స హ తత్సమ పదఘటిత వర్ణములు మహాప్రాణములైన ఖ ఘ ఛ ఝ ఠ ఢ థ ధ ఫ భ లు ఊష్మములైన శ, ష లు (ఈ తత్సమ పదఘటిత వర్ణములు తెలుగున ప్రయోగవశమున ప్రవేశించినవి అన్యేచ అనుప్రదిశంతి శబ్దయోగ వశాత్, అని వ్యాకర్తలు నుడివిరి) వీనికి చెందిన వర్ణ నిర్ణయముల చర్చ క్రింద చూపబడినవి.

/క/ జిహ్వామూల హనుమూలీయ శ్వాసవత్ స్పర్శము।

(Unvo ced Unaspirated Dorso-Velar Stop)

పదాది	అపదాది	ఉపధావర్ణముగా
కూతురు 3-378	చక్కని 8-669	కలికి 10.ఉ 331
కొడుకు 9-44	చేకులు 4-734	తోక 10.ఉ.544

/ఖ/ జిహ్వామూల హనుమూలీయ శ్వాసవత్ స్పర్శము :

(Unvoiced Aspirated Dorso – Ve ar Stop)

ఖగము 10 పూ.275	అఖిల 1-62	రేఖా 3-85
ఖడ్గము 1-121	దుఃఖము 4-95	సఖి 2-260
ఖరము 2-49	సుఖము 4-282	శాఖ 1-83

/గ/ జిహ్వామూల హనుమూలీయ నాదవత్ స్పర్శము :

(Voiced Unasp rated Dorso – Velar Stop)

గీటు 9-120	ఎగయు 1-452	ఈగ 8-0
గెల్పు 8-154	నగవు 1-224	మడుగు 9-59

/ఘ/ జిహ్వామూల హనుమూలీయ నాదవత్ స్పర్శము
(Voiced Aspirated Dorso - Velar Stop)

ఘనుడు 2-75	మేఘము 3-639	అనఘా 1-104
ఘోరము 3-938	విఘాతు 3-376	అఘ 1-47
ఘూకము 1-342		

/చ/ తాలవ్య శ్వాసవత్ స్పృష్టోష్మము :
(Unvoiced Unaspirated Palatal Affricate)

చెడు 10.పూ 534	తోచెను 7-145	కలచు 10 ఉ.929
చెప్పు 3-82		గోచి 1-77

/ఛ/ పైదాని వలె
ఇందలి ప్రత్యేకత మహాప్రాణము

ఛిన్నుడు 2-66	పింఛము 9-599	మూర్ఛ 3-985

/జ/ తాలవ్య నాదవత్ స్పృష్టోష్మము :
(Voiced Unaspirated Palatal Affr cate)

జిలుగు 10.ఉ 804	—	—
జేగులు 10.ఉ.742	—	—

/ఝ/ అంతయు పైదానివలె. ఇందలి ప్రత్యేకము మహాప్రాణము.

ఝషము 8-212	ఝంఝూనిల 3-986	—
ఝిల్లి 8-25		—

/ట/ మూర్ధన్య శ్వాసవత్ స్పర్శము :
(Unvoiced Unaspirated Retroflex Stop)

టంకరించు 7-334	అరాటము 1-250	ముచ్చట 1-282
(ధ్వన్యనుకరణము)	దాటుం 10 పూ 851	చీకటి 10 ఉ.1306

/ఠ/ పైదానివలె. ఇందలి ప్రత్యేకత మహాప్రాణము.

ఠవ 9-615	కంఠము 2-51	—
	పీఠము 3-282	—

/డ/ మూర్ధన్య నాదవత్ స్పర్శము ।

(Voiced Unaspirated Retroflex Stop)

డప్పి 1-459	అడరు 1-34	చెడు 10 పూ.534
డాయు 3-550	నడపు 1-224	ఈడు 4-402

/ఢ/ పైదానివలె. ఇందలి ప్రత్యేకత మహాప్రాణము.

—	మూఢులు 1-84	—
—	రూఢము 8-711	—

/ణ/ మూర్ధన్యాను నాసికము ।

(Voiced Unaspirated Retroflex Nasal)

—	—	ణాణ 8-318

/త/ దంత్య శ్వాసవత్ స్పర్శము :

(Unvoiced Unaspirated Dental Stop)

తామ 10.ఉ 1026	నేతులు 10 పూ.899	తోడుత 10 పూ.774
తొలిమి 10ఉ.10	మూతులు 10.పూ.523	పదంతి 4-825

/థ/ అంతయు పైదానివలె. ప్రత్యేకత మహాప్రాణము.

—	ప్రథమ 8-13	కథ 1-51
		వీథి 1-420

/ద/ దంత్య నాదవత్ స్పర్శము :

(Voiced Unasp rated Dental Stop)

దొంగ 8-648	పొదుగు 10.పూ.178	అలంది 10.ఉ.674
దొంతులు 3-415	మొదలి 10 పూ.807	వయ్యెద 10.ఉ.170

/ధ/ పైదానివలె. ఇందలి ప్రత్యేకత మహాప్రాణము.

ధనము 2-53 క్రోధము 2-130 బాధ 3-71

ధీరులు 1-138 విధాత 2-225 వధ 1-35

/న/ దంత్యాను నాసికము :

(Voiced Unaspirated Dental Nasal)

తెలుగు నందలి 'న' వర్ణము నాలుగు విధములైన ధ్వనులుగా వినిపించు చున్నది. వీని వ్యాప్తి వివరముగా నిర్ణయింపవనగును

1 జిహ్వామూల హనుమూలీయాను నాసికము [ఙ]

2 తాలవ్యాను నాసికము [ఞ]

3 దంతమూలీయాను నాసికము [న]

4. దంత్యాను నాసికము [న]

ఈ నాల్గింటిలో దంత్యానునాసికము (న) మాత్రమే వర్ణము. తక్కినవి కావు. ఙ, ఞ, 'న' లు పరిసర నిర్ణీత వ్యాప్తిలో గల సవర్ణములు (Allophones) మాత్రమే పరిసరాలమబట్టి వీని పాత్రను నిరూపింప వచ్చును.

ఙ, ఞ, 'న' అను ధ్వనులు, (న) దంత్యానునాసికమునకు సవర్ణములు.

/న/ త, ద లకు పూర్వము వచ్చును :

అంతకుడు 10.పూ.1423 కొంత 10 పూ.429

అందరు 7-32 కొందఱు 10.ఉ.1215

'న'. పదాదిని, అచ్చుల మధ్య, ద్విత్వస్థితి, పదాంతమందు వర్తించును.

నగవు 10.ఉ 270 కనలు 9-425 కొన్ని 10.ఉ.111

నీవు 4-631 కనరు 10 పూ 123 కన్ను 10 పూ 1667

అనియెన్ 4-687

మొదలన్ 3-361

ప్రస్తుతము దంత్యము నాసికము : (న)

అంత 3-790

— కొందఱు 7-148 —

/ప/ ఉభయోష్ఠ్య శ్వాసవత్ స్పర్శము :

(Unvoiced Udaspirated Bilabial Stop)

పగలు 8-27 మాపటి 10 పూ 1129 మాపు 10 పూ.292

పెక్కు 10.ఉ.544 ఏపారు 8-170 పేలుపు 8-269

/ఫ/ ఉభయోష్ఠ్య శ్వాసవత్ స్పర్శము :

(Unvoiced Aspirated Bilabial Stop)

పదాది	అపదాది	ఉపదా
ఫణము 8-211	కఫము 3-983	—
ఫాలము 1-521		—
ఫుల్లాంక 9-222		—

/బ/ ఉభయోష్ఠ్య నాదవత్ స్పర్శము :

(Voiced Unaspirated Bilabial Stop)

బిడ్డ 3-983 ఏబ్రాదు 9-497 ద్రొబ్బు 10.పూ.1143

బొంకు 8-643 చిబుకము 10.ఉ.1162 గుబ్బ 19.పూ 213

/భ/ ఉభయోష్ఠ్య నాదవత్ స్పర్శము :

పైదానివలె. దీనియందలి ప్రత్యేకత మహాప్రాణము.

భారము 1-378 అభిజ్ఞ 1-34 ప్రభ 1-34

భిక్షలు 1-114 లాభము 2-20 వల్లభ 1-38

భీతి 1-318 విభుడు 1-358

/మ/ ఉభయోష్ఠ్యాను నాసికము :

(Voiced Unaspirated B abial Nasal)

మేము 10 ఉ.378	అమరు 2-460	తాలిమి 9-462
మేలు 10.ఉ.328	వేమఱు 10.ఉ.961	మనము 10 పూ 11

/య/ తాలవ్య అంతస్థ నాదవత్ స్పర్శము ।

(Fr ctionless Pa atal Cont nuant Semi – Vowel)

పదాది వ్యాప్తి	బయలు 10.ఉ.232	అరయు 10.ఉ.658
లేదు	కయ్యము 8-626	తేనియ 10.పూ.951

/ర/ దంతమూలీయ తాడితము : (Apico Alveolar Flap)

రండు 10 పూ 1209	తిరుగు 10 పూ 85	పేరు 10 ఉ 508
రెండు 10 పూ 1228	వెరవు 4-348	వేవురు 9-536

/ఱ/ దంతమూలీయ అధిక కంపితము :

(Apico – alveolar more tri led - Continuant)

ఱట్టు 15.ఉ 492	కఱచు 1-435	కొందఱు 7-148
ఱంకె 10 పూ 709	మెఱుగు 3-604	చెఱ 10 ఉ 746
ఱేఁడు 8-401	వెఱగు 10 పూ 1785	నూఱు 10 ఉ.295

/ల/ దంతమూలీయ పార్శ్వికాంతస్థము :

(Apico – alveolar lateral Continuant)

లావు 8-419	బలియు 9-171	తేలు 7-150
లేత 9-559	వలపు 4-146	బెబ్బులి 10 ఉ 238
లేమి 4-409	సొలయు 4-228	మీరలు 10 పూ 1024

/ళ/ మూర్ధన్య పార్శ్వికము :

(Retrof ex lateral Continuant)

పదాది	తాళము 0 పూ 1381	కాళ్ళు 8-60
వ్యాప్తిలేదు		క్రొత్తళ్ళు 10 పూ 1506

/వ/ ఉభయోష్ఠ్యాంతస్థము : (Bilabial Semi - Vowel)

వరుస 10 ఉ.1000	ఏవురు 9-703	అవి 3-719
వీడు 7-185	తవిలి 3-691	నగవు 1-224
వేడిమి 10 పూ 934	తవిలి 3-415	వీవు 7-166

/శ/ తాలవ్యోష్మము : (Palatal Fricative)

శబ్దము 1-516	ఈశుడు 1-36	కులిశ 3-85
శరము 1-163	లేశము 1-160	ఊర్వశి 2-132
శుభము 2-5	కేశవు 3-510	

/ష/ మూర్ధన్య ద్రోణికోష్మము :

(Retroflex Groove Fricative)

షోడశ 3-263

మేషము 4-157

విషయము

/స/ దంతమూలీయ విస్తారితోష్మము :

(Apico - Alveolar Spread Fricative)

సిగ్గు 10 పూ.1033	ఎసగు 3-138	దాసి 10 ఉ.849
సెలవు 10.ఉ.533	కొసరు 10.ఉ.834	మొనసి 10.ఉ 195
సొబగు 4-562	ముసలి 9-175	వెలిసి 10.పూ.1342

/హ/ నాద తంత్రీ యోష్మము :

(Glottal Aspirated Fricative)

పోతన వాడిన దేశ్య పదములలో 'హ' కార ఘటిత రూపములు లేవు. తత్సమ తద్భవములలోను, ఎరవు తెచ్చిన పదములలోను 'హ'కార ఘటితములు కన్పట్టుచున్నవి

హయము 9-205	ఆహరించు 10.పూ.607	ఊహ 10 ఉ.411
హీనుడు 4-574	ఓహటించు 7-391	
హేయము 10 ఉ 939	ఆహారము 3-39	

1.1 4 తెలుగున పదాదియందు గాని, అపదాదియందు గాని సంయుక్త వర్ణ నిర్మాణము మిక్కిలి అరుదు. మూల ద్రావిడ భాషలోని సంయుక్త వర్ణ నిర్మాణము తెలుగున ఏర్పడుట అర్వాచీనలక్షణము. క గ త ద ప బ మ వ స అను ఈ తొమ్మిది హల్వర్ణములు మొదటి వర్ణములుగాను రేఫ ద్వితీయ వర్ణముగాను రూపొందిన సంయుక్తత దేశ్య పదములందు కన్పట్టును. క, ఘ, ధ, ప, భ, వ, శ అను ఏడు హల్వర్ణములు మొదటి వర్ణములుగాను రెండవ వర్ణము రేఫముగాను, ఖ, ధ, శ, లు మొదటి వర్ణములుగా య రెండవ వర్ణముగాను, త, ధ, శ, స మొదటి వర్ణములుగా 'వ' రెండవ వర్ణముగాను 'శ' వర్ణము లకారముతోను, స వర్ణము ఖ, థ, ఫ ల తోను తత్సమములందు పదాదిగా సంయుక్తత చెందును.

ఇవి వర్ణవ్యత్యయము కారణముగా ఏర్పడినవని విజ్ఞుల వివేచనము. ప్రాచీన ద్రావిడ భాషలో నాటి ధాతు నిర్మాణములో మూడవ స్థానమందు ప్రవర్తితమైన రేఫ/ఱల ద్వితీయ స్థానమునకు వర్ణవ్యత్యయము కారణముచే మారి పిమ్మట రేఫగా మార్పుచెంది పదాది సంయుక్తతకు కారణమైనది. అపదాది యందు ట, డ, న, ప, య, ర, ల లు మొదటి వర్ణములుగాను క గ చ డ త వ, మ, ర, వ లు రెండవ వర్ణములుగాను దేశ్యములందు కన్పట్టుచున్నవి తత్సమములందు క, ఖ, గ, ఘ, ఛ, ణ, త, థ, ద, ధ, ప, బ, భ, మ ర, ల, శ, ష, హ లు మొదటి వర్ణములుగాను క గ ఘ చ ఛ ట ర ణ త థ ధ న ప ఫ భ మ య ర వ ష లు రెండవ వర్ణములుగా కన్పట్టుచున్నవి. ఇవి యన్నియు పద మధ్యాజచ్చు లోపము వలన సిద్ధించిన సంయుక్త వర్ణములు

1. క వర్ణమునకు దేశ్యములందు పదాదిలో పరముగా రేఫము వచ్చును.

పదాది	అపదాది
క్రుప్పి 10.పూ 1117	—
క్రోలు 4-925	—

తత్సమములందు పదాదిగా క వర్ణమునకు రేఫము, అపదాదిగా, త, య, ర లు వచ్చుచున్నవి.

క్రమము 7-412	ముక్తి 3-547
క్రోధము 8-624	రక్తి 3-563
	వాక్యము 10.ఉ.997
	చక్రము 8-109

2. ఖ వర్ణమునకు 'య' సంయుక్తత యందు వచ్చును.

ఖ్యాతి 4-101	సౌఖ్యము 1-44
	సాంఖ్యము 10.పూ.1471

3. గ వర్ణమునకు దేశ్యములందు పదాదిలో పరముగా రేఫము వచ్చును.

గ్రుడ్డి 1-313	గ్రద్దన 10 పూ.1342

తత్సమములందు క వర్ణమునకు అపదాదిగా ధ, న, య, రలు సంయుక్త వర్ణములుగా కవిపించుచున్నవి.

పదాది	అపదాది
	దగ్ధము 10.ఉ.1206
	అగ్ని 3-342
	యోగ్యుడు 4-379
	ఉగ్రుడు 10.ఉ 1149

4. ఘ వర్ణమునకు పదాది యందు 'ర', అపదాదియందు య, రలు సంయుక్తతలో వచ్చును.

ఘ్రాణము 3-963 శ్లాఘ్యము 4-453
అఘ్రాణము 83-35

5. చ, ఛ, జ, ఝ వర్ణములకు సంయుక్తత లేదు.

6. దేశ్యములందు ట వర్ణము అపదాదిగా న, ర లతో సంయుక్తత చెందును.

— కట్నము 10 పూ 1208
తొట్రు 9-706

తత్సమములందు అపదాదిగా పర వర్ణముగా 'ట' కన్పించు చున్నది.

కష్టము 7-406
అష్టమి 10 పూ.1429

ర వర్ణమునకు సంయుక్తత లేదు.

7. దేశ్యములందు అపదాదిగా 'డ' వర్ణము క, చ, త, ప, య, వ లతో కలిసి సంయుక్తత చెందును.

పదాది	అపదాది
	మాడ్కి 10 పూ.787
	ఏడ్చు 3-1005
	తోడ్తెచ్చు 10.ఉ 981
	దాడ్పు 3-821
	ఈడ్యము 3-742
	ఏడ్వరు 3-830

8. ధ వర్ణము అపదాది యందు య, ర లతో కలిసిన సంయుక్తత చెందును.

— అధ్యుడు 1-60
మేధ్రంబు 3-899

9. తత్సమములందు 'ణ' వర్ణమునకు అపదాదిగా 'య' కారము సంయుక్తత యందు వచ్చును.

—	తారుణ్యము 10 పూ.1497

దేశ్యములందు అపదాదిగా 'ణ' వర్ణము డ ర, డల ల కలయి కతో సంయుక్తత యందు కనిపించును

పదాది	అపదాది
	ఎవమండ్రు 9-722
	పండ్లు 10.ఉ.881

10. తవర్ణము దేశ్యములలో పదాది యందు రేఫముతో సంయుక్తత చెందును.

త్రవ్వ 8-183	—
త్రాడు 10 పూ 355	—

తత్సమములందు తవర్ణము పదాదిగా 'వ' కారముతో అపదాదిగా వ, మ, య, లతో కలిసి సంయుక్తత యందు వచ్చును.

త్వక్కువ 3-425	యత్నము 10 ఉ 74
	ఆత్మ 3-474
	సత్యంబు 4-720

11. 'థ' వర్ణము యరలతో కలిసి సంయుక్తత అపదాదిగావచ్చును.

—	తథ్యము 7-202
—	మిథ్య 7-135

12. దేశ్యములందు 'ద' వర్ణమునకు పదాదిలో రేఫము, అపదాదిగా 'య' కారము సంయుక్తత యందు వచ్చును.

ద్రొబ్బు 10 పూ 1159	అద్యము 10.ఉ.1129

తత్సమములందు 'ద' వర్ణమునకు అపదాదిగా ఘ, య కార ములు సంయుక్తత యందు వచ్చును.

ఉద్ఘాట	8-63
ఉద్యోగము	10 ఉ 124

13. 'ధ' వర్ణమునకు పదాది యందు య, ర, వ లు, అపదాది యందు య, ర, వలు సంయుక్తత యందు వచ్చును

ధ్యానము	3-920	విధ్యుక్త	4-439
ధ్రువుడు	4-314	సంధ్య	8-69
ధ్వని	4-99	రంధ్రము	1-393
		అధ్వరము	4-5?9
		గంధర్వ	4-29

14. దేశ్యములలో 'న' వర్ణమునకు క, గ, పలు అపదాది సంయుక్తత చెందును.

కిన్క	10.ఉ.579
తన్గవలు	10 పూ.1220
పాన్పు	10 ఉ.1276

15. పవర్ణమునకు దేశ్యములందు రేఫము పదాదియందు, 'ప' కారము అపదాదియందు సంయుక్తత చెందును.

ప్రొద్దు	10.పూ 532	అప్ప	10 ఉ.1253
ప్రోచు	3-990		

తత్సమములలో 'ప' వర్ణమునకు పదాదియందు రేఫము, అపదాదియందు 'త' 'ర' కారములు వచ్చును.

ప్రేమ	9-466	ఆప్తుల	4-823
		విప్రవ	3-593

'ఫ' వర్ణమునకు పదాది, అపదాదులందు సంయుక్తత పోతన భాగవతమున కవ్పింపదు.

16. బ వర్ణమునకు పదాదియందు రేఫము దేశ్యములందు సంయుక్తతలో వచ్చును.

బ్రదుకు 10 పూ 690

తత్సమములందు అపదాదిగా 'బ' వర్ణమునకు 'ధ' కారము సంయుక్తతయందు వచ్చును.

పదాది	అపదాది	
	అబ్ధి	10 పూ 546
	అబ్ద	10 పూ 582
	స్తబ్ధవు	4-477

17. భ వర్ణమునకు పదాది, అపదాదులందు రేఫము సంయుక్తతయందు వచ్చును

భ్రష్ట	3-437	విభ్రమ	4-107

18. దేశ్యములందు 'మ' వర్ణమునకు రేఫము పదాది సంయుక్తతయందు వచ్చును.

మ్రొక్కు	10.ఉ 963	—
మ్రొగ్గు	10 పూ 1143	—

తత్సమములందు 'మ' వర్ణమునకు రేఫము అపదాదిగా సంయుక్తత చెందును.

—	వమ్రములు 4-124

19. దేశ్యములందు అపదాదిగా 'య' వర్ణమునకు 'వ' కారము కారము సంయుక్తతయందు వచ్చును.

—	చెయ్వులు 9-392

20 దేశ్యముఇందు ర వర్ణమునకు అపదాదిగా క, గ, చ, త, ప,
మ, వ లు సంయుక్తత యందు వచ్చును

— తార్కాణ 10 ఉ 846
— అర్గుప 9-422
— ఊర్పు 10 పూ 1756
— తీర్తును 3 656
— ఏర్పడ 9-183
— అర్మిలి 3-457
— అర్వారు 7-267

తత్సమములందు 'ర' వర్ణమునకు అపదాదిగా గ, ఘ, చ, ఛ,
ణ, త, ధ, ధ, ప, భ, మ, య, వ, షలు సంయుక్తతయందు
వచ్చును.

— దుర్గము 10 ఉ 157
— దీర్ఘ 8-183
— అర్చిర్ 10 ఉ 521
— మూర్ఛ 3-985
— కర్ణము 10 పూ 1233
— ఆర్తులు 4-456
— తీర్థము 3 9
— వార్ధి 8-201
— దర్పము 10 ఉ 381
— [illegible]గర్భము 1-181
— [illegible]ము 3-555
— [illegible] 4-823
— సర్వము 4-125
— శీర్షందు 8-139

63967

21. దేశ్యములందు 'ల' వర్ణమునకు క, గ, చ, త, ద, ప, మ వ లు అపదాది యందు సంయుక్తములుగా వచ్చును.

—	మేల్కాని 10 పూ.148
—	పీల్గు 10 పూ 1637
—	తాల్పు 10.పూ.1352
—	కొల్తురు 10 ఉ.699
—	చల్ది 8-489
—	పొల్పారు 10 పూ 772
—	ప్రేల్మితి 10 పూ.1715
—	వెల్వడి 10 పూ.1047

తత్సమములందు 'ల' వర్ణమునకు క, అపదాదిగా సంయుక్తత యందు వచ్చును.

—	శుల్కము 10.ఉ.133

22. దేశ్యములందు 'వ' వర్ణము పదాదిగా రేఫముతో కలిసి సంయుక్తత చెందును.

పదాది	అపదాది
వ్రయ్యలు 10 పూ 1174	—
వ్రేటు 10.ఉ 382	—

తత్సమములందును 'వ' వర్ణము పదాదిగా రేఫముతో కూడి సంయుక్తత చెందును.

వ్రాతము 10 పూ 919

23. శ వర్ణమునకు పదాదిగా య, ర, ల, వకారములు, అపదాది యందు చ, న, మ, య, ర, వలు సంయుక్తతయందు వచ్చును

శ్యామ 10 ఉ 26	ఆశ్చర్యము 4-87
శ్రోణి 8-506	ప్రశ్న 8-503

శ్లాఘ్యము 4-454	రశ్మిలు 10.ఉ 1303
శ్వశుర 3-898	కశ్యపు 8-495
—	శ్వశుర 3-898
—	ఐశ్వర్యము 4-286

24. ష వర్ణమునకు క, ట, ర, ణ, ప, ఫ, మ, య, లు అపదాది యందు సంయుక్తత చెందును

—	శుష్కాంబు 8-376
—	తుష్టుఁడు 1-517
—	నైష్ఠిక 4-214
—	విష్ణుఁడు 1-65
—	పుష్ప 2-68
—	విష్పృత 4-240
—	యుష్మ 4-197
—	దూష్య 10 పూ.1414

25. దేశ్యములందు 'స' వర్ణమునకు పదాదిలో రేఫము సంయుక్తత యందు వచ్చును.

స్రుక్కు 9-564	—

తత్సమములందు 'స' వర్ణమునకు ఖ, థ, న, ఫ, వ లు పదాదియందు థ, ఫ లు సంయుక్తతయందు వచ్చును.

స్ఖలిత 3-451	గృహస్థ 3-789
స్థితి 1-393	విస్ఫార 4-116
స్నానము 10 పూ 113	
స్ఫురణ 2-239	
స్వామి 3-554	

26. దేశ్యములందు 'హ' వర్ణమునకు 'వ' కారము అపదాదిగా సంయుక్తమందు వచ్చును

— గహ్వరము 10 పూ 1613

1.1 5 భిన్న హల్సంయోగము రెండు వర్ణములకేగాక మూడు వర్ణములకు వ్యాప్తి కలుగవచ్చును. తెలుగు భాషా నిర్మాణములో మూడు హల్లులవరకు ఈ భిన్న వర్ణ సంయోగము కలుగును.

1. ణ, ద, రేఫము	తండ్రి 3-25
	వాండ్రు 10 పూ 1522
	వీండ్రు 10.పూ 1522
	పెక్కండ్రు 7-19
2. ణ, ద, ల :	వండ్లు 10 పూ 615
	వడగండ్లు 10 పూ 1558

1.1 6 పదాదియందు ద్విత్వము రాదు అపదాదిగా ద్విత్వములు వచ్చు వర్ణములు క గ చ ఛ జ ఝ ట డ ణ ద ధ న ప బ భ మ య ల ళ శ వ శ లు. ఇవి ద్విత్వ పట్టిక యందు చూపబడినవి. తత్సమ వర్ణములైన ఛ ఝ ధ భ అందు ఒక ప్రత్యేకత గలదు క్రింది వర్ణము మహాప్రాణముగా నున్నను మీది వర్ణము అల్ప ప్రాణముగా లిఖించుట సంప్రదాయము. ఇది లేఖన సౌలభ్యము నిమిత్తము కావ్యములలో లిఖింపదగుచున్నదని గ్రహింపవచ్చును. (తద్భవమైన లెస్స, క్త్వార్థకములుగా దేశ్యములైన క్రుస్సి, ప్రస్సిలందు, కస్సుమను, బుస్సుమను వంటి ధ్వన్యనుకరణములలో 'స' కారమునకు ద్విత్వస్థితి గలదు. సాధురేఫమునకు ద్విత్వములేదు).
పోతన భాగవతమున గల ప్రయోగములు :

1. క వర్ణము /క్క/	అపదాదిగా	ఉపధా
	ఇక్కడ 10 పూ 1042	ముక్క 10 పూ.1302
	ఒక్కతె 4-7	చొక్కు 7-150
	నిక్కము 10 పూ.162	

2. గ వర్ణము /గ్గ/

అగ్గము 10 పూ.1214 ఎగ్గు 10 పూ.332
సిగ్గు 3-472
బెగ్గిలి 10 పూ.22

3. చ వర్ణము /చ్చ/

అచ్చట 4-247 తెచ్చు 4-510
చెచ్చెర .0 ఉ.39 మెచ్చు 4-663
వచ్చివి 10 పూ 1316 రచ్చ 10.పూ.1717

4. ఛ వర్ణము /చ్ఛ/

విచ్ఛేదము 3-835 ఇచ్ఛ 1-124
తుచ్ఛ 3-441
మ్లేచ్ఛ 10 పూ.1665

5. జ వర్ణము /జ్జ/

తత్సమమునందు — ఆజ్ఞ 10 పూ.848
తద్భవమునందు: బుజ్జగించి 7-159 ఒజ్జ 7-179

6. ఝ వర్ణము /ఝ/

ఉజ్ఝిత 8-49

7. ట వర్ణము /ట్ట/

చుట్టాలు 8-648 అట్టి 4-698
కట్టు 10.ఉ.140
చిట్టు 10.ఉ.1172

8. డ వర్ణము /డ్డ/

అడ్డము 8-464 బిడ్డ 10.పూ.867
ఒడ్డడు 7-194

9 త వర్ణము /త్త/

నెత్తురు 3-604 అత్త 10.పూ.992
ఇత్తు 4-289

10. ద వర్ణము /ద్ద/

ఇద్దఱు 9-722 ఎద్ది 4-240
మద్దుల 10 పూ.1328 పెద్ద 7-132
ముద్దు 10.ఉ.265

11. ధ వర్ణము /ద్ధ/

ఉద్ధవ 3-163 బుద్ధి 1-34
పద్ధతి 1-501 సిద్ధి 1-45

12. న వర్ణము /న్న/

కన్నీరు 10.ఉ 344 అన్న 10.పూ.150
మున్నీరు 10 ఉ.344 చిన్న 8-396

13. ప వర్ణము /ప్ప/

ఇప్పుడు 4-397 కొప్పు 10.పూ.1729
ఎప్పుడు 4-627 మెప్పు 10.ఉ.352

14. బ వర్ణము /బ్బ/

ఉబ్బరిక 10.పూ.1345 అబ్బు 10.ఉ.1193
బెబ్బులి 10.ఉ.238 (మబ్బు 10.పూ.565

15. భ వర్ణము /బ్భ/

ఇబ్భంగి 3-757 —
ఎబ్భంగి 7-20 —

16. మ వర్ణము /మ్మ/

తమ్మవి 10 పూ.106
తమ్ముఁడు 8-662 అమ్ము 3-564
ఇమ్ము 4-551

17. య వర్ణము /య్య/

తొయ్యలి 10 పూ.1454 —
తద్భవములలో — అయ్య 9-442

18. ఱ వర్ణము /ఱ్ఱ/

కుఱ్ఱఁడు 9-215 అఱ్ఱు 10.ఉ.605
గుఱ్ఱము 9-207 ఎఱ్ఱ 8-244

19. ల వర్ణము /ల్ల/

అల్లుడు 10.ఉ.595 ఎల్ల 10 పూ.93
చెల్లెలు 9-246 తల్లి 10 పూ.55.

20 ళ వర్ణము /ళ్ళ/ :

— ఎదుళ్ళు 10.పూ.462
పడవళ్ళు 9-3'
మొగిళ్ళు 9-33

ఈ ద్విత్వ ళ కారము అకాడమీ ప్రతిలో కన్పించుచున్నది. వావిళ్ళవారి ప్రతిలో ఎదుళ్ళు, పడవళ్ళు, మొగిళ్ళు అని గలదు

21 'వ' వర్ణము /వ్వ/

అవ్వల 10.పూ.150 త్రవ్వ 3-637
మువ్వురు 9-638 దువ్వ 10 ఉ.223

22 శ వర్ణము /శ్శ/

దుశ్శల 3-477 —
విశ్శ్రేయ 3-879

1.1.7 రేఫశకట రేఫములు (ర. ఱ ల)

ర, ఱ ల విషయమున పట్టింపు షుమారు 11వ శతాబ్ది అనగా నన్నయ కాలమునుండియే సడల నారంభించినది. పోతన వ్రాసిన ఉభయ రేఫముల ప్రయోగములు అపవాదు కాదు. తిక్కన తరువాతి కవులు ఈ రేఫ సాంకర్యముగావించిరి. కనుక పోతనాది కవులు దీనిని పాటింపలేదు. చిన్నయసూరి మతము మేరకు ఱ ప్రత్యేక వర్ణము కాదు. కాని నవ్య భాషా విజ్ఞానము మేరకు శకట రేఫము ప్రత్యేక వర్ణము. పోతన ర, ఱ, ల మైత్రి అంగీకారయోగ్యమని ప్రయోగములను బట్టి తెలియుచున్నది. శ్రీనాథునిలో రేఫ శకట రేఫల సాంకర్యము కలదు.

తర్తుణి విజ్ఞాన మీ పూర్ణ మై ఱిగి కొనుము (కాశీ 3-70)

పోతన ప్రయోగములు :

'వార్థు లలాటముల్ ... . యమ్మహో
'దార్థు పరాక్రమ .... లాఘవంబు ద
లార్చుఋమతించుచుం .... పదాతాదిత ప్రదు
ష్టోర్థ గ కోటి పోలె .... రోషమూర్తులై' 4-326
'వర్థ పర .... భూ
వర్థ ధృతరాష్ట్రి ... . యెం
ధార్థు ల జయింప గోరి.... .... లం
దఋ మృతు లౌటయున్, ... 3-43
'ఋజ్జు పరంపరలఁగ్రమ్మఋన్ సుతుఁగట్టన్ 10 పూ.385
కృశి దంతంబులు మూపులందు మెఱయన్ ఘర్మాంబువుల్ మోము
10.పూ.1321

సాధు రేఫ, శకట రేఫములకు అర్థ భేదము గల పోతన ప్రయోగములు :

ఏఱికిన్	3-755	(ఎవరికైనను)
ఏఱు	10 పూ 656	(చిన్న ప్రవాహము)
కోరు	10.ఉ 963	(యాచించు)
కోఱు	10 ఉ 910	(పండ్ల సంబంధము)

1.1.8 'ఋ-రు' ల సాంకర్యము (యతి మైత్రి)

నన్నయ భారతమున 'ఋ-రి' లకు యతిపాటింప బడినది అందు ఋ వర్ణము రి వర్ణోచ్చారణమును కలిగియున్నది. తరువాత కవులు నన్నయ ననుగుణముగ ఋ- రి యతి పాటించిరి నన్నయ ప్రాసలోను ఋ-ర లను పాటించెను.

యతి : ఋత్విజులందని విచారించి పూజించితే భార.సభా. 2-11

ప్రాస : ఆ ఋషి పుత్రుఁడుఁగట్టిన
చీర్థు .... భార. అరణ్య - 3-104

శ్రీనాథుని కావ్య భాష యందును ఋ-రల ప్రాస గలదు.

ఆ ఋషుల జాడ శివునకు ....
దా ర .... పరి గ్రహ
దా ర ....
పా ర ఫు .... హర 4-44

పోతన భాగవతములోని ప్రయోగములు :

.... భూరి సంసారదు
ష్కృతులం ద్రోతురు కాలవక్ర మహితాస్త్రిందట్టి 10 ఉ.1334

ఇది అకాడమీ సంపాదకుల ఉదాహరణము. అకాడమీ వారి ప్రతిలో 'మహితాసింబట్టి' అన్న పాఠము స్వవచన వ్యాఘాతముగ స్వీకరించిరి. వ్రాత ప్రతులలో నెక్కడట 'మహితాస్త్రిందట్టి' కనిపించుచున్నది. పీఠికలో సంపాదకులు చెప్పినట్లు 'మహితాస్త్రిందట్టి' పాఠము వ్రాతప్రతులలో నున్నదానిని వారేల స్వీకరింపలేదను ప్రశ్న కలుగును. ఇదిగాక మరొక ఉదాహరణము భాగవతమున లేదు. ఇదియును దశమస్కంధ ఉత్తర భాగమున నుండుట ఆలోచింపదగిన విషయమే.

1.1.9 'ఉ-వు' వర్ణముల సాంకర్యము :

పాల్కురికి సోమన వృషాధిప శతకమున 'ఉ-వు' లకు యతిని పాటించెను.

చేవునకు ననుంగు వారనని యుత్సుకతన్ వృషాధిప. శ-

పోతన ప్రయోగము :

'....... .... గో
వునగణుతింపదాతయును నోపదు మాధవ యేమి సెప్పుదున్ ..
10.ఉ 462

ఉడిగిరి వట్లుగావున దాసం జేసి 4-365

1.2.0 ధ్వని పరిణామములు (PHONETIC CHANGES)

రూపభేదముండి సమానార్థములు కలిగిన పదములు కొన్ని గలవు. పదమధ్యలోపములు, అచ్చులలో దీర్ఘములు, వర్ణముల వ్యత్యాసములు మార్పులు, ద్విరుక్త అదిరుక్తముల భేదములు మొ॥ ఇందు కనిపించును. పోతన భాగవత మందలి ఈ మార్పులు క్రింద చూపబడినవి.

1.2.1 అచ్చులందు కలిగిన మార్పులు :

మొదటి పదమున హ్రస్వముండి తరువాత దీర్ఘములు వచ్చును. శబ్దములో మార్పున్నను అర్థములో మార్పుండదు ఈ మార్పు పదాది, పదాంతములందెక్కడైనను రావచ్చును

పదాది మార్పు :		ఆకారము :	
అతడు	4-82	ఆతడు	9-202
అతండు	10 పూ.1111	ఆతండు	4-517
అతవి	4-88	ఆతవి	4-333
అరయ	10.ఉ.658	ఆరయ	10 పూ 559

అపదాది :

ఆహరించు	10 పూ 891	ఆహారించు	8-202
ఎవ్వడు	4-720	ఎవ్వాడు	3-561
ఎవ్వరు	7-69	ఎవ్వారు	4-50
వలుమలు	4-492	వలుమాలు	10 ఉ 1317
పెండ్లము	9-471	పెండ్లాము	9-376

కారము :

పదాది	: ఇతడు	4-454	ఈతఁడు	10 పూ 669
అపదాది	: ప్రతికారము	4-861	ప్రతీకారంబు	10 ఉ.932
	గాండివము	10 ఉ 1292	గాండీవము	10 ఉ 1297

కారము :

పదాది	: పురుషుడు	4-862	పూరుషుడు	10 పూ.103
అపదాది	: చేకులు	4-734	చేకూరు	10.ఉ.668

ఎ కార, ఒ కారముల హ్రస్వ దీర్ఘభేదములు పోతన భాగవతమున కనిపించుట లేదు.

1 2.2. హల్లులందలి మార్పులు: కొన్ని పదములలో ఒక హల్లు లోపించి దాని స్థానమున మరొకటి వచ్చి అర్థమున మార్పులేకుండ జరుగును.

పోతన భాగవత ప్రయోగములు

1.2.2 1 'గ-వ' ల వినిమయ వర్ణములు :

'క్వచిద్గ కారోవ : అని లక్షణము. గకార వకారములు పరస్పర వినిమయ వర్ణములు ప్రాచీన రూపములలోగల 'గ' కారమే నేడు 'వ' కారముగా మారుచున్నది కొన్నిచోట్ల 'గ' ప్రాచీనము మరికొన్నిచోట్ల 'వ' అర్వాచీనము.

ఏడ్గురు (అర్వాచీనము) 9-709 ఏడ్వురు (ప్రాచీనరూపము) 10.ఉ.165

కగిలి (ప్రాచీనము) 10 ఉ 943 కవిలి (అర్వాచీనము) 4-918

పలుగురు (అర్వాచీనము) 9-701 పలువురు (ప్రాచీనము) 9-701

*[1]చేగ గల వెలకు విండమ (చేగ > చేవ) 10 పూ.767

కవిలికావించ వావవకమాజ (కవిలి > కగిలి) 10 ఉ.771

ధ్రువునిం గనుంగొని తివకయాదరింప (తివక > తిగుచు) 4-219

1.2.2.2 'డ-ద' వర్ణములు :

తెలుగునందలి 'డ' కారాది రూపములు ప్రాచీనములని, 'ద' కారాది రూపములు అర్వాచీనములని వ్యాకర్తలయభిప్రాయము.

---

*1. ఆచార్య టి. దొణప్ప, పోతన భాషా విశిష్టతలు.

పోతన భాగవత ప్రయోగములు :

'........ .. .. సజ్జన

స్తవ మధురాపురిన్ విడిచి దాగుటకున్ మదిఁ జింతనొందుచున్' 3-92

(డాఁగుట > దాగుట)

తాపము నొంది నెవ్వగలదయ్యుచు గ్రుయ్యుచు బిట్టు గూయుచున్

(దయ్యుచు > దయ్యుచు) 10 పూ.267

డించి 10 పూ.494 (డించి > దించి)

దగ్గఱ 9-89 (డగ్గఱ > దగ్గఱ)

డాగడు 10 పూ 1013 (డాగడు > దాగడు)

పై ప్రయోగములందు 'డ' కారము 'ద' కారముగా మారినట్లుఁ గన్పట్టుచున్నది కాని యివి నిర్ధారిత ప్రయోగములు కావు. పోతన సమకాలికుడైన శ్రీనాథుని యందును, భాగవత కర్తలలో ఒకరైన బొప్పన గంగయ రచనా రీతిలో నిది కన్పించుచున్నది. శ్రీనాథుని ఉదాహరణము:

నిర్ధారకము కాదు.

దప్పిగొన్నట్టి వారి కా దప్పి దీఱ
సలిల పూరంబు హితవా? యాజ్యంబుహితవా

(దప్పి > దప్పి)

గంగయ ఉదాహరణము :

కె వసుపుత్రుల పేరడాయఁ బిలిచి 5-66

(దాయ > డాయ)

1.2.2.3. 'డ-ణ' ల పరస్పర వినిమయము :

కణకన్ వారలు పెంచి మోక్షనిరపేక్ష ప్వారతులై యుండితా

మణి.............. 3-880 (కణకన్ > కదకన్)

1.2.2.4 ద కారము 'త' కారముగా మారుట ।

తెలుగున 'ద' కార రూపములు ప్రాచీనములు. 'త' కార రూపములు అర్వాచీనములు, పద మధ్య 'ద' కారముండి చివర 'క' వర్ణము గల ప్రయోగములలోని నాదవద్వర్ణమైన 'ద' కారము శ్వాసవద్వర్ణత కారముగా మారుటకు 'క్వచిత్తోదః' అని వికృతి వివేక కారిక సూత్రించినది. అదుకు, ఉదుకు బ్రదుకు, మెదుకు మొ పదములలోని పదమధ్య 'ద' కారము ప్రాచీనము. అతుకు, ఉతుకు, బ్రతుకు మొ॥ పదములలోని పదమధ్య 'త' కారము అర్వాచీనము.

పోతనకు పూర్వము ద, > త గా మారుట నెడు మార్పు తెనుగున కన్పించుటలేదు. పోతన భాగవతమందు గల నిర్ధారక ప్రయోగములలో 'ద' కారము కలదు కొన్ని ప్రతులలో కొన్ని చోట్ల 'త' కార ప్రయోగములు కన్పించుచున్నవి. ఇది లేఖకుల అజాగ్రత్తవలనగాని, పరిష్కర్తల అలసత్వము వలనగాని జరిగి యుండవచ్చును నిర్ధారకములు కాని క్రింది ప్రయోగముల గమనింపనగును

బ్రతుకుఁ దలచి మీరు బహు విధముల 1-207

పసిడి కాయలోని ప్రాణి బ్రతుకు 2-51

క్రింది పోతన ద కార ప్రయోగములు నిర్ధారకములు.

1. విదురించిన శిశువాకాని
   కిదుకుచు .. .. 10 పూ 250
2. చదికిలఁ బడి యొక యంతయు
   మెదలక మిదుకంగలేక 10 ఉ.537

1.2.2.5 'ల-న' గా మారుట ।

తెలుగునందు ల-న పరస్పర వినిమయము చాల ప్రసిద్ధికెక్కిన వర్ణ పరిణామము. ములగ > మునగ, తెలుగు > తెనుగు మొదలగునవి ఇందుకు నిదర్శనములు.

'. . ...' ల
ఘన సారథ్యము పూని వగ్గములచేఁ జోద్యంబుగాఁ బట్టుచున్
'మునికోలన్వడిఁ దూపి ... .'   1-223

'మునికోల' అను పదము 'ములు గర్ర' అను అర్థముగల ములుకోల నుండి ఉద్భవించినది. మునికోలు ∠ ములుకోలు

1.2.3. పద మధ్యమున దీర్ఘ స్వరమున్న రూపములు.

తెలుగున ప్రాచీన దశలో దీర్ఘ స్వరము పదాది యందు మాత్రమే ప్రయుక్తము అపదాది దీర్ఘస్వరము వచ్చుట అర్వాచీనలక్షణమునకు నిదర్శనము పద మధ్య దీర్ఘస్వరమున్న రూపములు రెండు విధములు.

1 సహజ దీర్ఘ స్వరములుగల రూపములు

2. మువర్ణక లోపము వలన హ్రస్వ స్వరములు
దీర్ఘ స్వరములుగా మారిన రూపములు

1. సహజముగా దీర్ఘస్వరములున్న రూపములు :

'అరాటము మదినెలుఁగము
పోరాటము లిండ్లు కదలఁబట్టువు... ....'   1-251
కొడుకుల బెండ్లాము లంప గురుదానతియాన్'   9-471

2 మువర్ణక లోపమువలన హ్రస్వము దీర్ఘమగుట కలవారు చట్టాలు గారు   10.ఉ.232 [చుట్టము+లు]

వియ్యాన వింక వయినం
గుయ్యాలింపంగదయ్య ... . 10 పూ 1057 [వియ్యము+న]

లోప దీర్ఘము: పదమధ్యమున వర్ణములోపించి దాని ముందు వర్ణమునకు దీర్ఘము వచ్చును. పువ్వుఁబోడి 9-175 పూబోడి

1.2.4 ఒక పదమందు ఒకే వర్ణము ద్విరుక్తముగాను, అద్విరుక్తముగాను పోతన భాషలో వాడబడినది. ఇందు శబ్దభేదమేకాని అర్థ భేదము లేదు

ఇపుడు	4-259	ఇప్పుడు	4-397
ఎపుడున్	4-720	ఎప్పుడున్	4-720
ఎపండు	4-846	ఎప్పండు	4-732
ఎల	8-216	ఎల్ల	8-244
ఒకడు	4-89	ఒక్కడు	4-412
ఒకరుండు	9-110	ఒక్కరుండు	4-280
ఒక	9-142	ఒక్క	4-435
పిన	9-224	పిన్న	9-211

ద్విరుక్త, అద్విరుక్తములు పదమధ్య పదాంతములందు కవిప్రయుక్తమున్నవి.

1.2.5 ఇయాంతములు, ఎదంతములు :

తెలుగునందు దేశ్య పదములలో ఎదంతములు ప్రాచీనములనియు ఇయాంతములు అర్వాచీనములని శాస్త్రకారులమతము. తద్భవములలో ఈ పద్ధతి వ్యతిరేకము. ఇందు ఇయాంతములు ప్రాచీనములు. ఎదంతములర్వాచీనములు.

పోతన ప్రయోగములు : దేశ్య పదములు :

'మృదు గతిఁ బువ్వుఁదేవియరమించుచు...'	3-194 [అర్వాచీనము]
పరప గతిందూవుఁ 'దేనెఁజవిగొను'	4-490 [ప్రాచీనము]
'........ విభిల వృక్షములఁదేవియలువడిపె	10 పూ.951
అందు తమ్ములు తేనెలావి చొక్కుచు మ్రోయు	1-154 [ప్రాచీనము]

తద్భవములు :

.... యశోద యింటికిం

జేడియలేఁగి చూచిరి	10 పూ 187 [ప్రాచీనము]
పిటఁగల చేడెలెల్లను	10-పూ.1248 [అర్వాచీనము]

చేడియ, చేడె ∠ ప్రా. చేడియా ∠ సం. చేటికా

పిడెలు దండంబులనియు	9-693 [అర్వాచీనము]

పీఠ ∠ ప్రా. పీఢియా ∠ సం. పీఠికా.

పంచపన్నియలు పేలు పేలు కనకరజత పాత్రంబులనిడి

10-ఉ-346 [ప్రాచీనము]

పన్నియ ∠ ప్రా. పణ్ణియా ∠ సం. పర్ణికా

పై పోతన ప్రయోగ పద్ధతి

'ఏదంతతా చనమ్మాత్ర మవ్యతర స్యామి యాంతానాం'

అను చింతామణి సూత్రమున కనుగుణముగా కన్పించుచున్నది.

1.2.6 పదములందు మధ్యాక్షరము తొలగింపబడుట :

కావుళ	4-419	కాళ	3-342
బంధువుల	10 పూ 1707	బంధుల	10 పూ.1720
కోడుకావి	1-374	కోకావి	10.ఉ 1157

1.2 7 పద మధ్య అజ్లోపము ।

పదమధ్యమున ద, న, ప, య, ర, ల - ల మీది అచ్చులకు లోపము. పోతన భాగవతమందలి లోపరహిత రూపములు, లోపసహిత రూపములు క్రింద ఈయబడుచున్నవి

ద కారము :

అడుగు	7-160	అడ్గు	7-160
ఏడుచు	7-824	ఏడ్చు	10 పూ.148
కోడుకాను	7-155	కోడ్కాను	10 ఉ.1316
పీడుకాలుపు	10.ఉ.1315	పీడ్కాలుపు	10.ఉ.1132

లోపసహిత రూపములు మాత్రమే కలిగినవి.

ఏడ్వరు	10 ఉ.165
మాడ్కలు	10-పూ. 045
మాడ్కి	9-170

న కారము :

కనుగవలు	4-223	కన్గవలు	10 పూ.1220
కినుక	10 ఉ 912	కిన్క	10.ఉ.579

పానుపు	10 పూ 248	పాన్పు	10 ఉ.1276

లోప సహిత రూపములు మాత్రమే కల్గినవి.

చొవ్పి	8-183	కన్పొమలు	4-748

ప కారము :

అపుడు	4-375	అప్డు	10.ఉ.1253
ఇపుడు	4-259	ఇప్డు	3-569
ఎపుడున్	4-720	ఎప్డున్	4-195

'కావిపోవు' నందలి మధ్య అచ్చులోపించి' కాన్పోవు. కావలసియుండగా మకముబదులు పూర్ణబిందువు వచ్చి 'కాంపోవు' అను రూపమేర్పడినది

కావిపోవు	10.ఉ 38	కాంపోవు	3-986

యకారము :

చెయువుల	10.పూ 695	చెయ్వుల	9-392

రేఫము :

కూరిమి	10 ఉ.1729	కూర్మి	4-101

లోపసహిత రూపములు మాత్రమే కలవి

కొర్కె	1-544	మూర్వురు	9-156
కోర్కులు	10.ఉ.638	మిర్మిట్లు	10.ఉ 1306
తల్లి	9-626 [∠ తరలి]		

ల కారము :

అలిగి	10.ఉ.1110	అల్గి	10.ఉ.892
ఇలువరున	9-382	ఇల్వరున	10.పూ.992
కలుగు	10.పూ.1702	కల్గు	4-884
గెలువు	10 ఉ.703	గెల్వు	10.పూ.1560
చలిది	7-57	చల్ది	10.పూ.493
వలువురు	9-701	వల్వురు	9-677

విలుపు	3-432	విల్పు	3-439
వలుకు	3-445	వల్కు	3-444
వలుమాఱు	10 ఉ 1319	వల్మాఱు	7-271
పొలుపు	10 ఉ.1158	పొల్పు	9-466
బలిమి	9-171	బల్మి	3-477
వెలుగొందు	10-ఉ-1211	వెల్గొందు	4-181
వేలుపు	10.పూ 886	వేల్పు	10.పూ.1082

లోప సహిత రూపములు :

వర్దిమ్మ	10.పూ 223
చెల్వం	10 పూ.1010

1.2.8 స్వరముల కలయిక [సమీకరణము] :

అచ్చు పరస్పర ఆకర్షణముచే పరమైన అచ్చు రూపమునే పొందును. దీనినే ఇదంతములకు బహువచనంబు పరంబగునపుడు త్వంబగు' అని సూరి సూత్రించెను.

గిరి + లు : గిరులు 10.ఉ 400

2. సంధి వివేచనము (MORPHO-PHONEMICS)

2.0.0

సంధియను పారిభాషిక పదము సంస్కృత వ్యాకరణములనుండి తెలుగులోనికి ఇతర శాస్త్రీయ పదములవలె వచ్చినది. 'సమ్' ఉపసర్గ పూర్వకమైన 'ధా' ధాతువునకు 'కూడు' లేక 'చేరు' అను అర్థము గలదు. సంధి యనగా కూడిక, చేరిక, కలయిక అని భావము. ఈ సంధి సహిత కలిగిన యేర్పడునని సంస్కృతవ్యాకర్తలు వివరించిరి. సంహిత యనగా సన్నికర్ష అని అర్థము. సంహితకలిగినపుడు సంస్కృతము లోని అచ్చులకు, హల్లులకు నాలుగు విధములైన మార్పులలోనేవైన గలుగవచ్చునని వైయాకరణులంగీకరించిరి అవి ఆగమ, లోప, వికార, ప్రకృతి భావములు.

దీనిని గుర్తించిన తొల్కాప్పియనారు తన వ్యాకరణమున తమిళ పదములను పరిభాషగా నుపయోగించెను [1]

పుణర్పి - సంధి, మెయ్‌పిఱిదాదల్-వర్ణవికారః

మిగుదల్-ఆగమః కున్ఱల్-లోపః, ఇయల్బు-ప్రకృతిభావము.

[2] అచ్చునకు అచ్చు, హల్లున కచ్చు, హల్లునకు హల్లు, అచ్చునకు హల్లు పరమైన సంధి కార్యములు గలుగు నని తొల్కాప్పియనారు చెప్పెను. కన్నడ వ్యాకరణమున శబ్దమణి దర్పణకారుడు కేశిరాజు [3] రెండు లేక అంతకంటె ఎక్కువ వర్ణములు పరస్పరము కూడునది సంధి' యని లక్షణమును నిర్వచించెను. [4]కేతన, [5]పెద్దనలు పై విధము

---

1. అవై తామ్ మెయిపిఱిదల్ మిగుదల్ కున్ఱల్ ఎన్ఱు
   ఇవ్వెన మొ పతెరియు మారే, తొల్, ఎ త్తు 110
2. తొల్. ఎ త్తు 108
3. శబ్దమణి దర్పణ, సూత్రము 49
   'ఎరడుంపలవుంవర్ణం పరస్పరం కూడు సందదదు సంధివెసరం'
4. మొదలి పదము తుదివర్ణము పదంబ పై పదము మొదలి వర్ణము తోడన్ గదియగ సంధులు నాదగు [ఆం భా]

గనే సంధిని నిర్వచించిరి ఈ లక్షణము కాలక్రమమున మార్పును పొందినది. అధర్వణుడు 'ఆద్యంతవర్ణయోరైక్యం సంధి రిత్యుచ్యతే బుధైః ॥ పూర్వస్య పరరూపత్వమత్రైవ నియతం భవేత్ సంధి-1] అని సూత్రీకరించెను తెనుగున అధర్వణుని పద్ధతినే పాటించిరి చిన్నయసూరి [6]'పూర్వ పరస్వరంబులకుం బరస్వరంబేకాదేశంబగుట' సంధియనంబడు' అని నిర్వచించెను తొలిపద మందలి చివరి వర్ణము, పర పదమందలి తొలి వర్ణము సంహితను పొందునపుడు రెండు వర్ణములకు బదులు పర పదాది వర్ణము నిలుచుట సంధి సంధి యనగా వర్ణములసంయోగమని సామాన్యార్థము, దీనినే [7]వర్ణసంహిత అనియు అందురు. రెండు అర్థవంతమైన పదములు లేక పదాంశములు కలయిక వలన భాషాసంప్రదాయమును బట్టి కొన్ని మార్పులు గలుగును వర్ణముల యుచ్చారణములో ముఖయంత్రము వివిధ ప్రయత్నములను గావించును. ఉచ్చారణ త్వర యొక్కటి ఈ ప్రయత్నమునకు సహకరించును. కావున 'చేరిక' లేక 'కూడిక' తప్పనిసరి. [8]కాని యిది అన్ని భాషలకు సమానముగాదు ప్రకృతము పోతన భాగవతమున గల సంధుల స్వరూపమును పరిశీలింతము.

తెలుగు భాష యందు 'ఙ, ఞ, శ, ష 'ఋ, ౠ, ఌ, ౡ, తప్ప మిగిలిన దేశీయములైన అచ్చులు, హల్లు లన్నియు పదాదిలో వచ్చును. బహువచనమున 'లు' వర్ణము దీని పదాంతమైన 'ల్' ను, ద్రుతము తప్ప తక్కిన పొల్లులు తెలుగు శబ్దములకు చివర రావు. [9]పదాదిని 'ఋ, ౠ' వర్ణములు సంధిలో 'ర, ల,' లతో సమానము. పదాంతమున కనిపించు 'ల్' వర్ణము బహువచనమును బోధించును.

---

5 ఆది శబ్దాంత వర్ణంబునంత్య శబ్దపూర్వవర్ణ వర్ణంబుతో గూడ బొత్తు చేర సంధి యగును [కావ్యా. చూ]

6. బా. వ్యా. సంధి. సూ. 1

7. కోరాడ రామకృష్ణయ్య, సంధి, పుట 17

8. 'స్వాత్రిశ్రీ', తెలుగు భాషా చరిత్ర, పుట 213.

9. బా వ్యా, ప్రకీర్ణ, సూ 1.
'పదాద్యంబులగు ఋ, ౠ వర్ణంబులు ర, ల తుల్యంబులు'

ఉదా :/ల్/ :

'నరుమాటల్ విని నవ్వుతో నుభయ సేనామధ్యమక్షోణితో' 1-220.
'మీరేతెంచిన జాడ గానక వగన్' .. ..
మీరాముల్ మఱదుల్ తనూజులు గురుల్
మీ సోదరుల్ బంధువుల్... ....10 పూ 976.
'మగువల్ సిక్కెతొల్లి వల్లభులకున్. ... ...10. పూ 993.
'మొరసెన్ విర్జరదుందుభుల్ జలరుహా మోదంబులై వాయువుల్....'
8-117.

పోతన భాగవతమున రేఫళ కారాంతములైన యుదాహరణములు లభ్యము కాలేదు

తెనుగున సాహిత్య దశ ప్రారంభమగు నాటికే పదములు అజంతము లుగా పరిణత స్థితిని పొందినవి అందువలన తెలుగున అచ్సంధి అధిక ప్రాముఖ్యమును పొందినది సంధికార్యములు రెండు విధము లుగ జరుగును

1. ప్రాతిపదికకు విభక్తి ప్రత్యయము పరమైనపుడు సంధి జరుగును.
2. [10]విభక్తి సంబంధములేని రెండు పదములకు సంధి జరుగవచ్చును. అప్పుడు ఒక వర్ణముగాని ఔపవిభక్తిక ప్రత్యయముగాని ఆగమ మగును. ప్రాతిపదికకు ప్రత్యయమునకు మధ్య సంభవించు దానిని పదమధ్య సంధి యందురు (Internal sandhi)

పదవనాడు	1-473
ఐదవయేట	10 పూ 487
నాలవ మాసంబు	3-992
మూడవ బాముని	10 పూ 133
రెండవ యర్థంబు	10 పూ 126

స్వతంత్ర శబ్దముల మధ్య సంభవించు దానిని పదాంత సంధి యందురు (external sandhi)

10. కోరాడ రామకృష్ణయ్య, సంధి, పుట 33

చెక్కుటద్దము	4-58
తవరియుండు	1-232
పసిడి యుయ్యెల	10 ఉ.180
ముద్దరాలు	9-72

2.1 0 సంధులు నాలుగు రకములు

1 అచ్చు + అచ్చు (Vowel + Vowel)
2 అచ్చు + హల్లు (Vowel + Consonant)
3. హల్లు + అచ్చు (Consonant + Vowel)
4. హల్లు + హల్లు (Consonant + Consonant)

పై నాల్గింటిలో మొదటిది స్వరసంధి, తక్కినవి హల్సంధులుగా నిర్ణయింపవచ్చును

2.1.1 అచ్చు + అచ్చు (Vowel + Vowel)

[11]స్వరసంహిత యందు (in vocalic junction) మొదటి పద మందలి అంత్యాచ్చు నియతముగ లోపించును.

ఓడు + ఇంచు	:	ఓడించు	4-95
చేరు + ఇక	:	చేరిక	7-101
తప్పు + ఇంచు	:	తప్పించు	3-419
మొదలు + ఎడు	:	మొదలెడు	1-341
రాజు + అట	:	రాజట	1-211

2.1.2 ఉదంతములు :

ఇందలి పూర్వపదములు ఉదంతములై, పర పదాది యందు అచ్చులు ప్రవర్తిల్లును ఉత్తున కచ్చు పరంబగునపుడు సంధి యగు.

[బా. వ్యా. సంధి 1]

-ఉ+అ-<అ	: నేరు+అదు	:	నేరదు	7-54
	పొమ్ము+అను	:	పొమ్మను	4-76
	ముగురము+అయ్యె	:	ముగురమయ్యె	4-20
	ఏమము+అది	:	ఏమమది	3-885

11. బా. వ్యా. సంధి సూ. 11

-ఉ+అ-<అ : ఎట్టు+అడిన : ఎట్టాడిన 7-144
తనరు+అరు . తనరారు 4-58
పొలుపు+అరు : పొలుపారు 3-795

-ఉ+ఇ-<ఇ : ఇంచు+ఇంచు : ఇంచించు 1-95

-ఉ+ఉ-ఊ : మృదు+ఉక్తులు : మృదూక్తులు 4-797
రఘు+ఉత్తమ . రఘూత్తమ 2-162

-ఉ+ఏ-<ఏ : పెక్కు+ఏండ్లు : పెక్కేండ్లు 8-70

-ఉ+ఒ-<ఒ : ఇరవు+ఒందు : ఇరవొందు 2-276
నేర్పు+ఒప్పు : నేర్పొప్పు 1-136
పొగడు+ఒందు : పొగడొందు 7-456

-ఉ+ఔ-<ఔ : విష్ణుడు+ఔన్ : విష్ణుడౌన్ 1-64

2.1.3 అదంతములు : అత్తునకు సంధి బహుళము

1. పోతన భాగవతమున సంధి జరిగిన రూపములు :

-అ+అ-<అ : చల్ల+అమ్మ : చల్లమ్మ 10.పూ 688
మేన+అల్లుడు : మేనల్లుడు 1-179
మిథిల+అను : మిథిలను 10.ఉ 1173

-అ+ఆ-<ఆ : పిన్న+ఆతడు : పిన్నాతడు 1-291
మూల+ఆధారము : మూలాధారము 4-653

-అ+ఉ-<ఉ : మిన్నక+ఉందు : మిన్నకుందు 9-386

-అ+ఎ-<ఎ : ఒక్క+ఎద : ఒక్కెద 9-93
వచ్చుట+ఎఱుగడు: వచ్చుటెఱుగడు 10.ఉ 1271

-అ+ఒ-<ఒ : పెద్దల+ఒద్ద : పెద్దలొద్ద 1-43
ప్రొద్దుపోక+ఒకనాడు : ప్రొద్దుపోకొకనాడు 9-1

సంధిరాక యడాగమము వచ్చిన రూపములు :

-అ+అ-<అయ : చేరిన+అట్టైన : చేరినయట్టైన 7-122

-అ+ఇ-<అయి : కలగక+ఇచ్చిన : కలగకయిచ్చిన 10 పూ 47
కావరక+ఇత్తున్ : కావరక యిత్తున్ 10.ఉ 834

-అ+ఉ-<అయు: లేనక+ఉన్న : లేనకయున్న 9-189

2. 'వరము యౌవరాజ్య మిచ్చితి కురువృద్ధ రాజులొద్ద' ఆది 6-121

'నీ తల్లిదండ్రులొద్ద ధృతిమన్నదానవే' అర 2-133

పై భారత ప్రయోగములను బట్టి పోతన సప్తమ్యర్థక ఒకారోపరి యకారమునకు సంధి జేసెను.

'తామర సనేత్ర లిండ్ల బందాలుగారె' అని అల్లసాని పెద్దన ప్రయోగము.[12]

'వివాహపర్వం నో సంధిరిక్తస్తత్సమ యోర్లుకి'

అని అథర్వణుడు దీని నంగీకరించెను.

దీని ననుసరించి పోతన ప్రయోగములు :

చిచ్చరమున్	1-283
పిన్నబిడ్డాటలు	10.పూ.1212
పుల్లావుకరంబు	9-38
మందావు	9-35

పై యాచ్ఛిక సమాసము లందలి యత్వసంధి పైన సూచించిన అథర్వణుని సూత్రము, భారత ప్రయోగములను బట్టి నిరభ్యంతరము చెల్లును.

3. [13]'బహుళ గ్రహణముచేత స్త్రీవాచక తత్సమ సంబోధనాంతములకు సంధిలేదు' అని సూరి సూత్రీకరించెను కాని పోతన భాషలో వీనికి సంధి కనిపించుచున్నది.

ముత్తవగు	9-724
మిత్రార్జున	1-370
మిథిలనుపురమున	10 ఉ.1177
నందనేటికి	9-437

12. వికృతి వివేకము సంధి కా. 4.

13. బా. వ్యా. సంధి సూ. 4.

'సంపదేటికి' అను దానికి 'సంపదయేటి' అను పాఠాంతరమున్నది. 'మిత్రార్జున' అను దానిని 'మిత్ర!+అర్జున!' అని రెండును సంబోధనాంతములుగా భావించుట యుక్తి యుక్తము.

'విజయ! ధనంజయ! హనుమ
ద్ధ్వజ! ఫల్గున! పాండుతనయ! నర! మహేం
ద్రజ! మిత్రార్జున! యంచును
భుజములు తలకడవ రాకపోతలఁజీరున్' 1-370

'దిక్కెవ్వఁడురోరి నీకు' 7-261 అని మఱియొక ప్రయోగమును గలదు. కనుక సంబోధనార్థక 'అ'కారమునకు సంధి పోతన కిష్టమే యని చెప్పవచ్చును.

'ముత్తవగు' అను ప్రయోగము ప్రామాణికము. స్త్రీవాచకముపై 'అ'కారమునకు సంధి అర్వాచీనులు కూడ చేసిరి పోతన కిది సమ్మతమే

[14]శ్రేష్ఠతా వాచకంబులగు నార్యాంబాద్యర్థక శబ్దంబులు పరంబులగుచో నన్ని యచ్చులకును సంధి నిత్యము' అని ప్రౌఢ వ్యాకర్త సూచించెను.
పోతన ప్రయోగములు : కద+అయ్య=కదయ్య 3-250

2.1.4. ఇదంతములు : ఇత్తునకు సంధి పాక్షికముగానగు.

పోతన ప్రయోగములు : సంధి జరిగినవి.

-ఇ+అ→అ :	ఒకటి+అడుగ	: ఒకటడుగ	10.ఉ.658
	దధీచి+అన	: దధీచన	10.ఉ.722
-ఇ+ఆ→ఆ :	పది+ఆరు	: పదారు	1-263
-ఇ+ఇ→ఇ :	పసిడి+ఇట్టి	: పసిడిట్టి	9-269
	వారి+ఇల్లు	: వారిల్లు	10 పూ 312
-ఇ+ఒ→ఒ :	మిక్కిలి+ఒదవ	: మిక్కిలొదవ	9-642
-ఇ+ఔ→ఔ :	పిశాచపతి+ఔట	: పిశాచపతౌట	10.ఉ.1255

14. ప్రౌఢ సంధి సూ. 1

సంధి జరుగనివి. యడాగమము వచ్చిన రూపములు :

ఇ+ఇ->ఇ : పురిటి+ఇంటి : పురిటియింటి 10.పూ.114

పురిటి+ఇల్లు : పురిటియిల్లు 10.పూ.137

2. ఏమ్యాదుల, ఇత్తునకు సంధి వైకల్పికముగానగు.

[బా. వ్యా సంధి. సూ. 5]

పోతన ప్రయోగములు : సంధి జరిగినవి :

ఏమి :	ఏమి+అంటివి	: ఏమంటివి	10.పూ.268
	ఏమి+అవి	: ఏమవి	9-342
	ఏమి+ఏమి	: ఏమేమి	10.పూ.278
అది :	అదది+అయ్యెను	: అదదయ్యెను	9-16

సంధి జరుగనివి – యడాగమము

ఏమి :	ఏమి+అనవుడు	: ఏమియనవుడు	9-13
	ఏమి+ఆనతి	: ఏమియానతి	9-159
ఇది :	ఇది+ఏమి	: ఇదియేమి	9-12

పోతనలో 'షష్ఠి' కి సంధి ఘటిత రూపములు మృగ్యములు.

8. అవి, ఎవ్వి అను సర్వనామముల ఇత్తునకు సంధి పోతన భాగవతమున కనిపించుట లేదు.

అవి+అటంచు	: అవి యటంచు	10.పూ.121
ఎవ్వి+అయిన	: ఎవ్వియైన	10 పూ 635

4. క్రియా పదంబులం దిత్తునకు సంధి వైకల్పికముగానగు.

[బా. వ్యా. సంధి. సూ. 6]

ఉత్తమ పురుష : బహువచనము

అతి తప్తంబైతిమి+ఇంక : అతి తప్తంబైతిమింక 7-75

5. [16]'మధ్యమ పురుష క్రియలం దిత్తునకు సంధి యగును'

అని సూరి సూత్రించెను. పోతన భాగవతమున మధ్యమ పురుష క్రియం యిత్తున కొకచోట తప్ప తక్కిన యన్నిచోట్ల సంధి కనిపించును.

అవతరించితి+ఈశ	: అవతరించితీశ	10 పూ.123
యోగ్యతవైతివి+ఇట	: యోగ్యతవైతివిట	7-379

10వ స్కంధ పూర్వభాగమునందొకచోట మాత్రమే సంధిలేని రూపము ప్రయుక్తమైనది.

తలతురంటివి యెట్లు దలతురు వారలు 10 పూ.488

ఇది పోతనగారిచే యని నిర్దుష్టముగ చెప్పవచ్చును. కాని యట్టి ప్రయోగము మరియొకచోట కానరామిచే ఇది లేఖక ప్రమాదమని భావించుట కవకాశమున్నది. 'తలంతురంటివదెట్లు తలంతువారలని' ఇది తేలికగా దిద్ద దగియుండుట కూడ ఈ భావమును దృఢపరచుచున్నది.

6. 1. క్త్వార్థంబైన యిత్తునకు సంధి లేదు.

[బా. వ్యా. సంధి. సూ. 8]

పోతన ప్రయోగములో సంధి వచ్చిన రూపములు గలవు.

-ఇ+అ-7అ :	కంటిమి+అందురు	: కంటిమందురు	10.పూ.128
-ఇ+ఆ-7ఆ :	కూడి+ఆడు	: కూడాడు	3-106
-ఇ+ఇ-7ఇ :	కదిసి+ఇట్లు	: కదిసిట్లు	3-647
	కోసి+ఇచ్చె	: కోసిచ్చె	10.ఉ.724
	తగిలి+ఇట్లు	: తగిలిట్లు	10.ఉ.595
	నిలిచి+ఇట్లు	: నిలిచిట్లు	4-45
-ఇ+ఉ-7ఉ :	ఒదిగి+ఉండి	: ఒదిగుండి	10.ఉ.1237
-ఇ+ఎ-7ఎ :	ఎఱిగి+ఎఱిగి	: ఎఱిగెఱిగి	10.ఉ.931
	పుట్టి+ఎన్నడు	: పుట్టెన్నడు	10 పూ.1217
-ఇ+ఏ-7ఏ ;	ఎఱిగి+ఏమి	: ఎఱిగేమి	3-777

15. బా. వ్యా. సంధి. సూ. 7.

వీనిలో నకర్ణాద్వ్యరకముల్తైన సంధులు వ్యాకర్తలు అంగీకరించిరి 'క్వాపి నవర్ణేద్వ్యక్యతే' [సూత్రాంధ్ర వ్యాకరణము సంధి పుట 3] అని సూరి సూత్రీకరించెను

వెలచిట్లంబుధినాధనందనలు విర్వ 5-88

వెలసిట్లంబుధినాధనందనులు కొన్ని ముద్రణ ప్రతులలో దిద్దుబాటు దీనిబట్టి నకర్ణాద్వ్యరకత్వమున క్వార్త్రైక రమునకు సంధి విధించుట పోతన కిష్టముగాదని ధూళిపాళ శ్రీరామమూర్తి "మదాంధ్ర భాగవతానుశీలన" వలన తెలిసిరి ఈ సంధి 1, 2, 7, 8, 9 స్కంధములందు కనిపింపకుండుట ఆశ్చర్యమును కలిగించును ఇట్టి సంధి కవకవుల ప్రయోగములందు కపిపించును

ఏతెంచాదగించె	బన	5-293
కలదన్న వారికి గలిగుండువాడు		6-826

2 సంధిరాని రూపములు యదాగమము వచ్చినవి అరుదుగా కనిపించును

ఏగి+అవట	ఏగియవట	3-4
కోరి+ఇచ్చె	కోరియిచ్చె	10 ఉ 47
చేసి+అర్చు	చేసియార్చు	10 ఉ 18
తనరి+ఉండు	తనరియుండు	1-232
తెచ్చి+ఇచ్చు	తెచ్చియిచ్చు	10 పూ 456

7 షష్ఠీ సమాసమున ఇకర్వసంధి

ఒకబోటి+ఇంట	ఒకబోటింట	10 ఉ 627
వారి+ఇండ్లు	వారిండ్లు	1-371
వారి+ఇల్లు	వారిల్లు	10 పూ 312
వీరి+ఇంట	వీరింట	10 పూ.312

'ఒకబోటింట' అను ప్రయోగము పోతనది కాకపోవచ్చు ఈ సంధి రూపములు వన్నయ, తిక్కనలచే ప్రయోగింపబడలేదు శ్రీనాథాది మహాకవు లిట్టి ప్రయోగములు చేసిరి

మగని+అలి 'మగనాలి సరిపోల్పఁ దగదు విధవ' కాశీ 2-83

దివి+అంఘ్రులు 'దివంఘ్రులు' శృం నై 3-202

8 ఇత్తునకు బహువచనంబు పరంబగునపు డుత్వంబగు బా వ్యా ॥ తత్సమ 45

గిరి + లు గిరులు 10. భా. 400

అచ్చులు పరస్పర ఆకర్షణముచే పరమైన అచ్చు రూపమునే పొందును

2 1 5

1 అన్ని దీర్ఘాచ్చులకు పరమైన అచ్చునకు ముందు 'య' డాగమము వచ్చును

-ఆ+అ-<అయ	. నా + అందు	నా యందు	1-106
ఆయా	. మా + అంగీకృత	మాయాంగీకృత	1-206
-ఆ+ఈ-	. ఆ + ఈశు	ఆయీశు	2-85
-ఈ+అ-	నీ + అంఘ్రి	నీయంఘ్రి	8-385
	నీ + అనుజ్ఞ	నీయనుజ్ఞ	9-12
-ఈ+ఇ-	ఈ + ఇరువురు	ఈ యిరువురు	3-554

2 ఏకార్థకమైన- ఎ మీది అచ్చునకు ముందు యడాగమము వచ్చును

-ఎ+ఏ-	అలదె + ఏ	అలదె యే స్థలంబులు	7-34
-ఎ+ఆ-	వారలె + ఆ	వారలె యాదిశ	3-598

2.2.0 అచ్చు + హల్లు (Vowel + Consonant)

ఆ : దూరవర్తి సర్వనామాంగము
(remote demonstrative base)

ఈ : సమీపవర్తి సర్వనామాంగము
(Proximate demonstrative base)

ఏ : ప్రశ్నార్థ సర్వనామాంగము (interrogative base)

2.2.1. అ, ఈ, ఏ అను సర్వనామములు త్రికంబు నాబడు
[బా. వ్యా. సమాస. 4]

త్రికము మీది యసంయుక్త హల్లునకు ద్విత్వంబు బహుళంబుగా నగు [బా వ్యా సమాస 14]

ద్విరుక్తంబగు హల్లు పరంబగునపుడు ఆచ్ఛికంబగు దీర్ఘంబునకు హ్రస్వంబగు [బా. వ్యా. సమాస 13]

అ + చోట	అచ్చోట	10.ఉ 113
అ + మూటి	అమ్మూటి	4-541
అ + విదురు	అవ్విదురు	3-348
ఈ + కాలము	ఇక్కాలము	3-461
ఈ + తెలుంగ	ఇత్తెలుంగు	3-213
ఈ + మగువ	ఇమ్మగువ	10 పూ 315
ఏ + విధానము	ఎవ్విధానము	8-353

[అ] మహాప్రాణ స్పర్శముతో సాధారణముగా ద్విత్వము నొందును

ఈ + భంగి	ఇబ్భంగి	3-757
ఏ + భంగి	ఎబ్భంగి	7 - 20

[ఆ] సంధి వికారకమగు యకారము పైవాని వలె ద్విత్వము పొందుచున్నది.

అ + ఉవిద	అయ్యువిద	9-621
ఏ + అది	ఎయ్యది	1-44
అ + ఇంతి	అయ్యింతి	10.ఉ 974

2 2 2 హల్లు పరమైనపుడు పదాంతములయి యసంయుక్తంబులయిన డు, ము, లు, రుల యత్వంబునకు, - టి వర్ణ మందలి ఇత్తునకు లోపంబు పాక్షికముగా నగును

–ద్ :

[ద్క] :	పీడు + కావి	పీడ్కావి	10 ఉ 811
	పీడు + కొలువు	పీడ్కొలువు	10 ఉ 1132
[డ్త] :	కోడు + తెమ్పు	కోడ్తెమ్పు	10 ఉ.370
[డ్ప] :	కీడు + పాటు	కీడ్పాటు	3-662

–న్ :

[న్గ]	కను + గవం	కన్గవం	10 పూ 1220
[న్మ] .	మేను + మఱచు	మేన్మఱచు	8 – 740

–ర్ :

[ర్క] .	మూరు + కొను	మూర్కొను	7 – 102

–ల్ :

[ల్క] .	మేలు కాంచు	మేల్కాంచు	4-758
[ల్ద]	నలు + దిక్కులు	నల్దిక్కులు	4-103
[ల్ప] :	కోలు + పడు	కోల్పడు	1-173
	పాలు + పడు	పాల్పడు	3-407
[ల్మ] .	నలు + మూలు	నల్మూలు	7-271
[ల్వ] .	వెలు + వడు	వెల్వడు	3-435

2.2 3 ప్రథమ మీది పరుషములకు గసడదవలు బహుళముగా నగు,

[బా వ్యా సంధి 13]

1. పై సంధిగతములైన మార్పులు పోతన భాగవతమున కలవి

క > గ .	విప్పులు + క్రిక్కు	విప్పులు గ్రిక్కు	10 ఉ.939
చ > స	క్రొవ్వు + చూపు	క్రొవ్వుసూపు	8-104
	మహిమ + చెదర	మహిమసెదర	10 పూ 984
త > ద	వెలి + తమిక్కి	వెలిదమిక్కి	10 ఉ 1211
ప > వ	[సిద్ధారక ప్రయోగములు]		

63967

మొలు + పెట్టు మొలుపెట్టు 9-408
సిగ్గు + పడు సిగ్గుపడు 9 338
ముక్తి + పడు ముక్తిపడు 9-711

[విర్ధారక ప్రయోగములు కావివి]

విద్రి + పోవు విద్రపోవు 7-53
పాలు + పెట్టు పాలుపెట్టు 8-39
మునుగు+పడు మునుగుపడు 10 పూ 811

కొన్ని యెడల ద్వంద్వసమాస పదంబుమీది పరపదములకు పదవలు గావంబడవు [పౌఢ సంధి 6]

పోకవ ప్రయోగము

రాక + పోకలు రాకపోకలు 10పూ 109

2. సంఖ్యా వాచకములమీద గసడదవాదేశము వచ్చిన రూపములు :

ఇరు + కడలు ఇరుగడలు 10 ఉ 401
ఇరు + వది ఇరువది 10 ఉ 64
ఎను + పది ఎనుబది 10 ఉ 278
నను + పది నలువది 9-156

3 ఏ వార్తికము పిమ్మట నీ మార్పు కనిపింపదు

చమనె + తరంగిణులకు · చమనె తరంగిణులకు 7-150
వలువె + చెపుమా వలువచెపుమా 4-549

4 [16] ద్వంద్వసమాస పదంబు పయి పరుషములకు గసడదవలగు అవి మారి స్వీకరించెను

త > ద : అన్న + తమ్ములు . అన్నదమ్ములు 10 పూ 1122

5 కొన్ని శబ్ద పల్లవములందు గసడదవా దేశము వచ్చును

అరుగు + తెంచు అరుగుదెంచు 3-540
ఏగు + తెంచు ఏగుదెంచు 3-17
చక్కు + చేయు చక్కుసేయు 10 పూ 1544

---

16 బా వ్యా సంధి.15

2 2 4 పద్యాదులు పరంబులగునపుడు మువర్ణకంబునకు లోప పూర్ణ బిందువులు విభాషనగు (బా వ్యా సంధి 46)

కల్లడము + పడు	కల్లడపడు	1-399
పదము + పడి	పదంపడి	2-105
భయము + పడి	భయపడి	8-212

2.3.0 హల్లు + అచ్చు [Consonant + Vowel]

ద్రుతమగు పొల్లునకారము సంధి లోపించినపుడు అర్థమునం దెట్టి మార్పును ఉండదు ద్రుతాంతములైన పదములు ద్రుత ప్రకృతికములు

2 3 1 ప్రథమేతర విభక్తి శత్రర్థక చువర్ణంబులందున్న యుకారంబునకు సంధి వైకల్పికముగానగును (బా వ్యా సంధి 2)

-ఉ + అ -> అ అంచున్+అలిగి పలికెనంచలిగెదవేని 10 పూ.42
లేచుచున్ + అనవరతంబు లేచుచనవరతంబు
10 పూ 85

- ఉ + ఆ -7 ఆ అంచున్ + ఆలాపించు అంచాలాపించు
10 పూ 256

-ఉ + ఇ -> ఇ వర్తింపుచున్+ఇట్లున్న వర్తింపుచిట్లున్న 2-224
-ఉ + ఒ -> ఒ మూపురమనుచున్ + ఒలగందు
మూపురమంచొలగందు 3-414

2 3 2 ద్రుత పరకస్వరమునకు ద్విత్వము వచ్చును
నోవాద్విత్వం క్వచి ల్లిప్తః పరప్రాణేన సంగతే
ద్రుతాద్ధ్రిత . క్వచిద్యాత్ర దృశ్యతేకవిభాషితే
(వికృతి అజ 28 కా) ఇట్టి అథర్వణీయ వివరణమువలన, భారత ప్రయోగములవలన ద్విత్వాకారము దప్పనరాదు అనంతుడు, అప్పకవి వీనిని దున్నంధులనిరి అన్నిష్టపతినూడియున్న దాని ఆది వ 3-140
పందిని యన్నేటి తరంగలన్ ఆది వ 8-79
వీనియందు అన్+ఏటి, అన్+ఇష్ట అని విడదీయుట కవిసమ్మతమని బాల వ్యాకరణమతము కాని పూర్వ రూపము 'అన్న' అని పఠించినచో

ఈ చర్చకు తావులేదు నాచనసోముడు, అల్లసాని పెద్దనలు ఈ ద్విత్వన కార సంధికి చెందిన రూపములు వాడిరి

కోయణ లోచను దాకెన్నాయత శరవర్షమొప్ప (ఆకెన్+ఆయత)
ఉ హరి 6-207

రతి పయ్యెదకున్నమపైన చేతులన్నవి మను చ 2-53
(పయ్యెదకున్+అమపైన)

చిన్నయసూరి ఈ ప్రయోగములను గ్రహింపలేదు కాని ప్రౌఢ వ్యాకర్త దీని నంగీకరించి[17] కొన్ని యెడల ప్రామాణిక ప్రయోగంబులం బ్రుతంబున కచ్చు పరంబగుచో ద్విత్వంబు చూపబ్డెడిలని తెలిపెను.

పోతన భారతాది ప్రయోగములను దృష్టియందుంచుకొని ఈ ద్విత్వనకార సంధినధికముగా ప్రయోగించెను భాగవతమందలి ప్రయోగములు

-న్+అ- : అధర్మమున్నడచు : అధర్మమున్+అడచు 2-198
అచ్యుతున్నఘుని అచ్యుతున్+అనఘుని 3-844

-న్+ఆ : ధృతిమంతులకున్నాయు . మంతులకున్+ఆయు 4-213
పెలుచవ్వాలోతు : పెలుచన్+ఆలోతు 10 ఉ 521

-న్+ఈ- : నమస్నీశ్వరున్ నమన్+ఈశ్వరున్ 1-123
వి త్తమేమియున్నీవి తెలుంగు : వి త్తమేమియున్ +
ఈవి తెలుంగు 10 ఉ 1019

-న్+ఉ- : పూరింపుమున్నువిదా పూరింపుమున్+ఉవిదా 10 పూ 771
ప్రేవలెకున్నుద్ధవా ప్రేవలెకున్+ఉద్ధవా 10 పూ 1440

-న్+ఊ- : మఱియున్నూహించి మఱియున్+ఊహించి
10 పూ.1228

-న్+ఎ- మాటలన్నెఱుకల · మాటలన్+ఎఱుకల 8-78
విరోధికిన్నెదురు . విరోధికిన్+ఎదురు 10 ఉ 916

---

17 ప్రౌఢ సంధి 3

-న్+ఏ- : ఒప్పన్నేగి . ఒప్పన్+ఏగి 10 ఉ 1190

పంచన్నేటికి : పంచన్+ఏటికి 8-186

-న్+ఐ- : పాషండులన్నైన 2-193 పాషండులన్+ఐన

బాలుడున్నైన 4-26 బాలుడున్+ఐన

-న్+ఒ- ఉండవలయున్నొప్పగ ఉండవలయున్+ఒప్పగ 8-172

-న్+ఓ- . ఈ మల్లులకున్నోచెల్ల ఈ మల్లులకున్+ఓచెల్ల

10 పూ.135

కదియన్నోహో : కదియన్+ఓహో 10 ఉ 1243

2 3 3 పెన్వాదుల కడ హల్లునకు ద్విత్వము వచ్చిన రూపములను గలవు పెనునకు పర్యాయరూపము పెన్

పెన్+ఇక్క : పెన్నిక్క 1-11

పెన్+ఉద్దులు పెన్నుద్దులు 10 పూ 730

పెన్+ఉరము : పెన్నురము 10 పూ 235

దీనినే ప్రౌఢ వ్యాకర్త కర్మధారయమున పెను శబ్దము తుది హల్లున కచ్చు పరమగునపుడు కలుగా ద్విత్వము కనబడునని (ప్రౌఢ సంధి 9) సూచించెను.

2.3.4 అకిరర్థక - ఎడున్ ప్రత్యయమునకు అచ్చు పరమగునప్పుడు మకార మాదేశమగును

పాపెడున్+అంచు . పాపెడుమంచు 3-313

2.3.5 ధ్వన్యను కరణమందలి అంతిమ హల్లునకు అచ్చుపరమైన ద్విత్వము వచ్చును

ఘల్+అని . ఘల్లని 8-393 10 పూ 368

జల్+అని : జల్లని 10 ఉ 62

ఝమ్+అని · ఝమ్మని 10 పూ 601

హుమ్+అని : హుమ్మని 8-55

హుమ్మనుచు 10 పూ 517

హుమ్మంచు 8.62

2.40 హల్లు + హల్లు (Consonant + Consonant)

హల్లుకు హల్లు పరమగునపుడు వచ్చు సంధిని హల్సంధియందురు తెలుగు హల్సంధికి సంస్కృత హల్సంధికి భేదమున్నది ప్రాచీన ద్రావిడభాషలు హలంతములు అట్లే తెలుగున కొన్ని హలంతశబ్దములు గలవు హల్లుకు హల్లు పరమగునపుడు సంయోగము వచ్చును

మూఁడ్+మూర్తుల ముమ్మూర్తులు 8-669

మొదటి పదము పంకమందుగల హల్లు లోపించుట పరపదమందలి మొదటి హల్లు ద్విత్వము పొందుట గమనింపదగినది క్రమముగా పిట్టి మార్పు అజంతములపై హల్లు చేరినపుడు సంభవించును

పీడ్ (పీడ) + కొలుపు . పీడ్కొలుపు 10 పూ 211

కోల్(కోలు) + పడు . కోల్పడు 10 ఉ 752

పదాంతమందలి అచ్చునకు లోపము గలిగి పిమ్మట పూర్వమువలె హల్సంధి జరుగుచున్నదని భావము

2.41 తెలుగునందు ద్రుతమగు పొల్లు నకారము శబ్దాంతమున వచ్చుచున్నది ఈ ద్రుతమునకు పరుషములు పరమైన సరళములుగా మారును దీనినే సూరి ద్రుతప్రకృతికముమీఁది పరుషములకు సరళములగు [బా వ్యా సంధి 6] అని సూత్రించెను ఇదియే సరళాదేశ సంధి ఇందుగల 'న' పై కల్పికముగ లోపించును లోపించిన ద్రుతము లేఖనమున అర్ధానుస్వారముగ గుర్తింపబడుచున్నది

క > గ .	వేడ్కన్+కొలుచు	వేడ్కఁగొలుచు	1-56
	సన్నపున్+కిన్క	సన్నపుఁగిన్క	10పూ 1637
	పటికంపున్+కంబళముల్	పటికంపుఁగంబళముల్	10 ఉ 602
	సింగపున్+కొదమ	సింగపుఁగొదమ	10 పూ 291
చ > జ	కల్గన్+చేయు	కల్గఁజేయు	4-284
	చేయన్+చాలక	చేయఁజాలక	10 పూ 249
	గారవపున్+చూపుల	గారవపుఁజూపుల	10 పూ 657

క 7 ద	కూంన్+కమ్మ	: కూంఁదమ్మ	10 పూ 930
	చల్లన్+కనము	చల్లఁదనము	18-136
	పొపపున్+కృష్ణ	పొపపుఁదృష్ణ	9-575
ప 7 బ	ఎదన్+పాపు	ఎదఁబాపు	1-325
	కట్టన్+పంపు	కట్టఁబంపు	7-198
	పువ్వున్+పోడి	పువ్వుఁబోడి	1-268
	ముద్దున్+పల్కులు	ముద్దుఁబల్కులు	10 పూ 265

242 క్రియాపదంబునందలి తుది హల్లునకు హల్లు పరంబగునపుడు మీది హల్లుతో కలిసి వచ్చును

కన్+కొను కన్గొను 10 ఉ 1255

243 [18]సమానాధికరణంబగు ముత్తరపదంబు పరంబగునపుడు మూడు శబ్దము ధుర్వర్ణంబునకు లోపంబును మీది హల్లునకు ద్విత్వంబునగు

ముల్లోకములు 4-271

[19]కొన్నియెడల వవర్ణంబుపరంబగునపుడు పూర్వపదాంత్య దకారంబు వకారంబగునని ప్రౌఢ వ్యాకర్త సూచించెను

మూడు+నూరు మున్నూరు 9-262

25.0 ఆగమ సంధులు (AUGMENTS IN SANDHI)

సంధిలేనిచోట స్వరంబుకంటె పరంబయిన స్వరంబునకు యడాగమంబగు (బా వ్యా సంధి 3) నని సూరి సూత్రీకరించెను సంయుక్త పద నిర్మాణమున కొన్ని వర్ణములు ఆగమములుగా వచ్చును. అవి -లి -టు -మ్మ, -పు, -ము, -రు

---

18 బా వ్యా 17

19 ప్రౌఢ సంధి 15.

2 5 1౯ - అలిగాగమము . (అందుల, అందలి)

[20]అంద్వాదుల కలిగాగమంబు సమాసంబునందగు నని సూరి సూత్రించెను

పోతన ప్రయోగములు 'ద నుజారి లీలావతారంబులందలి శౌర్య కర్మముల సద్గుణములు' 7-240

'వామదేవుని యందలి ప్రేమయు' 7-239

'హయందుల పక్షపాతంబుగాదు' 7-360

విష్ణుదేవుని యందులంబక్షపాతంబుగాదు" 7-239

2 5 2 టుగాగమము

[21] కర్మధారయంబులందుత్తునకచ్చు పరంబగునపుడు టుగాగమంబగునని సూరి సూత్రించెను

పోతన ప్రయోగములు

ఎక్కు+అద్దంబు	. ఎక్కుటద్దంబు	9-65
చూపు+అంపర	చూపుటంపర	8-405
చెక్కు+అద్దము	చెక్కుటద్దము	10 పూ 1082
తప్పు+అడుగులు	. తప్పుటడుగులు	8-183
బెడిదపు+అంపర	. బెడిదపుటంపర	10 పూ 185

2 [22]కర్మధారయంబునందు పేర్వాదిశబ్దములకచ్చు పరంబగునపుడు టుగాగమంబు విభాషనగునని సూరి పేర్కొనెను

టుగాగమము వచ్చిన రూపములు .

అలరు+అమ్ముల	అలరుటమ్ముల	9-609
చిగురు+ఆకుల	చిగురుటాకుల	10 పూ 609

20 బా వ్యా సంధి. 44

21. బా వ్యా సంధి. 28

22 బా వ్యా సంధి. 29

టుగాగమమురాని రూపములు :

చిగురు+ఆకు	: చిగురాకు	9-389
పొదరు+ఇంటిలో	: పొదరింటిలో	10 పూ 1032
పేరు+అడవి	: పేరడవి	9-24
పేరు+ఉరంబు	· పేరురంబు	3-666

చిగురాకు అను టుగాగమ రహిత రూపము నన్నయ, తిక్కనలో గన్పింపదు నాచనసోముడు 'చిగురాకు జొంపంబని [ఉ హరి 5-56] ప్రయోగించెను పోతన ప్రయోగములకిది ఆకరము పోతనయందు పేరు శబ్దమునకు టుగాగమము చేయలేదు [పేరడవులందు, పేరురము] దీనికి కారణము భారతప్రయోగములు లేకపోవుటయే

3. పెక్కు శబ్దమునకు టుగాగమము వచ్చిన రూపములు పోతన భాగవతమునలేవు

   పెక్కు+అర్థములు : పెక్కర్థములు 3-132

   దీనికి మూలము తిక్కన ప్రయోగము 'పెక్కెడల' కావచ్చు

4. పోతన సంఖ్యా వాచకములకు టుగాగమము చేయలేదు

   ఏడు+అహములు : ఏడహములు 1-505

5 షష్ఠీసమాసమునందు టుగాగమము వచ్చిన రూపములు పోతనలో గలవు.

   చూపు+అంవలు – చూపుటంవర 8-405

   పువ్వు+అంవర – పువ్వుటంవర 9-388

2.5 3 మగాగమము ·

1. ఉదంతమగు తద్ధర్మార్థ విశేషణమునకచ్చు పరమగునపుడు మగాగమంబగు బా వ్యా సంధి 33

   కారగెడు+అశ్రుపూరములు : కారగెడునశ్రుపూరములు 4-77

   పుట్టెడు+ఎరిగింపు – పుట్టెడు నెరిగింపు 1-45

   వరిపెడు+అనఘాత్మక – వరిపెడున నఘాత్మక 3-303

2 షష్ఠీ సమాసమునం దుకారమునకు అచ్చు పరమగునపుడు మగాగమం బగు.

చేదురు+కొండలు : చేగురుఁగొండలు　　10 ఉ 742

3 సమాసంబులయందంతంబులగు స్త్రీ సమంబులకుం బుంపులకుం బరుష సరళంబులు పరంబులగునపుడు మగాగమంబగు (బా వ్యా సంధి 25)

కట్టు+పంపు	కట్టుఁబంపు	7-198
నెయ్యంపు+చూపులు	నెయ్యంపుఁజూపులు	1-248
పిసుగు+పెంటలు	. పిసుగుఁబెంటలు	10 ఉ 519
ముద్దు+పల్కులు	ముద్దుఁబల్కులు	10 పూ 265
పన్నపు+కిన్క	పన్నపుఁగిన్క	10 పూ 1637

కొన్నిచోట్ల పదాంతమైన ఉత్తునకు సరళములు పరమైనను మగాగమము రాదు

ఉత్తరపు + గాలి +	ఉత్తరపుగాలి	10 పూ 799
ఉత్తరపు+ దిశ	ఉత్తరపుదిశ	10 ఉ 710

4 [23] ఉదంతస్త్రీ సమంబులకు మ-బుంపులకు నచరితగుణ వాచకంబులకును తనంబు పరంబగునపుడు మగాగమంబగు నని సూరి పేర్కొనెను

చల్లని + తనము	: చల్లఁదనము	8-156
పదును + తనము	: పదునుఁదనము	4-422

పుంపులకుదాహరణములు కవిపించుట లేదు.

5 ఉదంతములకు అందు వర్ణకము పరంబగునపుడు నుగాగమంబగు

కార్చిచ్చు + అందు	కార్చిచ్చునందు	9-40
పవనంబు + అందు	పవనంబునందు	4-767
లోకము + అందు	: లోకమునందు	10 పూ. 1143

6 ఉదంతములకు కు, కై వర్ణకంబులు పరంబగునపుడు నుగాగమంబగు

అడుగు + కు　　. అడుగునకు : అడ్గునకు　　7-160

---

23. బా వ్యా సంధి 35.

ఉద్యానవనము + కున్   ఉద్యానవనమునకున్   10 ఉ 454
ప్రభావము + కు   : ప్రభావమునకు   10 ఉ 816
విరహము + కు   విరహమునకు   3-145
అనుగ్రహము + కై   · అనుగ్రహమునకై   3-295

నుగాగమములేని రూపములను పోతనలో గలవు.

ఆత్మసదనము + కు + అరిగెన్   ఆత్మసదనము కరిగెను
3-409

భూతలము + కు   భూతలముకు   9-218
వనము + కు   వనముకు   4-358
పరిహారము + కై   పరిహారముకై   3-955
మోక్షము + కై   : మోక్షముకై   3-861

కు వర్ణక పరకత్వమున కవిత్రయము వారిలో నుగాగమము నిత్యము
అథర్వణుని మతమున నుగాగమము ప్రాయికము
సర్వేషా మేవచో దంత శబ్దానాం కౌ పరేభవేత్
నుంప్రాయః సాదృశాకారాచ్ఛసర్వ సంజ్ఞకనప్మతేః
చిన్నయసూరి మతమున నుగాగమము నిత్యము ప్రౌఢవ్యాకర్త
నుగా గమాభావమును సూత్రీకరించెను   [ప్రౌఢ శబ్ద 197]
నుగాగమాభావమునకు మహాకవుల ప్రయోగములు
సంగరంబవిన మత్సవమున కేగెదు క్రియసాంతవకనవియెడి కురు
లార   [ఉ హరి 6 140]
కమఠాదపు కెగసి   [భాస్కర సుందర 382]
పదునదనంబుకోర్చి   [భార కర్ణ 2 299]
దుమంతంబునకున్ వలన ప్రత్యయములు పరంబగునపుడు నిగాగ
మము వైకల్పికముగ వచ్చును

దక్షుడు + న్   - దక్షునిన్   4-109
పయోధినాథుడు + న్ - పయోధినాథునిన్   3-617
హయగ్రీవుడు + న్ - హయగ్రీవునిన్   8-732
అతడు + వలన   - అతని వలన   - 4-257

8 కంటె వర్ణక పరకత్వమున నగాగమము

పోతన ప్రయోగములు

భూర్భువస్స్వర్లోకములకంటె 3-352

కంటె నందు వర్ణకంబులు పరంబులగునపుడు గొన్నియెడల నను హత్తులకు నగాగమంబగు [ప్రౌఢ శబ్ద 20] నని ప్రౌఢవ్యాకర్త తెలిపెను

2 5 4 పుగాగమము

[24]తామర కాకుపరంబగునపుడు పుగాగమంబగునని ప్రౌఢ వ్యాకర్త సూత్రీకరించెను

తామర + ఆకు తామరపాకు 9-390

2.5.5 ముగాగమము

[25]ధ్వన్యనుకరణ శబ్దములకు అను ధాతువు పరమైనపుడు కొన్ని యెడల ముగాగమము వచ్చునని ప్రౌఢ వ్యాకర్త తెలిపెను

కల కల + అని . కలకలమని 10 ఉ 999

గుటుకుగుటుకు + అని గుటుకుగుటుకుమని 10 పూ 225

చిదుకు చిదుకు + అని చిదుకు చిదుకుమని 10 పూ 755

2 5 6 రుగాగమము

1 పేదాది శబ్దంబులకాలు శబ్దము పరంబగునపుడు కర్మధారయంబు నందు రుగాగమంబగు [బా వ్యా సంధి 30]

పోతన ప్రయోగములు

కొమ + ఆలు కొమరాయి 9-72

ముద్ద + ఆలు ముద్దరాలు 9-72

జవ + ఆలు జవరాలు . 9-72

సుద్ద + ఆలు సుద్దరాలు 9-355

---

24 ప్రౌఢ సంధి 17

25 ప్రౌఢ సంధి 19

2 కర్మ ధారయంబు సందర్భమంబులకాలు శబ్దము పరంబగుసప్పుడ ర్వంబున కుత్వంబును రుగాగమంబునగు బా వ్యా సంధి 31

ప్రియ + అలు	ప్రియురాలు	9-23
రక్కస + అలు.	రక్కసురాలు	10 పూ 423

2.6.0 ఆదేశములు

పోతన భాగవతమున -పు, -ంపు, -ట్టు అను వర్ణములు ఆదేశములగును

2.6.1 పుంప్వాదేశము .

1 కర్మధారయంబులందు మువర్ణకంబునకుంబుంపులగు

[బా వ్యా సంధి. 32]

కవ్వము + కొండ	కవ్వపుగొండ	8-200
సన్నము + నడుము	సన్నపునడుము	9-306
బలవంతము + దైవము	బలవంతపు దైవము	8-200
ప్రాయము + కొమరుడు	ప్రాయంపుగొమరుండు	9-176
పారము + ముద్ద	పారంపుముద్ద	10 పూ 1303

2. కొన్ని యెడల షష్ఠీ సమాసమునందలి మువర్ణకంబునకు పువర్ణ మాదేశమగును

ఉత్తరము + గాలి	ఉత్తరపుగాలి	10 పూ 799
ఉత్తరము + దిశ	ఉత్తరపు దిశ	10 ఉ 710

2.6.2 ద్విరుక్త టకారాదేశసంధి .

26 కుఱు, చిఱు, కడు, నడు, విడు శబ్దముం అచల శచ్చు పరంబగు నపుడు ద్విరుక్తట కారంబగు నని సూరి సూత్రీకరించెను.

కడు + అలుక	కట్టలుక	7-59
విడు + ఊర్పులు	విట్టూర్పులు	9-520

2 7 0 ఆమ్రేడితములు (Diteratives)

ద్విరుక్తము యొక్క పర రూపము ఆమ్రేడితము తెలుగున విధి సహజము

---

26 బా వ్యా సంధి 12.

2 7.1 అందదుకు ప్రకృతులు యథా ప్రయోగంబుగ గ్రాహ్యంబులు
[బా వ్యా సంధి 42]

తుముదు + తుమురు తుత్తుమురు 1-287
ఇల్లు + ఇల్లు ఇల్లిల్లు 10 పూ 212
చెర + చెర చెచ్చెర 1-253

2 7 2 కొన్ని యెడల అంతిమాక్షర లోపము కనిపించు చున్నది
పోకుము + పోకుము . పోకపోకుము 10 పూ 1022

2.8 0 ప్రాదుల సంధి

2.8 1 [27] సమానంబుసంబ్రాతాదుల తొలియచ్చుమీది వర్ణంబులకెల్లలోపంబు
బహుళంబుగానగునని సూరి పేర్కొనెను పోతన ప్రయోగములు

పూవు + బోడి పూబోడి 10 ఉ 183
లేత + జెమట లే జెమట 10 ఉ 333
లేత + వగవు లేవగవు 10 పూ.917

2 8 2 ఉక్తశేషంబునకుంబరుషంబులు పరములగునపుడు మగాగమంబగు
నని సూరి తెలిపెను [బా వ్యా సంధి 37]

పూ + బోడి పూబోడి 10 ఉ 183
లే + జెమట లేజెమట 10 ఉ 333

2.8 3 పరుషేతరంబులు పరంబులగునపుడు మగాగమ ప్రాప్తి లేమింజేసి
వానికి ద్విత్వంబగు

క్రొత్త + కారు క్రొక్కారు 1-431
క్రొత్త + తలుకు క్రొత్తలుకు 8-266
క్రొత్త + మావి · క్రొమ్మావి 9-514
క్రొత్త + మెరుగు క్రొమ్మెరుగు 1-285

2 8. 4 అన్యంబులకు సహిత మిక్కార్యంబులు కొండొకచో గానంబడి
యెడి [బా వ్యా సంధి 39]

తొమ్మిది + పది తొంబది 3-986

27. బా వ్యా సంధి 36

నెఱ + మనము . నెమ్మనము 3-85
నెఱ + మొగంబు . నెమ్మొగంబు 8-304

29.0– ఇతరములు

291 మొదటి పదమందలి చివరి యక్షరము, రెండవ పదము తొలియక్ష
రము సమానమైన రెండు పదముల కలయికలో మొదటిది లోపించి
నట్లు కనిపించును

ఇన్ని + నాళ్లు : ఇన్నాళ్లు 10 పూ 1389
కను + నీరు , కన్నీరు 10 పూ 161
కొన్ని + నాళ్లు : కొన్నాళ్లు 9-549

292 తచ్ఛబ్ద వకారమునకు లోపము
వైష్ణవ తేజోంశమున బుట్టి వారట 10 పూ 1227
క్షితిరక్షింపఁ బనిచినారు 10 పూ 872
ఇట్టి తచ్ఛబ్ద వకారలోపము నన్నయలో గానరాదు తిక్కనాదులలో
కనిపించును
'కల్పించినాడఁగావున' ద్రో 2-170
'శాంతి భావమున కలిగినారు' అను 5-97
నన్నయలో నీలోపము అట్టి, ఇట్టి శబ్దములలో కనిపించును
సేనలు వెట్టిన యట్టి వైరి ఆది. 12 220

29.3 ధాతుజ విశేషణముల మీదఁ దచ్ఛబ్దలోపము
ఆకలి దీఱు కొఱకు 9- 16
చేయు కొఱకు 1-405
మగవాడయ్యెడు కొఱకు 9-29
శాపించుకొఱకునై 9-729

294 పితృ ఋణంబులు 10 ఉ 1125
పోతనలో ఈ ప్రయోగము గలదు
పితృ + ఋణంబులు - పితౄణంబులు అని సవర్ణదీర్ఘ సంధి
కావలసి యుండగా ఏసంధినే ప్రయోగించెను

—)o(—

3. నామరూప విజ్ఞానము (NOUN MORPHOLOGY)

3.1.0 నామ ప్రాతిపదికలు (NOMINAL STEMS)

తెలుగు నందలి నామ ప్రాతిపదికలు దేశ్యములు, దేశ్యేతరములని రెండు విధములు దేశ్యేతరములలో తత్సమ తద్భవములతో పాటు అన్య దేశములును చేరియు దేశ్య నామ ప్రాతిపదికలకు ప్రత్యయమెద్ది యనంతమున ప్రాయికముగా చేరదు కాని కొన్నిటికి లింగవచన సూచక ప్రత్యయములు (Gender - Number Markers) చేరును

మహదేక వచనమున -ండు

మహద్బహు వచనమున -అలు/ - ఆలు/ - అరి

మహతీతర అమహదేక వచనము -ంబు/ -ము/ -మ్ము/ -వు

ప్రత్యయములు చేరుచుండును. తత్సమ నామ ప్రాతిపదికలకును సామాన్యముగా పై ప్రత్యయములే చేరుచుండును కాని 'ఇ' వర్ణాంత మహద్వాచక ప్రాతిపదికలపై, ఇ/ఉ వర్ణాంత మహద్వాచక ప్రాతిపదికలపై పై ప్రత్యయములు చేరవు

దేశ్య ప్రాతిపదికలను ప్రాథమిక [Primary] నిష్పన్న [Derivative]ములని రెండు భాగములుగా విడదీయవచ్చును. ప్రాథమిక నామ ప్రాతిపదికలందు ధాతు ప్రత్యయములను ప్రత్యేకముగా వివరించుటకు వీలు పడదు. క్రియానామ ధాతువుల నుండి నిష్పన్న నామములు కలుగవచ్చును అన్ని భాషలందును కొన్ని నామములు సహజ సిద్ధముగా నుండును మరికొన్ని నామ, క్రియాది ధాతువుల నుండి జనించును తెలుగునందు సహజ సిద్ధమగు నామములు గలవు. వానికి ప్రకృతి ప్రత్యయ విభాగము చేయుటకు వీలు లేదు ఇట్టి విభాగము చేయుటకు వీలుగానున్న నామములు కొన్నిగలవు అల్లుడు వంటి నామములకు బహువచనమున అల్లురు అని వచ్చుటచే ఏకవచన మందలి చివరి 'డు'ను వ్యాకర్తలు 'డుజ్' వర్ణకముగా విడదీసిరి ఇట్లు తెలుగుభాషయందుకొన్ని

టికి మాత్రమే ఈ విధానమును వర్తింపజేయవచ్చును లింగ భేదము నెరుగుటకు అర్థమును గ్రహించుట తప్ప వేరొక యాధారమును లేదు. ఇట్టి నామములను ప్రాథమిక [Primary] నామములని పిలుతురు

3 1 1.1 ప్రాథమిక నామములు (PRIMARY NOUNS)

పోతన భాగవతమున గల ప్రాథమిక నామములు

లింగ వచన ప్రత్యయములు చేరనివి :

మహద్వాచకము

	కొడుకు	3-375
	అన్న	8-596
	తండ్రి	1-79
	మఱది	10 పూ 20
	మేనమఱంది	1-524
మహతీవాచకము :	అత్త	10 ఉ 106
	అక్క	9-582
	అమ్మ	1-506
	తల్లి	1-119
	ఇంతి	3-484
	చేడియ	9-378
	తరుణి	8-269
	పుత్రి	1-365
	భార్య	3-460

మహతీతరామహద్వాచకము :

తమ్ము	3-415
కపి	1-120

లింగ వచన ప్రత్యయములు చేరినవి :

మహదేకవచనము .

కుఱ్ఱఁడు	9-215
తమ్ముఁడు	7-30
బల్లిదుండు	8-685
మేనల్లుడు	1-180
కొమరుడు	9-195
తనయుఁడు	1-204
బాలుడు	3-232

మహతీ వాచకము :

ఇల్లాలు	2-53
కోడలు	10 ఉ 106
చెలియలు	7-19
తొయ్యలి	10 పూ 1454
జవరాలు	9-72
ముద్దరాలు	9-72
ప్రియురాలు	9-23

మహతీత రామహద్వాచకము

సొమ్ము	10 ఉ 479
కాలంబు	9-136
దినంబు	7-136
ఇంగలము	8-725
కర్మము	4-264
పితమ్ము	4-97
ఊరువు	8-165

3.1 2 విష్పన్ననామములు (SECONDARY NOUNS)

క్రియాధాతువులనుండి విష్పన్నమైన నామములను సర్వసాధారణముగా కృదంతములని వ్యవహరింతురు.

3 1 2 1 తెలుగునందలి మూలధాతువులు కొన్ని నామవాచకములుగాను, క్రియా వాచకములుగాను కొన్ని ఉభయవాచకములుగాను గన్పట్టుచున్నవి

పోతన ప్రయోగములు

పదము	క్రియార్థము	నామార్థము
1 ఉక్కు	చచ్చు 10 ఉ 403	శౌర్యము 10 పూ 667
2 ఉబ్బు	పొంగు 9-231	సంతోషము 3-185
3 ఒప్పు	ప్రకాశించు 1-35	సౌందర్యము 10 ఉ 179
4. కట్టు	ధరించు 10 పూ 328	కూర్పు 7-97
5 చల్లు	వెదజల్లు 10 ఉ 693	జలక్రీడావిశేషము 8-630
6 చిక్కు	దొరకు 10 పూ.1635	మెలిసంకటము 7-364
7 చూపు	ప్రదర్శించు 3-31	దృష్టి 10 పూ 408
8 తలంపు	ఆలోచించుము 3-321	ఆలోచన 10 పూ 1696
9 నవ్వు	హసించు 9-331	హాస్యము 8-301
10 నేర్పు	నేర్చుకొనునట్లుచేయు 9-6	నేర్పరితనము 10 ఉ 381
11 పలుకు	వచించుట 4 884	మాట 9-571
12 పండు	ఫలవంతమగు 7-438	పరిపక్వము 10 పూ 615
13. పొందు	అనుభవించు 8-681	అనుకూల్యము 4-398
14 పోరు	పోరాడుట 10 పూ 431	యుద్ధము 9-335
15 బొంకు	అబద్ధమాడు 8-588	అబద్ధము 8-643
16 బ్రదుకు	జీవించు 7-322	జీవితము 10 పూ 79
17 మ్రొక్కు	నమస్కరించు 3-302	నమస్కారము 4-651
18. వెలుగు	ప్రకాశించు 10 ఉ 1079	కాంతి 9-171

3 1.2 2 క్రియా ప్రాతిపదికలనుండి ఏర్పడిన నామ వాచకముల రూప నిష్పత్తిలో కొన్ని సంధిగతమైన మార్పులు గలవు కృత్ప్రత్యయములు చేరుటకు పూర్వము సామాన్యముగా ధాతువుల అంత్యాక్షరములు లోపించుట జరుగుచుండును ధాతుగత అచ్చులు దీర్ఘమును పొందినపుడు అంత్య హల్వర్ణములోపించును కొన్నిచోట్ల ధాతువునందలి హ్రస్వము కృదంతమైనపుడు దీర్ఘమును పొందును కొన్ని ప్రాథమిక ధాతువులు ద్వితీయావస్థ యందు హ్రస్వమునొంది కృదంతమునందు మరల దీర్ఘమునొందును

కురు 7 కురు [ప] 10 పు 85 7 కూరు 8-206

నో 7 నొ [చ్చు] 7 నొప్పి 10 ఉ 20 7 నొవ్వు 3-525

3 1 2.3 కృత్తద్ధితముల వివేచనము ·

సంస్కృత ప్రభావముచే తెలుగున ప్రవేశించిన సుప్ప్రత్యయములు, తిఙ్ప్రత్యయములకంటె భిన్నములైనవి కృత్తద్ధితములనెడు ప్రత్యయములు

[1]కృత్తులు క్రియా ధాతువులపై విధింపబడును వీనిని (Primary Suffixes) అని వ్యవహరించిరి తద్ధితములు నామ వాచకములపై విధింపబడును వీనిని (Secondary Suffixes) అందురు చిన్నయ సూరి దీని ననుసరించి కృదంత పరిచ్ఛేదము, తద్ధిత పరిచ్ఛేదమని రెండు విధముల విభజించెను ధాతువునకు విహితంబగు తిఙ్భిన్న ప్రత్యయంబు కృత్తనఁబడు కృత్తులకు వక్ష్యమాణంబులకు భావ కర్తృకర్మాద్యర్థంబులు మహా జనవ్యవహారానుసారిగా నెఱుంగునది అనియు తద్ధితపరిచ్ఛేదమున విభక్త్యంతములైన శబ్దములమీద భావార్థమత్వర్థాదులయందు బ్రయోగించు ప్రత్యయంబులు తద్ధితంబులనంబడును అని సూరి బాల వ్యాకరణమున సూత్రీకరించెను ఈ ప్రణాళిక పాణినీయానుకూలముగానుండుట నిర్వివాదమైన విషయము ప్రాచీన కాలమున ఈ కృత్తద్ధిత భేదము స్వల్పముగా నుండి యుండవచ్చును నేడు వ్యత్యాసము ఎక్కువగా కలదు అందువలన చిన్నయసూరి రెండుగా విభజించి యుండవచ్చునని ఊహింప వచ్చును.

పోతన భాగవతమునగల కృత్తద్ధితముల స్వరూప స్వభావములను గూర్చి గమనింతము

---

1 కృదతిఙ్ 3-1-98 సన్నిహితే ధాత్వధికారే తిఙ్భిన్నః ప్రత్యయః కృత్సంజ్ఞః స్యాత్' సమీపమునసున్న ధాతోః అను నధికారమున ధాతువుకంటె విహితమై తిఙ్భిన్నమైన ప్రత్యయము కృత్సంజ్ఞ కలదగును

1. కృత్ప్రత్యయములు . వీనినే విష్పాదక ప్రత్యయములందురు.
(Derivative Suff xes or Pr mary Suff xes)

1. -అ పాట (∠పాడు) 10 ఉ 373

1ఎ. -అమి కానమి 3-510 కోరమి (కోరు)4-296 పొందమి (పొందు) 4-398

చెప్పము (చెప్పు) 3- 89

2. -ఇక కినుక [∠కినియు] 10 ఉ 912
కిన్క [∠కినియు] 10 పూ 1637
చేరిక [∠చేరు] 7-101

3 -ఇకి/ -కి కూర్మి [<కూర్చు] 10 ఉ 327
కోర్కి [<కోరు] 10 ఉ 117
పోల్కి [<పోలు] 3-1049

4. -ఇమి కూరిమి/కూరిఁ/ [∠కూర్చు] 10 పూ 11451
తాలిమి/తాలిఁ [∠తాల్చు] 3-620
బలిమి [<బలియు] 3-656
వేలిమి [<వేల్చు] 9-505

5 -క . ప్రాతిపదికం చివరగల -గు, -చు, -వుల స్థానమున ఈ ప్రత్యయము ఆదేశముగా వచ్చును
అలుక [<అలుగు] 10 పూ 736
పోక [<పోవు] 10 పూ.92
రాక [<వచ్చు] 10 పూ 756

6. -కడ విలుకడ [<విలుచు] 8-280

7. -ట ఆట [<ఆడు] 9-70
పాట [<పాడు] 9-70

8 -టు పాటు [<పడు] 10 ఉ.26

9. -త మేత [<మేయు] 10 పూ 787
రోత [<రోయు] 10 పూ 977

10.	-పు	ఇదుపు [<ఇదుచు]	10 పూ 1590
		ఓపు [<ఓచు]	3-242
		కడపు [<కడచు]	9-196
		కలపు [<కలచు]	10 పూ 1689
		కొలపు [<కొలచు]	8-719
		గెలపు [<గెలచు]	10 ఉ 297
		చూపు [<చూచు]	10 పూ 1019
		తడపు [∠తడచు]	7-162
		నేర్పు [∠నేర్చు]	10 ఉ 381
		పాపు [<పాయు]	3-103
		మేపు [∠మేయు]	10 పూ 849
		మోపు [∠మోయు]	9-317
		వగపు [<వగచు]	1-175
		వెలపు [<వెలచు]	10 పూ 224
11	-బడి	. చెల్లుబడి [<చెల్లు]	10 పూ 139
12	-వడి	వడవడి [<వడచు]	10 పూ 1764
13	-వు	: ఇరవు [<ఇరగు]	1O ఉ 241
		కొలవు [<కొలయు]	3-15
		చావు [<చచ్చు]	7-46
		వగవు [<వగు]	1-224
		నవ్వు [<నగు]	10 ఉ 1197
		వరవు [<వరగు]	1-459

3.1.3 భావార్థకములు (VERBAL NOUNS)

స్వార్థమున ప్రాతిపదికకు 'ట' వర్ణము చేర్పగా భావార్థకము కలుగును పోతన ప్రయోగములు

-ట	. కోరుట	[<కోరు]	3-380
	కొమట	[<కొమ]	7-214
	తిమట	[<తిమ]	10 పూ 1300

తివుచుట	[<తిగుచు]	10 ఉ 177
తీర్చుట	[<తీర్చు]	3-453
తొడుగుట	[<తొడుగు]	10 ఉ 177
పఱచుట	[<పఱచు]	9-193
మ్రగ్గుట	[<మ్రగ్గు]	9-477

3.1.3.1 వ్యతిరేక భావార్థకములు (Negative Verbal Nouns)

-అమి :	కానమి	[<కను]	3-510
	చెప్పమి	[<చెప్పు]	3-189

3.1.2.4. తద్ధితములు : (నామముల నుండి నిష్పన్నములైన నామ వాచకములు)

నామములపై వాడబడు ప్రత్యయములు తద్ధిత ప్రత్యయములు కాల క్రమమున భాషా పరిణామములో కొన్ని తద్ధితములు తెలుగున ఏర్పడినవి. అవి చాల తక్కువ పికాల ప్రణాళికగల, బహ్వర్థ బోధకములు నైన సంస్కృత తద్ధితములకు, తెలుగు తద్ధితములకు సంబంధములేదు

-తనము -ఇమి మున్నగునవి భావార్థంబునందును,
-ఇక -టిక మొదలైనవి స్వార్థంబునందును,
-అరి, -అడి -ఇడి మొదలైనవి మతుబర్థమునందును,
-ఎడు, -కొలది మానార్థమునందును
-ఇంటి దఘ్నార్థంబునందును వచ్చునవి వ్యాకరణకారుల నిరూపణము. పోతన భాగవతమునగల తద్ధిత ప్రత్యయముల వివరణము క్రిందనీయ బడినది

1 -అరి	: తక్కరి	10 పూ 537	(<తక్కు)
	నేర్పరి	10 పూ 933	(<నేర్పు)
2. -అలు	: చెలియలు	7-19	(<చెలియ)
3. -ఆలు	: ఇల్లాలు	9-640	(<ఇల్లు)
	మూలాలు	9-640	(<మూల)
	వెలయాలు	3-477	(<వెల)

కొమరాలు 9-72 (∠కొమరు-)
ముద్దరాలు 10 ఉ 183 (∠ముద్దు)
రక్కసురాలు 10.పూ.423
ముద్దరాలు 9-355
ప్రియురాలు 9-357

4. -అరిక : ఉబ్బరిక 10 పూ 1345

5. -అిమి : పోడిమి 9-24
వేడిమి 9-505

6. -కత్తియ : చెలికత్తియ 9-25
-కత్తె : పేరుకంటకత్తె 9-381

7. -కాడు : చెలికాడు 1-369
వన్నెకాడు 1-218
విలుకాడు 10 పూ 1057
వేడుకకాడు 10 పూ 446
వేలుపుగమికాడు 10.పూ.543

8. -తనము : క్రిందుతనంబు 9-116
చులవతనము 10.పూ 146
గొంటుతనము 10.పూ.1148
తల్లదనము 8-156
తూలాలితనము 8-501
చెలితనము 8-190
జాణతనము 8-266
నేర్పరితనము 10 పూ.933
మగతనము 10.ఉ.189
మగువతనము 8-389
పెద్దితనము 1-519
బంటుతనము 3-680
వంగడివితనము 9-235

9. -ఱికము :	పెద్దఱికము	10 పూ.1073
	పెద్దఱికంబు	10.ఉ 188
	పెదఱికము	8-525

3.2.0 తత్సమపద నిర్మాణము (సంస్కృత సమ నిర్మాణము)
(FORMATION OF TATSAMAS)

చిన్నయసూరి తెలుగునందలి పదజాలమును మూడు భాగములుగ విభజించెను. 1. తత్సమములు 2. తద్భవములు 3 దేశ్యములు.

1. సంస్కృత ప్రాకృత సమమైన భాష తత్సమము.
2. సంస్కృత ప్రాకృతభవమైన భాష తద్భవము.
3. త్రిలింగ దేశ వ్యవహార సిద్ధమైన భాషదేశ్యమని సూరి మతము.

ఇంచుమించు ప్రాకృత వ్యాకరణములు శబ్దములను తత్సమ, తద్భవ, దేశ్యములని మూడు భాగములుగా విభజించినవి. కాని ప్రాకృత లాక్షణికుల దృష్టిలో తత్సమతద్భవములను పరిభాషలోని తచ్ఛబ్దము సంస్కృతమునకు మాత్రము పరిమితము. తెలుగునందలి తచ్ఛబ్దము ఆద్య ప్రకృతియైన సంస్కృతమునకును, ద్వితీయ ప్రకృతియైన ప్రాకృతమునకును వర్తించును. ఈ విభజన ప్రాకృతలాక్షణికుల మతమునను సరించి చేయబడినదని భాషా చరిత్రకారుల నిర్ణయము. మిగిలిన పదజాలము గ్రామ్యమని సూరి యభిప్రాయము. తనకు లక్షణ విరుద్ధంబగు భాష గ్రామ్యమని పేర్కొనుట జరిగినది. సంస్కృత, ప్రాకృతములనుండి తత్సమ, తద్భవములు గ్రహింపబడినవని సూరి మతము. [illegible] ప్రాత వ్యాకర్తయు నంగీకరించెను. చింతామణియందు "తత్సా, సమా, దేశ్యా, గ్రామ్యా" యని తెలుగు పద సముదాయము నాలుగుభాగములుగా విభజింపబడినది. కేతన తత్సమము, తద్భవము, అచ్చ తెనుగు, దేశ్యము, గ్రామ్యమని ఐదువిధములుగా తెలుగు పద జాలమును విభజించినాడు. కేతన [1]"తత్సమంబునాఁగ, దద్భవంబునవచ్చ తెనుగు నాఁగ మఱియు దేశ్యమనగ గ్రామ్య భాషనాఁగఁగల నైదు తెలుఁగులు వేఱె వేఱెవాని విస్తరింతు."

1. ఆం భూ వ 18, 19

విన్నకోట పెద్దన తన కావ్యాలంకార చూడామణిలో తత్సమ, తద్భవ, సహజాంధ్ర దేశ్య భవ దేశ్యోద్భవము- అని తెలుగుపలుకు జాతము పంచవిధములని పేర్కొనినాడు ఇంచుమించుగా ఇదే ఆధారముగా అప్పకవియు పలుకుజాతమును వింగడించినట్లుగా విస్తరింపవచ్చును అప్పకవి తత్సమ, తద్భవ, దేశ్య, గ్రామ్యములని నాలుగు విధములుగా శబ్దములను విభజించి దేశ్యములను మరల రెండు రకములుగా శుద్ధాంధ్ర దేశ్యములు, అన్య దేశ్యాంధ్రములు అని విడదీసి పరిభాషించినాడు

ద్రావిడ భాషలకు మొదటిదైన తమిళమందు తొల్ కాప్పియమున పదములు నాలుగు భాగముగా విభజింపబడినవి 1 ఇయఱ్‌చొల్ 2 తిరిచొల్ 3 తిసైచ్చొల్ 4 వడచ్చొల్

1. ఇయఱ్‌చొల్ : తమిళమున స్వాభావికములైన పదములు అనగా దేశ్యపదములు
2. తిరిచొల్ ...... ప్రకృతి, ప్రత్యయములందు కావ్యములలో గణబంధమునకై మారుపడిన పదములు అనగా అరవ పదముల రూపాంతరములు
3. తిసైచొల్ అన్యదేశములు కావచ్చు ఇతర దిశలనుంచి అనగా ఇరుగు పొరుగుభాషలనుంచి ఎరువుతెచ్చినవి
4. వడచ్చొల్ తత్సమ, తద్భవములని యర్థము

పై వానిలో ఇయఱ్‌చొల్, తిరిచొల్ దేశ్యములకు సమానము తిసైచ్చొల్లా అనునది అన్యదేశ్యములు వడచ్చొల్ అనుదానిలో సంస్కృత, ప్రాకృత సమములుకూడ చేర్చబడినవి తమిళమునగల ఇయఱ్‌చొల్ (స్వాభావిక పదములు), తిరిచొల్ (మారుపడిన పదములు) అను విభాగము తెనుగునలేదు కాని అప్పకవి సూచించిన తెలుగు మఱుగులు అనునొక క్రొత్త విభాగమును చూపకపోలేదు వ్యాకర్తలందు తెనుగున (1) సంస్కృత ప్రాకృత సమములనియు, (2) సంస్కృత ప్రాకృత భవములనియు రెండు మతములు గలవు కన్నడమున శబ్దములను తత్సమ (సంస్కృత సమ) తద్భవ (సంస్కృత భవ), దేశియము (దేశ్యము)అను మూడు రకములుగా విభజించిరి

తెలుగునందు సంస్కృత ప్రాతిపదికలకు తెలుగునందలి లింగ బోధక ప్రత్యయములు చేరి సంస్కృత సమములుద్భవించుచున్నవి.

పోతన భాగవతమునగల సంస్కృత సమపద నిర్మాణమును పరిశీలింతము.

సంస్కృత సమ పదములను రెండుగా విభజింపవచ్చును.

1. అజంత ప్రాతిపదికలు 2. హలంత ప్రాతిపదికలు.

3.2.1. అజంత ప్రాతిపదికలు : వీనిలో అకార, ఇకార, ఉకార, ఋకార మొదలగు అంత ప్రాతిపదికలుండును. మరల ఇందు ఒక్కొక్కదానిలో మహద్వాచక, మహతీవాచక, మహతేతరమహద్వాచకములను మూడు భాగములుగా విభజింపబడినవి.

3.2.1.1 అకారాంతమహద్వాచకములు :

సంస్కృతమందలి అకారాంత పుంలింగ ప్రాతిపదికలు సామాన్యముగా తెలుగు నందు మహద్వాచకములుగా మారి ఏకవచనములైన 'డు/-ండు' అనెడు లింగ బోధక ప్రత్యయమును చేర్చునపుడు స్వరసామ్యము (VOWEL HARMONDY) చే ప్రాతిపదిక యందలి 'అ' కారమునకు 'ఉ' కారము వచ్చుచున్నది.

శుక -> శుకుడు 1-36
కృష్ణ -> కృష్ణుడు 1-53
ధర్మజ -> ధర్మజుండు 1-211
నారద -> నారదుండు 2-70
సూర్య -> సూర్యుండు 1-226

బహువచనమున :

నృప -> నృపులు 1-225
పుత్ర -> పుత్రులు 4-826
పౌత్ర -> పౌత్రులు 4-826

ప్రత్యయము చేరని రూపములును కలవు.

తాత -> తాత 9-215
బ్రహ్మ -> బ్రహ్మ 2-19

3.2.1.2 ఇకారాంత మహద్వాచకములు :

సంస్కృతమున 'ఇ' కారాంత పుంలింగ ప్రాతిపదికలు తత్సమము లైనప్పుడు ఏక వచనమున ఎట్టి మార్పును పొందవు. లింగ బోధక ప్రత్యయములు చేరవు

ఏకవచనము :

[illegible]	అగ్ని	- 7	అగ్ని	9-420
[illegible]	పతి	- 7	పతి	1-265
[illegible]	మరీచి	- 7	మరీచి	4-7
[illegible]	మారుతి	- 7	మారుతి	1-333
	యోగి	- 7	యోగి	1-214
	హరి	- 7	హరి	1-287

బహువచనము :

[illegible] బహువచన ప్రత్యయమైన 'లు - చేరునపుడు ప్రాతిపదిక చివర [illegible] 'ఇ' కార స్థానములో వర్ణ సామ్యముచే 'ఉ' కారమగును.

[illegible]	అగ్ని	->	అగ్నులు	10 & 1019
	పతి	->	పతులు	9-425
	ముని	->	మునులు	8-243
	యోగి	->	యోగులు	7-152

3.2.1.3 ఉకారాంత మహద్వాచకములు

ఏకవచనములు

సంస్కృతమందలి 'ఉ' కారాంత పుంలింగ ప్రాతిపదికలు సంస్కృత సమములగునపుడు ఏకవచనమున - 'వు' గాని, - డు/ - ండు గాని అంతమందు చేరును.

' - వు' వర్ణకము :

ఆయువు	9-425	'రాహు, భృగ్వ' 'శబ్దములు
గురువు	9-239	తత్సమములుగా మారునపుడు
జటాయువు	9-221	విధిగా 'వు' వర్ణక మందును -

ప్రత్యయము 9-422

భృగువు 9-200

రాహువు 8-334

'డు/ - ండు' చేరిన రూపములు :

గురుడు	1-358
విదురు	1-358 విదురువు అని ఉండదు.
కురుండు	1-252
విదురుండు	3-31
విష్ణుడు	1-301

ప్రాతిపదిక ఎట్టి మార్పును చెందక మహద్వాచకపై నగ ప్రత్యయమైన - డు/ -ండు చేరని రూపములు పోతన భాగవతమున కలవు.

నగ్నజిత్తు	10.ఉ.138
రాజు	10.పూ 55
విశ్వజిత్తు	9-681
సత్యజిత్తు	9-681
సత్రాజిత్తు	10 ఉ 84

-వు/ - డులు వ్యావర్తకముగా ప్రవర్తించునవి.

గురువు	9-239	గురుడు	1-358
విష్ణువు	10 పూ.1762	విష్ణుడు	2-101

- డు/ - ండు ప్రత్యయము విధిగా ఉకారాంత మహద్వాచకములపై చేరుచున్నది.

విదురుడు	1-358	విదురువు అను రూపము పోతన
విదురుండు	3-31	భాగవతమున ప్రయుక్తము కాలేదు.

బహువచనము :

పుత్రులు	4-826
రాజులు	10.పూ.55

9.2.1.4 ఋకారాంత మహద్వాచకములు :

ఏకవచనము :

ఋకారాంత పుంలింగ సంస్కృత ప్రాతిపదికలు తత్సమములుగా మారునప్పుడు ప్రథమైక వచన మందలి దీర్ఘాచ్చు హ్రస్వముగా మారును.

కర్తృ - 7	కర్తా :	కర్త	10.పూ.438
భర్తృ - 7	భర్తా :	భర్త	9-492
శ్రోతృ - 7	శ్రోతా :	శ్రోత	10.ఉ.1025

9.2.1.5 మహతీవాచకములు : ఆకారాంతము

ఏకవచనము : సంస్కృతమందలి ఆ కారాంత ప్రాతిపదికలు తత్సమములైనపుడు ప్రాతిపదికాంత మందలి దీర్ఘాచ్చు హ్రస్వముగా మారును.

'దీర్ఘాణాం హ్రస్వస్స్యాత్' అని చింతామణి, నామాంతంబుల తుది దీర్ఘంబునకు హ్రస్వమగు' అని సూరియు సూత్రీకరించిరి.

అనసూయా	- 7	అనసూయ	4-10
అంబికా	- 7	అంబిక	9-671
భద్రా	- 7	భద్ర	10 ఉ 148
భార్యా	->	భార్య	9-242
శర్మిష్ఠా	->	శర్మిష్ఠ	9-524
సత్యభామా	->	సత్యభామ	10.ఉ.148
సీతా	->	సీత	9-269

ఈకారాంత మహతీవాచకములు :

ఊర్వశీ	->	ఊర్వశి	9-389
కుంతీ	->	కుంతి	9-698
ధారిణీ	->	ధారిణి	4-34
దేవకీ	->	దేవకి	9-724
రమణీ	->	రమణి	1-236
రాజ్యలక్ష్మీ	->	రాజ్యలక్ష్మి	1-228

రుక్మిణీ	->	రుక్మిణి	3-51
వాణీ	->	వాణి	9-463

ఈ కారాంత ప్రాతిపదికలంతమందు గల ఏకాచ్కు సంస్కృత ప్రాతిపదికలు తత్సమములగునపుడు ఎట్టి మార్పును పొంద వు

శ్రీ 10 పూ 677

3216 మహతీతరామహద్వాచకము .

అదంతములు అదంత సంస్కృత ప్రాతిపదికలు తత్సమము అగునపుడు - ంబు/ -ము/ - మ్ము అనెడు ప్రత్యయములు చేరుచున్నవి

—ంబు' ప్రత్యయము

చిత్ర-	>	చిత్రంబు	7-363
తేజస్-	>	తేజంబు	1-173
దాన-	>	దానంబు	8-580
దాహ-	>	దాహంబు	7-12
ధర్మ-	>	ధర్మంబు	3-13
పాన-	>	పానంబు	4-279
మోహ-	>	మోహంబు	9-357
యజ్ఞ	>	యజ్ఞంబు	7-34
రేఖా-	>	రేఖంబు	3-429
సత్య-	>	సత్యంబు	3-1006
హర్ష-	>	హర్షంబు	3-742

—ము' ప్రత్యయము :

చిత్ర	>	చిత్రము	1-210
జయ-	>	జయము	1-219
తపస్-	>	తపము	2-245
దుఃఖ-	>	దుఃఖము	4-922

దేహ-	>	దేహము	4-656
ధన-	>	ధనము	1-174
నాశ-	>	నాశము	1-305
భాగ్య	>	భాగ్యము	1-449
మోహ-	>	మోహము	3-732
యశస్-	>	యశము	1-293
రోష-	>	రోషము	4-35
శోక-	>	శోకము	4-890
సుఖ-	>	సుఖము	2-27
హర్ష-	>	హర్షము	3-40

'—ముత్త' ప్రత్యయము

పీఠ-	>	పీఠముత్త	4-97
వాం-	>	వాలముత్త	9-410

మహతీతరా మహద్వాచకములైన అదంతప్రాతిపదికలగు చిత్ర, దేహ, మోహ, రోష, సత్య, హర్ష మొదలగు వానికి-ము/0బు ప్రత్యయములు రెండును చేరుచున్నవి

చిత్రము	1-210	చిత్రంబు	7-363
దేహము	4-656	దేహంబు	3-825
మోహము	3-732	మోహంబు	9-357
రోషము	4-35	రోషంబు	4-515
సత్యము	2-3	సత్యంబు	3-1006
హర్షము	3-40	హర్షంబు	3-742

2. ఇదంతములు : ఇదంతప్రాతిపదికలు మార్పును పొందవు.

ఉర్వి	>	ఉర్వి	7-199
ధరణి	>	ధరణి	10 పూ 14
ధరిత్రి	>	ధరిత్రి	10 పూ 3

3. ఉదంతములు : ఉదంత సంస్కృత ప్రాతిపదికలు సంస్కృత సమములగునపుడు 'వు' ప్రత్యయము ఆగమముగా వచ్చి చేరును

క్రతు > క్రతువు 10 పూ 855
తను > తనువు 4-429

4 ఓకారాంతములు ఓకారాంతగో శబ్దము సంస్కృత సమమగునపుడు 'వు' ప్రత్యయము ఆగమముగా వచ్చును

గో > గోవు 10 పూ 921

3 2.2. హలంత ప్రాతిపదికలు

సంస్కృత ప్రథమైక వచన రూపము నుండియే సంస్కృత సమ హలంత ప్రాతిపదికలుద్భవించుచున్నవి ద్వితీయైకవచన మందలి చివర 'మ' వర్ణము లోపించి తత్సమ ప్రాతి పదికలుగా పిలువ బడుచున్నది నకారాంత సంస్కృత ప్రాతి పదికలే తత్సమ ప్రాతి పదికలుగా చలామణి యగుచున్నవి.

3 2.2.1. పుంలింగ ప్రథమైకవచనము ।

నకారాంత ప్రాతిపదిక పులింగ ప్రథమైకవచన రూపమందలి తుది దీర్ఘము హ్రస్వమై 'డు' ప్రత్యయము చేరును

భూతాత్మన్ > భూతాత్మా భూతాత్ముడు 3-932
మహాత్మన్ > మహాత్మా · మహాత్ముడు 4-241

కొన్నియెడల 'న' కారాంత సంస్కృత ప్రథమైకవచనము యొక్క తుది దీర్ఘము హ్రస్వమై తత్సమ రూపమును పొందుచున్నది

బ్రహ్మన్ > బ్రహ్మా : బ్రహ్మ 1-170

3 2 2.2. పుంలింగ ద్వితీయైకవచనములు

తకార, దకార, నకారాంత ద్వితీయైకవచన రూపము లందలి తుది మ కారములోపించి ప్రాతిపదికాంతమైన అకారము ఉదంతత్వమును పొందిడు ప్రత్యయము చేరుచున్నది

త ఇంద్రియవత్ > ఇంద్రియవంతుడు 7-53
జాంబవత్ > జాంబవంతుడు 8-632
బుద్ధిమత్ > బుద్ధిమంతుడు 9-386
ద. క్రుద్ధ > క్రుద్ధుడు 7-316

ప్రహ్లాద > ~ ప్రహ్లాదుండు 8-584

వి అంగిరస్ > అంగిరసుండు 9-37

3.2 ?.3. నపుంసకలింగ ప్రథమైకవచనము :

సకారాంత శబ్దములు తత్సమములగునపుడు క్రింది మార్పులను పొందును

1 కొన్నిచోట్ల తుది హల్లునకు ఉత్వద్విత్వములు కలుగును

తపస్ > తపస్సు 7-53

శ్రేయస్ > శ్రేయస్సు 4-738

2 కొన్నిచోట్ల తుది హల్లు లోపించి -ము/-ంబు ప్రత్యయములు చేరును

తపస్ > తపము 2-245

యశస్ > యశము 1-293

తేజస్ > తేజంబు 1-173

3 కొన్నిచోట్ల సకారాంత శబ్దముల తుది హల్లు లోపించి వు ఆగమముగా వచ్చి చేరును

ఆయుస్ > ఆయువు 9-422

3 2 3 ఈ క్రింది పుంలింగ మహద్వాచక రూపమునకు బహువచనమైన ప్రత్యయము పరమైనపుడు వు వర్ణము లోపించును.

బంధులు [బంధువులు] 10 పూ 1509

3 3 0 వైకృత పద నిర్మాణము
(FORMATION OF VAIKRITAS)

సంస్కృత సమ, దేశ్యములుగాక తక్కిన పదముల సముదాయమునకు వైకృతమను పరిభాషను మొట్టమొదట ఉపయోగించిన లక్షణ కర్త మంచెళ్ళ వాసుదేవకవి[1] 'సంస్కృతభవ, ప్రాకృత సమభవములు వైకృతములని తేటపరచి ఈ పరిభాషకు విస్తృత ప్రచారమును సాగించిన శాబ్దికుడు బహుజనపల్లి సీతా రామాచార్యులు

---

1 ఆచార్య టి దొణప్ప : వైకృత పదస్వరూప నిరూపణము, అముద్రిత సిద్ధాంత గ్రంధము పు 11

తద్భవ దేశ్యముల సమాహార స్వరూప భాషను వైకృతమని పిలుచుటకు పునాది వేసిన వాడు ఆంధ్ర చింతామణి కర్త

[2] 'స్వస్థాన వేషభాషాభిమతాన్యంతోరన్యవల్లభిధియః

లోకే బహుమన్యంతే వైకృత కావ్యాని చాన్య దవహాయ' వైకృతమును

గూర్చి పలువురు వ్యాకర్తలు గావించిన నిర్వచనములను పరిశీలింతము.

వైకృత కావ్యములనగా దేశ భాషా కావ్యములని బాలసరస్వతీయమున కలదు

'వికృతౌ క్వచిచ్చ లోపో ప్రాగ్ద్విత్వాచ్చ ఆదిమస్య - భవేత్'[3] అను చింతామణి సూత్రమునకు

'అత్ర వికృతా వికృతేనేన సంస్కృత సము పర్యాదానః[4] క్రియతే' అని అహోబల పండితీయ వ్యాఖ్య

వికృతౌ సర్వే శబ్దా క్లీబనమాపి స్త్రీ సమాశ్చనాన్యేను[5]

ఇందలి వికృతి శబ్దము సంస్కృత సమేతరపరమని బాల సరస్వతీయ సూచనము

'సంకీర్ణత్వమ్ వికృత్యాద్యాసుకృత్యా మంజులంభవేత్'[6]

'వికృతాత్ పరుషాశ్శస్య'[7]

'వికృతౌ ప్రత్రలా వస్యాత్స్యంబుద్ధ్యా ఉపదేతు'[8]

పై సూత్రములనుబట్టి వికృతి వివేకకర్త వికృతి శబ్దమును అచ్చిక మను నర్థమున వాడినట్లు తెలియుచున్నది చిన్నయసూరి కూడ ఈ యర్థమందే ఉపయోగించినట్లు స్పష్టపడుచున్నది

---

2 ఆంధ్ర శబ్ద చింతామణి సంజ్ఞా 5

3 ఆం శ. చిం అజంత 43

4 అహో. పు 473

5 ఆం శ చిం. అజంత 22

6 వికృతి వివేకము . సంజ్ఞ 26

7 వికృతి వివేకము . సంధి 16

8. వికృతి వివేకము అజంత 1

'వికృతి యాదికాలాంతములు ఉపోత్తమేత్వంబునకు బహువచనము పరంబగునపుడు దుత్వంబగు' [9] ఇందు వికృతి శబ్దము సంస్కృత సమేతరమని గ్రహింప వచ్చునని సూరి అభిప్రాయము

పై వివరణములనుబట్టి ఆంధ్ర భాషా సర్వస్వము సందేశ దేశమునకు వికృతి అను పేరు వ్యవహారమున కలిగినది వైకృతమను పరిభాష తద్భవము లను, ప్రాకృత సమములను కలసహాహార పద సముదాయమునకు చర్వా పౌలభ్యము పరిమితార్థమున ప్రయుక్తము

వాసుదేవ కవి, సీతారామాచార్యులు ఈ యర్థమునందే వైకృత శబ్దమును వాడియుండుట విమర్శక లోకవిదితము [10] వైకృతములకు సమీప మాత్రకలను నిర్దేశించుటలో ఆంధ్ర వ్యాకర్తలలో రెండు వర్గములున్నట్లు విశదమగుచున్నది. సంస్కృత భవములను సంస్కృత ప్రకృతులనుండి ప్రాకృత సమ ప్రాకృత భవములను ప్రాకృత ప్రకృతులనుండి నిరూపించు వారు ఒక వర్గము, వారు సంస్కృత ప్రాకృతమతానుయాయులు ఈ కోవకు చెందినవారు చింతామణి కర్త, బాలసరస్వతి, అప్పకవి, వాసుదేవ కవి, అహోబల పండితుడు, చిన్నయసూరి బహుజనపల్లి సీతారామాచార్యులు, కందుకూరి వీరేశలింగము పంతులు మొదలగువారు వైకృతములను సంస్కృత భవ ప్రాకృతసమ ప్రాకృత భవము లను అన్నింటిని సంస్కృత ప్రకృతులనుండి నిరూపించువారు కేవల సంస్కృత మతానుయాయులు వీరు మరియొక వర్గము మూలఘటిక కేతన, విన్నకోట పెద్దన అనంతుడు, గణపవరపు వేంకటకవి, వికృతి వివేక కర్త, తిమ్మకవి, అడిదము సూరకవి, ఏనుగులక్ష్మణకవి, కస్తూరి రంగకవి, రావిపాటి గురుమూర్తి శాస్త్రి, నాదెళ్ళ పురుషోత్తమ కవి మొదలగువారు రెండవ వర్గమునకు చెందినవారు [11]

---

9 బాల వ్యా. తత్సమ 46

10 ఆచార్య టి. దోణప్ప వైకృత పదస్వరూప నిరూపణము, అముద్రిత సిద్ధాంత గ్రంథము పుట 47

11 ఆచార్య టి. దోణప్ప. వైకృత పదస్వరూపణము, అముద్రిత సిద్ధాంత గ్రంథము పుట 135, 136

ప్రాచీన కాలము నుండి ఆర్య భాషా సంపర్కము, రాజకీయ పరిణామము, ఆనాటి వైదిక, జైన, బౌద్ధమతముల సంసర్గము మొదలగు వాని ప్రభావము తెలుగు భాషపై ముద్రవేయబడినది వాని ఆధిపత్యము తెలుగుభాషపై అంతటితో ఆగక కాలక్రమముగ ఎన్నెన్నో మార్పులకు లోనైనది అవ్వియు పదముల ప్రాతిపదికలలో శాబ్దిక పరిణామముల పొందియు, కొన్ని పొందకయు తెలుగున ప్రవేశించినవి

మార్పులు పొందని పదములు తత్సమములని శాబ్దికుల తలంపు సంస్కృత ప్రాతిపదికలలో ధ్వని సంబంధమైన మార్పులు లేనివి సంస్కృత సమములు మార్పులు గలవి సంస్కృత భవములు అట్లే ప్రాకృత ప్రాతిపదికలలో ధ్వని పరమైన మార్పులు లేనివి ప్రాకృత సమములు, మార్పులు పొందినవి ప్రాకృత భవములు సంస్కృత భవ, ప్రాకృత సమ, ప్రాకృత భవములు వైకృతములను నభిప్రాయము ప్రస్తుత సమీక్షలో అనుసరింపబడినది

పోతన భాషలోని వైకృత పదములు దాని సమీప మాతృకలు క్రింద చూపబడినవి ఇందలి వైకృత పదములు వాని సమీప మాతృకలతో కూడిన పద పట్టిక అనుబంధమున చూపబడినది ఆద్య ప్రకృతి సంస్కృతము, ద్వితీయ ప్రకృతి ప్రాకృతము తెలుగు వికృతి తెలుగునకు సమీప మాతృకలు కనుక ప్రాకృతసమ, ప్రాకృత భవ ధ్వనిపరిణామములు ఒక ప్రకరణమున, సంస్కృత భవ ధ్వని పరిణామములు ఇంకొక ప్రకరణము నందు చూపబడినవి ఇవి ఆచార్య తూమాటి, దోణప్ప గారి 'వైకృత పదస్వరూప నిరూపణము' అను అముద్రిత సిద్ధాంత గ్రంథమున చూపబడిన పద్ధతులనాధారముగా స్వీకరించి వివరింపబడినవి

3. 3. 1 ప్రాకృత సమ, ప్రాకృత భవ సంబంధి ధ్వని పరిణామములు

పరిణామమునందు, ప్రాధాన్యమునందు ప్రాకృత సమ, ప్రాకృత భవములు ప్రథమస్థానీయములగుటచే తత్సంబంధి ధ్వని పరిణామ ప్రక్రియ మొదటి ప్రకరణముగ రూపింపబడినది

3. 3. 1 1 పదాది వర్ణములు : స్వ ర ము లు

పదాది స్వరములుగా పదాదియందు అచ్చులు నిల్చినవియు, పదాది వ్యంజనములతో గూడినవియు అని అర్థము తులనాత్మక పరిశీలన నిమిత్తము సంస్కృత మూల రూపము కూడ ఈయబడినది

1 అ – ∠ అ – పదాది అచ్చులు తెలుగున ప్రాయికముగ మార్పునకు లోను కావు

తెలుగు		ప్రాకృతము	సంస్కృతము
అగ్గము	10 పూ 1214	అగ్గ-	అగ్రియ-
అగ్గించు	10 పూ 748	అగ్ఘ-	అర్ఘ-
అని	4-381	అణియ-	అనేక-
అప్పళించు	8-55	అప్ఫాల-	ఆస్ఫాల
అయ్య	4-91	అయి	ఆర్య

(1) వ్యంజనములతో కూడిన అ కారము.

కంచల	10 ఉ 803	కంచులిఆ	కంచులికా
గంత	10 పూ 357	గంతా	గంతు
చల్లడము	10 పూ 1339	చల్లాణగ-	చల్లానక-
జడ	10 ఉ 655	జడా	జటా
తపసి	9-623	తవస్సి	తపస్వీ

(2) కొన్నిచోట్ల మార్పునకు లోనగును

కనవు	10 పూ 625	ఘావ-	ఘాన-

2. ఆ – ∠ ఆ – : సమీప మాతృకయందలి పదాది 'ఆ' కారము తెలుగున 'ఆ – కారముగానేయుండును

ఆస	10 పూ 46	ఆసా	ఆశా
ఆకసము	4-329	ఆకాస-	ఆకాశ-
కాన	4-220	కాణం	కాననం
ఛాయ	8-448	ఛాయా	ఛాయా

3. ఇ- ∠ ఇ- సమీపమాతృక యందలి 'ఇ' కారము తెలుగున 'ఇ' గానే ఉండును

ఇచ్చ 7-408 ఇచ్ఛా ఇచ్ఛా
తిరము 10 పూ 1428 థిర- స్థిర-
సిరి 10 పూ 900 సిరీ శ్రీ

4 ఈ - ∠ ఈ - . సమీకమాతృకల వి 'ఈ' కారము తెలుగున 'ఈ' గానే ఉండును

వీరము 10 ఉ 416 వీర- వీర-

5 ఊ - ∠ ఊ - సమీప మాతృకయందలి పదాది 'ఊ' కారము తెలుగు 'ఊ' కారముగానే ఉండును

ఊసర 10 ఉ 458 ఊసర- ఊషర-
జూదము 10 ఉ 291 జూద- ద్యూత-

6 ఎ - ∠ ఇ - సమీపమాతృక యందలి పదాది ఇకారము తెలుగున ఎ- కారముగ మారును

దెస 1-511 దిసా దిశా
వెన్నుండు 10 పూ 335 విణ్హు- విష్ణు

7. ఎ - ∠ ఏ - సమీప మాతృకయందలి పదాది ఏ కారము తెలుగున ఎ-కారముగా నిలిచిపోవును

ఎక్కటి 10 ఉ 870 ఏక్కట్ఠ- ఏకస్థ-

8. [1] ఏ - ∠ ఎ - సమీపమాతృకయందలి పదాది 'ఎ' కారము తెలుగున ఏ - కారముగా మారును.

ఏకతము 10 పూ 1019 ఎక్కంత- ఏకాన్త-

[2] ఏ - ∠ ఏ - సమీప మాతృకలోని ఏకారము తెలుగున ఏకారముగా నిలుచును

చేడియ 10 పూ 222 చేడి అ చేటికా

9 [1] ఒ - ∠ అ - సమీపమాతృకలోని పదాది 'అ' కారము తెలుగున 'ఒ' కారముగా మారును.

బొమ్మ 3-665 బంభ బ్రహ్మన్

[2] ఒ - ∠ ఒ - . సమీప మాతృకయందలి పదాది 'ఒ' తెలుగున 'ఒ' గానే ఉండును

ఒజ్జ	7 - 179	ఒజ్ఝాఅ-, ఉవజ్ఝాఅ-	ఉపాధ్యాయ-
గొంతి	1-209	కొంతి	కుంతీ

[3] ఒ - ∠ ఓ - సమీపమాతృకలోని పదాది 'ఓ' తెలుగున ఒ-గా మారును.

సొబగు	4-562	సోభగ్గ	సౌభాగ్య

[4] ఓ - ∠ ఓ - సమీప మాతృకయందలి పదాది 'ఓ' తెలుగున 'ఓ' గానే ఉండును

ఓగిరము	10 ఉ 723	ఓగిర-	అవగిర-
దోరము	10 పూ 431	దోరీ	దోర-

3.3.1 2 అపదాది స్వరములు :

1 [1] -అ- ∠ -ఆ-

తెలుగు		ప్రాకృతము	సంస్కృతము
అనతి	4-108	అణత్తి	ఆజ్ఞప్తి-
ఊసర	10 పూ.458	ఊసర-	ఊషర-
రోసము	10 ఉ 20	రోస-	రోష

[2] -అ- ∠ -ఆ-

అకసము	4-329	అకాస-	ఆకాశ·
ఇంగలము	8-725	ఇంగాల-	అంగార.

[3] -అ- ∠ -ఓ-

సంతసము	9-600	సంతోస-	సంతోష-

2 -ఆ- < -ఆ-

బింగారము	8-725	ధింగార-	శృంగార-
సింగారము	9-338	సింగార-	శృంగార-

3 -ఇ- < -ఇ-.

వేడియ	10 పూ 222	వేడిఅ	వేదికా

4 -ఉ- < -ఊ- ;

సిందురము 10 పూ 1318 సిందూరం సిందూరమ్

5 -ఎ- < -ఋ- :

సంకెల 10 పూ 161 సంఖలా శృంఖలా

3 3. 1. 3. పదాది వర్ణములు వ్యంజనములు

1 [1] క- < క- · సమీప మాతృక యందలి పదాది 'క' కారము తెలుగున 'క' గానే ఉండును

కంచము 10 పూ 495 కంసం కాంస్య-

కదిమి 10.పూ 129 కయంబ కదంబ

[2] క- < ఘ- · సమీప మాతృకలోని పదాది 'ఘ' కారము తెలుగున 'క' కారముగా మారును

కవవు 10 పూ 625 ఘావ- ఘావ

2 [1] గ- < క- : సమీపమాతృకలోని పదాది 'క' కారము తెలుగున 'గ' కారముగా మారును

గొంతి 1-209· కొంతి కున్తి

[2] గ- < గ- : సమీప మాతృకయందలి పదాది 'గ' తెలుగున 'గ' గానే ఉండును

గారవ 1-373 గ ఉరవ గౌరవ-

[3] గ - < ఘ సమీప మాతృకలోని పదాది'ఘ' తెలుగున 'గ'గా మారును

గరిత 3-56 ఘరత్థో గృహస్థ

3 [1] చ- < చ- సమీపమాతృకలోని పదాది 'చ' తెలుగున 'చ' గానే ఉండును

చేడియ 9-378 చేడి అ చేటికా

చొక్క 9-93 చొక్ఖ- చోక్ష

[2] చ- < ఛ- . సమీపమాతృకయందలి పదాది 'ఛ' తెలుగున 'చ' గా మారును

చాయ 8-448 ఛాయా ఛాయా

[3] చ- < శ- సమీపమాతృక యందలి పదాది 'శ' కారము తెలుగున 'చ' గా మారును

చెమట 10 పూ 387 శిమ్ఠ- శిమ్-

[4] చ- < ఛ- సమీపమాతృక యందలి పదాది 'ఛ' కారము తెలుగున 'చ' కారముగ మారును

చను 1-74 ఛణ౹ స్తన-

[5] చ- < స- సమీప మాతృకలోని పదాది 'స' కారము తెలుగున 'చ' గా మారును

చుక్క 19 పూ 1302 సుక్క- శుక్ర౹

4 [1] జ- < జ- సమీప మాతృకలోని పదాది 'జ' కారము తెలుగున 'జ' కారముగానే ఉండును

జముడు 10 పూ 1427 జమో యమ

జూదము 10 ఉ 291 జూద [అ]- ద్యూత-

[2] జ- ∠ ఝ- సమీపమాతృకలోని పదాది 'ఝ' తెలుగున 'జ' గా మారును

జాడించు 10 పూ 1345 ఝాడణం ఝాటన

5 ర- < ర- సమీపమాతృకయందలి పదాది 'ర' తెలుగున 'ర' గానే ఉండును

రావు 8-90 రావ స్థావ —

6 [1] త- < థ- సమీపమాతృకలోని పదాది 'థ' కారము తెలుగున 'త' కారముగ మారును.

తిరము 3-54 థిరం స్థిరమ్

[2] త- < ద- సమీపమాతృక యందలి పదాది 'ద' తెలుగున 'త'గా మారును.

తోరము 10 పూ 431 దోరో దోరః

7 ద- ∠ ద- సమీపమాతృక యందలి పదాది 'ద' తెలుగున 'ద' గానే ఉండును

దొనగు 8-316 దోన- దోషః

దెస 1-511 దిసా దిశా

న- < జ- . సమీపమాతృకలోని పదాది 'ఙ' కారము తెలుగున 'న' కారముగా మారును

నిచ్చ 4-137 ణిచ్చ నిత్య

నిబ్బరము 8-447 ణిబ్బర- నిర్భరమ్

నిద్దము 8-447 ణిద్ధ స్నిగ్ధమ్

9. [1] వ- < వ- సమీపమాతృకలోని పదాది 'ప' తెలుగున 'ప' గానే ఉండును

పవడము 9-327 పవాల- ప్రవాల-

పలవరము 2-47 పలావ- ప్రలావ-

పరికించు 3-224 పరిక్ఖా పరీక్ష

[2] ప- ∠ ఫ- సమీపమాతృక యందలి పదాది 'ఫ' తెలుగున 'ప' గా మారును

పటికము 9-327 ఫడిగ- స్ఫటిక-

10 [1] బ- < భ- సమీపమాతృకలోని పదాది 'భ' కారము తెలుగున 'బ'గా మారును

బొమ 3-65 భమయా భ్రూవ-

బంగారు 9-321 భింగార- భృంగార-

[2] బ- ∠ వ- సమీపమాతృకలోని పదాది 'వ' కారము తెలుగున'బ' కారముగా రుమారును

బావి 10 ఉ 838 వావీ వాపీ

బిత్తర 10 ఉ 804 విత్థార విస్తార

ఈ ధ్వని పరిణామము తెలుగున కన్నడ ప్రభావము వలనను ప్రత్యేకము గమ ఏర్పడి యుండవచ్చునని పరిశీలకుల అభిప్రాయము [12]

---

12. ఆచార్య తూమాటి దొణప్ప, వైకృత పదస్వరూపనిరూపణము పు 212

11 మ- < మ- . సమీపమాతృక యందలి పదాది 'మ' తెలుగున 'మ' గానే ఉండును

మచ్చరము	19 పూ 56	మచ్ఛర-	మత్సర-
ముత్తియము	8-447	మోత్తియ-	మౌక్తిక-
ముద్దియ	10 పూ 980	ముద్దిఅ-	ముద్రా

12 ర- < ర- రేఫము దంతమూలీయము కావున మూల ద్రావిడ భాషలో పదాది యందుండదు [13] అర్వాచీన దశలోను దేశ్యక్రియల యందు రేఫాది రూపములు చాల తక్కువ వానిలో ఎక్కువ భాగము వర్ణవ్యత్యయము వలన ఏర్పడినట్టివి ప్రాచీన ద్రావిడ భాషలో పదాది స్వరములకు పరముగ వచ్చిన రేఫము వర్ణవ్యత్యయము వలన పదాదిని నిలుచుట అనంతర దశ యందలి ధ్వని పరిణామము కాని అర్వాచీన కాలములో రేఫాది పదములు మార్పులేకుండ వైకృతములుగా తీసికొనబడినవి

రక్కసి	10 పూ 1 28	రక్ఖసీ	రాక్షసీ
రచ్చ	10 ఉ 273	రచ్ఛా	రథ్యా
రొద	4-41	రుద	రుతా
రోసము	10 ఉ 20	రోస-	రోష-

13 అ- < అ- . సమీపమాతృకలోని పదాది 'అ' తెలుగున 'అ' గానే ఉండును

అచ్చి	9-115	అచ్ఛి	అక్షి
లెస్స	7-410	లేస్సా	లేశ్యా

14 [1] వ- < వ- . సమీపమాతృకలోని పదాది 'వ' తెలుగు 'వ' గా నుండును

---

13. R Ca dwe , A Comparat ve Gramar of the Dravidian or South Ind an fam y of Languages, London, 1913 PP. 143 144.

వివరు	10 పూ.1170	వివర-	వివరః
వెఱ్ఱుండు 10 పూ 335		విఱ్ఱా	విష్ణు

[2] వ- < వ- సమీపమాతృకలోని పదాది 'స' తెలుగున 'వ' గా మారును

వేయి	9-423	వహస్స-	సహస్రి

వహస్రి శబ్ద సంబంధములుగా కన్నడమున పాయిర, పావర, పావిర, పాసిర్ మొదలగు రూపములును, తమిళ మలయాళములలో 'అయిరమ్' అను రూపము, తుళు భాషలో పాయిర, పావిర, సారలను కన్పట్టుచున్నవి. తెలుగు నందలి వేయి రూప నిష్పాదన క్రమము సువిచారితము కావలసి యున్నది. [14]

15 స- < స- సమీప మాతృకకలోని పదాది 'స' కారము తెలుగున 'స' గా ఉండును.

సిరి	3-483	సిరీ	శ్రీ
సింగారము	9-338	సింగార-	శృంగార-

3.3.1.4 అపదాది వ్యంజనములు [అజ్మ ధ్యములు]

[1] -క- ∠ -క- . సంస్కృత భవేతరములగు వై కల్పితములలో ఈ పరిణామము మిక్కిలిగా కన్పించుచున్నది.

ఆకసము	9-192	ఆకాస-	ఆకాశ-
పటికము	9-327	ఫలిక-	స్ఫటిక-

[2] -క- < -ఖ- సమీప మాతృకలోని అపదాది 'ఖ' కారము తెలుగు 'క' గా మారినది

రేక	10 పూ 877	రేఖా-	రేఖా-

[3] -క- < -క్ఖ- సమీప మాతృకలోని అపదాది 'క్ఖ' కారాది ద్విత్వ రూపమందలి ద్విత్వము లోపించి తెలుగున 'క' కారముగా మార్పును చెందినది

పరికించు	3-224	పరిక్ఖ-	పరీక్ష-

---

14. The Telugu word for hcu and Velu is a purely Drav d an word . . "Ca dwel , Ogo C f P 354

[2] 1 -గ- < -గ్గ- సమీప మాతృకయందలి-అపదాది ద్విత్వ 'గ' కారము తెలుగున ద్విత్వములోపించి 'గ' కారముగ నిల్చిపోవును

సొబగు 4-562 సోభగ్గ సౌభాగ్య

2 -గ- < -వ- సమీప మాతృక యందలి అపదాది 'వ' కారము తెలుగున 'గ' కారముగ మారును.

తెగడు 0 పూ 721 తివుడ- త్రిపుట

3 -గ- < -హ- సమీప మాతృక యందలి అపదాది 'హ' కారము తెలుగున 'గ' కారముగా మారి తత్పూర్వ స్వరమందలి ఉ 'ఒ' గా మారును

మొగము 10 ఉ 443 ముహం ముఖమ్

3 -చ- < -చ- ఇది చాల అరుదైన ధ్వని పరిణామము.

రాచ- 9-512 రాచ- రాజ-

4 -జ- < -జ్ఝ- సమీప మాతృకలోని అపదాది ద్విత్వ 'ఝ' కారము తెలుగున 'జ' గా మారును

ఓజ 4-48 ఉజ్ఝాఅ ఉపాధ్యాయ

గుజ [గుజగుజలు] 10 ఉ 376 గుజ్ఝఅ గుహ్య-

5 1 -ట- < -ట్ట- సమీప మాతృక యందలి అపదాది ద్విత్వ 'ట' కారము తెలుగున ద్విత్వము లోపించును.

తెలుగు ప్రాకృతము సంస్కృతము

వివ్వటిల్లు 2-227 వివ్వట్ట- వివర్త-

2 -ట- < -ట్ఠ- సమీప మాతృకలోని అపదాది ద్విత్వ 'ఠ' కారము తెలుగున 'ట' కారముగా మారును

కటిక 10 ఉ 84 కట్ఠి- కాష్ఠ-

3 -ట- < -ఠ- సమీమాతృకలోని అపదాది 'ఠ' తెలుగు 'ట' గా మారును.

పటికము 9-327 ఫలిక- స్ఫటిక-

6 1 -డ- < -డ- సమీప మాతృకలోని అపదాది 'డ' తెలుగున 'డ' గానే ఉండును

అడవి 9-202 అడవీ అటవీ

చేడియ 10 పూ 222 చేడిఅ చేటికా

జడ 10 ఉ 655 జడా జటా

2 -డ- < -ణ- సమీప మాతృకలోని అపదాది 'ణ' తెలుగున 'డ' గా మారును

చల్లడము 10 పూ 1339 చల్లాణగ- చల్లానక-

3 -డ < -ల- సమీప మాతృకలోని అపదాది 'ల' తెలుగున 'డ' గా మారును

పవడము 9-327 పవాల- ప్రవాల-

పుత్తడి 3-415 పుత్తలీ పుత్తలీ

7. -ణ- < -ణ- సమీప మాతృక యందలి అపదాది అజ్ఞ్వర్య 'ణ' కారము తెలుగులో 'ణ' కారముగానే నిల్చిపోవును

జాణ 8-318 జాణ- జ్ఞాన-

8 1. -తి- < -త్తి- సమీప మాతృకలోని అపదాది ద్విత్వ 'తి' కారము తెలుగున 'తి' కారముగా మారును

ఆనతి 4-108 ఉణత్తి అజ్ఞప్తి

2 -తి- < -త్థి- సమీప మాతృకయందలి అపదాది 'థ' కారము తెలుగున 'తి' గా మారును.

గరిత 3-56 ఘరిత్థి గృహస్థ

9. -ద- < -ద- . సమీప మాతృకలోని అపదాది 'ద' కారము తెలుగున 'ద' గానే నిల్చిపోవును.

జూదము 10 ఉ 291 జూద ద్యూత-

10 1 -న- < -ణ- ఈ మార్పు పదాదియందు విశేషము అపదాదిగా వైకల్పికము.

ఆనతి 4-108 అణత్తి అజ్ఞప్తి

2 -న- < -ణ్ణ- · సమీప మాతృకలోని అపదాది ద్విత్వ 'ణ' కారము తెలుగున ద్విత్వము లోపించిన 'న' కారముగా మారును

కాన 4- 220 — కాణ్ణం — కాననమ్

11 -వ- < -వ్వ- సమీప మాతృకలోని అపదాది ద్విత్వ 'వ' కారము తెలుగున ద్విత్వము లోపించును

జావరము 10 పూ 468 — జవ్వ- — యావ్య-

12 1 -బ- < -భ- సమీప మాతృకయందలి అపదాది 'భ' కారము తెలుగున 'బ'గా మారును

సొబగు 4- 562 — సొభగ్గ- — సౌభాగ్య-

2 -బ- < -బ- సమీప మాతృకలోని అపదాది 'బ' తెలుగున 'బ' గానే నిల్చిపోవును

నిబ్బరము 3-447 — ణిబ్బరం — నిర్భరమ్

13 -మ- < -మ్మ- సమీప మాతృకలోని అపదాది ద్విత్వ 'మ' కారము తెలుగున ద్విత్వము లోపించును

చెమట 10 పూ,387 — తిమ్మ- — తిమ్-

14 య- < -య- సమీప మాతృకలోని అపదాది 'య' తెలుగున 'య' గానే నిల్చినది

ఛాయ 8-448 — ఛాయా — ఛాయా

దాయ 3-724 — దాయాద- — దాయాదః

15 -ర- < -ర- సమీప మాతృకలోని అపదాది 'ర' తెలుగున 'ర' గానే నిలిచిపోవును

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
తిరము 10 పూ 1428	థిర-	స్థిర-
నిబ్బరము 8-447	ణిబ్బరం	నిర్భర
సిరి 10 పూ 990	సిరి	శ్రీ

16 -ల- < -ల- : సమీప మాతృకలోని అపదాది 'ల' తెలుగున 'ల' గానే ఉండును

అగ్గలము 10 పూ 1577	అగ్గల-	అ్రగ-
ఇంగలము 8-725	ఇంగాల-	అంగార-

17 1 -ళ- < -ల- సమీప మాతృకలోని అపదాది 'ల' తెలుగున 'ళ'గా మారును

అప్పళించు 8-55	అప్ఫాల-	ఆస్ఫాల-

2 -ళ- < -డ- సమీప మాతృకయందలి అపదాది 'డ' కారము తెలుగున 'ళ'గా మారును

పవళించు 10 పూ 607	పవాడ-	ప్రపాత-

18 -వ- < -వ- . సమీప మాతృకలోని అపదాది 'వ' తెలుగున 'వ' గానే ఉండును

గారవ 1-373	గారవ	గౌరవ
బావి 10 ఉ 838	వాపి	వాపి

19 1 -స- < -స- : సమీప మాతృకలోని అపదాది 'స' తెలుగున 'స' గానే ఉన్నది

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఆస 3-898	ఆసా	ఆశా
ఊసర 10 ఉ 456	ఊసర	ఊషర-
దోసగు 8-316	దోస-	దోష-

2 -స- < -స్స- సమీప మాతృకలోని అపదాది ద్విత్వ 'స' కారము తెలుగున ద్విత్వము లోపించును

దూసరి 1-219	దుస్సర-	దుస్స్వరః

3 3.1 5. అపదాదివ్యంజనములు అనునాసిక యుక్త స్పర్శములు

ఇందు అనునాసికములకు పరముగ నుండు స్పర్శ వర్ణముల ధ్వని పరిణామ విధానము వివరింపబడినది

1. -ంక- < -ంఖ- బిందు పూర్వక 'ఖ' కారము

	సంకెల 10 పూ 161	సంఖలా	శృంఖలా

2 1 -ంగ- < -ంగ- బిందు పూర్వక 'గ కారము

	ఇంగలము 8-725	ఇంగాల-	అంగార-
	బంగారు 9-321	భింగార-	భృంగార-
	సింగారము 9-338	సింగార-	శృంగార-

2 -ంగ- < -ంక- బిందు పూర్వక 'క' కారము

	తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
	సంగడి 7-211	సంకడ-	సంకట-

3 1 -ంచ- < -ంస- · బిందుపూర్వక 'స' కారము

	కంచము 10 పూ 495	కంస-	కాంస్య-

2 -ంచ-<-ంచ- బిందుపూర్వక 'చ' కారము

	కంచల 10 ఉ 803	కంచులి అ	కంచులికా

4 -ంట- < -ంఠ- : బిందుపూర్వక 'ఠ' కారము

	గొంటు 10 పూ 1148	కుంఠ-	కుంఠ-

5 -ండ- ∠ -ండ- బిందుపూర్వక 'డ' కారము

	గుండె 10 పూ 400	కుండియా	కుండికా

6 -ంత- < -ంత- బిందుపూర్వక 'త' కారము

	గొంతి 1-209	కొంతీ	కుంతీ
	మంతనము 10 ఉ 377	మంతణం	మంత్రణ-
	సంతసము 9-600	సంతోస	సంతోష-

7 -ంద- < -ంధ- బిందుపూర్వక 'ధ' కారము

	సందడి 4- 19	సంధణ	సంధాన

8 -ంబ- < -ంబ- బిందుపూర్వక 'బ' కారము

	కంబళి 10 ఉ 682	కంబల-	కంబల-

3 3.1.6 అపదాదివ్యంజనములు ద్విరుక్తములు

1 1 -క్క- < -క్క-

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
కుక్క 3-604	కుక్కుర-	కుర్కుర-
చుక్క 10 పూ 544	సక్క—	శల్క-
చుక్క 10 పూ 1302	సుక్క—	శుక్రః
చొక్కము 9-93	చోక్ష—	చోక్షః

2 -క్క- < -క్ష-

రక్కసుడు 8-470	రక్షసో	రాక్షసః

2 1 -గ్గ- < -గ్గ-

అగ్గము 10 పూ 1011	అగ్గ-	అగ్రియ-
వగ్గము	వగ్గహ-	ప్రగ్రాహ-

2 -గ్గ- < -ఘ్ఘ-

అగ్గించు 10 ఉ 881	అగ్ఘ-	అర్ఘ—

-చ్చ- < -చ్చ-

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
విచ్చ 4-137	విచ్చ-	విక్వ-

2 -చ్ఛ- < -చ్ఛ-

అచ్చర 3-535	అచ్ఛరా	అప్సరాః
ఇచ్ఛ 4-408	ఇచ్ఛా	ఇచ్ఛా
అచ్చి 9-115	అచ్ఛి	అక్షి
మచ్చరము 10 పూ 619	మచ్ఛరో	మత్సర-

1. -జ్జ- < -జ్ఝ-

ఒజ్జ 7 79	ఒజ్ఝా అ	ఉపాధ్యాయ-

2 -జ్జ- < -జ్జ-

అజ్జ 3 643	అజ్జా	అజ్జా

639677

5	1 -ట్ఠ- < -ష్ఠ-		
	కట్టె 2-51	కట్ఠియా	కాష్ఠమ్
	చిట్ఠ 10 పూ 4 8	సిట్ఠ-	సృష్ట-
	2 -ట్ట- < -ట్ట-		
	వట్టివ 10 పూ 1345	వట్టిసో	వట్టిక-
	మట్టి 10 ఉ 683	మట్టిఆ	మృత్తికా
6.	-ర్ద- < -ర్ద-		
	తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
	జర్ద 1-260	జర్ద-	జార్య—
7	1 -త్త- < -క్త-		
	ముత్తియము 8-447	ముత్తియ-	మౌక్తిక-
	2 -త్త- < -స్త-		
	పొత్తరము 8-716	పత్థర-	ప్రస్తర-
	విత్తర 10 ఉ 804	విత్థార-	విస్తార-
8	[1] -ద్ద- < -ద్ధ-		
	విద్ధము 8 447	ణిద్ధ-	స్నిగ్ధ-
	ముద్ద[రాలు] 10 ఉ 183	ముద్ధా	ముగ్ధా
	[2] -ద్ద- < -ద్ర-		
	ముద్దియ 10 పూ 795	ముద్దిఆ	ముద్రికా
9	-వ్న- < -ణ్హ-		
	తివ్న 10 ఉ 273	తిణ్హ--	తీక్ష్ణ-
	వెన్నుండు 10 పూ 335	విణ్హు	విష్ణుః
10	1 -ప్ప- < -ప్ఫ-		
	అప్పళించు 8-55	ఆప్పాళ-	ఆప్ఫాళ-
	2 -ప్ప- < -ప్ప-		
	కప్పము 10 ఉ 355	కప్ప-	కల్ప-
	కొప్పరించు 3-637	కొప్పరు	కూర్పర-
	రొప్ప 10 పూ 1728	రుప్పణ-	రోపణ-

11 [1] -బ్బ- < -బ్బ- :

గబ్బ 1-173	గబ్బ-	గర్వ-
పబ్బము 10 పూ.252	పబ్బ-	పర్వ-

[2] -బ్బ- < -బ్బ-

నిబ్బరము 8-447	ణిబ్భర-	నిర్భర

12 [1] -య్య- < -య్య- :

అయ్య 4-491	అయ్య	ఆర్యః

[2] -య్య- < -ఇ-

దయ్యము 3-626	దఇవ	దేవః

[3] -య్య- < -హ- :

నెయ్యము 3-823	ణేహ-	స్నేహ-

13 -ల్లి- < -ల్లి-

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
చల్లడము 10 పూ 1339	చల్లాణగ	చల్లానక

14. [1] -వ్వ < -వ- సమీపమాతృక యందలి రెండవ యక్షరము 'వ' కారమై తత్పూర్వ స్వరము దీర్ఘమైనచో తెలుగున 'వ' కారము ద్విరుక్తమగును

దవ్వ 3-1041	దావ-	దావ-

[2] -వ్వ- < -వ్వ-.

నివ్వటిల్లు 2-227	నివ్వట్ట-	నిర్వర్త

15. -ప్ప- < -ప్ప- ప్రాచీన ద్రావిడ భాషా విసర్గ నిర్మాణ రీతికి విజాతీయ మగు లక్షణమును ప్రదర్శించునవి ఈ పకార ద్విత్వరూపములు ప్రాచీన ద్రావిడ భాషయందు 'స' కారము లేదనియు అర్వాచీన దశలో కొన్ని భాషలందు ఏర్పడిన దనియు భాషా శాస్త్రజ్ఞుల యభిప్రాయము ప్రాచీన

ద్రావిడ భాషయందు లేత, క్రొత్త, అనుమా లార్థములు గల పచ్-/పయ్-ధాతుజన్యములుగా తెలుగున పచ్చ, పచ్చని, పచ్చిక, పయిరు, పగురు, పసిడి మొదలగు రూపము లేర్పడినవి, ఇందలి మూల ధాతు భాగము పచ్-/ పయ్- కాలక్రమమున 'చ' కారము 'స' కారమగుట అర్వాచీన లక్షణము కాని ద్విత్వమున నేటికిని 'చ' కారమే వాడబడుచున్నది 'స' కార ప్రభావముగలు నేడు 'స' కార ద్విత్వ ఘటిత రూపములు యథాతథముగ వైకృతములైనవి

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
లెస్స 3-410	లేస్సా	లేశ్య

16. బిందులోపము సమీప మాతృకబిందు ఘటితమైయుండగా వైకృతము నిర్బిందు ఘటితముగా నున్నది.

ఏకతము 10 పూ 10.9	ఎక్కంత-	ఏకాంత-

17 బింద్వాగమము బిందువులేని సమీపమాతృక వైకృతమున బిందువుతో కూడుకొని వచ్చును

పోంక 1-68	పూగ-	పూగ-

18 అపదాది హకారలోపము సమీప మాతృకలోని అపదాది హకారము వైకృతమున లుప్తమగు చున్నది.

తెలుగు	ప్రాకృతము	సంస్కృతము
ఆరగించు 10 పూ 242	ఆహరగ-	ఆహర-
నెయ్యము 3-566	ణేహ-	స్నేహ-
పగ్గము 1-223	పగ్గహో	ప్రగ్రహ-
మొగము 10 ఉ 443	ముహం	ముఖమ్
లేక 10 పూ 877	లేఖ	లేఖా

3.3 2 సంస్కృత శబ్దముల ధ్వనిపరిణామ చరిత్రము :

సంస్కృత శబ్దములు చాల భాగము సహజ రీతులకంటె కృత్రిమమార్గములలో ఎక్కువగా నేర్పడినట్లు స్పష్ట పడుచున్నది సంస్కృత శ వేతరములగు వైకృతములలోని కొన్ని ధ్వని పరిణామ పద్ధతులను దృష్టియందుంచుకొని ఆంధ్ర భాషా వ్యవహర్తలు ముఖ్యముగా కవులు, పండితులు సంస్కృత పదములను సంస్కృత శబ్దములుగా పంతరించినట్లు కన్పట్టుచున్నది

1 విప్రకర్ష (ANAPTYXIS) వలన ఏర్పడిన రూపములు.

తెలుగు	సంస్కృతము
జాతర 10 పూ 809	యాత్రా

2. పదాది 'య' కారలోపము సంస్కృత శబ్దములలోని ఒక విశిష్ట లక్షణమిది తెలుగున సంస్కృత శబ్దములలోని పదాది 'య' కారము లోపించిన రూపములు చాలా స్వల్పము

ఆయవారము 7-410	యాయవార-

3.3.2.1 పదాది వర్ణములు : స్వరములు

1 అ-<రేఫమునకు ముందు చేరెడి అ-, ప్రాచీన ద్రావిడ భాషలో రేఫాది రూపములుండవనియు, వీనిని తక్కిన భాషలనుండి ఎరవు తెచ్చునపుడు రేఫమునకు ముందు ఒక అచ్చుచేరుట సర్వ సాధారణము తులనాత్మక పరిశీలన నిమిత్తము ప్రాకృత రూపము కూడ ఇచ్చుచున్నాను

తెలుగు	సంస్కృతము	ప్రాకృతము
అరదము 10 ఉ 1104	రథ-	రహ-

2 ఆ-<య-, పదాది 'య' కారలోపము

తెలుగు	సంస్కృతము	ప్రాకృతము
ఆయవారము 7-410	యాయవార-	

3. ఇ- < ఇ-

చింత 3-827 చింతా చింతా

చిక్క- 7-243 చిక్కణ చిక్కణ

4. ఈ- < ఈ-

కీరితి 10 పూ 175 కీర్తి కిత్తి

5 ఒ- < ఉ-

మొగము 10 ఉ 443 ముఖమ్ ముహం

6 ఓ- < - ఓ-

జోదు 3-498 యోధ. జోహో

33.22. పదాది వర్ణములు వ్యంజనములు :

1 క- < క- :

కీరితి 10 పూ 175 కీర్తి కిత్తి

2 గ- < ఘ- :

తెలుగు		సంస్కృతము	ప్రాకృతము
గీఁక	8-407	ఘీంకార-	——

3. జ- < య- :

జాతర 10 పూ.809 యాత్రా జత్తా

4 త- < ధ- ,

తాత 9-2 5 ధాతా ధాత-

5. వ- < వ- :

వరువు 10 పూ 894 వర్వ -

పాతర 10 పూ 1381 పాత్రమ్ -

6 వ- < వ-

వదినె 8-318 వధూపి వహూణీ

7. హ- < హ-

హితవు 10 పూ 609 హిత- హియ-

3.3.2 3 అపదాదివ్యంజనములు

.1 -ద- < -ద- :

తెలుగు		సంస్కృతము
కదిమి	10 పూ 129	కదంబి

2 1 -ద- < -థ- .

అరదము	4-307	రథ-

2 -ద- < -ద- :

మరియాద	10 పూ 979	మర్యాదా

3 -బ- < -బ- :

ప్రబలు	8-298	ప్రబల

4 -య- < -య-

అయవారము	7-410	యాయవార—

5 -ర- < -ర- :

అదర	10 పూ 187	అధర—

3.4 0 అన్య దేశ్యములు : (LOAN WORDS)

[ఈ అంశము కర్ణాట, మహారాష్ట్ర భాషా పదముల వరకే పరిమితము చేయబడినది]

తెలుగుభాష తత్సమ తద్భవ దేశ్య పదజాలముతో పరిపుష్టమైనను మధ్య యుగముల నుండి ఇతర భాషల సాహచర్యముచే వచ్చి చేరిన పదములును దీని భావ ప్రకటన సామర్థ్యమునకు దోహదము చేసినవి నన్నయ తన రచనలో సంస్కృత పద జాలమునధికముగా ప్రయోగించెననియు తిక్కన ఆ పరిమాణ మును తగ్గించెననియు పండితుల యభిప్రాయము. తెలుగు ద్రావిడ భాషా ఐక్య మన్నది స్థిర స్థాపకాంశము మూల ద్రావిడ భాష నుండి సంక్రమించినవి దేశ్య ములనియు ఇతరములు దేశ్యేతరములనియు పరిభాషించుట పరిపాటి

దేశ్యేతరములలో సంస్కృత, ప్రాకృతముల నుండి తెలుగున చేరిన తత్సమ తద్భవములును తెలుగున కల సజాతీయములైన తమిళ కర్ణాటాది ద్రావిడ భాషల నుండియు, అరబ్బీ తుర్కీ పారసీకాది మధ్య ప్రాచ్య భాషల

నుండియు, ఉర్దూ మరాఠి, ఒరియా మున్నగు నవీనౌత్తరాహ భాషల నుండియు ఇంగ్లీషు, పోర్చుగీసు మొదలైన యూరపియన్ భాషల నుండియు ఆయా యుగములలో సంసర్గ వశమున తెలుగున ప్రవేశించిన పదజాలమును దేశ్యేతరములని చెప్పనొప్పును

ఇంచుమించు తిక్కన కాలము నుండి అన్య దేశ్యములు తెలుగున చోటు చేసికొన్నవి దీనికి పూర్వము మహమ్మదీయుల పరిపాలనలోగల అరబ్బీ పారశీక పదములు సామాన్య జనులకు అంతగా ఒంటబట్టి నట్టు లేదు కాని అక్కడక్కడ ఆ పద జాలములు తెలుగున ప్రవేశింప మొదలైనవి విధి నిర్వహణలోగల ఉద్యోగులు కొందరు విధిగా పర్షియను భాషను నేర్చుకొన దొడగిరి పారసీకాద్యన్యదేశ భాషలనుండి పరోక్షముగా మరాఠీ భాషా ముఖమున తెలుగున చేరిన పదములు, మరాఠీ భాషకు నిసర్గములై సంసర్గ వశమున తెలుగున ప్రవేశించిన పదములును అన్య దేశ్యములని ఆధునికుల నిర్ణయము

అన్యదేశ్యములు రెండు రకములు అరబ్బీ, తుర్కీ, పారసీకాద్యన్యసీమల యొక్క వాగ్వ్యవహార రూపములలో స్వతస్సిద్ధములై వాని నుండి ప్రత్యక్షముగాను పరోక్షముగా మరాఠీ మొదలైన హిందార్య భాషా శాఖా జన్యముల ద్వారా తెలుగుచేరినవి ఒక వర్గము హిందార్య భాషా శాఖా జన్యములైన నవీన ఔత్తరాహ భాషలలో నిసర్గములై, సంసర్గవశమున తెలుగున ప్రవేశించినవి రెండవ వర్గము వీనితోపాటు పరిసర సీమ అయిన కన్నడ దేశము నుండి అనేక పదములు వివిధ దశలలో వివిధ కారణములచే తెలుగున ప్రవేశించినవి

పోతన కాలము [క్రీ శ 15 వ శతాబ్దము] నాటికి తెలుగు భాషతో అధిక సంబంధము కలిగిన భాషలు కన్నడ మరాఠీ భాషలు కన్నడము తెలుగునకు సజాతీయ భాష (COGNATE LANGUAGE) మరాఠీ విజాతీయభాష (NON-CONGNATE LANGUAGE) మరాఠీ ఆర్య భాషా కుటుంబమునకు చెందినది కన్నడ మరాఠీ భాషా ప్రాంతములు తెలుగు నాటికి ఇరుగు పొరుగు సీమలు ఈ సీమల భాషలు భౌగోళిక సాన్నిధ్యమే కాక సంస్కృతి పరమైన ప్రగాఢ సంబంధమును నెరపినవి అందుచే, పోతన ప్రయోగ ఫణితిలో ఈ రెండు భాషా పదములు కన్పట్టుచున్నవి

శ్రీనాథ యుగము నాటికి 'ఉర్దూ' అలుచాలు లేని సోమలింగము మరాఠ్వాడా-తెలుగునాడులకు గల సంబంధ బంధవములు ఇక్ష్వాకుల కాల ముత్తరం నాటివి తెలుగు మరాఠీ భాషలు భౌగోళికముగా పరిసర భాషలు శాతవాహన చక్రవర్తులనాడుఇంచుమించు నాలుగువందల సంవత్సరములపాటు మరఠ్వాడా తెలుగు నాడులు ఒక గొడుగు నీడలో నున్న వనెడు విషయము జగమెరిగిన చరిత్ర [1]

మరాఠ్వాడాను ఏకాత పత్రముగా శాసించిన పశ్చిమ చాళుక్య వంశీయుల ఒక రెమ్మయే గదా సాగరాంధ్రసీమల వేంగి రాజమహేంద్రపురములు ఆలవాలములుగా ప్రాచ్య చాళుక్య శాఖగా జనించుట తెలుగు మరాఠీల పరస్పర సంబంధమునకు ఒక చక్కని నిదర్శనము తెలుగువారు కొందరు తమ పేర్ల చివర తగిలించుకొను రావు మరాఠీవారిది ఈ విధముగా తెలుగు పదములు మరాఠీ నోళ్ళలో నలుగుడువడి వ్యావహారిక రూపములుగా కోశములకెక్కి, పండిత సమ్మతిని బడసి సాహిత్య స్థాయిని సంపాదించి అక్షరరూపమున చిరస్థాయిగా నిలిచిపోయినవి [2]

పోతనకు సమకాలికుడైన శ్రీనాథుడు ఇతర భాషాపదములను ప్రయోగించుటలో ప్రముఖుడు తన రచనలో అరబ్బీ పారసీ మొదలగు మధ్య ప్రాచ్య భాషాపదములను వాడినను పోతన ఎందువలననో వానిని పరిహరించినట్లు కనిపించుచున్నది పోతన కన్నడ మరాఠీ భాషలనుండి మాత్రమే అవశ్యకమైన పదములను స్వీకరించినట్లు విదితమగుచున్నది ఈ ప్రకరణమునందు ఆచార్య తూమాటి దొణప్పగారి 'పోతన భాషా విశిష్టతలు' అను వ్యాసమునందు అవలంబించిన పద్ధతుల నాధారముగా ఏ తత్పదజాల నిరూపణము జరిగినది

3.4.1 పోతన భాగవతమున వాడిన కన్నడ పదములు

1 అజ్జలు . అడుగులు, పాదములు

"గజ్జెలు ఘల్లని మ్రోయగ నజ్జలు ద్రొక్కుటలు మాని "

10 పూ 368

ఇది కన్నడములో హజ్జనుండి వచ్చి పదాది హకారము లోపించి అజాదితను పొందినది దీనికి ప్రాచీన కన్నడభాషలో పజ్జ అనునది పూర్వరూపము

---

1 ఆచార్య టి దొణప్ప, భాషాచారిత్రక వ్యాసావళి పు 147

2 ఆచార్య టి దొణప్ప, భాషాచారిత్రక వ్యాసావళి పు 151

సంస్కృత పాద్య-శబ్దభవముగ ప్రాకృతములో కనిపించుచున్న 'పజ్జ'- పాత కన్నడములోని పజ్జకు సమీప మాతృక

అజ్జ<కన్నడ. హజ్జ పజ్జ<ప్రా పజ్జ<

సం పాద్య . పాదసంబంధి

2 కైవారము చేయెత్తి స్తుతించుట

'పన్నయ మారిఁ గైవారముసేసి' 1-10

'కొదలి గుణంబులు కైవారంబులుసేసి' 10 ఉ 42

'బహువారంబులు కైవారంబులుసేయ' 10 పూ 596

ఈ కైవారము కన్నడము నందలి 'కైవార' నుండి వచ్చినది ఇది శుద్ధదేశ్యమైనను సంస్కృత సమాసగతముగను ప్రయుక్తమైనది ఇట్టి తీరు మనకు శ్రీనాథుని ప్రయోగములందును గలదు

3 బెఱకు భయము

'ఉఱుకుపెడి బెఱకు పొరక యెదురవిదుర గదిరిన '

10 పూ 224

కన్నడములో ఇదే అర్థముగల 'బెఱకు' దీనికి మూలము

బెఱకు < క బెఱకు

4 దేవర . దేవుడు, ప్రభువు, స్వామి

'మంతనమున దేవర కన్యాంతఃపుర ' 10 ఉ 377

'దేవా దేవర యదుగులు భావంబున నిలిపి ' 8-132

సంస్కృతమునందలి 'దేవ' శబ్దము కన్నడ భాషలో పూజ్యతలో ప్రథమైకవచనముగా 'దేవరు'గా రూపెత్తి సంబుద్ధిలో 'దేవర'గా మారినది ఇది తెలుగులోనికి వచ్చినది. దేవర<క. దేవర

5 హత్తు అదుముకొను

'బత్తుదరసి పత్రికలను హత్తుదురు కృతాంతభటులు ' 2 25

'అటమీద మరపందు హత్తించి ' 2-29

'మారాకు హత్తించి . 8-65

కన్నడమున ఇదే అర్థముగల 'హత్తు' శబ్దమునుండి వచ్చినది.

హత్తు<క హత్తు<వత్తు   జోడించు   జతకలుపు

(DED 3220   TVB   234

తెలుగు నందలి పట్టు దీనికి జ్ఞాతిరూపము.

6   హెచ్చు   అధికము

కర్మవశంబునన్ జగము గల్గును హెచ్చు నడంగుననన్నచో 4-581

పాత కన్నడములో అతిశయార్థకమైన 'పెచ్చు' క్రొత్త కన్నడములో 'హెచ్చు'గా మారినది అది తెలుగులోనికి వచ్చినది అతిశయము, ఆధిక్యము అను అర్థములుగల 'పేర్' అను మూల ద్రావిడ రూపము దీని మూల మాతృక

హెచ్చు<కొ క హెచ్చు <పా క పెచ్చు

తెలుగు పెచ్చు పెచ్చు పెరగ అవి వాడుకలు

7   హేరాళము   పెద్ద విస్తృతము

'హేరాళమైన పిఱుందు   ' 10 పూ 213

కన్నడములో ఇదే అర్థముగల 'హేరాళ' శబ్దము దీనికి సమీప మాతృక దీనిని శ్రీనాథుడు పసియించున్ హేరాళ క్రీడాసంచారితమూకాంబ అని సంస్కృత సమాసగతముగా ప్రయోగించుట అతని పదప్రయోగ నిరంకుశత్వమునకు నిదర్శనము

హేరాళము<క హేరాళ<పా క పేరాళ

3.4.2 మరాఠీ భాషనుండి వచ్చిన మాటలు .

మరాఠీ లేక ఆరె బాస మాట్లాడు దేశము తెలుగునాడునకు పరిసర ప్రాంతము తెలుగు మరాఠ్వారల సంబంధము ఇక్ష్వాకులకే పూర్వకాలికములు పరస్పరము పదవినిమయము జరుగుట అతి స్వాభావికము.

పోతన ఎరవు తెచ్చిన భాగవత మందలి మరాఠీ పదములు

1   గొంగడి . ఉన్నితో నేసిన కంబళి

'గొంగడు లెగరపైచుచు   ' 10 పూ 437

ఇది 'ఘొంగడీ' అను మరాఠీ మాటనుండి వచ్చినది

2 ఫే . ప్రశంస, స్తుతి

‘ కుసుమబాణుడు ఫేయని ఘంటవ్రేయగన్ ’ 9-177 స్తుతి అను అర్థముగల మరాఠీభాషలోని ‘ఫే’ అను పదము దీనికి సమీప మాతృక

‘జయ జయ ఫేయు ఫేజయు జయ యనుచు ’ [పండితా 2 291]

అని పాల్కురికి సోమనాథుని ప్రయోగము

ఫే∠ మ ఫే

3 చావడి · హజారపు ముందుభాగము, సామాన్యుల ఇంటిలో వడసాంకు ముందు వసారా భాగము, రచ్చకూటము

‘ద్వారదేశంబుల పావళ్ళంగా వచ్చుండి ’ 8-447

ఇదే అర్థముగల మరాఠీభాషలోని ‘చావడీ’ శబ్దముమండి ఎరవు తెచ్చుకొన్నది ప్రాకృతములోని చఉవాడ’ సంస్కృతము సందలి ‘చతుర్వాట’ మరాఠీభాషకు క్రమముగా సమీప మూలమాతృకలు

చావడి∠మ చావడీ∠ప్రా చఉవాడు∠సం చతుర్వాట

4. పురే ప్రశంస లేక ఆశ్చర్యము

‘చాలుఃబురే సరోజభవ ’ 3-330

‘ఔ నౌఁగదే బాపురే ’ 8-203

పురే, బాపురే అను రెండును ప్రశంసార్థకములు

బాపురే అను మరాఠీ ప్రశంసార్థక రూపముమండి ఇవి ఏర్పడినవి

పురే ∠ మ బాపురే

5 భళి భళి : మేలు మేలు అను అర్థము భళికి ఆమ్రేడిత రూపము. ఇదియును ప్రశంసార్థకమే

‘భళి భళి యని పొగడె భూతపంచకము ’ 8-614

మరాఠీభాష యందలి భళా, భళి, భళీ, భళిరే అను వాడుక పదములు ప్రాకృత ‘భల్ల’-శబ్దభవములు శుభము అనెడు అర్థముగల సంస్కృత ‘భద్ర-’ శబ్దము వీనికి మూలమాతృక

6 రాహుతులు సైనికులు, అశ్వారోహకులు

‘అడ్డంబులేని యార్పటంబులు గల బాణసర్షపూరితంబులతో రాహుతుల గోపానలంబున కాహుతులు సేయుచు’ 9-449

ఇది మరాఠీభాషలోని రాహుత్త-, రావుత్త-శబ్దములు ఆధారముగా రూపొందినది సంస్కృతములోని 'రాజపుత్ర-' శబ్దము ప్రాకృతములో 'రాయఉత్త రాఉత్త-'గా మారి మరాఠీ మాటలకు మూలమైనది

రాహుత్తు<మ రాహుత్త, రావుత్త<ప్రా రాఉత్త-రాయఉత్త-<సం రాజపుత్ర-

3.4 3 పోతన ప్రయోగించిన క్రింది ప్రాకృత సమములను తెలుగు లాక్షణికులు అన్యదేశ్యములుగా చెప్పుట శాస్త్రీయముగా కని పించుట లేదు

ఠవణింప కావించు

' పరాశర సుతుండు
చతుర వర్ణాశ్రమాచార ధర్మంబులు ఠవణింప లోకవిడంబనంబు
అగు గ్రామ్య కథలు ' 3-189

'. రాజసూయ మహాధ్వరంబువిష్ఠ
ఠవణింపలోక విడంబనార్థముగాక పరికింప' 10 ఉ 661

దీనికి సంస్కృత 'స్థాపన-' శబ్దము మూలము ప్రాకృతమున ఠావణ-శబ్దసంబంధము

ఠవణింప<ప్రా ఠావణ-<సం స్థాపన-

2 ఠవర : ముదుసలి, నేర్పరి, ప్రముఖుడు

'వేయుఁగన్నుల ఠవర' 7-218

ప్రాకృతములోని 'ఠవిర-' శబ్దసంబంధి సంస్కృతములోని స్థవిర-శబ్దము దీనికి మూలము

ఠవర<ప్రా ఠవిర-<సం స్థవిర-

3 ఠాణలు : ఠావులు

'ఇట్లిద్ధయనుద్ధవిడిమన్నత విషమంబుల గురాణిలిడి కరికరియును హరి హరియును ' ఠాఁకు పీకందలపడి 10 పూ 1345

ఠాణ<ప్రా ఠాణ-<సం స్థాన

4. తావు : తావు

'పరిఅములు లేని తావున' 10 ఉ 825

'రావుల్ దప్పెను, మూర్ఛవచ్చెను' 8-90

తావు < ప్రా. రావ- < సం స్థావ-

5. తేవ : పద్ధతి, రీతి

'కుమార చరిత్రంబు రేవను' 9-229

రేవ < ప్రా రేమ-, రేవ- [శక్తి, రీతి] < సం స్తేమ-

3.50 స ర్వ నా మ ము లు (PRONOUNS)

సర్వనామమను పరిభాష సంస్కృత లక్షణ గ్రంథముల నుండి తెనుగునకు వచ్చినది సర్వనామములు నామములలోని ఒక అంతర్భాగము పాణినీయమున ఈ శబ్దమునకు వాచ్యములైన వానిని [1] 'సర్వాదీని సర్వనామాని' యను సూత్రమున కనుబంధముగా నిబంధించిరి సర్వమొదలైన ముప్పదియైదు శబ్దములు సర్వ నామములని దీని భావము. [2] అన్ని ప్రకృతులు సర్వనామంబులు' అని బాల వ్యాకర్త పేర్కొనెను

సర్వనామములను ప్రాథమికముగా నిర్మాణక్రమమును బట్టి ముఖ్యముగా విశేష్యములయందే అంతర్భవింప జేయవచ్చును

1 పురుష వాచక సర్వనామములు (Personal Pronouns)
2 ఆత్మార్థక సర్వనామములు (Reflexive Pronouns)
3 నిర్దేశ సర్వనామములు (Demonstrative Pronouns)
4. ప్రశ్నార్థక సర్వనామములు (Interrogative Pronouns)
5. సంఖ్యా వాచక సర్వనామములు (Numeral Pronouns)

ఉత్తమ, మధ్యమ పురుష వాచక సర్వనామములు, ఆత్మార్థక సర్వనామములు అన్ని లింగముల యందు సమానముగా నుండును. లింగ బోధన విషయమున నిర్దేశ, ప్రశ్నార్థక సర్వనామములు భిన్నముగా నుండును. సర్వనామముల ద్వితీయాదివిభక్త్యంగ ప్రాతిపదిక ఇతర నామముల ద్వితీయాది

---

1 సర్వాదీని సర్వనామాని 1-1-27

2. బా వ్యా అచ్చిక -24

విభక్త్యంగ ప్రాతిపదిక కంటె భిన్నము పోతన భాగవతమున గల సార్వనామిక రూపములు క్రింద చూపబడినవి

3.5 1 పురుష వాచక సర్వనామములు (Personal Pronouns)

ఉత్తమ పురుష	ఏకవచనము	బహువచనము
ప్రథమా విభక్తి	ఏ 2-61	ఏము 10 పూ.686
	ఏఁ 3-885	మేము 4-20
	ఏను 1-214	మనము 8-152
	నేను 7-359	[ఉభయార్థకము] (Inclusive)

పోతన ఉత్తమ పురుష ప్రథమా విభక్తి ఏకవచనమున 'ఏను' ను చాలాసార్లు ఉపయోగించెను పద్య, వచనములందు ఈ ప్రయోగము కనిపించు చున్నది దీని స్థానమున సమానార్థకమైన పదము 'నేను' కూడ ఇంచుమించుగా ప్రయోగింప బడినది దీనిని బట్టి పోతన 'ఏను' పదమును ప్రయోగించెననుట నమ్మకము.

పోతన ప్రయోగములు

ఉత్తరాభిముఖుండనై యేను వెదలి 1-120
అఖిల దేవోత్తంసుఁడెవ్వేఁడఁ బ్రాణంబు లేను విడుతును 1-214
దివ్య చరిత్రునకేను మ్రొక్కెదన్ 2-109

ఉత్తమ పురుష	ఏకవచనము	బహువచనము
ద్వితీయావిభక్తి	నన్ 3-957	మమ్మున్ 10 పూ 587
	నను 4-480	మము 10 ఉ 652
	నమ్మున్ 1-123	మముఁ 3-530
	ననుఁ 9-529	మముం 7-132
	ననుం 3-759	మమ్ము 1-116
	నన్ను 9-392	మమ్ముఁ 4-711
	నన్నున్ 7-261	మమ్ముం 10 ఉ 234
	నన్నుం 8-93	

మనల-న్ 8-156 ఉభయార్థక సర్వనామము (Inclusive Pronouns)
తృతీయాది విభక్త్యంగము నా- [9-14] మా- [8-19]
మన- [7-249] [ఉభయార్థక సర్వనామము
(Inclusive Pronouns)

మధ్యమ పురుష	ఏకవచనము	బహువచనము
ప్రథమా విభక్తి	ఈవు 4-931	మీరు 9-13
	నీవు 7-88	మీరల్ 10 పూ 134
		మీరలు 1-303
		[పునరుక్త బహువచనము] (Double Plural)
		మీఱు 7-67

'ఈవు' అను ప్రయోగము శ్రీనాథుని శ్లోకమందు 'మీఱు' అనునది శకట రేఫ ఘటితముగా వావిళ్ళ ప్రతియందు ముద్రితము అకాడమీ ప్రతియందు సాధురేఫ ఘటితముగా ముద్రితము. శకట రేఫ ఘటిత ప్రయోగిము నిర్ధారకము కాదు విశేషించి ఇతర కవుల ప్రయోగములలోగాని, తక్కిన ద్రావిడ భాషలలో గాని యుష్మదర్థక బహువచనమైన 'మీరు' శకటరేఫఘటితము కాదు ఇదియు ముద్రణ దోషము

ద్వితీయా విభక్తి	ని-న్ 10.పూ 154	మిము 1-449
	నిను 3-870	మిముఁ [1-72]
	నినుఁ 8-225	మిము-న్ 9-58
	నినుం 7-83	
	నిను-న్ 1-249	మిమ్ము 4-906
	నిన్ను 4-87	మిమ్ము-న్ 10 పూ 1079
	నిన్ను-న్ 10 ఉ 529	మిమ్ముఁ 1-301
	నిన్నుఁ 7-44	మిమ్ముం 8-777
	నిన్నుం 10 పూ 151	

తృతీయాదివి భక్త్యంగము

ఏకవచనము	బహువచనము
నీ-2-258	మీ- 4-733

ప్రథమ పురుష రూపములు నిర్దేశసర్వ నామ విభాగమునఁజూడనగును

మహద్వాచకము

ప్రథమా విభక్తి వాఁడు 8-77 వారు 7-25

వారలు 2-26

వారలు-న్ 10 ఉ 985

వారలు-ను 1-459

వాండ్రు 10 పూ 1522

వారల్ 9-221

[పునరుక్త బహువచనము]

ద్వితీయావిభక్తి వారి-న్ 10 పూ 142

వాని 1-143 వారిం-న్ 8-590

వానిఁ 8-299

వాని-న్ 10 పూ 1774

వాని-ని 3-883

	ఏకవచనము	బహువచనము
ద్వితీయాది విభక్త్యంగము	వాని- [4-606]	వారి- 8-159

మహతీవాచకము :

ప్రథమా విభక్తి అది 10 పూ 780 మహత్యర్థమున దీనికి బహువచన రూపములుండవు.

ద్వితీయాది విభక్త్యంగము దాని 3-395

పోతన భాగవతమున ఆమె కానరాలేదు మహద్వాచక బహువచన రూపములే మహతీవాచకమున కూడ బహువచన మునవచ్చును

మహతీతరామహద్వాచకము :	ఏకవచనము	బహువచనము
ప్రథమా విభక్తి	అది 4-867	అవి 8-336
	అది 9-126 [నవార్థకము]	

అద్ది, అయ్యది అయ్యవి రూపములు పోతన భాగవతమున ప్రయోగములలో కానరావు.

ద్వితీయా విభక్తి	దాని	2-5	వాని	10 పూ 430
	దానిఁ	9-10		
	దాని-న్	3-395		

ద్వితీయాది విభక్త్యంగము దాని - 10 ఉ 1249

3 5.2. ఆత్మార్థక సర్వనామములు (Reflexive Pronouns)

ప్రథమా విభక్తి	తను	1-264	తము	4-125
	తా	3-342	తాము	7-148
	తాన్	8-543	తారు	10 పూ.525
	తామ	10 పూ 599		
ద్వితీయావిభక్తి	తన్	3-981	తము-న్	7-456
			తాముఁ	10 ఉ 675
	తమ్ము-న్	10 పూ864		
			తమ్ముఁ-న్	10 పూ 1434
	తామ-న్	7-417		
	తామ-మ	8-153		

ద్వితీయాది విభక్త్యంగము తన- 9-578 తమ 10 ఉ 1065

3.5.3. నిర్దేశ సర్వనామములు (Demonstrative Pronouns)

నిర్దేశ సర్వనామ ప్రాతిపదికలకు, లింగ వచన ప్రత్యయములు చేరుటచే ఇవి ఏర్పడుచున్నవి పోతన ప్రయోగ పఙ్క్తిలో ఇవి రెండు విధములు

1. ఆ-/అ/- దూరవర్తి నిర్దేశ సర్వనామ అంగము (Remote Demonstrative Pronominal base)
2. ఈ-/ఇ- సమీపవర్తి నిర్దేశ సర్వనామము (Proximate Demonstrative Pronominal base)

మ తెలియజేయును. దీనిపై 'తన్' వర్ణము చేరుటచేత సర్వనామ మహా ద్వాచక ప్రాతిపదిక లేర్పడును 'తన్' ఆత్మార్థక సర్వనామ విభక్త్యంగ మిది యని కొందరి తలంపు

1. దూరవర్తి నిర్దేశ సర్వనామములు

మహద్వాచకము .	ఏకవచనము		బహువచనము
ప్రథమావిభక్తి	అతఁడు	2-284	
	అతండు	9-114	
	ఆతఁడు	7-38	
	ఆతండు	4-400	
	వాఁడు	3-537	
ద్వితీయావిభక్తి	అతని న్	4-390	
	అతనిం	10 పూ 348	
	ఆతని-న్	10 ఉ 1 65	
	వాని-న్	7-30	
ద్వితీయాదివిభక్త్యంగము	అతని -	8-295	
	ఆతని -	9-499	
	వాని -	1-131	

ప్రథమ పురుష మహద్వాచక బహువచన రూపములే దీని యందును వచ్చును

2. సమీపవర్తి నిర్దేశ సర్వనామములు .

మహద్వాచకము

ప్రథమా విభక్తి	ఇతఁడు	7-33	వీరు	3-704
	ఇతండు	10 ఉ 779	వీరల్	10 పూ 1367
	ఈతఁడు	10 పూ 1766	వీరలు	9-503
	వీఁడు	8-452	వీండ్రు	10 పూ 1522
	ఏకవచనము		బహువచనము	
ద్వితీయావిభక్తి	ఇతని-న్	1-418	వీని-న్	10.ఉ.44

ద్వితీయాదివిభక్త్యంగము	ఇతని-	4-459	వీరి-	7-46
	వీనిఁ	1-223	వీరల	3-565
	వీనిం	10 పూ 40		
	వీని-	7-13		

మహత్రివాచకము :

ప్రథమా విభక్తి	ఇది	2-104	బహువచనములేదు [మహన్మహతీ బహువచనములలో జూడనగును]
ద్వితీయావిభక్తి	దీని-న్	10 పూ 959	
ద్వితీయాది విభక్త్యంగము	దీని-	7-53	వీరి - 10 పూ 312

మహతీతరామహద్వాచకము

ప్రథమా విభక్తి	ఇది	1-148	ఇవి	4-68
ద్వితీయా విభక్తి	దీని-న్	1-111		
ద్వితీయాది విభక్త్యంగము	దీని	7-531	వీని	3-962

3.5.4. ప్రశ్నార్థక సర్వనామములు (Interrogative Pronouns)

నిర్దేశ సర్వనామము లేర్పడినటులే ప్రశ్నార్థక సర్వనామములుకూడ ఏర్పడుచున్నవి

మహద్వాచకము	ఏకవచనము		బహువచనము	
ప్రథమా విభక్తి	ఎవ్వఁడు	8-85	ఎవ్వరు	7-106
	ఎవ్వండు	4-207	ఎవ్వారు	4-311
	ఎవ్వాఁడు	10 పూ 877	ఎవ్వారలు	7-92
			ఏరు	3-755

ఎవడు, ఎవరు మొదలైన అద్విరుక్త రూపములు పోతన భాగవతమున కానరావు.

ద్వితీయా విభక్తి ।

ఏక వచనము		బహువచనము	
ఎవ్వని-న్	10 పూ 833	ఎవ్వరి-న్	7-439
ఎవ్వాని-న్	3-703	ఎవ్వారి-న్	3-781

ద్వితీయాది విభక్త్యంగము :

ఎవ్వని -	1-212	ఎవ్వరి-	2-112
ఎవ్వాని -	8-273	ఎవ్వారల-	10 పూ 1635
		ఎవ్వారి-	7-92
		ఏరి-	3-755

మహతీ వాచకము .	ఏకవచనము	బహువచనము
ప్రథమా విభక్తి	ఎవ్వతె 10 పూ 1273	
ద్వితీయా విభక్తి	--	--
ద్వితీయాది విభక్త్యంగము	--	--

మహతీతరా మహద్వాచకము

ప్రథమా విభక్తి	ఎద్ది 10 పూ 782	ఎవ్వి 10 పూ 635
	ఏది 8-725	
	ఎయ్యది 1-44	
	ఎట్టిది 4-290	
ద్వితీయా విభక్తి	-	-
ద్వితీయాది విభక్త్యంగము	-	-

3.5 5 సంఖ్యావాచక సర్వనామములు . (Numeral Pronouns)

3 5 5 1 సంఖ్యా వాచక శబ్దములు నిర్మాణ క్రమములో విశేష్యములు వంటివి ఇవి ప్రాథమిక సంఖ్యా వాచకములు సార్వనామిక విశేషణములని రెండు విధములు సర్వనామములకు సంఖ్యా వాచకములు చేరుటను సంఖ్యావాచక సర్వనామములందురు పోతన

భాగవతమునందుపయోగించిన సంఖ్యావాచక సర్వనామములు ఈ
క్రింద ఉదాహరింపబడుచున్నవి

1. మహద్వాచకములు : ఒక-/ఒక్క- అను ప్రాతిపదికల మీద
మహదేకవచన ప్రత్యయము చేరును

ఒకఁడు 8-205, ఒకండు 10 పూ.1671
ఒక్కఁడు 7-124 ఒక్కండు 10 ఉ 1284
ఒకరు- / ఒక్కరు- మీద మహదేక వచన ప్రత్యయము చేరును.
ఒకరుండు 9-110, ఒక్కరుఁడు 8-407
ఒక్కరుండు 4-280 ఒక్కరుఁడవు 10 పూ 91

2. మహతీవాచకము .

ఒకతె 10 పూ 1020 ఒక్కతె 4-28

3 మహతీతరా మహద్వాచకము : ప్రాథమిక సంఖ్యావాచక రూప
ములే మహతీత రామహద్వాచక సర్వనామములుగా ఉపయుక్తములగు
చున్నవి

ఏకవచనము . ఒక 9-376, ఒక్క 10 పూ 738
బహువచనము : రెండు 2-11 నాలుగు 10 ఉ 444
పదుమువ్వురు 4-28

3 5.5 2 వచనముతో కూడిన అనుబంధనామములు :
(APPELLATIVE NOUNS OF NUMBER)

కుఱుచ రూపములగల సంఖ్యావాచకములకు -వురు, -గురు, -రు
అను ప్రత్యయములు చేరుటచేనివి యేర్పడుచున్నవి

ఇరు-వురు : 'మొగసాలనున్న పురుషులిరువురు వారుం జూచి 7-21
'ఇతని పెంపరు కొడుకులిరువురు జనియించిరి' 9-640
ముగురు 'నలువురు ముగురు మేనత్తల కానందమే' 1-347
ముగ్గురు : 'ముగ్గురు కొడుకులనేఁబంద్రుఁగూతులను జనియించి పెరుగు
చున్న యెడ 9-172

ముప్వురు · భృగు మహాముని నమ్మక్వురు వేల్పుల కదకుంబంపిన
10 ఉ 1268

వలువురు హిరణ్య కశిపునకు విచిత్ర చరిత్రులు వలువురు పుత్రులుద్భవిం
చిరి 7-114

వలుగురు · మొదమేనలుగురు ముగురుమేనత్తల కానందమే 1-347

ఏవురు . ' ఊర్జితుండు నమవారేవురు బ్రిదికిరి' 9-703

అర్గురు . 'కట్టా యార్గురు కొడుకులఁ బట్టి వధించితివి' 10 పూ 151

అర్వురు ఈ కల్పంబున మనువులు ప్రాకటముగ నార్వురైరి 8-6

ఏడ్గురు . ' మహాభోజుండున వవనేడ్గురు పుట్టిరి' 9-709

ఏడ్వురు · 'ఇల మీద మనువు లేరేడ్వురుఁ జనువేళ' 2-31

పదుగురు . పదుగురు రాజులు పురందరుడను వాడిందు్రిండు 8-412

పదురు : పదురు గొడుకులు గలరంద్రు 9-3

3553 ఇద్దఱు- అను అనుబంధనామమును ఇర్- ఆరు అను విధముగ విర్ణయింపవచ్చును 'నరనారాయణులను ఋషులిద్దఱును సంభవించిరి. 4-28

3554 పది సంఖ్యా వాచకమునకు-రు ప్రత్యయము చేరునపుడు తుదినున్న 'ఇ' వర్ణము 'ఉ' వర్ణముగా మారును
'పదురు గొడుకులు గల రందు్రి' 9-3

3555 ఎనిమిది, తొమ్మిది, పది సంఖ్యావాచకములకు కొన్ని సంధిగతమైన మార్పులచే అనుబంధముగ-ండ్రు వచ్చును.

ఎనిమిది > ఎనమండ్రు : 'అవ్విధంబున నెనమండ్రుసుతులు మృతులైన . 10 ఉ 1283

తొమ్మిది > తొమ్మండ్రు అతి సౌందర్యవతులయిన కన్య లందొమ్మండ్రింగను 3-759

పది > పదుండ్రు సత్య ధర్మాదులు పదుండ్రు ధరణిపతులు 8-421

5 5 6 ఇరు ఎనిమిది తొమ్మిది సంఖ్యా వాచకములకు మహద్వాచకము
లలో గురు పోతన భాగవతమున వాడలేదు

3 5 6

1 ద్వితీయావిభక్త్యంత ప్రత్యయములైన -ను, -ములు ద్విత్వమునొందు నపుడు విభక్త్యంగములోని దీర్ఘాచ్చు ద్వితీయా విభక్త్యంగములో హ్రస్వము కాగా నన్ను-, మమ్ము-, నిన్ను-, మిమ్ము- అను రూపము లేర్పడుచున్నవి

ఏలకుమార శోషిలఁగ నీజనసంఘున నన్నుఁ గానఁగాఁ జాలవు 4-177
నీవు మాకుఁ జూపి మమ్ముఁ గృతార్థులంజేయుము 4-711
మమ్ముఁ గావుట చిత్రింబు మంగళాత్మ 8-672
నేఁడు భీష్మునిఁ జంపుదు నిన్నుఁగాతు 1-222
మిమ్ముఁ బొడగని భాషించు 1-301

2 నే-ను, మే-ము, నీ-వు, మీ-రు అను ప్రథమా విభక్తి సర్వనామము లందు గల అంత్య వర్ణములు లోపించి పరిణతి పొందగా ఉత్తమ, మధ్యమ పురుష ఏక, బహువచనములందలి తృతీయాది విభక్త్యంగ రూపములైన నా-, మా-, నీ-, మీ- అను రూపము లేర్పడు చున్నవి

నా కున్ 8-572
నీ కున్ 3-661
మాకున్ 4-451
మీకు 7-30

3 ఉత్తమ, మధ్యమ పురుషల ఏకవచన విభక్త్యంగము నా-, నీ- రూపములు, ఆత్మార్థక సర్వనామముల ఏక వచన విభక్త్యంగము తన- అనురూపము సర్వసాధారణముగా ప్రయుక్తమైనను షష్ఠీ విభక్తి ఏక వచనమున నాదు-, నీదు-, తనదు- అను ప్రత్యేక రూపములు కనిపించుచున్నవి

నాదు భక్తి బాలకవించె 1-126
నాదు వాక్యముల సంగతిఁగాదె సరోజ సంభవా 2-244
వదలంజాలఁడునాదు కౌగిలియు 9-405

నీదు కోర్కి కొనసాగుటకై నిజమూర్తిఁ జూపితిన్ 1-125
నీదు తనుజాతనన్ మది సిగ్గు పుట్టెడిన్ 4-94
తనదు లావణ్య రూపంబుఁ దలచిచూడ 8-40
తనదు ముఖము ప్రాణదయితు జూచి 8-284

తాను-, తాము- అను ఆత్మార్థక సర్వనామముల ప్రథమావిభక్త్యంగము లోని దీర్ఘాచ్చు ద్వితీయావిభక్త్యంగములో హ్రస్వమై, ప్రాతిపదికపై -అ ప్రత్యయము చేరుచున్నది

తాను 7 తన   తనకుఁ దరిత్రుడున్ విడిచి దానవవైరి పదార వింద
మున్ 1-100
తాన తనమూర్తి నిజశక్తిఁ దగ ధరించి 3-89
తనకు సంతాన విస్తరార్థంబుగాఁగ 4-3

తాము > తమ   ఎవ్వరు బ్రాహ్మణజనులు దమకు వన
కృతుల్ సేసిరేని 3-561
ఇతఁడు దమకుఁ బ్రాణములగుటన్ 7-33
వన్నెలందమలోనఁ దద్విభుసౌకుమార్యము సూప
చున్ 1-256

4 మీరు, వారు, వీరు అనునవి బహువచనములైనను వానికి పూర్వార్థమున మీరలు, వారలు, వీరలు అను ద్విగుణీకృత బహువచనము (Double Plural) తోడి ప్రయోగములు పోతన భాగవతమున కలవు

మీరలు   దాసీపుత్రుని మీరలు దాపీనుంజేయకు 3-35
ధరణీదేవతలార మీరలు మహాధన్యుల్ 1-72

వారలు   మృతి బొందిన వారలు చేరవత్తురే 7-67
తిరిగి వారలనమయంబు దీర్చి యేగుదెంచి 3-17

వీరలు ·   వీరలు క్షత్రివృద్ధుని వంశంబునంగల రాజులు 9-503
వీరలునంతట శాపముఁ దీరమదీయ ప్రసాద
ధీయుతులగుచున్ 10 ఉ 1157

గౌరవ వాచకమున ఏకవచనమునకు బదులు బహువచ
నము వాడబడుచున్నది

మిము — మిము బోటి పెద్ద వారలు కమలాక్షుని చరితమడుగ
1-449

మదిం గోరకా
తరమైనారద నంపునన్ మిము నరాతున్నంచునే తెంచిన
3-781

మిమ్ముఁ — వేల తీర్థంబులవవిపై వెదకనేల, మిమ్ముఁ బొడగని
భాషించు మేలచాలు 1-301

మీ : మీ యంతటి వారి కొండు మేరయుఁగలదే 9-12
ప్రజా, వ్రతిమీమాంస మతమును, వ్రతిమతినొవరించు
చున్న వా దటవించె 4-59

మాకు — వీరికిం, దనయప్రేణికి మా దిక్కుగలదే దాత్రికవీబోటి
కింజనునే 7-43

మీకు — మీకు నర్వంబునెటిగెఁడు మేధగలదు 1 301

మీరు — ఏ వర్తనంబున వింతకాలము మీరు సంచరించితిరయ్య
జగతిలోన 1-301

5. వాన్-, వార్-, దాన్-, దీన్-, వీన్- అను సర్వనామ ప్రాతిపదికలకు -ఇ అను ప్రత్యయము చేరుటచే ద్వితీయాది విభక్త్యంగములు ఏర్పడుచున్నవి

వాన్ + ఇ — వాని — వానికి ప్రమొక్కుదముగాక వగ వగ నేలా
8-150

విశ్వసంయుక్తుండునైన వానికి సంభ
వించు 4-867

వార్ + ఇ — వారి — వారికెబ్బంగిసీ, ఖలజన్మంబులుపచ్చె
7-20

కాలము విచిత్రముదుస్తరమెట్టి వారికిన్
1-210

దాన్ + ఇ దాని సురలు మనములం దనికిరి దానికిని
బ్రతివిధానము లేమిన్ 10 ఉ 1249

దీన్ + ఇ దీని దీనికిం జింతదక్కుఁడు 3-588
బ్రహ్మసత్యమెఱుంగఁడే యును వదిన్
బ్రహ్మప్రమున్ దీనిపై 1-150

పీన్ + ఇ పీని కొడుకునీవు మరలం గొనిపొమ్ము నను
దేవ వెఱపు లేదు నాకు పీని వలన
10 పూ 50.

భగవదుద్దేశ స్వధర్మ కలితుండై పీని
వలన పరిశుద్ధగతిం దవిలిన 3-962

6 ప్రథమపురుష మహద్వాచక బహువచన 'వాండ్రు' అను రూపము, సమీప నిర్దేశ సర్వనామ ప్రథమ పురుష మహద్వాచక బహువచనమున 'పీండ్రు' రూపము పోతనచే ప్రయోగింపబడినది

వాండ్రిన్ పీండ్రిను రాజులేయనుచు గర్వ వార్ధిలో
యాదవుల్ 10 పూ 1522

పీరల్, పీరలు అను ప్రథమా విభక్తి మహద్వాచక బహువచన రూపములు పోతనచే ప్రయుక్తము మన, మల్లవరులు పెనగినేడు మడిసిరి
పీరల్ బల్లిదులు తలఁడు తలఁడని 10 పూ 367
పీరలు క్షత్త్రవృద్ధుని వంశంబునంగలరాజులు 9-503
పీరలఁ - అను సమీప నిర్దేశ సర్వనామ, మహద్వాచక ద్వితీయా విభక్త్యంగ బహువచన రూపము పోతన భాగవతమున ప్రయోగింపబడినది
తద్దోష ఫలము పీరలఁ -కు సంప్రాప్తమయ్యె 3-565

7 మహద్వాచక ప్రథమ పురుషైకవచన సర్వనామములైన వాఁడు, పీఁడు, ప్రశ్నార్థకమున, మహతీవాచకమున అది అధునికాంధ్ర భాషలో వ్యవహరింపబడినట్లుగా నీచార్థమున పోతన భాగవతమున ప్రయోగింపబడిన రూపములు అగౌరవ సూచకములు కావు

వాడు — రాజవర్య మరల రాఁడు వాఁడు 2-31

దివ్య పదము వాఁడు దిక్కు నాకు 8-77

వీఁడు — కోమలులార వీడు నలకూబరుఁడో మరుఁడో

జయంతుఁడో 9-177

హరికిన్ వైరినటంచు వీఁడు పటు రోషాయత్తుఁడై

యెప్పుడుం, దిరుగుం 7-12

ఎవ్వఁడు. — పారిజాతమెవ్వఁడు గొనివచ్చి సత్యభామకిచ్చెను 1-349

ఎవ్వరి దానవుజనకుండెవ్వడు పేరేమి 4-749

అది — అది సత్పుత్రుని గన్న తల్లి పగిదిన్ 10 పూ 780

పరిపాకము వొందక యెవ్వఁడేనిఁజచ్చిన

మఱి మేననైన నది సిద్ధివహించు 1-100

8 నిర్దేశ, ప్రశ్నార్థక సర్వనామములకు ఔపవిభక్తిక ప్రత్యయమైన 'ఇ' వర్ణముచేరి ద్వితీయాది విభక్త్యంగ మేర్పడుచున్నది

అతని — మనము వాలుం, గంటిం జేకొంటి మతనికరుణన కాదే 1-359

అతనికివిశ్వాకుఁ డాదిగాఁగఁ బదురు గొడుకులు గల

రండ్రు 9-3

ఇతని — గురుశక్తిన్ విదళింతుఁ జూడు మితనిన్గోమూర్తి 1-418

ఎవ్వని — అతిభక్తి నెవ్వనియందుఁ జిత్తముఁ జేర్చి 1-214

ఎవ్వనిఁగని మోహించితిరి 10 పూ 833

ఎవ్వరి — అపకారంబులు సేయ మెవ్వరికి నేకాంతంబులం దుండు 10 పూ 850

9. సమీప వర్తి దూరవర్తి నిర్దేశ ప్రాతిపదికలకు అన్నకు రూపాంతరమైన 'అన' చేరి ఈయన, ఆయన అను రూపము లేర్పడిన పదములు పోతన భాగవతమున కనిపింపవు

10. ఎయ్యది [ఏ+అది] అను రూపము పది తోపాటు నిర్దేశ ప్రశ్నార్థక సర్వనామముగా వాడ బడినది ఎయ్యది సర్వ సౌఖ్యమై యలవడు 1-44

11 ఇదియె అను సమీప వర్తి నిర్దేశ సర్వనామము పోతన వాడెను

ఇదియె కేశిపులలో నిదియె మంచి కేశిపు 10 పూ 433

ఇదియె ధర్మంబు గాఁగ నీమదిఁదలంపు 10 పూ 1123

3 6 0 సంఖ్యా వాచకములు (NUMERAL PRONOUN)

సంఖ్యా వాచక శబ్దములు నిర్మాణ క్రమములో విశేష్యములం వంటివి ఇవి ప్రాథమిక సంఖ్యా వాచకము (CARDINALS) లవి, సార్వనామిక విశేషణము (ORDINALS) అని రెండు విధములు ప్రాథమిక సంఖ్యా వాచకములకు అగు అనుధాతు ూపములను చేర్చియు, అన్యతంత్ర సంఖ్యా వాచక విశేషణ ప్రాతిపదికలకు లింగ, వచన బోధక ప్రత్యయములను చేర్చియు రెండురకములుగ సార్వనామిక విశేషణములను నిర్మింపవచ్చును లింగ వచనాదులందు ఈ సంఖ్యా వాచక ూపములు భిన్నములుగా కన్పట్టుచున్నవి. వానికి విభక్తి పరమగు నపుడు రూప భేదము కలుగుచున్నది అవి విశేష్యములుగను, విశేషణములుగను రెండు విధములుగ నుండును. ఒకటి నుండి పదివరకు గల సంఖ్యా వాచకములు, నూఱు, వేయి అనునవి స్వతంత్ర పదాంశములు పోతన భాగవతమునందు ప్రయోగించిన సంఖ్యా వాచకములు క్రింద ఉదహరింపబడుచున్నవి

3 6 1 ప్రాథమిక సంఖ్యా వాచకములు (CARDINALS)

ఒకటి	8-566	ఒక్కటి	3-1025	రెండు	2-11
మూడు	1-176	నాలుగు	10.ఉ 444	ఐదు	3-78
ఆఱు	3-349	ఏడు	9-560	ఎనిమిది	10 పూ 91
పది	8-516	నూఱు	10 పూ 397	వేయి	10 ఉ 10

3 6.1.2 ద్వితీయాది విభక్త్యంగము

ఔపవిభక్తిక ప్రత్యయములు చేరికవలననే ఈ సంఖ్యా వాచకములకు ద్వితీయాది విభక్త్యంగ మేర్పడుచున్నది.

ఒకటి-కి 'అంబువు కావరణంబు లొక్కొటికి దశ గుణితంబులై కవిలి
3-897

రెంట-ను 'రెండు చేతుల భీముని వారించి కడమ రెంటను ద్రుపద పుత్రి
కను దలంగించి 1-169

రెంటి-వి 'మావింతపైన యమనియమంబుల రెంటి నాచరించెను 2-254

రెంటి కి ' అటుసేయఁగనోపదేవిఁదాఁ బొలియుట యొప్పు రెంటికిఁ
బ్రభుత్వము పాలమి 4-90

మూటి-వి 'రజస్సత్త్వతమో రూపంబులగు మలంబుల మూటివి
హరించి 1-328

మూటి-తోఁ 'వాయువు వలన రూపస్పర్శ శబ్దంబులని యెడు గుణంబులు
మూటితోఁ దేజంబు గలిగె 2-86

నాల్గిట-ం 'అరితనువస్త్రబాణముల నాగ్రహవృత్తిఁ బగిల్చి నాల్గిటం
దురగములన్ వధించి 10 ఉ 880

ఆఱింటి-వి 'మనస్సహితంబులైన చక్షురాదీంద్రియం బులనాఱింటివి విష
యంబులంబ్రవర్తింపనీక 1-328

ఏడింటి-వి 'కనక కలశమణి వసన విశాలంబులైన తిలశైలంబు
లేడింటివి భూదేవతలకిచ్చిన' 10 పూ 173

ఏడింటి-కి 'కలగుపెల్లవ మానెఁగంధులేడింటికిఁ జలనంబుమానె'
9-333

ఇరువదేడింటి-విన్ 'సాక్షిత్వంబున నీయిరువదేడింటివి నాత్మ గూడి
యుండు' 7-237

ఇన్నూటి-కిన్ 'విలాసవతులయిన దాసీజనంబుల విన్నూటికివిచ్చి యవి
చినం' 10 పూ 21

నన్నూటి-వి 'సముత్తుంగంబులయిన మాతంగంబుల నన్నూటివి
ఇచ్చి యవిచినం 10.పూ 21

వేయి రూపమునకు బదులు 'వేవురు' రూపము పోతన భాషలో కలదు

వేవురు : 'పదునాలుగు వేవురు నలువది యేవురునరులు ము_క్తిపడసిరి'
9- 64

'లావు మెరసి యిరువది యొక వేవురునంద నులు 9-164

3 6 2 సంయు_క్త సంఖ్యా వాచకములు ·
(COMPOUND NUMERALS)

3 6 2.1 సంకలనము (ADDITION) చే, గుణకారము (MULTIPLICATION) చే సంయు_క్త సంఖ్యా వాచకము లేర్పడుచున్నవి ఒక సంఖ్యకు మరొక సంఖ్య వచ్చి చేరినపుడు ఆ సంఖ్య అధికమై సంకలనమేర్పడుచున్నది పదికి -ఒకటి నుండి తొమ్మిది వరకు గల సంఖ్యలు కలిసిన సంకలన మేర్పడును పోతన భాగవత ప్రయోగములు

పదునొకండు · [10+1 11]

'ఇందుగ్రింద మిక్కిలి వర్షింప బ్రీవర్షణాఖ్యంబై పదునొకండు యోజనం బుల పొడవుమ' 10 పూ 1671

పండ్రెండు . [10+2 . 12]

'వసిష్ఠుండు పండ్రెండేండ్లు రక్కసుండవై యుండుమని నియమించె
9-328

పదమూడు [10+3 13]

తమ్మునెదిర్చిన యక్షకోటి జెచ్చెరబదు మూడు వేలనొక చిరికి గైకొన 4-325

పదునాలుగు [10+4 • 14]

'నల్లని యేనుగులంబదు నాలుగు లక్షల నొసంగె 9-635

పదునాల్గు [10+4 14]

లక్ష్మణుడు దాని ముక్కు గోయపదివిని ఖర దూషణాదులు పదునాల్గు వేలు వచ్చిన 9-269

పదునేను : [10+5 15]

'అహర్నిశంబులు గూడ మ_ర్త్యులకొక దివసంబగునవి పదునేనైన నొక పక్షంబగు 13-346

పదాఱు [10+6 : 16]

' గోవింద శుద్ధాంత స్త్రీలు పదాఱు వేలు మదరాగ
యుత్తలై రాక . 1-374

తొల్లి నేను మధురా పురంబు మీద పదియేడు మాఱులు
పరాక్రమంబున విడిసి '10 పూ 1759

పదునెనిమిది . [10+18]

' జరాసంధుడు పదునెనిమిది మార్లు ధరణిపాలురు
నవ్వన్' 10 ఉ 653

నూట ముప్పది మూడు : [100+30+3 : 133]

'ఇట్లునూటముప్పది మూడశ్వమేధ యాగంబులు సద
క్షిణంబులు గా నొనర్చి' 9-635

వేయునెనమన్నూటికి · [1000+800 : 1800]

పార్థుంబులయిన రథంబుల వేయునెనమన్నూటికి సముత్తుంగంబుల
యిన మాతంగంబులను 10 పూ 21

పై ఉదాహరణములందు 11, 13, 14, 15, 16, 17, 18, సంఖ్యలకు 'పది'కి బదులు 'పదు' రూపము వచ్చుచున్నది

రెండు ఇద్దఱు సంఖ్యా వాచకములు పదికి చేరునపుడు 'పది' కి బదులు 'పన్' అను విశేషణ రూపము చేరును [పండ్రెండు, పన్నిద్దఱు]

1. పదికి ఏడు చేరినపుడు మార్పులేదు

పదియేడు మాగధుడుసేవలతో పదియేడు తోయముల్
దిక్కులబాఱదే 10 ఉ 86

2 పది సంఖ్యకు పూర్వము రెండు నుండి ఏడు దాక అంకెలు చేరుటచే గుణకారము చెంది 20 కి పైగా గల కొన్ని సంఖ్యలు ఏర్పడుచున్నవి మఱల కొన్ని అంకెలు చేరి క్రింది రూపములు వచ్చుచున్నవి.

ఇరువదొక్క : [2×10+1 : 21]

• రాముడలయక రాజుల
నిరువ దొక్కమాఱువరసి చంపె 9-486

ఇరువది యేడు [2×10+7 27]

ఇరువది యేడు దినంబు_తి ఘోరంబుగాఁబోరున్ 10 ఉ 886

ముప్పది తొమ్మిది [3×10+9 39]

శ్రీద్ధా కీ_ర్తిమాన గర్వాభావంబులను

వనియెడి ముప్పది తొమ్మిది గుణంబులు 1-402

ఏబదియయిదు 5×10+5 55]

గంగా తీరంబున యేబదియయిదును 9-635

అఱువది ఆఱు [10×6+6 66]

అతదేశనేత నఱువది యాఱువే లేండ్లు వావి భంగి 9-500

డెబ్బది యెనిమిది [7×10+1 78]

పురోహితుండు నాడెబ్బది యెనిమిదియును

గంగాతీరంబున అశ్వమేధయాగంబులు

వదక్షిణంబులుగా నొనర్చి 9-635

3 పదికి 6 సంఖ్య చేరునప్పుడు 'పది'కి బదులు 'పద' రూపము వైకల్పిక
ముగా వచ్చుచున్నది

పదియార్వురు 4-27

పదాఱు 1-374

'నూరు' సంఖ్యకు పరముగా ఒకటి మొదలైన సంఖ్యలు చేరునపుడు
'నూరు' ఔపవిభ_క్తిక రూపమును పొందును

[100+1 : 101]

నూటొక్క . ధర నూటొక్క కులంబై

వరగిరి 10 ఉ 131

నూటముప్పది మూడు [100+30+3] 133]

నూట ముప్పది మూడశ్వమేధయాగంబులు

వదక్షిణంబులుగా నొనర్చి 9-635

3 6 2.2 గుణకారము (MULTIPLICATION)

ముయ్యేడు : [3×7 21]

స్ఫురితో దారకుఠార ధారఁగలనన్ ముయ్యేడుమాఱుల్ వొరిం
వొరిం మర్చింది 2-153

ముప్పది [3×10 30]
కడమ ముప్పది యద్దంబులు వింద్రియంబులచేత
బట్టువడి 7-123

నలువది [4×10 40]
ఎండేవి నలువది యెనిమిది దివసముల్ చరియింప 9 642

ఏబది [10×5 50]
గంగాతీరంబున నేఁబదియయిదును 9-635

అరువది [10×6 · 60]
ముందట నరువది యాఱువేలేండ్లు వనం 4-290

డెబ్బది [10×7 : 70]
యుగములోలివి డెబ్బది యొక్కమాఱు
నవిన 3-352

తొంబది · [10×9 90]
తొంబది తొమ్మిదివేల యోజ
నముల దూరంబుగల యమనగరమునకు 3-986

రెండునూఱు [2×100 200]
రెండు నూతేడులనువిల్చి యుండు 3-349

మున్నూఱు [3×100 300]
ఒక మున్నూఱుగదల్చి తెచ్చిన 9-262

నన్నూఱు : [4×100 400]
నముత్తుంగంబులయిన మాతంగంబుల నన్నూటికి 10.పూ.21

ఏనూఱు : [5×100 500]
ఒక యేనూఱు కరంబులన్ ధనువులత్యుగ్రాకృతిందాల్చి
10 ఉ 421

ఆఱునూఱు [6×100 600]
• తదీయ సంధ్య లాఱునూతేడులనగు 3-349

ఎనిమిదినూఱు : [8×100 800]

తదీయ సంధ్య

లెనిమిది నూఱేండ్లు ఎను 3-349

మూడువేలు : [3× 000 3000]

విచిత్రాంబరాభరణ భూషితలైన యువతులు

మూడువేలును 10 ఉ 141

నాలుగువేలు : [4×1000 4000]

జననుతకృతయుగ సంఖ్య నాలుగువేలు దివ్యవర్షములు 3-349

ఐదువేలు [5×1000 5000]

తనయులు నైదువేలట 9-187

ఆఱువేలు [6×1000 6000]

కాం

చనరథములు నాఱువేల నమ్మతివిచ్చెన్ 10 ఉ 596

తొమ్మిదివేలు . [9×1000 9000]

యువతులు మూడువేలను తొమ్మిదివేల గజంబులను

.. భట సమూహంబునునిచ్చి 10 ఉ 141

పదివేలు [10×1000 10000]

దుర్వాసుడొకనాడు దుర్యోధనుడు పంప బదివేల

శిష్యులు భక్తిఁగొలువ 1-364

పదమూడు వేలు [13×1000 . 13000]

. . చె

చ్చెరఁబదమూడు వేల నొక చీరికిఁగైకొనక 4-325

అరువది వేలు · [60×1000 60000]

అప్పాపాత్ముండు అరువదివేల సంవత్సరంబులు

మల కూపంబునం గ్రిమి రూపంబున వర్తించు 10 ఉ.481

వేయినూఱు · [1000×100 100000]

ఎనుముదుమవు కులము వేయినూఱేండ్లును

బరగ విస్తరించి 9-6

పదునాలుగు లక్షలు [14×100000 1400000]

ఏమంగుళం బదునాలుగు లక్షల నొసంగె 9-635

మూడు కోట్లు [3×10000000 30000000]

గురుజనంబులు విను మూడు కోట్లు మీద 10 ఉ 278

పదివేల లక్షలు . [10000×100000 000000000]

వ

త్కృశలుండై పదివేల లక్షలు సుపృతు భక్తిసేయం 9-704

8 6 3. సంఖ్యావాచక విశేషణములు (NUMERAL ADJECTIVES)

సంఖ్యావాచకములు నామములందు విశేషణములుగ ప్రవర్తించును. సంఖ్యలలో ఒకటి అనుశబ్దమునకు ఒక, ఒక్క అనునవి విశేషణ రూపములగుచున్నవి మిగిలినవి కూడ యథార్థముగ విశేషణములుగ ప్రయోగములో నున్నవి నామములకు పూర్వము ఒకటి నుండి అనేక సంఖ్యావాచకములు వాడబడినపుడు ఆ సంఖ్యలు విశేషణములుగ సూచింపబడుచున్నవి

3.6 3.1. కుఱుచ రూపములతో కూడిన సంఖ్యావాచక విశేషణములు :

1	ఒక	ఒకచోట 10 ఉ 619
		ఒక బొట్టు 8-324
		ఒక యేడు 3-345
		ఒక పాదంబు 8-625
		ఒక సమయము 3-789
		ఒక చేడియ 10 పూ 1092
	ఒక్క	ఒక్కచోటు 10 ఉ 619
		ఒక్కమాటు 10 పూ 738
		ఒక్కమారు 4-270
		ఒక్క దినంబు 8-490
		ఒక్క క్షణము 9-70

ఒకడు : దైవ మొకడు 10 ఉ 1032

2. ఇరు . ఇరువంకలు 4-415
ఇరుకెలంకులు 10 పూ 1082
ఇరుదెసలు 9-319

రెండు : రెండు చేతులు 1-169
రెండు పుట్టంబులు 9-342
రెండు పంక్తులు 8-17
రెండు గడియలు 2-11
రెండు దెసలు 1-235

3 మూడు : ముయ్యేడు 2-153
ముమ్మాటు 4-215
ముమ్మాఱు 2-35
ముజ్జగములు 8-617
ముగురు మేనత్తలు 1-347
ముగ్గురు కొడుకులు 9-172
మువ్వురు కొడుకులు 4-26

4 నాలుగు : నాలుగు చెఱగులు 9-585
నాలుగు పాలు 8-433
నాలుగు పాదములు 1-401
నాలుగు యుగములు 9-73

నాల్గు : నాల్గు వంకలు 4-767
నాల్గు భుజములు 1-214
నలుగడలు 8-216
నల్దిక్కులు 4-29
నల్దిశలు 4-648

5.	అయిదు	:	అయిదేండ్లు 10 పూ.488
	ఐదు	.	ఐదేండ్లు 9-200
			ఐదువేలు 9-187
	ఏను	.	ఏనేండ్లు 1-116
6	ఆఱు		ఆఱేండ్లు 7-21
7	ఏడు		ఏడువారలు 9-560
			ఏడు దీవులు 2-9
			ఏడు దినంబులు 1-513
8.	ఎనిమిది	:	ఎనిమిది తమ్ములు 10 పూ 543
			ఎనిమిది ప్రంగలు 10 పూ 91
9	తొమ్మిది	:	తొమ్మిది గనకులు 4-767
			తొమ్మిది మడుగులు 9-487
10	పది	:	పది దివములు 8-516
11.	పదునాలుగు	:	పదునాలుగు నామంబులు 10 పూ 61
12	పదియేడు	:	పదియేడు మాలులు 10 పూ 1759
13	మువ్పది తొమ్మిది	:	మువ్పది తొమ్మిది గుణంబులు 1-402
14	నూఱు	:	నూఱు దివ్యవర్షంబులు 10 పూ 397
15.	వేయి	:	వేయి డాగులు 10 ఉ 10
16	ఐదువేలు	.	తనయులు నైదువేలు 9-18
17.	పదునాలుగు అక్షలు	.	వల్లవి యేనుంగులంబదు నాలుగు అక్షల నొనంగె 9-635

3.6.4. సార్వనామిక విశేషణములు. (ORDINALS)

సార్వనామిక విశేషణ ప్రత్యయములైన—అగు, -ఔ/-అవు/అవ, చేరుటచే సార్వనామిక విశేషణ సంఖ్యావాచకము లేర్పడుచున్నవి అగు/ఔ/అవు అనునవి అగుయొక్క అవిశిష్ట కాలవిశేషణము అవు

రూపమేర్పడిన తరువాత దానిపై విశేషణ ప్రత్యయమైన 'అ' చేరికతో 'అవ' రూపమేర్పడుచున్నది కావ్యభాషలో సామాన్యముగా కనబడు రూపమిదియే పోతన భాగవతమున 'అవ' అనువానితోకూడిన రూపములు గలవు

అవ :	రెండవ	4-270	ఏ-డవ	1-473
	మూడవ	8-16	ఎనిమి-దవ	10 పూ 1759
	నా-లవ	3-992	తొమ్మి-దవ	10 ఉ 1283
	ఐ-దవ	10 పూ 487	పదునొకం-డవ	8-421
	ఆ-ఱవ	9-200	పన్రెం-డవ	8-423
			పదుమూ-డవ	8-425
			పదునా-లవ	8-427
			పదునెనిమి-దవ	10 పూ.1652

మొదలి : ఇట్లువిశాంతకంబగు హేమంతంబున మొదటి నెల తొలిదినంబునందు 10 పూ 807

తొలి : మొదలి నెల తొలి దినంబునందు 10.పూ 807

3 6.5. విభాజక సంఖ్యా వాచకము :

(DISTRIBUTIVE NUMERAL)

-ఏసి అను ప్రత్యయము సంఖ్యా వాచకముల చివర ప్రయోగింపబడి పరిమాణమును తెలుపుచున్నది

-ఏసి : ఆఱేసి దినంబులకొక్క పరిశ్రుత తీర్థ తృణ వర్జాహారుండగుచు 4-270

పదుగురేసి భద్రమూర్తులైన కుమారులుదయించిరి. 10 ఉ 275

పదురేసి కొడుకుల బడసె 10 ఉ 1328

3 6 5 1 పలు, పర్వ, సకల, కొందఱు, పెక్కు బహు సంఖ్యావాచకముల స్థానమున వచ్చి పరిమాణములను తెల్పును

పలువేలు	9-564	కొందఱు విరోధులు	3-71
పర్వకాలంబులు	2-253	పెక్కు విధంబులు	2-56
సకల జనంబులు	3-181	బహుప్రకారంబులు	3-184

§70 విశేషణములు (ADJECTIVES)

'శబ్దములు విశేష్యములు, విశేషణంబులని ద్వివిధంబులు' అని ప్రౌఢ వ్యాకర్త నామప్రకరణమున నిరూపించినాడు ప్రాచీన లాక్షణికులు పదములను నామములు, ఆఖ్యాతములు, అవ్యయములని మూడుగా విభజించుటవలన చూడగా విశేషణమును భాషాభాగములలో ఒకటిగా అంగీకరింపలేదనుట స్పష్టపడుచున్నది అనగా, విశేషములు నామములలో ఏకాదేశమని భావింపవలెను విశేషణము అనునది సంస్కృత వ్యాకరణము నుండి తెలుగు వ్యాకరణమున ఉపయుక్తమైన పారిభాషిక పదము విశేషణము అనగా విశేషించునదని యర్థము విశేషించుట అనగా ఒక శబ్దము వలన తెలియదగిన యర్థము నంతకంటె సంకుచితపరచి లేక స్పష్టపరచి తెలియజేయుట స్పష్టపరుపబడునది "విశేష్యము"

విశేష్యముల అర్థమును విశదీకరించునది లేక క్లుప్తపరచునది విశేషణము ప్రధానముగా విశేషణములను మూడు భాగములుగా విడదీయవచ్చును. [ఈ విభజన భావముల స్థానములబట్టి విభజింపబడినది]

1 వ్యావర్తకము 2 విధేయము 3 హేతుగర్భము

1 వ్యావర్తకము ఇతరుల వస్తువుల నుండి భేదించు స్వభావము కలది
ఉదా॥ తెల్ల, నల్ల మొదలగునవి

2 విధేయము తెలియదగినది విధేయము.

ఉద్దేశ్యము, విధేయము అని విషయము రెండు విధములుగా విభజింపబడినది ఉద్దేశ్యము వక్తృ శ్రోతల కిరువురకును తెలియును విధేయము వక్తకు మాత్రమే తెలియును

3 హేతుగర్భము . 'జూదరి యవమానము చెందును

ఈ జూదరి శబ్దమందు గల జూదము అనునది హేతుగర్భ విశేషణము

'యథా సులావః పతతీత్యాదౌ సురాపానం హేతుగర్భమ్ విశేషణమ్ విశిష్యతే భేద్యతే గుణాదిభిరసౌకర్మణిణ్యత్' —వాచస్పత్యము

పై విశేషణములు మూడును భేదకధర్మములను వివరించుచున్నవి ఇట్టి ధర్మములు గుణ, జాతి, క్రియాదులేమైన కావచ్చు ప్రౌఢ వ్యాకర

ణము వలన విశేషణములు జాతి క్రియాగుణ ద్రవ్య సంఖ్యా సంజ్ఞా ప్రయుక్తంబులని యారువిధములుగా చెప్పబడినవి ఈ విభజన సంస్కృత వ్యాకరణ మర్యాదననుబట్టి చేయబడినది ఆంగ్లమున గుణ, పరిమాణ, సంఖ్యా, నిర్దేశ, ప్రశ్నార్థకములని యైదు భాగములుగా గుర్తించిరి విశేషణములు స్థానమునుబట్టి ప్రయోగమునుబట్టి తాత్కాలిక విశేషణత్వ మును పొందునేకాని వేరుగాదు[1] విశేషణముల విషయమున సంస్కృతము నకు తెలుగునకు భేదము కలదు సంస్కృతమున నివి లింగ, విభక్తి, వచనములందు విశేష్యముతో సమానము తెలుగున విశేషణములకు లింగ విభక్తి వచనములు లేవు తెలుగునందలి అనేక పదములు విశేష్యములుగను, విశేషణములుగను అవి ప్రయుక్తమైన స్థానమునుబట్టి నిర్ణీతమగుచుండుట కలదు

37.1 విశేషణములు రెండు విధములుగ తెలుగున విభజింపవచ్చును

1 స్వతస్సిద్ధ విశేషణములు 2 నిష్పన్న విశేషణములు

37.2. స్వతస్సిద్ధ విశేషణములు .

వీనిని గుణ, పరిమాణ, సంఖ్య నిర్దేశ, ప్రశ్నార్థక, ప్రకార, పరిగణన అనిశ్చిత, స్థల వాచకములని తొమ్మిది వర్గములుగా వర్గీకరింప నగును

విశేషణములు ఎక్కువ భాగము సమాసములు పూర్వపదములుగ కన్పించును వీనియందు ఒకటే పదము ముందు నిల్చుటవలన విశేషణముగ తర్వాత వచ్చుట వలన విశేష్యముగాను పనిచేయుట స్పష్టము

---

1 Substantives and adject ves are interchangeable in all languages and from a grammat cal po nts of view there is no clear cut boundary between them They may both be grouped together in a single category of the noun —Laungage Vendreys, Page 117.

దేశ్యము + దేశ్యము

ఎలనవ్వు	10 ఉ 665
కడకన్నులు	10.పూ 199
కడచూలు	9-659
కడుసిగ్గు	8-200
కనుమాయ	10 ఉ 378
కార్చిచ్చు	2-180
కెంగేలు	8-303
కొమరాలు	9-172
క్రొక్కారు	1-431
క్రొంజెమట	8-208
క్రొమ్మావులు	8-447
క్రొమ్మెఱుగు	1-205
గండ్రగొడ్డలి	10 ఉ 1242
చిన్నికుఱ్ఱఁ	10 పూ 154
చిన్నితమ్ముండు	10 ఉ 484
చిఱుచప్పుడు	10 పూ 148
చిఱునగవు	8-307
చెంగావి	10 ఉ 804
తక్కరిగొంటు	10 పూ 537
దొడ్డబుద్ధి	7-214
దొరగాయ	8-447
నడురేయి	10 పూ 712
నెచ్చెలి	10 పూ 496
నెత్తమ్ములు	10 పూ 799
నెమ్మొగంబు	10 పూ 78
పట్టుజీరలు	9-321
పిన్నతమ్ముడు	1-346
పినతల్లి	4-221

పినతండ్రి	7-185
పురిటిసాల	10 పూ 14(
పెద్దతనము	3-380
పెద్దత్రోవలు	9-322
పెనుగాలి	7-189
పెనుదిబ్బ	10 పూ 230
పెనుమొనల్లు	8-700
పెనుగడ	10 ఉ 918
పెంజీకటి	8-705
బాకినోరు	9-207
మాఱుమాట	4-85
ముద్దుకొడుకు	9-168
ముద్దువలుకు	10 పూ 289
వెంచేడియ	9-378
వెఱ్ఱితనము	1-519
వేడిచూపులు	10 పూ 35

దేశ్యము + తత్సమము

దొడ్డమహిమ	1-240
పెద్దకాలంబు	1-307
పెనుదుఃఖము	1-398
పెనుదెరలు	1-454

3 7.2 1 గుణ వాచక విశేషణములు

వ్యక్తులు, వస్తువుల మొదలగువాని గుణములను తెలియజేయునది.

రూపము	[ఆకారము]
విడుదయేఱులు	9-230

రంగు [వర్ణము] • రంగును తెలియజేయును

తెలికన్నుగవ	8-301
తెల్లవియేమగు	8-252
నల్లచెవులు	9-423
పచ్చని పటము	1-285

స్థితి [దశ] మానవుల జంతువుల స్థితి గతులను వయస్సు దృష్ట్యా, ధనము దృష్ట్యా వ్యక్తము చేయు విశేషణములు వచ్చును

పేద జగతి	4-608	వెఱ్ఱివాడు	9-459
ముసలెద్దు	3-981		

స్థానము : బయట, వెలుపల మొదలగు స్థానములను విశేషణములు తెలుపును

పృష్ఠభాగంబు 2-89

గుణము వ్యక్తులు, వస్తువుల గుణములను తెలియజేయును మంచి, చెడు, సత్య, అసత్యము మొదలగు వానిని తెలియజేయు విశేషణములు వచ్చును

మంచివారు	10 పూ 93	చెడురీతి	3-401
మెత్తదనము	10 పూ 223	నిర్మలతనువు	8-121
మేలిరుచులు	8-554	సత్యలోకంబు	2-89
మేలు కట్లు	9-321		
మేలు కుప్ప	10 పూ 127		

3.7.2 2 పరిమాణాత్మక విశేషణములు

(Quanti tative Adjectives)

ఇందు అంత, ఇంత, ఎంత మొదలగు పరిమాణములు విశేషణము లుగ ప్రయోగింపబడును

అంతతడవు	1-78	ఎల్లప్రజలు	4-456
అంతియవెడలుపు	8-23	కొంత తడవు	3-637

ఇంత ప్రొద్దు 10 పూ.184 కొంత కాలము 9-350
ఎంత బరువు 1-181

3.7.2.3 సంఖ్యా వాచక విశేషణములు · (Numeral Adjectives)

విశేషణముల స్థానమున సంఖ్యలు ప్రయుక్తములగును

ఒక మార్గుడు 1-226
ఒక్క పగలు 8-705
రెండు మార్గంబులు 7-467
ముప్పురు కొడుకులు 4-34
పలు దిక్కులు 2-226
నాల్గు పంక్తులు 4-767
ఆర్గురు కొడుకులు 4-24
ఏడువారలు 9-560

3.7.2.4 నిర్దేశాత్మక విశేషణములు

(Demonstrative Adjectives)

దూరవర్తి అప్పాటు 10 ఉ 953
అవ్వేలది 4-78
అ చీకటి 10.పూ 1293
అయజ్ఞము 4-61
అరివము 4-103

సమీపవర్తి · ఇక్కాలంబు 1-237
ఇచ్చెలువ 10 పూ 317
ఇబ్బంగి 10 పూ 1622
ఈపావడు 7-154

3.7.2.5 ప్రశ్నార్థక విశేషణములు

(Interrogative Adjectives)

ప్రశ్నార్థకమును బోధించు ఎ, ఏ అనునవి విశేషణములుగ వచ్చును

ఎయ్యది	4-113	ఏ దివము	1-383
ఎవ్వడు	3-561	ఏ ప్రొద్దు	1-240
ఎవ్వారు	3-816	ఏ కీతి	10 ఉ 976
ఏ దేవుడు	10 ఉ 226	ఏ కిలన్	10 పూ 507

3 7.2 6 ప్రకారార్థక విశేషణములు (Qualitative Adjectives)

అట్టిచోటుల	7-449		
అట్టిదోషము	4-416		
అట్టి ధర్మంబు	4-421	ఇట్టిమేను	8-701
అట్టి మేలు	1-101	ఇట్టిసంపదలు	10 ఉ 1029
అట్టి వారు	4-698	ఎట్టిచోద్యము	3-572
ఇట్టి బుద్ధి	4-556	ఎట్టి తపము	10 పూ 576
ఇట్టి భక్తి	4-597	ఎట్టినోములు	10 పూ 1352

3.7.2 7 పరిగణనార్థక విశేషణములు (Adjectives of Totality)

సమస్తము అందఱు	10 ఉ 1132
ఇందఱము	4-195
కొందఱు సూక్ష్మదృక్కులు	10 ఉ 1214

3.7 2.8 అనిశ్చిత విశేషణములు (Indef ni e Adjectives)

ఇవి అన్నియు అమహద్వాచకములుగా ప్రయుక్తములు

అన్ని తంగులు	10 ఉ 1132
ఇన్ని దినంబులు	1-406
కొన్ని కథలు	10 ఉ 929
కొన్ని దినములు	1-279
కొన్ని నెలలు	1-233
పెక్కు జన్మంబులు	4-240
పెక్కు దినంబులు	7-441
పెక్కు దీవనలు	4-535
పెక్కు రూపములు	3-320
బహు ప్రకారంబులు	3-184

3 7.2.9 స్థల వాచక విశేషణములు

అవ్వలితనరు 4-378

3.7.3 నిష్పన్న విశేషణములు (Derived Adjectives)

ఇంచుమించుగా ద్రావిడ భాషలలో పదములన్ని ఒకే రీతిగా నుండును కాని అవి వాక్యమునందలి స్థానమునుబట్టి భిన్న వర్గములకు చేరి భిన్న భాషా భాగముల పనిచేయును ఇట్టి పదములు కాలక్రమమున ప్రత్యయాంతతను పొందుట, రూపాంతరములుగా మారుట సంభవించును తెలుగు సంయోగాత్మక అవస్థలో ఉండుట వలన పై లక్షణములు ఎక్కువగా శబ్దముల రూపమునందు కన్పట్టుచున్నవి అట్టి మార్పు విశేష్య, విశేషణముల భాగమున కలుగుచున్నది ఈ నిష్పన్న విశేషణములు నామ క్రియా ప్రాతిపదికలకు ప్రత్యయములు చేరుటచే కలుగు చున్నవి.

పోతన భాగవతమున ఈ నిష్పన్న విశేషణము లెంతవరకు చోటు చేసికొన్నవో పరిశీలింతము.

3 7 3 1 స్థానమును బట్టి విశేష్యములకు ముందున్న నామధాతు రూపములు విశేషణములగునని తెలుపుటకు పోతన భాగవతమున కొన్ని ప్రయోగములు

అఖిల ధనము	9-192	రాచపేట	10 పూ 377
దీర్ఘోరిల	9-22	రాసక్రీడ	10 పూ 1085
మందబుద్ధి	3-876	హేమకుంభము	10 పూ 1303

3 7 3.2 విశేష్యములనుండి జనించిన విశేషణములు .

నామ, క్రియాధాతువుల ప్రాతిపదికలకు అంతమందు అ, ఇ మొదలగు ప్రత్యయములు చేరుటచే విశేషణములుగా మారుచున్నవి. [ఇవి ధాతువులపై వచ్చునవి గావున ధాతుజ విశేషణములు అందురు]

'-అ' ప్రత్యయము : కొన్ని అకారము చేరుటచే తుది హల్లు ద్విత్వమై తెలుగున విశేషణములుగ ఏర్పడుచున్నవి

నల్లి చెవులు 9-423   పిన్నచోట 7-11
పిన్న తండ్రి 1-320   పిన్నవాండ్రు 9-211
పిన్నతల్లి 4-232

నామ క్రియారూప ధాతువుల అదంత ప్రాతిపదికలకు 'వ' ప్రత్యయము చేరి దానిపై మరల 'ఇ' ప్రత్యయము వచ్చి విశేషణములుగ మారుచున్నవి

కమ్మని కొమ్మలు 8-447   వెచ్చని గాడ్పులు 10 పూ 716
చల్లని నీరు 10 పూ 851   నల్లని దేహము 9-732
తియ్యని పండ్లు 8-447   పచ్చని పటము 1-222
పచ్చని గటిక 10 పూ 499
పచ్చని పలువ 10 పూ 1231

-టి/-ంటి ప్రత్యయములు

కడపటి చూలు 8-684   తొంటి కర్మరాశి 10 పూ 30
తొల్లిటి బాముల 1-241   తొంటి విధము 10 పూ 148

3733 ఉవర్ణాంత శబ్దముల తుది నున్న ఉవర్ణమునకు బదులు -పు/ంపు అను వర్ణములలో నొకటి యాదేశమగుట వలన నయ్యది విశేషణ మగు చున్నది. ఉవర్ణాంత సమాసముల మొదటి యవయవము విశేషణమై పరుషములు పరమగునపుడు నుగాగమ సరళాదేశములు వచ్చును,

'-పు/-ంపు'ల ఆదేశము :

కడిదపు వ్రేటు 9-569   ప్రాయపుబాలురు 7-212
గుఱ్ఱపు దొంగ 9-207
చొక్కపురక్కసికులము 7-254
దట్టపు దోహంబు 1-480   నీలంపు మెఱుపు 8-396
విక్కపు మక్కువ 7-254   ప్రాయంపు బాలకులు 7-21

నుగాగమ, సరళాదేశము

ముద్దు గుఱ్ఱడు 10 పూ 315

పుంప్వాదేశ నుగాగమ పరళాదేశములు

అచ్చపు జీకటి	7- 81	నెయ్యంపుఁజూపులు	1-248
కపపుఁగొండ	8-192	ఒల్లిదంపుఁదోడు	8-683
కవ్వంపుఁగొండ	8-200		
కవ్వపుఁద్రాడు	10 పూ 355	మాంసపుఁగన్నులు	10 పూ 128
తోరపుఁబలుకుల్	10 పూ 40		

తిక్కన కవిత్వమున పు ంపుల ప్రయోగమధికము నన్నయ లో, ంపు ల స్థానమున 'ంబు వాడుట కలదు ఆశ్రమంబుదెస అర 3 273

కవంబు గౌరవంబు అర 1-34

తరువాతకవులు తమ గ్రంథములందు -పు/-ంపు ల నధికముగా ప్రయోగించిరి శ్రీనాథుని ప్రయోగములలో మువర్ణ కాంత రూపములు కలవు.

పుట్టముచెఱంగు శృం నై 6-131

3 7 3 4 ఉదంత రూపముల కచ్చుపరమైన ట్ అను విశేషణ ప్రత్యయము సామ్యము (ANOLOGY) ననుసరించి సంధి యందాగమముగా వచ్చుచున్నది

చిగురుటడిదము	9-27	చొక్కపుటన్నము	9-93
చిగురుటాకులు	10 పూ 609	పువ్వుటంపర	9-540
చెక్కుటద్దము	4-58		

ట్ రాని రూపము

చిగురాకు 9-27

3 7 3.5 అగు, అయిన అను శబ్దములను చేర్చుట వలన విశేష్యములు తెలుగున విశేషణములుగా మార్పు చెందుచున్నవి

[ఎ] నామ ప్రాతి పదికకు 'అగు' ధాతువు ప్రత్యేకముగ చేరుట వలన తద్ధర్మార్థకమగును

తిరవగువిష్ఠ 4-809

దెప్పరమగు, కాలము	1-399
వెల్లిదమగు శాపము	1 480
భయంకరమగు క్షత్రధర్మంబు	4-241
విశ్వరూపుండగు హరి	10 పూ 58
సాధ్యంబగు ఫలంబు	2-84

[బి] అగుధాతువు'చేర్చుటచే సంఖ్యావాచకములు విశేషణములగుచున్నవి అట్టి సమయమున 'అగు'కు బదులు 'అవ' చేరుచున్నది

రెండవ మానంబు	7-24	ఆఱవయేట	10 పూ 487
మూడవవాడు	8-16	ఏడవవాడు	1-473
నాలవవాడు	8-18	ఎనిమిదవ చూలు	10 పూ.40
ఐదవ యేట	10 పూ 487		

[సి] నామ ప్రాతిపదికకు 'అగు' ధాతువునుండి పుట్టిన అయిన, ఐనలు చేరుటచే భూతార్థక విశేషణ రూపములు వచ్చుచున్నవి

జనితమయిన ధరణి	8-154
అమలినంబైన పులినంబు	10 పూ 1069
విరుపాయంబైన కాలంబు	1-310
ప్రియుండైన వైకుంఠుడు	7-3
మందబుద్ధులైన మమ్ము	1-320
విభుండైన ఈశ్వరుండు	4-86
స్వరూపంబైన తిరస్కారంబు	4-86

[డి] అగు, అయిన శబ్దములకు అట్టి ప్రత్యయము చేరుటచే విస్తారిత విశేషణము లేర్పడుచున్నవి.

విహతంబులగునట్టి పీరుడు	7-357
మహత్తరములైనట్టి కర్మంబులు	4-519

[ఇ] ఉదంత క్రియలపై అట్టి ప్రత్యయము చేరుటచే విస్తారిత విశేషణము లేర్పడుచున్నవి.

ఇచ్చునట్టి దైవము	10 ఉ 1240
చంపునట్టి విరుపాయము	1-310
చేయునట్టి సత్రము	4-37
వెలుగునట్టి యజ్ఞము	4-53

3736 సంధిలో మొదటి పదాంత మందలి '-ఉ' వర్ణము ద్విత్వటవర్ణముగా మారి విశేషణమగును

కట్టలుక	10 ఉ 501
విట్టూర్పు	4-77

3737 క్రియాధాతువులకు కొన్ని ప్రత్యయములు చేరుట వలన క్రియాజన్య విశేషణములు ఏర్పడుచున్నవి

వర్తమానకాలిక విశేషణములు

ఒనరించుచున్నవాడు	4-59		
ఒప్పించుచున్నాడు	7-185		
కమగొనుచున్నవాడు	4-101	కోరుచున్నారము	3-203
గుటుకుపెట్టువాడు	8-687		
చూచుచున్నవాడు	10 పూ 1350		
చేయుచున్నవాడు	1-434		
ప్రగ్గువాడు	1-278		

భూతకాలిక విశేషణములు .

అడిగినవారలు	1-269
అవహరించినవాడు	10 ఉ 1234
అపవర్తించినవాడు	4-48
ఎగ్గుచేసినవాడు	3-65
ఎఱిగినవారలు	10 పూ 94
పాలుందోలినవారు	4-104

వ్యతిరేక విశేషణము

ఎఱుగనివాని	1-99
కానవివాని	7-345
కొల్వనివారలు	10 ఉ 1227
చూపనివాడు	1-517

తద్ధర్మార్థక విశేషణము

చంపెడి వీరుడు	10 పూ 154
మాటలాడెడి చేడియ	10 పూ 222

3 7 3 8 అవ్యయములు విశేషణము లుగ కూడ ప్రయుక్తము

ఇంచుకసిగ్గు	10 ఉ 104
కడుసిగ్గు	8-200

పై విధమున పరిశీలించినచో తెలుగునందలి విశేషణ రూపనిర్మాణము చాలా అసంకీర్ణమని స్పష్టముగా చెప్పవచ్చును

[1] పదమునకు ముందు ప్రయోగించుటచే విశేష్యము విశేషణముగా గుర్తింపబడుచున్నది

[2] అ, ఇ' టి/ంటి ప్రత్యయములు చేర్చుటచే విశేషణము అగుచున్నవి

[3] అగు, అయిన అనువానివి మొదటి పదము చివర చేర్చుట.
ఈ మూడు విధములను బట్టియే విశేషణము లేర్పడుచున్నవి. తక్కిన మార్పులు కాలక్రమమున పరిణామమును పొందినవని నిర్ధారణ చేయుట కాస్కారము గలదు

3.7.4 తర-తమ భావనిరూపణము :

ఆంగ్లమున విశేషణములలో Positive, Comparative, Superlative అను మూడు విధములైన తర, తమ ప్రమాణిక గలదు. ఆంగ్లమున Tall అను పదము విశేషణము ఇద్దరి పొడవులను పరిపోల్చి చూడవలసి వచ్చినపుడు Taller అను రూపము నుపయోగింతురు

He is taller than Rama

[అతడు రామునికంటె పొడవు కలవాడు]

He is the tallest boy in the class

[అతడు తరగతిలో అందరికంటె పొడవైనవాడు]

అంగ్లమునందీ ప్రత్యయములు విశేషణములపై మాత్రము చేరును సంస్కృతమున సామాన్యమును Positive Degree అనియు, తరప్రత్యయమును Comparative Degree అనియు, తమ ప్రత్యయమును Superlative Degree అనియు వ్యవహరింతురు సంస్కృతమున నివి విశేష్యములపై చేరును ఉదాహరణమునకు బుద్ధిమాన్ అనగా బుద్ధిమంతుడు

బుద్ధిమత్తర : అనగా ఇద్దరిలో బుద్ధిమంతుడు

బుద్ధిమత్తమ అనగా అనేకులలో బుద్ధిమంతుడు

అని అర్థము సంస్కృతమందు గల ఈ తర, తమ ప్రత్యయాంతముల ప్రయోగము తెలుగు కావ్యములలో అధిక వ్యాప్తిని పొందినది 1180 ప్రాంతమున గల పిఠాపురము శాసనములో పటుతర, ప్రియతర మొదలగు ప్రయోగములు కలవు

తెలుగున ఈ ప్రణాళిక వ్యతస్సిద్ధముగా కలిగినది తర ప్రత్యయార్థమున కంటె, తమ ప్రత్యయార్థమున లో, లోపల అనువానిలో ఒకటి చేర్చుట జరుగును చిన్నయసూరి వీనినే నిర్ధారణ పంచమి, నిర్ధారణ షష్ఠి అని పరిభాషించిరి

పోతన భాగవతమున గల తర, తమ ప్రత్యయాంతముల భావ నిరూపణము వాని స్వరూప స్వభావములను ఇంచుక పరిశీలింతము

3741 ఇష్టన్నంతముపై తమ చేరిన 'పరోత్కృష్టము' అను అర్థము వచ్చునని సంస్కృత వ్యాకర్తల అభిప్రాయము

కావున శ్ర+ఇష్ఠన్ గుణసంధి వచ్చి 'శ్రేష్ఠ' అను రూపము వచ్చును దీని ప్రకారము ప్రయోగమును కావించిన తెలుగు కవులలో మొట్టమొదటివాడు పోతన

క్షితిపతీ ప్రశ్నంబు శ్రేష్ఠతమంబగు 2–3

మరికొన్ని ప్రయోగములందు ఇష్టన్నంతము :

దర్శనీయతముడు 4–251

పుణ్యతముడు 3–962

ప్రియతముడు 3–561

మూఢతముండు 3–244

3 7 4 2. తమ ప్రత్యయమును వ్యాకరణము నిర్దేశించిన యర్థమున ప్రయోగించుటయు కొన్ని సందర్భములందు గలదని తెలియుచున్నది

పోతన ప్రయోగములు :

అగు : గరిష్ఠంబగు నీ పురాణ కథ సంక్షేపంబునం జెప్పితిన్ 2–212

లోన శీలవంతులలోన శ్రేష్ఠుండు 4–36

3.7 4 3 ఈ యస్ అను ప్రత్యయము ఆదియందచ్చును కలిగి యున్నందున విశేషణములపై మాత్రమే చేరదగియున్నది కాని ఆ ప్రత్యయాంతమునకు విశిష్ట రూపముండగా దానిని కాదని తర ప్రత్యయమును విశేషణమునకు చేర్చి సాగించిన ప్రయోగము అసంఖ్యాకముగా తెలుగు కావ్యములలో కలవు అల్ప అను విశేషణమునకు ఈ యస్ అను ప్రత్యయము చేరగా అల్పీయస్ అను రూపము నిష్పన్నమగును హలంత రూపమునుగాక అల్ప తర రీతిని అల్ప తరను చేర్చి అజంత రూపమును కవుల సంఖ్యాకముగా పోతన ప్రయోగించెను :

అల్పతరమైన సుఖముల నందుచు 3–263

మందబుద్ధి బలులల్పతరాయువులు 1–44

---

2 డా॥ శాస్త్రి సూర్యనారాయణ తెలుగు కవుల సంస్కృత ప్రయోగములు పేజీ 44

గరీయన్ అను ఈ యనంతమునకు బదులు గురుతర అవితర ప్రత్య యాంతమునకు పోతన భాగవతమున ప్రయోగములు గలవు

గురుతర వృత్తితో మెలగు కోవిదుడు 7-424

గురుతరానేక కళ్యాణ గుణ విశిష్టుడవగ నొప్పు 3-963

3744 విశేష్య విశేషణములందు రేఫము చివరగల నామము తర ప్రత్యయము చేరుటచే రేఫల ద్వయము పదమునకు సొగసును, ఉచ్చారణలో శ్రుతి మధురత్వమును చేకూర్చును

విశేష్యములందు .

అస్థిరతర తుచ్ఛ సౌఖ్యములు పేకుఱుటర్	3-441
ఉగ్రతర శాసనముండెగి చేయరు	4-788
తర సహస్రమున భీకర తరాసి, తర	10 ఉ 434
చిరతర జ్ఞాన విద్యాభ్యాసిగాకున్న	4-587

విశేషణములందు :

భారుతర ధర్మరాశికి భారకుడగు	1-53
భూరితర చరాచర భూత సృష్టిఁజేయుట	2-261
సింధుర భంజన పూరిత, బంధుర తర కంఠ	
వివద భారమొసర 10 పూ 1539	

3745 రేఫకు సజాతీయములైన ద, ళ, ల అనునవి పూర్వపదములో ఉన్న తర ప్రత్యయములు

ద :	చందతర విశ్వాసనంబుతో	10 పూ 40
	చందతర సాయక సంపదఁజూపి	10 ఉ 283
ళ :	తరళతర ధూమకేతు పతాక లోనయ	3-808
	బహుళతరంబైన బంధంబు	7-464
ల :	చటులతర కాలపాశవశంగతాత్ముడగుచు	3-983
	పీలతర పీచికలందు	10 ఉ 115
	పటుచటుల తరమగు పిడికిట	10 పూ 736

పై విధముగా తర, తమ ప్రత్యయములు ప్రయోగింపబడినవి.

3.8.0. లింగము (GENDER) — వచనము (NUMBER)

భారతదేశీయ భాషలకు పెంపుడుతల్లి వంటిదైన సంస్కృతమున లింగము మూడు విధములుగ విభజింపబడినది 1 స్త్రీలింగము 2 పుంలింగము 3 నపుంసకలింగము ఈ మూడు లింగములును శబ్దధర్మాశ్రయములే కాని అర్థధర్మాశ్రయములు కావు సంస్కృతమునందు స్త్రీవాచకములు స్త్రీలింగములు, పురుష వాచకములు పుంలింగములు, తక్కిన జడవాచకములు నపుంసక లింగములు కావలెనను సూత్రములేదు ఒకే అర్థమును బోధించు కళత్రమ్, దారా భార్యా శబ్దములలో మొదటిది నపుంసకము, రెండవది పుంలింగము, మూడవది స్త్రీలింగములుగా విభజింపబడినవి శబ్దముల చివరలను గూర్చి, వానికి చేరు విభక్తి ప్రత్యయములను బట్టి సంస్కృతమున లింగమును నిర్ధారింపవచ్చును. కనుక సంస్కృతమందు లింగము శబ్దాశ్రయమే కాని అర్థాశ్రయము కాదు

ద్రావిడ భాషలలో ప్రాచీనమైన తమిళమందు లింగము రెండు విధములు 1 ఉయర్‌తిణై [ఉన్నత జాతి] మనుష్యులు, దేవతలు, నరక వాసులు అనువానికి చెందిన శబ్దములు 2. అ . ఱిణై [అల్+తిణై] అన్యములు

(అవి కాని జాతి, వీనికి భిన్నమైనవి]

అనగా ఉయర్‌తిణై కాక తక్కినవని తాత్పర్యము.

ఉయర్‌తిణై లోనే ఆణ్‌పాల్ [పుం వాచకము] పెణ్‌పాల్ [స్త్రీవాచకము] అను విభాగము కలదు ఇదియును ఏకవచనమున మాత్రమే పలర్‌పాల్ [మహన్మహతీ బహువచనము] బహువచనమున నిట్టి భేదము లేదు. ఆణ్‌పాల్ అనగా పుంవాచక భాగము, పెణ్‌పాల్ అనగా స్త్రీవాచక భాగము వీనిని తెలుగు లాక్షణికులు- పరిభాషించిన మహద్వాచకము మహతీ వాచకము అనువానితో పరిపోల్పవచ్చును మహన్మహతీ వాచకము గాక తక్కినవి అ ఱిణై విభాగమునకు చెందినవని పేర్కొన వచ్చును అనగా ఈ విభాగము తెలుగునందలి మహతీతరా మహద్వాచకములకు సమ్మ పరిపోవును

ఉదా: ఆణ్‌పాల్ : అవన్, ఇవన్, యావన్, ఇలక్కు మణన్ మొదలగునవి ఈ కోవకు చెందినవి

పెణ్‌పాల్ : అవళ్, ఇవళ్, యావళ్, మగళ్ మొదలగునవి

అః ఱిణై : అదు, ఇదు, అవయ్, ఇవయ్ ప్రభృతులు

ఏకవచనములో మహద్వాచకములొక వర్గము. అమహద్వాచకము లింకొక వర్గము

బహువచనమందు మహన్మహతీ వాచకములొక వర్గము, మహతీతరా మహద్వాచకములు ఇంకొక వర్గము

ప్రాచీన ద్రావిడ భాషలో లింగవచన బోధక ప్రణాళిక లేదని విజ్ఞుల యభిప్రాయము ద్రావిడభాషా వికాసమున మొట్టమొదటి పుంవాచకములు, భూత ప్రేత పిశాచ రాక్షసములతో మానవ పురుషులు కూడ చేరినవి ఒక వర్గము తక్కినవి రెండవ వర్గముగా గుర్తింపబడినవి అనంతర దశలో శబ్దముల అర్థమును బట్టి తెలుగున లింగ ప్రణాళిక ఆధారపడి యున్నది

కన్నడ సంప్రదాయమును తెలుగుభాష కల్గియున్నను కొంత భేదమిందు గలదు శబ్దములన్నియు రెండు విధములు [1] మహద్వాచకములు [2] అమహద్వాచకములు స్త్రీ తిర్యగ్జడములు, తద్విశేషణములు అమహద్వాచకములు మిగిలినవి మహత్తులు. వీనిని చింతామణి కూడా అంగీకరించెను చిన్నయసూరి 'స్త్రీ తిర్యగ్జడ భిన్నంబులును వాని విశేషణంబులును మహత్తులనంబడు' 1 నని పేర్కొనెను దీనిని బట్టి స్త్రీ, తిర్యక్కులు, జడములు, వాని విశేషణములు అమహత్తులనియు ప్రత్యేకముగా స్త్రీలను తెలుపునపుడు మహతీవాచకములనియు, స్త్రీతిర్యగ్జడ భిన్నంబులు వాని విశేషణంబులు మహద్వాచకములనియు స్పష్టముగా తెలియుచున్నది తెలుగున పై వాచకములనామ ధాతువులకే లింగబోధక ప్రత్యయములు చేరుట సామాన్య లక్షణము [స్వాభావికము] కాని కొన్నిచోట్ల లింగవచన ప్రత్యయములు చేరని ప్రయోగములు కలవు ఉదా అన్న, అమ్మ,

1 బా వ్యా తత్స. 17.

తండ్రి మొదలగునవి శబ్దములకు ముందును, వెనుకను కొన్ని పదములు చేర్చుటచేత స్త్రీ పురుష భేదము తెలియుచున్నది

ఉదా . ఆడుమనిషి, మగకుక్క మొదలగునవి

పోతన భాగవతమున గల లింగబోధక స్వరూపమును పరిశీలింతము

3.8 1 లింగ బోధక ప్రత్యయములు చేరిన భాగవత ప్రయోగములు :

మహద్వాచకము :

అన్న	7-92
తండ్రి	1-79
బావ	10 పూ 51

మహతీవాచకము ·

అక్క	9-592	తల్లి	1-119
అమ్మ	1-506		

కాలక్రమమున సంస్కృతము వ్యవహార దూరమై ప్రాకృతములు ఏర్పడునాటికి ఆ భాషా వ్యవహర్తలలో ద్వివచనములోపించి ఏక వచన, బహువచనములే నిలిచినవని పరిశోధకుల నిర్ధారణము ఆర్య భాషాజన్యములైన ఉత్తర భారతీయ భాషలలో వచనములు రెండుగా స్థిర పడినవి ఏకవచనము, బహువచనము

అతి ప్రాచీన దశలో మూలద్రావిడములో వచన వ్యవస్థ లేదనియు క్రమ క్రమముగ ఏర్పడినదనియు పరిశోధకుల నిరూపణము ఏకవచన, బహువచనములను రెండు విభాగములే నాటికి నేటికి కన్పట్టుచున్నవి

ద్రావిడ భాషలలో ప్రాచీన మనదగు తమిళమునందు ఏకవచన, బహువచనములని రెండు విధములు ఏక వచనము మూడు రకములు

1 ఆణ్‌పాల్ : మహదేక వచనము

2 పెణ్‌పాల్ మహత్యేక వచనము

3 ఒన్ఱన్‌పాల్ , మహతీతరా మహద్వాచకము

బహువచనము రెండు విధములు .

1 నంబర్‌పాల్ మహత్మహతి బహువచనము

2 నంవిన్‌పాల్ మహతీతరామహద్బహు వచనము

వచన వివేచనమునందు సంస్కృతమునకు, ద్రావిడ భాషలకు సంబంధము లేదు తెలుగునందలి వచనము మహత్తులను ఆశ్రయించి ఉండును తెలుగునందు వచనములు రెండువిధములు

1 ఏకవచనము . ఒక వస్తువును లేక ఒక వ్యక్తిని గూర్చి తెలుపునది

మహతీత రామహద్వాచకము

కను	1-119
కన్ను	4-40
కొండ	10 పూ 920

3 8 2 లింగ బోధక ప్రత్యయములు చేరిన పోకన ప్రయోగములు :

మహద్వాచకము -ఁడు ప్రత్యయము.

అల్లుఁడు	10 పూ 150
తమ్ముఁడు	10 పూ.465
కుమారుఁడు	4-304
పురుషుఁడు	3-238

మహతీవాచకము అలి, -అలు, -అలు :

-అలి : కోమలి	7-61
-అలు : చెలియలు	7-19
-అలు . ఇల్లాలు	2-53
కొమరాలు	9-72
చూలాలు	9-582
జవరాలు	9-72
ప్రియురాలు	10 ఉ 226

-క_త్తియ	చెలిక_త్తియ 9-25	
-క_త్తె	వేడుకలక_త్తె 9-381	
-తె	ఒక్క_తె 4-7	
-బోడి	పువ్వుఁబోడి 10 పూ 1730	
	మెఱుగుఁబోడి 10 పూ 110	
-వతి	గుణవతి 10 ఉ 126	

మహతీతరా మహద్వాచకము .

-ంబు	జూదంబు	3-17
	ధర్మంబు	4-515
-ము	కాలము	1-210
	దుఃఖము	4-922
-ము॥	పీఠము॥	4-97 వాలము॥ 9-410

3 8 2 1 -అడు, -కాడు, -వాడు మొదలగు పదములు నేరు పురుష వాచకము లుగా తద్ధిత ప్రత్యయములుగా వాడబడుచున్నవి

-అడు	కోరఁడు	1-486
	చిక్కఁడు	10.పూ 383
	నేరఁడు	9-188
-కాడు	: పగయకాఁడు	10 ఉ 751
	విలుకాఁడు	10 పూ 1057
-వాడు	అదరువాఁడు	8-87
	అలరువాఁడు	3-537

3 8 2 2 మగకు తనము చేర్పుటవలన లింగ భేదము నిరూపింపబడుచున్నది.

మగతనము 8-131

3 8.3 వచనము (NUMBER)

సంస్కృతమున మూడు వచనములు గలవు అవి ఏకవచనము, ద్వివచనము, బహువచనము ఆర్య భాషా వ్యవహ_ర్తలు వృష్టియందు జంటలుగా మన్న చేతులను కన్నులను పాదములను మొదలగువానిని గాంచి వానిని ఏకముగా నున్న వానికంటె భిన్నముగా తలంచిరనుట

2 బహువచనము రెండు అంతకంటె ఎక్కువ వస్తువులను గాని
ఇద్దరు అంతకు ఎక్కువమంది వ్యక్తుల మద్దే
కాని తెలుపునది

ఏకవచనమున లింగవచన ప్రత్యయములు కొన్నిచోట్ల చేరుట, మరికొన్నిచోట్ల చేరకపోవుట కలదు

బహువచనమున విధిగా ప్రాతిపదికకు ప్రత్యయములు చేరును ఏకవచనమున నామరూపముల ప్రాతిపదికలకు లింగ బోధక ప్రత్యయములు చేరకపోవుట చేరుటను పద్ధతిని లింగము ప్రకరణమున వివరింపబడినది పోతన భాగవతమున గల వచన ప్రత్యయముల పరిశీలింతము గ్రంథ విస్తరణ భీతిచే ఉదాహరణములను ఒకటి రెండుకు మించి ఇవ్వుటలేదు

3.8.3.1 -ము ప్రత్యయము

ఆత్మార్థక సర్వనామ, ఉత్తమ పురుష బహువచనములందు వాడబడుచున్నవి

ఉత్తమ పురుష బహువచనము :

ఏము	7-148	
మేము	3-435	
మము్	4-717	ముద్విత్వరూపము కూడ గలదు.

ఆత్మార్థక సర్వనామములు :

తాము	2-133

3.8 3.2. -డు ప్రత్యయము :

ఏకవచనము ప్రయుక్తము

కొడుకఁడు	10 ఉ 32
పావఁడు	9-626
బిడ్డఁడు	9-474
పాపకర్ముఁడు	10 ఉ 15

8.8.3.3. -లు ప్రత్యయము .

లువర్ణంబు బహువచనంబు[2] అని సూరి సూత్రీకరించెను నన్నయ భారతమునందును, చింతామణి యందును పరిశీలించినను లువర్ణము బహువచనమే లింగవచనములతో సంబంధము లేకుండ లు ప్రత్యయము అన్నింటియందును బహువచనముగా ప్రయుక్తమగును. పోతన భాషలో గల -లు ప్రత్యయము దాని రూపాంతరములను గమనింతము.

1 అ/-ఉ వర్ణాంత నామప్రాతిపదికలు బహువచన ప్రత్యయమైన లు-చేరు నపుడు మార్పును పొందవు

మహద్వాచకము :

కొడుకు > కొడుకు-లు	9-481
గురువు > గురువు-లు	8-646

మహతీ వాచకము

అత్త > అత్తలు	10 పూ.992
అబల > అబల-లు	10 పూ 997
ముదిత > ముదిత-లు	10.పూ 1086
ముద్దియ > ముద్దియ-లు	3-988

మహతీతరా మహద్వాచకము

ఎగ్గు > ఎగ్గు-లు	10 పూ 312
కాయ > కాయ-లు	10 పూ 496
కుక్క > కుక్క-లు	3-604
గోడ > గోడ-లు	9-324
చూపు > చూపులు	10 పూ 1711
మంట > మంటలు	3-988

2. నామప్రాతిపదికల అంతమందు డు-వర్ణము ఏకవచనమున రాగా బహువచనమున లు ప్రత్యయము వచ్చును

---

2. బా. వ్యా తత్స 12

హస్త-డు>హస్తలు 4-283

కుమారు-డు>కుమారు-లు 9-480

కమ్మి-డు>కమ్మి-లు 8-596

నృప-డు>నృపులు 1-225

ఇదంత ప్రాతిపదికంకు బహువచనమైన -లు పరమైనపుడు -ఇ వర్ణస్థానమున ఉ వర్ణము వచ్చును ఇత్తునకు బహువచనంబు పరం బగునపుడు ఉత్వంబగు[3]నని సూరి సూత్రీకరించెను

మహద్వాచకము :

మఱది>మఱదులు 10.పూ 976

మహతీ వాచకము :

చెలి>చెలులు 7-55

మహతీతరరా మహద్వాచకము :

కోర్కి>కోర్కు-లు 3-656

చెవి>చెవులు 9-423

దొంతి>దొంతులు 3-415

విభక్తి పరంబగునపుడు గోయి ప్రకృతుల తుది యక్షరంబు తివర్ణంబగు[4]నని సూరి పేర్కొనెను

చేయి>చేతులు 10 ఉ 436

4. బహువచనంబు పరంబగునపుడు రేయి ప్రకృతుల తుది యక్షరంబు లోపించు[6]నని సూరి సూత్రించెను

తాయి>తాలు 10 ఉ 555

---

3 బా. వ్యా తత్సమ 45

4 బా. వ్యా అచ్చిక 35

6. బా. వ్యా అచ్చిక 21

5 బహువచనము పరంబగునపుడు -డ, -ల, -ఱ, -ర ల యుత్వంబు నకు లోపంబు బహుళంబుగానగు[7]

పండు	·	పండ్లు	9-196
కాలు	:	కాళ్ళు	8-202
చీకటి	·	చీకట్లు	10.ఉ 425
ఎదురు	·	ఎదుళ్ళు	10 పూ 464

ఔప విభక్తికంబుల లివర్ణపంబులు వర్ణంబులకు బహువచనంబు పరం బగునపుడు పూర్ణబిందుపూర్వక డువర్ణంబు బహుళంబుగానగు[8]

వాకిలి>వాకిలు-లు>వాకిండ్లు 9-327

7. బహువచన శ్లిష్టంబులయి యద్విరుక్తంబులయిన దకార లకారంబు లకు లఘు అకారంబు వికల్పంబుగనగు[9]

క్రొమ్ముడి>క్రొమ్ముళ్లు 10 ఉ 803
పదపడి>పదపడులు>పదపళ్లు 10 పూ 3
వాడు>వాడులు>వాళ్లు 9-378
చెక్కిలి > చెక్కిళ్లు 7-411

8 పోతన భాగవతమున పొల్లుతో కూడిన అంతరూపములు కనిపించు చున్నవి

గొల్లల్	10 పూ.900
నేరుపుల్	10 పూ 1459
వేలుపుల్	8-159
మఱదుల్	10 పూ 976

9. లు, ల, న-లు పరంబగునపుడు డొకానొకచో ముగాగమంబునకు లోపంబును తత్పూర్వ స్వరంబునకు దీర్ఘంబును విభాషనగు[10]

చట్టము+లు - చట్టాలు 10.పూ 1642

---

7. బా. వ్యా. అచ్చిక 12
8. బా వ్యా అచ్చిక 16
9. బా వ్యా. తత్సమ 43
10. బా వ్యా. తత్సమ 43

10 కలన్వాదుల నవర్ణంబునకు ణగు, బహువచనము పరంబగునపుడు విశ్యముగానగు[11]

తెలను తెలంకులు 10 పూ 1082

11 సమాస పదంబునందు సంయోగంబు పరంబగునపుడెల్లెడ ఖండ బిందువునకు పూర్ణంబగు[12]

3 8.3 4 -రు ప్రత్యయము

మహద్వాచకము

1 నగళాదుల బహువచన అకారంబునకు రేఫంబగు అల్లుఁడు>అల్లురు 4-283

2 కొన్ని డుమంతంబుల బహువచన అకారంబునకు రేఫంబును దానికి ముందు పూర్ణబిందుపూర్వక దకారంబునగు [14]
అల్లుఁడు>అల్లుండ్రు 10 పూ 1511

3 అదంతంబయి దీర్ఘపూర్వలోపధంబయిన మహత్తుమీది విభక్తి అకారంబునకు రేఫంబగు[15]నని సూరి సూత్రీకరించెను
బాలురు 10 పూ 441

4 ఆల్వాదుల బహువచన అకారంబునకు రేఫంబును ముందరి అవర్ణంబునకు బిందుపూర్వక దకారంబగు[16]

ఇల్లాలు > ఇల్లాండ్రు 1-332
కోడలు 7 కోడండ్రు 8-486
చెల్లెలు 7 చెల్లెండ్రు 8-470
వెలయాలు 7 వెలయాండ్రు 9-417
జవరాలు 7 జవరాండ్రు 9-58

---

11. బా వ్యా అచ్చిక 18
12 బా వ్యా అచ్చిక 15
13 బా వ్యా అచ్చిక 5
14 బా వ్యా అచ్చిక 6
15 బా వ్యా. తత్సమ 38
16 బా వ్యా అచ్చిక 11

5. సర్వనామములలో .

వాఁడు వారు 4-326 వాండ్రు 9-24

వీఁడు వీరు 3-704 వీండ్రు 10 పూ 1522

6 సంఖ్యా వాచకములు

1 అవదాద్యంబలయి యసంయుక్తంబయిన గ కారంబునకు 'వ' కారం బగు[17]

పలుగురు 1 347 పలువురు 2-124

ఏగురు 10 పూ 1566 ఏవురు 1-376

సంయుక్తతలో 'గ' కారమునకు కొన్నియెడల 'వ' కారము వచ్చును

అర్గురు 10 పూ 496 అర్వురు 4-679

మూర్గురు 9-699 మూర్వురు 9-703

ద్విత్వగ కారమునకు ద్విత్వవకారము వచ్చును

ముగ్గురు 9-165 మువ్వురు 1-320

దీనిని పరిశీలించిన 'వ' కారము ప్రాచీన రూపము [వురు]

'గ' కారము పరిణత రూపము [గురు]

2 రు, రవర్ణకంబులు పరంబులగునపుడు కొన్నింటికి నిత్యముగాను కొన్నింటికి వైకల్పికముగాను బిందు పూర్వక ద కారంబంతాగ మంబగు [18]

ఎనమండ్రు 9-722

ఏబండ్రు 9-172

తొమ్మండ్రు 9-722

పెక్కండ్రు 10 పూ 1598

---

17 బా వ్యా అచ్చిక 27

18 ప్రౌఢ వ్యా కద్ద 93

3.8.3 5 'లు' ప్రత్యయము .

1, కా ప్రత్యయంబు మీది బహువచన అకారంబునకు అద్వయ మురేఫంబులును అఘ శేషంబునకు ముందు బిందు పూర్వక మగు దకారంబునగు [19]

చెలికాండ్రు 8-646

2 నిర్దేశక విశేషణముల నుండి ఉద్భవించిన సాముదాయక విశేష్యములు

అందలు 3-97

ఇందలు 8-306

కొందలు 4-118

3 8 3 6 పోతన భాగవతమున మిడుగురు శబ్దముపై లు వర్ణము వరమగు నపుడు సంయుక్తము రాని రూపము, వచ్చిన రూపము కనిపించును సంయుక్తతలో పాధు రేఫము, లేనపుడు శకట రేఫము వచ్చు చున్నది

మిడుగురు మిడుగుర్లు 3-662

మిడిగుఱులు 3-603

3 8 3 7 పోతన భాగవతమున గల నిత్య బహు వచనములు

అందలు 3-97 [బహ్వర్థకము]

ఇందలు 8-306 [బహ్వర్థకము]

కొందలు 4-118 [కతిపయార్థకము]

3.9 0 నామ విభక్తి ప్రత్యయములు - రూపనిష్పత్తి

(Case Suffixes and Derivation)

నామ శబ్దము చింతామణి యందు కేవల ప్రాతి పదికము అను అర్థ మున వాడబడినది ఆంగ్లమున NOUN [1] అను పదము కలదు దీనికి నామవాచకము అను పేరు కూడ వాడుచున్నారు ఎట్టి ప్రకృతికైనను ప్రత్య

---

19. బా. వ్యా అచ్చిక 7

1. A Noun is the name of a person, place or a thing, wren and Martin Grammar

యను చేర్చకయే ప్రయోగింపరాదు. సంస్కృతమున ప్రథమా విభక్తి ప్రత్య
యమును చేర్చి [రామ+సు] రామః అను రూపమును ప్రయోగించుచున్నారు
ఒకప్పుడు ప్రాతిపదిక ప్రథమా విభక్తి ఏకవచన రూపము అభిన్నమైనచో
ప్రథమా ప్రత్యయము వచ్చి లోపించినదని శాస్త్రకారులు రూపనిష్పాదన క్రమము
లోని ఒక రీతి ఇది సంస్కృత వ్యాకరణ మర్యాద

తెలుగున శబ్దములకు ప్రథమా విభక్తి ఏకవచన ప్రత్యయము లేకయే
ప్రాతిపదికతుల్యములనే వాడుదురు ఉదా అన్న, అమ్మ, కన్ను, కాలు,
తండ్రి, తల్లి, రాయి, చెట్టు మొదలగునవి నామ ప్రాతిపదికలపై చేరు ప్రత్యయ
ములను నామ విభక్తి ప్రత్యయములందురు

తెలుగు వ్యాకర్తలు నిర్దేశించిన నామ విభక్తి ప్రణాళిక తెలుగు భాషా
నిర్మాణమునందలి నిసర్గ రీతికనుగుణమైనది కాదు సంస్కృత భాషా వ్యాకరణ
మర్యాదలను ఆమూలచూడముగా ఆకళించికొనిన తెలుగు శాస్త్రకారులు సంస్కృత
మర్యాదానుసారముగా తెలుగునందలి నామ విభక్తి ప్రణాళికను రూపొందించిరనుట
స్థితి స్థాపకాంశము సంస్కృత భాషలోని విభక్తి విధానము ఆధారముగా ఆయా
అర్థములు గల విభక్తి ప్రత్యయములను, ప్రత్యయ స్థానీయములైన ప్రత్యేక
పదములను వేర్పరచి వానినే విభక్తి ప్రత్యయములుగా పేర్కొని సప్తవిధ విభక్తి
ప్రణాళికను తెలుగు వ్యాకరణ కారులు ప్రదర్శించుట జరిగినది అనుకరణ
పారవశ్యములో తెలుగు భాషా తత్త్వము పూర్తిగా విస్మరింపబడినది వాస్త
వముగా సప్త విధ నామ విభక్తి ప్రణాళిక తెలుగు తత్త్వమునకు అతుకదు
లింగ వచనములనుబట్టి సంస్కృతమున ప్రత్యయములు మారుట నిసర్గలక్షణము
తెలుగున ఈ భేదము కన్పట్టదు అయినను ప్రాచీనాంధ్ర లాక్షణికులు నిర్దేశించిన
క్రమమున పోతన భాగవత భాగమున ప్రయుక్తమైన విశేషములు సోదాహరణ
ముగా దిగువ నిరూపింపబడుచున్నవి

3.9.1 ద్వితీయాది విభక్త్యంగ నిర్మాణము

(Formation of the oblique stem)

ఇ, టి, తివర్ణంబులు విభక్తి నిమిత్తంబులయి యాదేశాగమాత్మ
కంబులయినవి యౌపవిభక్తికములనంబడునని చిన్నయసూరి మతము
వీనినే అథర్వణుడు ఉపవిభక్తులనివ్యవహరించెను ఇట్టి ఉపవిభక్తులు

చేరునట్టి ప్రత్యయములను ఔప విభక్తికంబులని వ్యవహారము కలదు. టి, ంటి మొదలగు వర్ణములు ఔప విభక్తిక సంజ్ఞ కలవిగా నాంధ్ర భాషయందు గుచున్నవి యని చింతామణి సూత్రీకరించెను

పై విధముగా నేర్పడిన ఇ.టి, తి, ంటి అను వర్ణములు అంత మందుగల రూపములన్నియును ఔపవిభక్తికముల యొక్క ద్వితీయాది విభక్త్యంగములుగా నేర్పడి ఇ, టి, తివర్ణంబులు ప్రత్యేకముగా పైయా కరణులచే గుర్తింపబడినవి ఈ ఔపవిభక్తికములు-అనౌప విభక్తికములు గను, అనౌప విభక్తికములు ఔపవిభక్తికములుగను మారుట జరిగియుం డును. ఔప-విభక్తికమైన ప్రకృతి రూపము ద్వితీయాది విభక్త్యంగమువలె చేయును. శాసనభాషలో గల ద్వితీయాది విభక్త్యంగమున చేరిన ఔప విభక్తికముల ప్రకృతిస్వరూప స్వభావములను పరిశీలింతము.

3.9 1.1 ఔపవిభక్తికములు : (Inflexional Increments)

ఏకవచనము .

-ఇ- : ఏరి-కిన్ [< ప్రథమ : ఏరు] 3-755
ప్రియురాలివలన [< ప్రథమ : అలు] 10 పూ 481
చూలాలి-వి [< ప్రథమ అలు] 9-640
చోటి-కి [< ప్రథమ : చోటు] 2-129

-టి- : అప్పీటికిన్ [< ప్రథమ : పీడు] 10 పూ 1719
ఇన్నూటి-కి [< ప్రథమ · ఇన్నూఱు] 10 పూ 21
రెంటి-వింం [< ప్రథమ : రెండు] 1-414
ముప్పీటి-లోపల [< ప్రథమ : పీఱు] 8-175

-ంటి- : అచింటి-వి [< ప్రథమ : అఱు] 1-328
ఇంటి-కి [< ప్రథమ : ఇల్లు] 10 పూ 115
ఏడింటి-గూర్చి [< ప్రథమ : ఏడు] 10 ఉ.126
ఏడింటి-వి [< ప్రథమ : ఏడు] 10 పూ 17
ఏనింటి-లోపల [< ప్రథమ : ఏను] 7-19

-తి-

మూతి-లోపలం [<ప్రథమ . మూయి] 7-142

మూతి-లోపలికి [<ప్రథమ . మూయి] 9-568

బహువచనము :

సార్వనామిక రూపములలో

: వారి-కి [<ప్రథమ : వారు] 7-20

వారి-కోర [<ప్రథమ . వారు] 10 ఉ 572

వీరి-కిన్ [<ప్రథమ . వీరు] 3-704

అ- : ఇ, టి, తి అనువాని యందు 'ఇ' వర్ణము సామాన్యము. ఇక తృతీయాది విభక్తులందు 'అ' వర్ణము వచ్చునని వైయాకరణులు నిరూపించిరి

కరం - చేత	1-297
క్రేపుం - కోర	10-పూ 170
జగముం - కున్	1-112
కోయముం - లోపం	4-648
యాదవుం - వెంట	3-86
లోకుం చే	1-304
వేదుకం కొఱకున్	10 పూ 727

3.9.2. ప్రథమాది విభక్తుల నిర్మాణము .
(Formation of oblique cases)

3.9.2.1. ప్రథమా విభక్తి ·

పోతన భాగవతమున కనిపించు ప్రత్యయములు

-డు/ -ము/ -వు/ -లు/ -రు/

-ం(డు/ -ళ్ళు

-డు ప్రత్యయము · ఏకవచనము

అదంతములపై :

కొడుకఁడు :

కొడుకఁడు నా పొదిగిటిలో, జెడిపోయిన వాఁడనుండి 10.ఉ 32

పావఁడు :

పట్టపురాజా ఏ మగడు పావఁడు వచ్చిం జెక్కఁడు 9-626

బిడ్డడు :

అర్థము చెప్పక కడపటి, బిడ్డడు రాముండు 9-474

మూదుకఁడు :

చదువం మూదుకఁడు గూరుకఁ జదువం 8-715

ముద్దుఁగుఱ్ఱఁడు :

'.. అమ్మాయీ ముద్దుఁగుఱ్ఱఁడిప్పుడె చెపుమా 10 పూ 315

ఉదంతములపై :

తక్కరుఁడు : చదువం తక్కరుఁడు సొచ్చె 8-715

పాపకర్ముఁడు :

పాపకర్ముఁడు వీఁడు వచ్చెఁ బట్టితెచ్చిన లేచి 10 ఉ 15

-ము ప్రత్యయము :

అచ్చతెనుగు శబ్దముల తలచుగ ప్రథమంబులను, గ్లీబ వచనంబు ను వచనంబుచేత వీనియందుఁ గొన్ని శబ్దములు మువర్ణాంతములు సాధారణముగా మన్నవియే యనుట నిర్వంశయము ఈ మువర్ణమునకు వేఁడు వారుకలో ము,ంబు, మ్ము అను రూపములు కలవు

కాలము 1-210

మోహము 1-223

సత్యము 2-3

'-ంబు' :

కర్మంబు 1-174

నాదంబు 3-17

దానంబు 8-580

పాపంబు 4-279

-మ్ము :

పితమ్ము : 4-97

వాలమ్ము : 9-410

-వు ప్రత్యయము 'డు'కారాంత గోత్రములం దంతట వువర్ణకంబగు నని సూరి సూత్రీకరించెను

గోవు : పాయని పేర్మితో నునికిపట్టులకుం జని గోవు లెల్లన్
10 పూ 519

-లు ప్రత్యయము లువర్ణంబు బహువచనంబు అను సూరి సూత్రము ప్రకారము నేటి తెనుగున బహువచనార్థమున వాడబడు ప్రత్యయము 'లు' అనునది నన్నయ భారతమును బట్టి చూచినను, చింతామణినిబట్టి పరిశీలించినను లువర్ణమే బహువచన ప్రత్యయ మనుట నిస్సంశయము.

మహద్వాచకము :

అంత గోపకులు గోవుల వారింప నలవిగాక 10 పూ 524

వెఱచి పలుమాఱుఁ బాఱెడి విప్రతతులు 8-636

మహతీ వాచకము :

కనక పీఠములపైఁ గొరవకాంతలు గుసుమవర్షంబులు గురి 1-234

ఇంత గోపకాంతలంతయు గని రోదనంబులు మాని 10 పూ 276

మహతీతరా మహద్వాచకములు .

దారు ప్రసన్న వక్త్రరుచుల లోచనములు గల్గి 3-879

అసంఖ్యంబులగు మూకలుగట్టి 10 ఉ 1105

-లు ప్రత్యయ రూపాంతరములు :

-ల్ :

మహద్వాచకము :

చంద్రుల్ 9-215

మందుల్ 10 పూ 976

పుణ్యశ్లోకుల్ 8-71

---

2 బా వ్యా కర్త 48

3. బా వ్యా కర్త 12

మహతీ వాచకము .

ఇంతుల్	10 పూ 829
మగువల్	10 పూ 993

మహతీతరా మహత్తులు :

మాటల్	1-220
వాయువుల్	8-117

-రు :

అల్లురు	4-823
వగతురు	10 పూ 71
బాలురు	10 పూ 441

ప్రథమా విభక్తి బహువచన రూపమైన మల్లులు అను రూపము నిర్ధారక ప్రయోగములలో కన్పించును 'మల్లులతో రిపుమానవ తల్లులతో' [10 పూ 340] అను శబ్దాలంకార విన్యాసమునుబట్టి ఇక్కడ మల్లులు అను రూపము కవి హృదయానుసారి యని నిర్ణయింపవచ్చును మల్లురు వగలాది గణములలో లేదు మూచల్లడము క్రింద దూలని మల్లులు లేరెందు ధరణి మండలమందున్ 10 పూ 1339 కాని ముద్రిత ప్రతులలో -రు- కనిపించుచున్నది

అంచితవ్రతపారులు మహాద్రి కఠోరులునైన మల్లురన్ 10 పూ 1350
ఈ మల్లురకున్ ఓచెల్లి యీడుగాదని 10 పూ 1351
అనునవి నిర్ధారక ప్రయోగములు కావు

-ంద్రు .

మహద్వాచకము :

చెలికాండ్రు	8-646
తరిగాండ్రు	8-205

మహతీ వాచకము :

ఇల్లాండ్రు	1-332
కోడండ్రు	8-486
చెల్లెండ్రు	8-470
జవరాండ్రు	9-58

-ళ్ళు :

ఎదుళ్ళు 10 పూ 464 క్రొమ్మొళ్ళు 10 ఉ 803

మొగిళ్ళు 9-34

392.2. ద్వితీయా విభక్తి ।

పోతన భాగవతమున ప్రయోగించిన ద్వితీయా విభక్తి ప్రత్యయములు

ఏకవచనములు - -న్/ -ని/ -నిన్/ -ను

బహువచనము -లన్

ఏకవచనము :

-న్ ప్రత్యయము :

పరమ మహాపాశబద్ధ పాణిన్ ద్రోణిన్ 1-158

బాలున్ హరిపద చింతా, శీలున్ సుగుణాలవాలు 7-27

అలోక శరణ్యు గానరి గిరిశిన్ 4-274

-ని ప్రత్యయము

అట్టి దేవు-ని త్రిపురసంహారకరుని 4-117

దాసీపుత్రు-ని మీరలు, దాసీమంజేయ కిటకు దగునె 3-35

నారదుండు వ్యాసమునీంద్రుని వీడ్కొని 1-133

అన్నలందర్లిని, జనకునాజ్ఞయైనఁ బంపఁదగదు 9-476

-నిన్ ప్రత్యయము :

కొందరాడుదురు గర్వాలాపముల్ కృష్ణునిన్ 10 పూ 1568

తపనవంశ నరేంద్ర దార శుభసూత్ర ఛాముని రాము-నిన్ 9-446

ఇందిరా పరిచరిష్ణున్ జిష్ణు రోచిష్ణు-నిన్ 8-105

-ను ప్రత్యయము :

శ్రుతదేవుండు-నుమోదియై 10 ఉ 1190

చపలత్వంబున మానినేఁ గొలువఁగా సంప్రీతులై నవారు 1-109

-మున్ ప్రత్యయము

అపారమహావేగ విశేషవన-మున్ యవ-నుప్
దూరముగావిచని 10 పూ 1631

గురువంద-మున్ దోర్ద్యావి కృష్ణుండు 1-157

బహువచనము

-అన్ ప్రత్యయము .

సుతు-అన్ ·

కరుణాసంగములేక శిష్యసుతులన్ ఖండింపగాఁ బాడియే 1-160

పశువు-లఁ :

పీదలు మానవు పశువులఁ గూడవు 1-340

భూతము-లఁ .

తనయందున నిఖిలభూతములఁ గనుచు 3-946

-గూర్చి ప్రత్యయము :

ఇతని-గూర్చి . ఏమి చేసితినో పుణ్యమితనిఁగూర్చి 1-215

తలమున-గూర్చి . నాతలమునఁగూర్చి యంతటను 4-97

-గురించి ప్రత్యయము ·

'దివిజాధిపు గురించి వాన కొలకై దీపింప ' 3-113

చిన్నయసూరి గూర్చి గురించి ప్రత్యయములను గూర్చి వివరింప లేదు నన్నెచోడుని భాషలో ప్రయోగములు లేవు. నన్నయగారు అతమీక పుత్రుడంబుజ సంభవుఁగూర్చి భక్తితోడ ఘోరతపము సేయుచున్న సుప్రసిద్ధుండు ' ఆది 2-169 అని ప్రయోగించెను

పై పోతనగారి ప్రయోగములకిది పునాది ఇట్టివిశాల కేవలోద్దే శార్థమున వచ్చి గూర్చి, గురించి విభక్తి ప్రత్యయములు లోపింపటయు జరుగుచుండును

ఉదా॥ అగుగా తంతు విశుషీ పేటవని ఘోరారణ్య భూమిం దగన్ 9-157
[గురించి లోపము]

పుణ్యుఁడు రామచంద్రుఁడట పోయి ముదంబునఁగాంచె

[కూర్చి లోపము]

కర్మ ప్రవచనీయే కూర్చి అని చింతామణి కూర్చి విభక్తి విధానమును విశిష్టార్థమునఁ జెప్పెను కర్మ ప్రవచనీయార్థక కూర్చి ప్రభృతులు ద్వితీయా విభక్తిమీద నిలుచునని ప్రౌఢ వ్యాకర్త చెప్పెను ఉద్దేశార్థమునందు ద్వితీయకు గుఱించియును ప్రయుక్తంబగునని ప్రౌఢవ్యాకర్త సూత్రించెను

కావునఁ గూర్చి విభక్తి ప్రత్యయమగుట ద్వితీయపై నిలువదు శ్రీనాథుని భాషలో కూర్చి, గుఱిచి, గుఱించి, గుఱియించి ప్రయోగములు కలవు

3.9.2.3. తృతీయా విభక్తి

పోతన భాగవతమున ఈ క్రింది ప్రత్యయములు కన్పట్టుచున్నవి.

-చే/ -చేన్/ -చేత/ -చేతన్/ -చేతను
-తో/ -తోన్/ -తోడ/ -తోడన్/ -తోడను/ -తోడి/
-తోడన/ -తోడుతన్/ -తోన [తోడు]

-చే ప్రత్యయము .

రాజుచే	4-237
మధుసూదను-చే	3-496
కర్మవాంఛల-చే	1-131
శరపాతము-చే	10.ఉ.413

-చేన్ ప్రత్యయము :

ఆయుధ విద్యలన్నియును ద్రోణాచార్యు-చే నభ్యసించిరి 1-౯౦

దిన ఫలమొందు భాగవతదివ్య కథా శ్రవణానురక్తి-చేన్ 3-39

గురు యోగ శక్తిచే పంజర తలమున కెగసి 3-1050

-చేత ప్రత్యయము

అట్టి వీరుండు నీ-చేత నిమిషమాత్రంబున నేడు మడిసె 7-357

గర్గుండు మున్న కంసునిచేత ప్రేటువడి 10 పూ.286

మాయ-చేత మునిగి మనువారలకు 1-147
కళల-చేత రాజు క్రమమునఁ బరిపూర్ణుడైన భంగి 1-297

-చేతన్ ప్రత్యయము :

నా-చేతన్ 2-273
మాధవు-చేతన్ 2-71
పావంబు చేతన్ 1-483
విశ్వాసంబుచేతన్ 3-883

-చేతను ప్రత్యయము .

ఖల్లిదుండగులకం సు-చేతను బాధనొందుచు 1-189
పెనిమిటిచేతనుఁ బెండ్లా, మనికాదు 4-230
అనయము మూర్ఛనొందు తన కావలి చేతను 3-985

ప్రత్యయము :

ద్రోణునితో శిఖండదక ద్రోణకుటుంబిని 1-165
హరితోబద్ధ విరోధముండొదరు 4-75
దక్షుండు తనకూఁతుతో విరోధంబు పొంత 4-115
రమణతో హరి పరాక్రమములెల్ల వినుతిసేయు 1-102
చతురతతో నిజమాయాగతి జూచి 3-140
రోగ నిదాన దేహముతో విరక్తుడు గాక 7-358

-తోన్ ప్రత్యయము :

ఆమైత్రేయుండు పలికెనవ్విదురునితోన్ 4-10
హరి పరమ పదంబు మాన వాకృతితోని, ద్ధరఁబుట్టి 3-68
ఓటమితో నెల్లవ్వారు, ఁబాటవమున జమలాపేసి 1-104
విప్రుడు, సిబ్బితితో నొదలు గబ్బిపెడి 1-173

-తోడ ప్రత్యయము :

•. భూపాలురతోడ భూరి బలభవ్యులతోడ భయంబుదక్కి-' 9-448
పరీక్షిజ్జన పాలుని తోడ యోగిచంద్రుడు పలికెన్ 2-216

ఉవిదకోఁద మింటి నుండి కదలి 10 ఉ 25

క్షేపుం కోఁద గోవులం ద్రుంపుమమే 10 పూ 170

మహారోషము కోఁద భృగుమహాముని 4-103

వారికోఁద బలుఁడు ధార్తరాష్ట్రులు 10 ఉ 572

-కోఁదన్ ప్రత్యయము

నాకోఁదన్ వైరము వచ్చెన్ 7-185

గోపాలసుతులఁ గృష్ణువికోఁదన్ 10 పూ 468

భాగ విభుఁడు సుందరి కోఁదన్ 9-573

పుష్పవర్షములవయముఁ గురియింప ధ్రువుడు హర్షముకోఁదన్ 4-377

నాకది యెఱిగింపు కరుణకోఁద, నసుచు 3-7

-కోఁదను :

నా కోఁదను స్నేహముగల, మాతను 4-63

గోపాలకృష్ణుకోఁదను, గోపాలవ పేళలందు 10 పూ.1354

కరిమ కరికోఁదమర్ధండకరాత్రులు వలిపెంబోరు 8-69

వివరింపు వరునకోఁదను 9-4

రాజుల కీర్తుల్

హరిమర్య పిగ్గుకోఁదను 10 పూ 1752

-కోఁద ;

పీవికోఁది విరోధంబునందమునకు మృత్యువు సిద్ధించు 7-205

కొడుకుకోఁది మోహంబున ప్రొద్దుగడవపుచుండె 9-196

మెఱుఁగు దీగె కోఁది మేఘంబుకై వడి 10.ఉ.25

-కోఁదన ప్రత్యయము :

కృష్ణువికోఁదన మదుఁగుఁజొత్తము చత్తము 10 పూ.659

బొందికోఁదన యాకాశమునకు మాయఁజెందెన్ 10 ఉ.1293

మేవికోఁదన పుట్టు మృత్యువు 10 పూ.29

సంగమంబు విడువవి వాఁడు వావి కోఁదన 2-30

-తోడుతన్ ప్రత్యయము

నీతోడు తనేఁ బెనగెదఁ 10 పూ 1335

నీతోడుతఁ బలికించెద 10 పూ 774

పలికెన్ నా తండ్రి నాతోడుతన్ 10 ఉ 119

బ్రాహ్మణుడు గర్వముతోడు తమన్నవాడు 1-461

-తోన ।

అతని తండ్రి తోన యతఁడు వచ్చె 9-28

392.4 చతుర్థీ విభక్తి పోతన వాడిన ప్రత్యయములు :

-కొఱకు/-కొఱకున్/-కొఱకై/-కొఱకునై/
-కొఱకును/-కై/-కైనన్/-కైనను

-కొఱకు ప్రత్యయము :

ఇంద్రునికొఱకు దైత్యేంద్రుల నేటికి .. .. చంపె 7-3

బ్రహ్మణముల కొఱకు బ్రహ్మాండ ఘటమున. .తెచ్చి
10 పూ 717

దుఃఖవి, రామము గావించు కొఱకు 3-409

వనము కొఱకు వారి ధనము నొచ్చి 1-491

-కొఱకున్ ప్రత్యయము :

'మరలంకొఱకుఁ గ్రిదమూపె గాక' 9-359

ప్రియురాలి వేడుకల కొఱకు పిల్లవి వక్కాణించె 9-23

ప్రాణమైన విభుడు భార్య కొఱకు, పట్టి భార్య 7-446

జగద వనము కొఱకుఁ గాక జగదా ధారా 10 పూ 674

కొఱకై ప్రత్యయము :

జలరుహ నాభు కొఱకై, జల తర్పణమాచరించి 8-737

అయ్యా కొడుకుల కొఱకై యియ్యాగము. 9-12

వనవాది సిద్ధి కొఱకై, తపిలి 4-494

అవనములలోన వర్ధి వరయుట కొఱకై 3-280

వానకొఱకై దీపించ 3-113

-కొఱకునై ప్రత్యయము :

ఫలము కొఱకు, నై సత్య ధర్మములందు సిద్ధింపను 10 పూ 1075
వార్త లాకర్ణించు కొఱకునై రాముడు... తిరుగుచో 9-346
జగముల గలిగించు సమయించు కొఱకునై 8-78
సృష్టి దుష్కర్మ వృత్తి జరగనీకుండు కొఱకునై 4-31

-కొఱకును :

భవోన్మూలనము సేయు కొఱకును 1-407
తత్త్వ బోధంబు కొఱకును 3-859

ప్రత్యయము

ద్రోహిం దుంచుటకై యుత్సాహంబున లేచి 4-102
నీదు కోర్కి కొనసాగుటకై నిజమూర్తి జూపితిన్ 1-125
వాణికై యెవ్వండు వాకి వెలిచె 10 ఉ 10
ఉదరాంతర్గత గర్భ దాహమునకై యుగ్ర ప్రభన్ వచ్చు 1-178
తన దేహంబునకై యనేక మృగసంతానంబు జంపించు 1-202
ఈతండు తన లింకై తను దాన్యజించె 3-342

-కైనన్ :

ఉరగపతి పినాకులకైనన్ 3-323
కమల సంభవాది ఘనులకైనన్ 10 పూ 1619

-కైనను :

కర్మముల బ్రహ్మకైనను, గర్మ గుర్వైనను 10 పూ 32
గోపాలదరులకైనను, వాపోవంగ 3-106

పైన ప్రయోగించిన 'కొఱకు, కొఱకై, కొఱకునై, కై' అను వాటింటికి మూలము 'కు' ప్రత్యయమని తెలియుచున్నది పోతన కొఱకై, కొఱకునై మొదలగు ప్రత్యయములు వాడినను వానితో కొఱ

[కొఱ - ప్రయోజనము]

శబ్దమును విడదీసి-కై, -కునై అనునదియే ప్రత్యయమని భావింపదగును కున్ అను దానిని చతుర్థీ విభక్తి ప్రత్యయమనట

వ్యాకరణ కర్తలకు అసమ్మతము ఉద్యాద్యర్థక ప్రయోగమున సంప్రదాయమునకు కు ప్రత్యయము వచ్చును ప్రేమకు వచ్చు దాను అనుగ్రహించు తనంబున నెగ్గు నేసితిన్ 9-116 తక్కినచోట్లను ఇట్టి ప్రయోగములు పోతన భాగవత భాగమున కలవు

మామకు యాగంబు సేయించి 9-67

తనయకున్ మోహించి 1-145

నన్నయ ఇట్టి ప్రయోగమును చేసెను నిపుణుడైన నీమఱదికినపరాధ కృతంబు సైపుమయ్యయుపేంద్రా [సభా 2-59] ఈ ప్రయోగములను పరిశీలించిన పోతన వాడిన కువర్థకము విచిత్ర ధోరణిని కలిగియున్నది.

అఖిలాత్మమయుండగుటకు
మఖమందుంగాక భూమి సురుడివ్వేకన్ 9-138
ఇచ్చుటకు వర్థకము హేత్వర్థకము
ఈ పరిపాటి ద్రోహమున కిట్లు శపింపగనేల బాలకా [1-482]
[హేత్వర్థక షష్ఠి]
పాపంబునీచేత ప్రాపించె మనకు 1-483

ప్రాపణార్థక ధాతు యోగమున నిచ్చుట వవ్యచ్ఛద్దము కర్మ సంజ్ఞకమై ద్వితీయను తెంపవలసి యున్నను చతుర్థి వచ్చినది కారక విభక్తికి మన పద విభక్తి వచ్చుట తెలుగులో విశేషము

గత్యర్థ యోగమున బాషిక చతుర్థి .

— అడవి నుండి, యింటికి వచ్చుచు 9-200
విరహములలోన ముక్తి కేఁగఁ గనిచటన్ 1-505
—కైవల్య శ్రీ
కబ్బుదురఁట హరి పోషణ
మచ్చిన తల్లి దండ్రులె చటికబ్బ దురాతుదిన్ 10.పూ 351
— ముక్తి పదవికిఁ జెచ్చెరఁ బోవఁగ వచ్చు జెప్పరే 1-501

3925 పంచమీ విభక్తి పోతన భాగవత భాగమున ఈ విభక్తి ప్రత్యయములు కనిపించుచున్నవి

— వలన/ - వలనన్/ - వలనను/-
— కంటె/ - కంటెన్/ - కంటెను
పంచమీ విభక్త్యర్థమున వాడబడు ఇతర ప్రత్యయములు
. ఉండి/ - కోలెన్/ - కతమున మొదలగునవి

- వలన ప్రత్యయము

యాదవుల వలన రాజ్య, శ్రీ దొలగెను 3-86
పరమేశ్వరుని వలన సర్వంబునగుచుండు 1-427
భార్యవలన దోషంబు లేకుండుట 9-313
ఆకాశంబు వలన నో జన్న హో బలములయ్యె 2-269
ఊరువుల వలన వైశ్యులను నైపుణ్యంబును 8-155

- వలనన్

అలవర నాకు మీవలన నబ్బిన 3-556
ఆరాధనము చేసి యతనివలన బరి సంధిజయమును
దశో, త్ర్ర కతదుహితలను గాంచె దక్షుని-వలనన్ 4-802
దాని, వలనధర్మ విష్ణవలన వయిన 2-5
నాత్మమోహంబు వలన బాసి 4-203
భూతముల వలన నెప్పుడు, భూతములకు జన్మ మరణ పోషణములు
నిర్ణిమితలు చేయుచుండును 1-377

- వలనను :

అతని వలనను సంభూతమైన యట్టిసృష్టి 2-278
అమాత్యులవలనను దస్కరులవలనను ప్రజలు నాశంబు నొందకుండ4421
తన ధర్మపత్ని వలనను, మునుకొని 3-455
అమ్మేటి వలనను గుణత్రయంబును జనించె 3-718
ప్రతీత విన్యాస భావ, గతులవలనను భేదంబు గలదె 2-221
భూమి వలనను, ధనముల మర్యాద గొనుచు 4-64

- వలని :

సంసారంబు వలని తగులంబు విడిచి ౧-89
ఇచ్చటను వలను దిగ్వాచకముగాని విభక్తి యవరాదు

దిగ్వాచకమైన పదము సప్తమ్యర్థకమై పరిణమించును. అందుచేత సంపారము యొక్క పలను వందు దగుతమని విగ్రహము చెప్పుకొనవలెను అటుక్క మాపమనుకొని పదన పర్ణకమున్నచో గాదక విభక్తితో సమానము కుదరదు పంచమి యిచట విడిచి యను క్రియతో నన్వయించునుగాని తగుతముతో నన్వ యించదు తమక పై పోతన ప్రయోగము లేకు కుతచే ప్రక్షిప్తమై

ప్రచారములోనికి వచ్చి యుండునని తోచుచున్నది

- కంటె ప్రత్యయము

మీకంటె మిక్కిలి తీర్థంబులున్నవె 1-301

ఆత్మజుల కంటె దయామతి జూచు 10-ఉ-42

అగ్నిముఖముకంటె ధరామరేంద్ర ముఖము పరిశుద్ధము 4-590

చైతన్య వృక్షముతకంటె ఘనరవ ఉత్తములు 3-966

కంటెన్ :

నీ కంటెన్ ఘను డొక్క రాజు గలడో 2-75

నాకంటె నమ్యుల గైకొని 3-886

తన కంటెనితర మొకటెటుగని 4-389

కులదైవత ద్విజకులము కంటె, నంగ న్ప్రాణ 9-254

సమరమున నుండి తిరుగక చచ్చుకంటె బలికి 8-588

- కంటెను :

విష్ణుని కంటెను వేవేమియును లేదు 1-102

నా కంటెను, బరుపుడు మరియెవ్వడు 4-427

నీతమాజనను దుఃఖము కంటెను జచ్చుట 4-95

విపరీతతి సౌఖ్య కంటెను విషము మేలు 10-ఉ-479

ప్రత్యేక పదము :

విష్ణుంజంపు కంటెను బావంబు 9-464

- ఉండి :

అడవి నుండి యింటికి వచ్చుచు 9-20(

గాలిలోన నుండి కదలు తవము 2-51

ప్రభాస తీర్థమున నుండి, యాతలోదరి కోడి 10-ఉ-1165

బ్రహ్మలోకమున నుండి వసుధకేతెంచి 4-812

'ఉండి' ఉండు ధాతువు యొక్క క్త్వార్థక రూపము. పంచమ్యర్థమున వాడబడుచున్నది ఉండి శబ్దము పరంబగునపుడు పంచమికి ద్వితీయా ప్రత్యయములు ప్రాయికంబుగ నగునని సూరి సూత్రీకరించెను ఇది సరిగాదు నన్నయలో ప్రత్యయము నిత్యముగా కలదు కాన ద్వితీయకు ప్రయోగములేదు ఉండి పదములోపించిన పంచమ్యర్థమున ద్వితీయా ప్రత్యయములు నన్నయాదులు ప్రయోగించిరి

ఉండిలోపమున పంచమ్యర్థమున ద్వితీయా ప్రత్యయములు

పోతన ప్రయోగములు :

కమ్రగేహ నివ్వాకల్, పొట పొట రాల 9-102

ముఖంబుల రక్తమాంసంబులు మియుచుఁ గన్నుల

విషంబు గ్రక్కుచును గుప్పెడి 10 పూ 667

నన్నయాదులను పోతన యెంత శ్రద్ధగా అధ్యయనము చేసెనో పైన చూపిన ప్రయోగములు విశదీకరించుచున్నవి

కోలెన్ :

పిన్ననాటను గోలెఁ జెరిగినాఁడ 10 పూ 841

నేఁటఁగోలెన్, మాయీ ఘుప్రాణంబులు మాకునీవే 10 పూ 6 రో

—కతము ,

దీనికి రూపాంతరములు క్రింది రూపములు

-కతన/ -కతనన్/ -కతనమున/ -కతంబున/

-కతమున/ -కతమునన్

కృష్ణుండువచ్చు టేమికతము 3-7

—కతన :

మీ యందు నిష్టుండు మెఱయు కతన 1-301

.. నీవు, నాకు బుట్టిన కతన 3 856

. చిత్రమవ్విభునందు చేర్చియున్న కతన 4-271

—కతనన్ .

దక్షకోటిపై రము కతనన్ 4-99

దుర్వగురా, అన గల నాకుక్షినుదయ మందినకతనన్ 4-230

—కతంబున

కూదు్రిడైన కతంబున 1-306

—కతమున

అనోన్య మిత్రత్వమందకున్న కతమున 3-204

ఇచ్చిన కతమున 8-416

-కతమునన్

తొంటి మాట కతమునన్ 9-24

నేడు మీ కతమునన్ 9-496

-కన్నన్ :

నీకన్నన్ ఘనుండైన రాజన్యుండెవ్వడు 10 ఉ 135

అను విశిష్టరీతి ప్రయోగము పోతన భాషలో కనిపించుచున్నది

3 9.2 6 షష్ఠీవిభక్తి

తెలుగు వైయాకరణులు నిర్దేశించిన ప్రకారము పోతన భాగవతమున గల షష్ఠీవిభక్తి ప్రత్యయములు

-కి/ -కిన్/ -కు/ -కున్/

-లో/ లోన్/ -లోపల మరియు వీని రూపాంతరములు -లోన/- -లోనన్/ -లోని/ -లోపలన్/- లోపలికి అనునవి సంబంధమును గురించి తెలియజేయవలసినపుడు షష్ఠివచ్చును దీనినే శేష షష్ఠి యందురు. -కిన్/ -కున్ అను వానిని తెలుగు వ్యాకర్తలు షష్ఠీ విభక్తి ప్రత్యయములనిరి -కున్ ప్రత్యయమును కేశవ చతుర్థీ షష్ఠీ ప్రత్యయముగా పేర్కొనెను తరువాత తెలుగు వైయాకరణులు దీనిని షష్ఠిగా పేర్కొనిరి ౽ై : కు+అయి కొఱకు కొఱ+కు వీని యందలి 'కు'

షష్ఠీ విభక్తి ప్రత్యయము తులనాత్మక దృష్టితో పరిశీలించినప్పుడు కి, కు రెండును చతుర్థీ విభక్తికి చెందినవి కాని తెలుగు లాక్షణికులు వీనిని షష్ఠి క్రింద చూపించిరి

– కి :

తండ్రికి సుతవ్యకయిట్లనియె 9-53

సురలు హరికి మొఱలు వెట్టిరి 8-297

తరుణికి మంగళస్నానంబు సేయింతమని 8-269

సజ్జన ప్రతతికి సంతతము ను నెగ్గొనరించుకు 4-961

–కిన్ :

గిరికిన్, ఖరదళితమేరుగిరికిన్ హరికిన్ 3-647

మ్రొక్కిరి మింట పక్షికిం జక్రికిన్ 8-107

వేద వాదులయింటి దాసికిం బుట్టి 1-103

సిరికిం జెప్పదు 8-96

వివదంబు రాశికిన్ విక్రమము 1-324

ఏగె విజనిర్మల పుణ్య వివాస భూమికిన్ 3-595

తమజాని గొని పోవకున్నె తన లోపలికిన్ 10 పూ 484

–కు :

పావనవర్తనులైన పార్థివులకు, ధృతి బొందరాని 3-806

వేఱేమియును లేదు విశ్వమునకు 1-102

తత్పద, వనజములకు మ్రొక్కి 4-696

ప్రేమకు వచ్చు దానులకు ఎగ్గుసేసితిన్ 9-116

– కున్ :

బాల పూతుకున్ విడువుమటంచు 1-168

మగ వారలకున్, దగునమయమెఱు గవలదే 8-181

అతని చరణంబులకున్, వినతులయిరి 4-142

పరసిజజని చెప్ప యతినదనంబునకున్ 8-152

యోగిజనములకుం బరిచర్య సేయుచోట 1-103

తమ్ములకుంజూడ బరువై, యున్నది 10.పూ 79

[ఎ] అదంత, ఉదంత ప్రాతిపదికంపై -కు/ -కున్ ప్రత్యయములు పోతన ప్రయోగములలో కనిపించుచున్నవి

[బి] -కు/ -కున్ ప్రత్యయములు పరమగునపుడు ఉదంతములకు ఏకవచనమున నవర్ణాగమముగా వచ్చుచున్నది -కు : నవర్ణాగమము :

అవ్యయు-న-కు 8-121

విశ్వము-నకు 1-102

కొన్నిచోట్ల అదంతములకు నవర్ణాగమమురాదు

ప్రేమకు 9-116

- కున్ :

నవర్ణాగమము : ఏకవచనము

ధరణీ రాజ్యమునకున్ 1-230

మోక్ష మార్గంబు-న-కున్ 4-242

వన ప్రస్థు-న-కున్ 7-426

వదనంబు-న-కున్ 8-152

ల వర్ణము :

బహువచనము

కన్ను-ల-కు 10.పూ 79

జగము-ల-కున్ 1-112

జనుల-కున్ 1-103

-యొక్క :

అన్ని యెడల యొక్కకు లోపము. పూర్వకావ్యములందు యొక్క విభక్తికెల్ల యెడల లోపంబు నిత్యము యొక్కకు ప్రయోగము అథునాతనుల వచన రచనములందు మాత్రమే కలదు కాని పూర్వ కావ్యము లందు మాత్రమే ప్రయుక్తముకాలేదు నన్నయ్య ప్రయోగములందు యొక్కకు లోపము నెమ్మి ని ధర్మజనలువురు దమ్ములు

సభా. 2 261

ఈపాండవుల యు ద్రౌపది యుపవస్త్రముల నపహరింపుము సభా 2 229
పోతన ప్రయోగములలో అన్ని యెడల యొక్క కు లోపము

నీవు మా
తండ్రివి దల్లివింటివి దైవమవున్ సఖివిన్ గురుండవుం 1-250
వారల బిడ్డల వారలమను మల
వారలగోత్రంబువారినైన 9-73
మందం గల్గిన వత్స బాలకుల నామాయాగుహాసుప్తులై 10 పూ 530
లోన్, లోపల ప్రత్యయముల వాని రూపాంతములను తెలుగు వైయాకరణులు షష్ఠీ విభక్తి ప్రత్యయములుగా గుర్తించిరి కాని, తులనాత్మక దృష్టిలో వివిన్సప్తమీ విభక్తి ప్రత్యయములు

-లో.

ఇందు వదన కడుపులో బాలుపేవలకు రూపు మెఱిసి 10 పూ 73
ఘన పాతక మను గంగానదిలో, నెట్టిరి 3-13
భూ దారములు నేల బొఱియలలో దాగు 8-29
సంసారంబను, వనవిధిలో మునిగి 1-131

-లోన్

పలికిరందఱు దమలోన్ 3-727
సకలలోకైకపాలకులలోనతి బలాధికుడు 3-619
ధరలో, ననవత్యుండగు బొప్పను 4-404
స్మరించునొవ్వడు మదిలోన్ 7-204

-లోన :

కలలోన జీవుండు కౌతూహలంబున 2-18
మునికులములోన మిక్కిలి, వినుకులు గలవాడవు 1-112
తనలోన మాటలాడు 7-240
కురుకుమారుల భూరి సంగరములోన, హతుల గావించి 3-60

-లోనన్.

యాదవులలోన నొక్కడు మెఱసి 10 పూ.1581
కలలోనందను మన్నెలుంగని 10 ఉ.971

తొల్లి రెండు గడియలలోపన్ 2-11
మీరు వంచరించి తిరయ్య జగతిలోన 1-301

-లోని

ఆవైకుంఠములోని భర్మమణి 9-115
పసిడికాయలోని ప్రాణి బ్రతుకు 2-51

-లోపల

ఎల్లింటిలోపల నీవదుమను వచ్చి 10 పూ 1589
క్షణములోపల భూరిగజ ప్రమాణ మయ్యె 3-407
తన తల్లి కడుపులోపలం, మును చూచిన 1-296
కుశస్థల యమపురంబు, నీరధిలోపల నిర్మించి 9-70

-లో/- లోపల విభక్తి ప్రత్యయములుగా గుర్తింపబడినవి
దా-వల, వల-వల, వెల-వల అలోని వల స్థలవాచకము

-లోపలన్ :

ఏవింటి లోపలనొక్కటియైన 7-19
కడుపు లోపల మన్న పాపడు 10 పూ 558
చిత్రములోపల వాముని, పత్రము 9-600
చీకటి మాతిలోపలం, ద్రెల్లక 7-142

-లోపలికి :

కొలువులోపలికిచ్చిరి కుచ్చితమున 3-15
-- కర్మ ఫలమున మాతిలో పలికి జారి 9-568

3927 సప్తమీ విభక్తి ప్రత్యయములు .

భాగవతమున పోతన చేవాడబడిన సప్తమీ విభక్తి ప్రత్యయములు వా
రూపాంతములను పరిశీలింతము

-అందు/ - అందున్/ - అందును/ - అందుం/ -అందుంన్/
-అందులో/ - అందలి/ - అందె/ - అందులోపన్
- న/ - నన్

-అందు:

శుద్ధనాథులందు సురలందు విప్రకోటియందు 7-111

వర్తింతును, హరిలోకమునందు సంతతా నందమునన్ 7-417

అటమీద ఉరమందు హత్తించి 2-29

విమల బృందావన వీధి యందు 2-188

అందు అనునది స్థల వాచకము దీనిని అవ్యయమని వైయాకరణులు పేర్కొనిరి దీని రూపాంతరములయిన అందును, అందుల, అందులన్, అందులో, అందలి అనునవి వాడుకలో నున్నవి

-అందున్ :

మామువ్వురయందు నెవ్వండు వేలు 4-207

నీయందు 'ద, శ్రుతి పుత్రాదిక వాంఛలన్ నలిపి 10 పూ 987

ఊరువులందుం, బ్రణుతింపగ 3-2 8

వెలిచెం దక్షిణ దిమధ్య భాగమునందున్ 3-6 5

-అందును :

పగవారి సుతులయందును, బగయించుకలేక 10 పూ 674

నాయందును నీమాయ యధివసించును 8-407

గోపికలందును సంచరించు 10 పూ 1108

• బంధువులందును రాజభావమొంది 9-340

వారికివిరయమందును వలలు 4-282

-అందుల

నాయందుల భక్తి లక్షణము దెలిపితివన్ 3-957

-అందులన్

[అందు+లన్]

పురుష భూషణునందులనీ సమస్త 4-627

-అందులో : [అందు+లో]

వర గంగ నందులో భగవద దీక్షితుండై 3-720

అందులో యక్షరక్షస్సులన జనింప 3-721

-అందలి . [అందు+అలి]

దానవకులవైరి నాకుఁదన యందలి విజ్ఞానము నిచ్చెను 1-111

-అందె : [అందు+ఏవార్థకము]

హరియందెలయంబునొందును 4-957

-అందులోనన్

పుర ద్వారసవతంబునందులోన, నర్థి 4-767

-న

తొల్లిటి జన్మంబున వేదవాదుల యింటి దాసికిం 1-103

తల్లిదండ్రులు గృహంబున లేరు మహాత్మ 1-324

మావనంబున భయం బొక యింతయులేక 3-627

వికుంఠపురంబున నేడు లేదు 3-630

-నన్

అతిభక్తి వేద యదు వంశమునన్ 3-49

కౌతూహలమొప్పఁ దిరిగె తదు బాల్యమునన్ 10 పూ 520

పూజసేసెను మహా శైలాగ్రభాగంబునన్ 8-122

పోతన భాగవతమున ఉపయోగించిన ఇతర ప్రత్యయములు

-కడకు

బాలుర కడకేయాటలకు బోక 1-104

శిబిరంబుకడకు వచ్చి 1-157

-కడకున్ :

వనమీ కడకుంగృష్ణుడు 10 పూ 1467

బంధించి శిబిరంబు కడకుం గొని చని 1-153

-క్రిందట

కాలంబు క్రిందట గడ గినష్టుండైన వాడు 4-313

-చందంబునన్ :

హంతాళుచందంబునన్ 8-203

అతురేశుచందంబునన్ 10 పూ 481

-వగిదిన్

హరు జూచి పాఱువగిదిన్ 1-145

ఆవియించియందే యదగిన వగిదిన్ 4-957

-వగిదివి . సూర్యుని వగిదివి శత్రు , విరియింతుమ 4-460

-వణ్ణం హరివణ్ణంగఁటిరే 8-107

-వయిన్ . చేలమువయిన్ 1-218

నీవయిన్ రతిచేయుచుందురు 10 పూ 988

-పై :

భవదీయమూర్తిపై, వరలిన 4-284

. తేవరావిపై వెమ్న మోపి 3-145

-పైన్ ·

తన తొరలపై విదికొవి 4-219

ఏడ్చిరి వగం బ్రాణేశు పాదాలపై 7-42

భూమిపై, బేరైనంగలదే 8-590

-పొంత :

నీ పాదంబుల పొంత మ్రొక్కుశిరముల్ 10 పూ 408

. హిమవంతము పొంత వనాంత భూమిం 1-308

-పొంతమ :

వక్షీంద్రుడు వాని పొంతమ 8-98

-మీద :

ధరణి మీఁద, దాల్చి 3-173

కంజగర్భుని మీఁద దృష్టియిది 7-86

-మీదట .

కాయంబు విడిచి మీదట 1-127

-మీదటన్ .

మామీదటన్, వైకుంఠంబున వంచు 10 పూ 1568

-మీఁదన్ :

హరిమీదన్ దితిసంభవుడు 3-689

వెలసె మనువు పలువుర మీఁదన్ 8-138

దేహంబు మీదం గమండలు జలంబులు ప్రోక్షించిన 7-84

-మీది

పురుషోత్తముని మీఁది 7-169

తనమీఁది యనుగ్రహంబునంజేసి 4-548

-మీదికిన్

కాంచన చారురథంబు మీదికిన్ 10 ఉ 1102

3.9.2.8. సంబుద్ధి

ఈ విషయములో పోతనకు ప్రత్యేక దృష్టి ఉన్నట్లు కన్పించదు

వల్లియలార	1-208
ఆర్య భూషణ	4-94
కపిలాత్మక	4-94
యోగి భూషణ	1-523
వంశ పావన	2-17
శీతాంశుబింబానన	1-143

మొదలగు ప్రయోగములు సందర్భశుద్ధితో కూడినవి తల్లియైన దేవహూతిపట్ల కపిలుడు వాడిన

అబ్జాక్షి	3-965
కమలనయన	3-1040
తరళాక్షి	3-966
నళినాయతాక్షి	3-951

మొదలగు సంబోధనములు అంతగా రుచించినట్లుగా కన్పింపవు మరుజన్మలోనికి దాక్షాయణియైన తన పతిని శివుడు 'ఉమ' అని సంబో

ధించుట యు_క్తము కాదు మనమున మోదమందుచు మాతరుణీమణి గాంచె 4-81 అని పోతన కూడ 'ఉమ' అని ప్రయోగించుటయు అంత సబబుగా లేదు.

సంబోధనా విభ_క్తి ప్రత్యయములు వచ్చు తీరును పరిశీలింతము

1 అదంత ప్రాతిపదికలపై సంబోధనమును తెలియజేయునపుడు మహతీ, మహద్వాచకములలోని అంత్యాచ్చుదీర్ఘముగా మారును

శీతాంశుబింబానన	1-143
సరోజలోచనా	3-152
కృష్ణా	3-154
ధరణీనాధా	2-37
నగాధరాత్మజా	1-89
మునినాధా	1-91

దీర్ఘము వైకల్పికముగా వచ్చు రూపములు

కమలనయన	3-1040
నీరజాక్ష	1-188
ఆర్యభూషణ	4-156
మునినాథచంద్ర	4-262
మానవేంద్ర	8-424
విమల చరిత	2-204

2 ఇదంత ప్రాతిపదికల తుది యచ్చుకు సంబోధనమును తెలియ జేయునపుడు దీర్ఘము వైకల్పికముగా వచ్చును

ధరిత్రీ	10 పూ 3	
హరీ	10 పూ 96	
శీతాంశుముఖీ	10 పూ 314	హ్రస్వ
మృగాక్షీ	10 పూ 319	
అబ్జాక్షి	3-965	
వనజాయతాక్షి	3-951	

సంబోధనమున ముందుగా ఓ శబ్దము పోతన భాషలో కలదు

ఓకంజేక్షణ 10 పూ 1128

ఓరి అనునది సంబోధనమున ముందుగా ప్రయోగింపబడినది

ఓరిగుహ్యక 10 పూ 1124

బహువచనమున సంబోధనయందు నామములకు చివర-ఆర ప్రత్యయము పోతన ప్రయోగించెను

చతురులార 4-591

సంబుద్ధిలో సంవాద సరణి. శబ్దాలంకార ప్రియుడుగా, అక్షర రమ్యతాక్షుడుగా పోతన పేర్గాంచెను భక్త్యావేశపు చిందులలో పోతన రచన పెలయేటి ధారాప్రవాహమువలె సాగుచుండును భగవంతుని సంబోధనమునందున, భక్తుల సంబోధనమునట్లను పోతన కూర్చిన వివిధాఖ్యానములలో సంవాదము విచిత్రమైన ధోరణిలో నడచినది వానికి కొన్ని యుదాహరణములు

విమలగుణశీల మాటలు వేయునేల 4-365
ధ్రువునితో యక్షేశ్వరుడు

విమలగుణశీల మాటలు వేయునేల 7-150
చండామార్కులతో ప్రహ్లాదుడు

విమలగుణశీల ! మాటలు వేయునేల 3-1003
కపిలునితో దేవహూతి

విమలగుశీల ! మాటలు వేయునేల 4-490
పృధు చక్రవర్తితో భూదేవి

వత్సలపామూర్తి యోదేవ చక్రవర్తి 3-311
విష్ణువుతో బ్రహ్మ

దారుతరమూర్తి ! యోపృథు 4-484
పృథుతో భూదేవి

దారుణతరమూర్తి ? యోపృథు 4-533
ఋత్విక్కులు పృథునితో

దారుతరమూర్తి　　రాజన్య చక్రవర్తి　4-559
పృథునిగూర్చి వంధిమాగధులు

ప్రవిమలాకార　　సంసారభయ విదూర　3-308
బ్రహ్మ విష్ణునితో

ప్రవిమలాకార　　సంసారభయ విదూర　4-286
భగవంతునితో ధ్రువుడు

ప్రవిమలానంద　　సంసారభయ విదూర　4-179
దేవునితో బ్రహ్మ

భక్త మందార　　దుర్వారభయ విదూర　3-304
భగవంతునితో బ్రహ్మ

భక్త మందార　　దుర్వారభయ విదూర　10 ఉ 257
రుక్మిణి శ్రీకృష్ణునితో

భక్త జనలోక మందార　　భవవిదూర　4-557
భగవంతునితో పృథుడు

వినూతమందార　　గుణహారవేదపార　8-483
దేవునితో అదితి

5　అవ్యయానంద　　గోవింద　　హరిముకుంద　4-287

అవ్యయానంద　　గోవింద　　హరిముకుంద　4-714

అయ్య　　మాధవ　　గోవింద !　హరిముకుంద　4-171

పుండరీకాంక్ష ![3]　సంతతభువనరక్ష　3-309
దేవునితో పృథుడు

పుండరీకాంక్ష　　సంతతభువనరక్ష　4-193
దేవునితో యోగీశ్వరులు

పుండరీకాంక్ష　　గోవిందభువనరక్ష　10 ఉ 760
కృష్ణునితో ధర్మజుడు

7 చిరశుభాకార ! యిందిరా చిత్తచోర 3-422
బ్రహ్మాదుల యజ్ఞవరాహమూర్తిని గూర్చి
చిన్మయాకార ! నిత్యలక్ష్మీవిహార 4-171
చిరశుభాకార నిత్యలక్ష్మీవిహార 3-304
దేవునితో పృథుడు
చిరదయాకార యిందిరాచిత్తచోర 4-203
దేవునితో విద్యాధరులు
చిర శుభాకార నిత్యలక్ష్మీ విహార 4-287
దేవునితో ధ్రువుడు

39.3. విభక్తుల మార్పు (Inflectional Syncretism)

తెలుగు వ్యాకరణ కర్తలు ప్రథమ మొదలు సప్తమి వరకు గల విభక్తులను వాని స్వరూప స్వభావములను అందలి ప్రత్యయములను నిర్ధారించిరి తులనాత్మక దృష్టిలో ఏ విభక్తికి ఏ ప్రత్యయములు చెందునో పరిశీలించితిమి పైన నిర్ధారించిన విభక్తులలో వానికి చెందిన ప్రత్యయముల స్థానములో ఇతర విభక్తుల ప్రత్యయములు ప్రయోగింపబడుట జరుగును దీనినే విభక్తి విపర్యయము లేక విభక్తుల మార్పు అందురు 'వేఱ్ఱుమైమయక్కం' అని తమిళమునందును, 'విభక్తి పల్లట' అని కన్నడమునందును పరిభాషించుట కలదు దీనినే ఆంధ్ర శబ్దచింతామణి కారుడు అవ్యసాఃక్వచిద్వ పేద్వాన్య అని చెప్పెను ఇదియే బాలవ్యాకరణమున కూడ 'ఒకానొకచో నొక విభక్తికి మఱియొక విభక్తియునగు' [బా వ్యా కారక 21] అని అనువదింపబడినది

పోతన భాగవతమునగల విభక్తుల మార్పిడిని పరిశీలింతము

1 సప్తమికి ప్రథమ :

ఉదంతముల సప్తమికి ప్రథమ క్వాచిత్కముగా నన్నయ, తిక్కన, ఎఱ్ఱన లలో గలదు

'తీర్థములాడ నోపరు' అర 2-286
పోరి పోరి మోము బాష్ప జలపూరము గ్రమ్మగ శల్య. 1
ఉర్వింగల్గు తీర్థంబులెల్ల నే నాడుచు హరి పూ 5

పోతన ప్రయోగములు

తోయములాడుచుండ [తోయములందు] 10 పూ 1417
మునిపీరుసొచ్చి వెరలడు [పీటియందు] 9-97

2 తృతీయకు ద్వితీయ

మహోగ్ర
ద్రావలివోలె జంతువుల వంగములుద్ధతి జింతు రెవ్వరున్ [జంతువులతో] 3-562

3 సప్తమికి ద్వితీయ

హరి పితృసువర్వతిర్య క్నర రూపములన్ జనించి [రూపములందు] 3-353

గాలింగుం బిరివగ్ని వంబువుల నాకాశస్థలిన్ దిక్కులన్ [దిక్కులందు] 7-90

చమదండాకమే స్తోత్రలన్ [స్తోత్రలందు] 7-110

4 పంచమికి ద్వితీయ

ఉండి లోపించుట వలన పంచమి స్థానములో ద్వితీయ వచ్చుచున్నది
కన్నులన్ జాలజాల దుర్విషానలము జొబ్బిలుచుండగ [కన్నుల నుండి] 10 పూ 600

కన్నుల రక్తంబు గ్రక్కుచు 10 పూ 667]కన్నులనుండి]

5 పంచమికి తృతీయ

తనకూతుతో విరోధంబు 7-1 5 [కూతువలన]
రోగవిదాన దేహముతో విరక్తుడుగాక [దేహము వలన] 7-358
గురుయోగ శక్తిచేన్ [శక్తివలన] 3-1050
విత్తుదొటచేన్ [విత్తుదొట వలన, 3-216

6 తృతీయకు చతుర్థి

సోదరుఁ జంపిన పగకై, యాదరమించుకయురేక [పగచేత] 7-94

7 షష్ఠికి చతుర్థి

ఆత్మప్రభావంబు దెలుపు కొఱకు విజకళాసంభవులైన రామకృష్ణుల [తెలుపుటకు] 2-174

పై న్యయుక్తంబుగానని సంహరించుకొనుటకు
[సంహరించుటకు] 3-71
అనుదానుడు వేటకై వనంబునకేగి [వేటకు] 9-237
విశదంబుగఁ జేయఁబలయు విజయము కొఱకున్ [విజయమునకు]
10 పూ 1154

8 ప్రథమకు షష్ఠి
ఒకనరునకుముఁ బ్రార్థింపనేల యాత్మజ్ఞులకున్ [ఆత్మజ్ఞులు] 2-22

9 చతుర్థికి షష్ఠి
విన్ను మోక్షమార్గంబునకన్, బ్రేరేచినవాడు [మార్గంబు కొఱకు]
4-242

10 సప్తమికి షష్ఠి
అనుగ్రహముఁగా స్మరించునొవ్వడు మదిలోన్ [మదియందు]
7-204
కడుపు లోపలనున్న పాపడు [కడుపునందు] 10 పూ 558
కలలోన జీవుండు [కలయందు] 7 18
ధ లోపనపత్యుండగుటొప్పును [ధరయందు] 4-404
పాలమున్నీటిలోపల సర్వతృణల తౌషధములు దెప్పించి
[మున్నీటియందు] 8-175
ఖండవములోన ద్రుంచె [ఖండవమందు] 3-129
మునికులములోని మిక్కిలి విమలులు గలవాడు [కులమందు] 1-112

11. తృతీయకు సప్తమి :
చే, యుంచెన్ మూడు తురంగమేధములు దేవేంద్ర ప్రభావంబునన్
[ప్రభావంబుచే] 1-176
ధరణీ చక్రమునే నేర్పునన్ విలసన్ వచ్చును [నేర్పుచే] 3-406
ఆత్మప్రభావంబునం గ్రమ్మఱనగ్నులయి చనిరి
[ప్రభావంబుచే] -4-674

12. పంచమికి సప్తమి .
ఆలోకేశముఖంబునం గలిగె [ముఖము వలన] 9-517

3 10 0 సమాస నిర్మాణము

(FORMATION OF COUMPOUNDS)

ఇతరములయిన పరిభాషలు, ప్రక్రియలు సంస్కృతమునుండి తెలుగులోనికి వచ్చినట్లే ఈ సమాసము పదము వచ్చినది 'సమ్' ఉపసర్గ పూర్వముగల 'అస్' ధాతువునకు భావార్థమున 'ఘఞ్' ప్రత్యయమును చేర్చిన 'సమాస' అను రూపమేర్పడును కావున అనేక పదములకే కీభావ రూపమగు సంశ్లేషమను నర్థము సమాస పదమునకు సంభవించును [1] సామర్థ్యముతో గూడిన పద విధియే సమాసము

సమాస విషయమున ఇతర భాషలందు గల స్వభావమునింతక పరిశీలించుట యుక్తమము ద్రావిడ భాషలలో ప్రాచీన దనమగు తమిళమందలి తొల్కాప్పియమున సమాసముల విషయము ప్రస్తావింపబడినది సమాసము అను పదమునకు "తొగై" అనునది సమానార్థకముగా ఉపయోగింపబడినది దీనికి "కూడు, చేరు, తొలగు, లోపించు" అను నర్థములు గలవు 1 విభక్తులు తొలగించుటచే సమాసములు గలుగుట 2 పదముల కూడికచే సమాసములు గలుగుట అను రెండభిప్రాయములు దీనియందు గలవు [2] తొల్కాప్పియనారు సమాసము అను ఆఱు విధములుగా విభజించెను

[ఎ] వేట్రుమైత్తొగై	తత్పురుష సమాసము
[బి] ఉవమత్తొగై	ఉపమిత సమాసము
[సి] వినైత్తొగై	: ఇందు మొదటిది క్రియాజన్యము రెండవది నామము
[డి] పణ్బుత్తొగై	. విశేషణ పూర్వ పద కర్మధారయ సమాసము
[ఇ] ఉమ్మైత్తొగై	ద్వంద్వ సమాసము [ఉమ్, -ను-సముచ్చయము]
[యఫ్] అన్మొ త్తొగై [అన్మొఴి]	బహు వ్రీహి

1 కౌముదీశరదాగమము సంపు 11 పు 114

2 తొల్ చొల్ సూ 418-20, సూ 412 చొల్.

కన్నడమున వ్యాకరణ కారులు సంస్కృత సంధులని స్వీకరించిరి [3] కవి కేశిరాజు శబ్దమణి దర్పణమున నుపయోగించెను కాని "క్రియాసమాసమని, గమక సమాసమని మరిరెండింటిని అతడు కల్పించెను, తెలుగున "చింతామణి యందు సమాస శబ్ద నిర్వచనములేదు కాని సంస్కృత సమాసముల పేర్లను వివరించెను ఆంధ్ర భాషా భూషణమున "మొదలి పదంబు విభక్తుల బిచ్చిమీది పదంబులతోడ సమ్యక్సంబంధంబుగుటం జేసి సమాసంబులయ్యె" [4] అని వివరింపబడినది, పాణినీయమున సమాసాంతర్గములుగా విగ్రహ వాక్యములలో కనుపట్టు దగిన విభక్తి ప్రత్యయములకు లోపము విధింపబడినది దీనిని దృష్టిలో పెట్టుకొని చిన్నయసూరి" [5] సమాస విభక్తికి లోపంబగు" నని చెప్పి తెలుగు సంస్కృత సమాసములకు గల భేదమును గుర్తించి "అట్టనకుంగాదు" అని తెలుగు పదముల స్వభావమును నిరూపించుచు విధించెను

> [6] "సమర్థంబులగుపదంబు లేక పదంబులగుట సమాసంబు" అని
> చిన్నయ సూరి సూత్రము

పై అంశములను బట్టి రెండు విషయములు బోధపడుచున్నవి [1] విభక్తిలోపము [2] వేరువేరు వర్థములను బోధించు పదములు చేరి ఒకే యర్థమును బోధించుట పై రెండింటిలో మొదటిది కొంత వరకు కృతకము రెండవది స్వభావ సిద్ధము

---

3 నామ్నాంసమాస. సంగతార్థ "తస్యాంతర్వర్తినోర్ విభక్తయో లోప్యాః । ఉత్తర పదార్థవృత్తి స్తత్పురుష । సమ పైకాశ్రయ. కర్మధారయ । సంఖ్యాద్విశ్చేత్ ద్విగు "పూర్వపదార్థ ప్రధానో వ్యయీభావః । సర్వ పదార్థ ప్రధానోద్వంద్వః ॥ అన్య పదార్థ ప్రధానో బహువ్రీహిః క భా భూ

సూ 124-131

4. ఆం భా భూ.స 109

5. బా వ్యా సమాస 25

6 బా.వ్యా సమాస 1

"సంయోగ దశయందు గలిగెడు విభక్తిలోపాత్మక పద స్వరూప సంగ్రహము" అని ప్రౌఢ వ్యాకరణకర్త సూత్రీకరించెను పోతన భాగవతమున గల సమాసములు క్రింద పరిశీలింపబడినవి

3 10 1 తెలుగు సమాసములను స్థూలముగా మూడు రకములుగా విభజింప వచ్చును

1. సాంస్కృతిక సమాసములు
2. ఆచ్ఛిక సమాసములు.
3. మిశ్రమ సమాసములు

   1. సంస్కృత సమాసములను తెలుగు లోనికి కొన్ని మార్పులతో గ్రహించిన వానిని సాంస్కృతిక సమాసములందురు
   2. తెలుగు శబ్దములను మాత్రము స్వీకరించి నిర్మాణముచేసిన వానిని ఆచ్ఛిక సమాసములందురు
   3. సంస్కృత పదములతో కలయికచే ఏర్పడినవి మిశ్రమ సమాసము లందురు

3 10 1 1 సాంస్కృతిక సమాసములు రెండు విధములు

1 సిద్ధము 2 సాధ్యము.

1. సిద్ధ సమాసములు సంస్కృతమునందేర్పడిన సమాసములకు తెలుగునందు ఆయా ప్రత్యయములు చేరగా సిద్ధ సాంస్కృతిక సమాసములు ఏర్పడును

పోతన భాగవతమునగల సిద్ధ సమాసములు

"మానిత ధర్మ మార్గ మహిమ స్ఫుట భూరితపస్సమాధి విద్యా విశ్రుతాత్మ యోగసముపార్జిత విష్ణుకటాక్ష లబ్ధశోభానూన దివ్యభోగ బహుళార్ధ వితానములు" 3-804

"వహ్ని వరుణ సమీరణ చంద్రరుద్ర హైమవతీ కుబేర వృష్ణ భగాలవ శాండిల్య పాశుపత జటిలపటలమండితము" 1-39

2 పాక్షిక సమాసములు :

సంస్కృత పదములు తత్సమములై యేర్పడిన సమాసములను పాక్షిక సాంస్కృతిక సమాసములందురు

తత్సమ+తత్సమ

ఉగ్రంపు మృగము	9-413
క్రూరపు గాలంబు	1-336
జమిలి చిత్రములు	4-431
దైత్యవిబాధ	7-116
పొరకాంతలు	10 పూ 1455
బాలార్క	10,పూ 291
మంజుభాషలు	10 పూ 1709
విరహాగ్ని	10 పూ 19 8
శుభాగారము	10.పూ 1455
హరిమాయ	10 ఉ 1 63

3 10 1 2 అచ్చిక సమాసములు : తద్భవ దేశ్య పదములతో కలిసి ఏర్పడిన సమాసములు పీవివి ఈ క్రింది విధముగ వింగడింపవచ్చును

1 దేశ్యము + దేశ్యము

అక్కచెల్లెండ్రు	10 ఉ 470
ఆట పాటలు	2-129
ఇరువంకలు	415
ఉరుగాయలు	10 పూ 496
ఎండ మంచు	10 పూ.131
ఎల్లి నవ్వు	10 ఉ 1197
ఒక యేడు	9-465
కడు సిగ్గు	8-200
గుజ్జనగూళ్ళు	10 పూ 1688
చిగురాకు	10 ఉ 62
తండ్రిమాట	9-543

వాల్గు వంకలు	4-767
వచ్చని గటిక	10 పూ 499
మడుగునీరు	10 పూ 695
వెలియేనుగు	9-230
సుడిగాలి	10 పూ 423

2 దేశ్యము + తద్భవము

ఏడు దీవులు	2-9
ఒకచేడియ	10 పూ 1092
కంటి తపసి	9-188
గొంతిమాట	1-201
చెఱపాల	10 ఉ 745
తొంటిరూపు	10 పూ 128
వాల్గు మొగములు	10 ఉ 960
పెనుమెకంబులు	9-16
ముసలితనం	9-64
రెండు గడియలు	2-11
లేగరక్కసుడు	10 పూ 435
వేటనెపము	9-658

3 తద్భవము+దేశ్యము :

అచ్చపు దలపు	3-829
జవరాలు	9-72
దేవరయడుగులు	8-132
విద్దెంపుబద్దెంబు	8-447
పటికంపు గోడలు	9-327
మదినేరుపు	1-99
రాచపట్టి	9-623
సవతి తల్లి	2-136

తద్భవము+తద్భవము

ప్రోడ చేడియ 9-393

3 10 1 3 మిశ్రమ సమాసములు :

1 తత్సమము+దేశ్యము .

అరిమాట 10 ఉ 1255
ఉత్తరపుగాలి 10 పూ 798
కంసుపంపు 10 పూ 1212
చంద్రుంశనగిది 10 పూ 291
జీవుల మాటలు 8-91
భటులచందము 2-269
ముని వొంత 9-206
పటువి కాళ్ళ 81-600
పారంపుముద్ద 10 పూ 1303

2 దేశ్యము+తత్సమము

అన్ని దిశలు 9-101
ఎల్లకాలము 8-661
కలకుపాలు 9-410
తొలిదినము 10 పూ 807
దొడ్డరాజు 10 పూ 1685
పద్దిక్కులు 7-63
పెక్కుబాధలు 2-173
ముద్దుల బాలుడు 8-930
రెండు దిక్కులు 10.పూ 1228
వాడి రుచులు 10 పూ 717

3 తద్భవము+తత్సమము

అచ్చ పుహరి 10-ఉ-1163
తనపి ప్రయాణంబు 9-29

సిబ్బరపు బొంత 1-173

పసదంపు వాకిండ్లు 9-327

రక్కసికులము 7-254

3-10-2 తెలుగు వ్యాకరణ కర్తలు వైరిసమాసములని కొన్నిటిని విడిగా చూపించిరి మొదటి పదము తత్సమము కాక సంస్కృత శబ్దమై దానితోసూటిగ తెలుగు పదము కలియునపుడు ఏర్పడువానిని వైరి సమాసము అందురు ఇవి వ్యాకరణ కర్తలచే వెలివేసినవప్పటికి మహాకవులు తమ కావ్యములందు గ్రహించుటచే అనింద్య గ్రామ్యములనిరి వీని సాదృశ్యమున తక్కినవి ప్రయోగింపరాదని, ప్రయోగించిన నవి గ్రామ్యములగునని వ్యాకరణ కర్తలు నిషేధించిరి ఈ వైరి సమాసములు పూర్వకాలమున నన్నయనాటి నుండి గ్రంథములలోను, వ్యావహారిక భాషలోను అధిక ప్రచారమున గలవు

పోతన వైరి సమాసముల ప్రయోగించుట శివకవి సంప్రదాయ ప్రభావమని కొందరందురు శివకవుల సాంప్రదాయ మెట్లున్నను పోతన వాడినట్లుచెప్పబడిన వైరి పదములలో పెక్కు వీరభద్ర విజయము, నారాయణ శతకములలో కనిపించుచున్నవి వాని కర్తృత్వ విషయమున వివాదముగలదు ప్రస్తుతము భాగవతమందున్న వైరి సమాసములని పండితులు చెప్పుచున్నవి క్రింద ఉదహరించుచున్నాను

1 విరటజాగర్భంబు 1-283

2 ఒక్కనేత్రుడు 8-607

3. పగాయత్తులు 10 పూ 991

4. దానవరాచూలు 10-ఉ-374

5 ప్రతిమాటలు 9-394

6 మమ్మూర్తులవిభుడు 10 పూ 542

7 అలితరూపు 10 పూ 859

8 చౌషష్టి-అరువదినాలుగు 3-121

ఇవి ఎంతవరకు సముచితమో పరిశీలించుట మంచిది.

విరటజాగర్వంబు

విరటజాగర్వంబు పెక్కు తాళపత్రప్రతుల సమ్మతమైన పాఠము కావున ఇది సరియైనదిగా భావింపవచ్చును కాని పలువురు విమర్శకులు తలచినట్లుగా దోషముగాదని డాక్టరు ధూళిపాళ శ్రీరామమూర్తిగారిట్లు పేర్కొనిరి "లవేద్విరుద శబ్దేషు యథేచ్ఛం వర్ణకల్పనా, గ్రామమానుష్య విరుద శబ్దానామపి సోమతః" ఈ అథర్వణుని ఉక్తివలన విరట శబ్దముతో సిద్ధ సమాన ఘటనము వ్యాకరణ సమ్మతము ఇట్టి వైరి పదము దోషముగాదని తాత్పర్యము

ఇట్టివి నన్నయ, తిక్కనలలోను గలవు

వగాయత్తులు :

"అత్తలు మామలన్ వశనాపడితె కోడళ నాథులన్ వగాయత్తులజేసి

10 పూ 991

'త్రపాయత్తుల' విప్రాల ప్రతులలో పెక్కింటగలదు, అకాదమీ ప్రతిలో త్రపా యత్తులని గలదు ఒక వాక్యమందు వగచు ధాతువును బునరుక్తముగ వాడుట శబ్ద దరిద్రమునకు సూచన పోతన శబ్ద దరిద్రుడుగాదు పోతనలో శబ్ద పునరుక్తిలేదా? ఆయినచో అవి యన్నియు సప్రయోజనములగుట శబ్ద దారిద్ర్యమును సూచించునవికావు

దానవరాచూలు.

"ఓ చెల్లి యిట్లు దానవ
రాచూలికి జాలివిలిచె రాయిబ్భంగిన్ 10-ఉ-374
ఓ చెల్ల యెట్టులో యీ
రా చూలికి జాలివిలిచె రాయిబ్భంగిన్

ఇది అకాడమీ ప్రతిపాఠము తనకు తెలియకుండ వింతవని యెట్లు జరిగెనో? యని యాశ్చర్యము వ్యక్తమగును ఇట్లనుకొనుటలో నర్థములేదు అది యెట్లో తెలిసినగదా యిట్లనుకొనుట మరియు రాచూలికని యన్నచో చాలును. దానవ శబ్ద మధికము, అకాదమీ ప్రతిపాఠము

ప్రతిమాటలు – అని పలికిన వేల్పుల వెలియాలి ప్రతిమాటల కియ్యకొని 'ప్రతి సంస్కృతమున నవ్యయము ఉపసర్గము దీనికి తెనుగున వ్యస్తప్రయోగము

వ్యగ్రము ప్రతి శబ్దమునకు వ్యస్తప్రయోగమర్యాదీనముగాని, అవ్యయ స్యేత దప్యాపి ప్రయోగో విష్ణుశర్మణా॥ ఈ వికృతివివేక గ్రంథమును బట్టి [సంజ్ఞా-27 కారిక] వృదేశ్యాదికారక ప్రయోగమునుబట్టి దీనికి తత్సమ రూపత్వము నంగీకరించి మిశ్రమ సమాసమును చేసికొనవచ్చును

సమూర్తింవిభుఁడు

మూర్తి విభుడని సిద్ధ సమాసము చేసికొని తరువాత ముందు శబ్దముతో మిశ్రి సమాసమును చేయవలయును మొదటివాడైన మూర్తి విభుడని యర్థము లభించును. లేదా ముందు శబ్దమునకు సిద్ధసమాసైక దేశములోని కన్వయము చెప్పవలయును సంధి కొత్రిత్రాదులకువలె చెప్పి కొనవచ్చును

లలిత రూప :

"కవిలోచన రంధ్రమ్ముల
మునుమిడి హరిల లితరూపమునలో గొనినె
మనముల బరిరంభించిరి

10 పూ 859

ఇది ముద్రణాలోపమై యుండవచ్చును 'మునుమిడి' అని చెప్పిన పిదప మరల మునులోగొని అనుట పొసగదు

హరి లలితరూపమునలోగొనియని యుండుట సరి కాదనిన "లలిత రూపు"వైరి పదముగాదని చెప్పవచ్చును "రూప" శబ్దమునకు రూపు అనుతత్సమము గూడ కల్పించుచున్నది చిత్రరూపుతరంగి విశ్వేష్టి తంబులయ్యె సర్వభూతములు [ఉద్యో 4-116] ఇచ్చట రూపు సిద్ధ సమాసఘటితము కావున పోతన ప్రయోగమందలి "రూపు" సంస్కృత సమమనక తప్పదు అట్లే తక్కిన పదములకును చెప్పవచ్చును.

3 10 3 కారక సంబంధానుగుణముగ సమాసములను ఈ క్రింది విధముగ విభజింపవచ్చును

1] "తత్పురుష, కర్మధారయ, ద్విగువులు" — అవి నిర్ధారక [DETERMINATIVE] సమాసములు ఇవి పాఠ్య సమాసము లోని మూడింటిలోనేదో యొకదానికి చెందును.

2] బహువ్రీహి [POSSESSIVE]

3] ద్వంద్వము [COPULATIVE]

సామాన్యముగ ద్వంద్వ, బహువ్రీహి సమాసములు అచ్చిక సమాసము లతో కలిసియే యుండును

3 10 3.1 తత్పురుషము

1 తెలుగునిది ఉత్తర పదార్థ ప్రధానము

చోరబాధలు 4-492

పట్టణ సుందరులు 10 పూ 12 8

పుణ్యనిధి 10 ఉ 1016

బంధుకోటి 10 ఉ 1076

బలగర్వము 10 ఉ 937

బుద్ధి బలము 1-320

2. కొన్ని యెడల తత్పురుషమున పూర్వపదము ఏకాక్షరమై కని పించును

పూఁబోడి 9-25

3 కొన్ని సమాసములందు పూర్వ పదము ,అదంత, ఇదంతముగా నుండును దీని వలన పూర్వపదములకు సంబంధమును స్థిరీకరించును

కన్నకడుపు 8-484

చలివెలుగు 9-171

చెవుల పండువు 1-134

పసిడి యొడలు 8-717

3.10 3.2 కర్మధారయము .

సామాన్యముగ విశేషణము ముందు విశేష్యము తరువాత వచ్చును [విశేషణ పూర్వపద కర్మధారయ సమాసము]

దేశ్యము+దేశ్యము .

ఎల్లిత్రొద్దు 1-240

ఎఱమంట 8-216

కడుపిగ్గు 8-200

చిఱువగవు 8-307

పెనుమంట 3-988

దేశ్యము+తత్సమము :

చెడు రీతి 3-401

తత్సమము+తత్సమము :

ఇష్ట చరిత 1-45

దృఢ శక్తి 3-546

2. కొన్నిచోట్ల పూర్వపదాంతమందలి 'ము' వర్ణములోపించి దాని స్థానమున "పు" వర్ణము వచ్చును.

కదిరపు వ్రేటు 9-561

విక్కపు బంటు 10 పూ 1762

పారంపు ముద్ద 10 పూ 1303

3. కొన్నిచోట్ల పూర్వపదముపై మువర్ణ లోపముతో పాటు టుగాగమము వచ్చును

కోరంపుటలుక 10 పూ.1063

ప్రాయంపుటింతి 8-393

వీఅం పుటురులు 10 ఉ 242

3.10.3 3 ద్విగు సమాసము .

1. ఇందు సంఖ్యా విశేషణము పూర్వమందుండి విశేష్యము తరువాత వచ్చును.

దేశ్యము+దేశ్యము :

ఇరువంకలు 4-415

ముగ్గురు గొడుకులు 9-172

నలుగడలు 8-216

ఏనేండ్లు 1-116

దేశ్యము+తద్భవము :

రెండు దెసలు 1-235

ఏడు దీవులు 9-560

ఎనిమిది కమ్మలు 10 పూ.543

2 కొన్నిచోట్ల పర పదాది 'న' కారము పూర్వ పదాంత హల్లుతో చేరి ని కారమును పొందును.

ఇమ్మూలు 10.పూ 21

మున్మూలు 9-262

నమ్మూలు 3-349

నమ్మూలనిని 10 పూ 21

ఒక, ఒక్క అను సంఖ్యలు విశేషణములుగ, పదమునకు పూర్వము ప్రయోగింపబడుచున్నది.

దేశ్యము+దేశ్యము :

ఒక బొట్టు 8-324

ఒక యేరు 3-345

ఒక్కచోటు 10 ఉ 619

ఒక్కమాటు 10 పూ 738

ఒక్కవాన 1-103

దేశ్యము+తత్సమము .

ఒక పాతము 8-625

ఒక సమయము 3-489

ఒక్క క్షణము 9-70

4 పదమునకు పూర్వము 'రెండు' అనునది విశేషణముగా వాడబడును

రెండముక్కలు	10 పూ 1765
రెండుగడియలు	2-11
రెండుదెనలు	1-235

5 కొన్నిచోట్ల "రెండు" అను రూపమునకు విశేషణము 'ఇరు' వచ్చును

ఇరుగెలంకులు	10 పూ 1082
ఇరువంకలు	4-415

6. 'మూడు' నకు విశేషణము 'ము'

ముప్పిరి	3-397
మూమ్మాటు	4-215
ముయ్యేడు	2-153

7 నాలుగు అను రూపమునకు విశేషణము'నలు'

నలుగడలు	8-216
నల్దిక్కులు	4-29
నల్దిశలు	4-648

8 ఇన్ని, ఎన్ని, కొన్ని అను వానికి ఇన్, ఎన్, కొన్, అను రూపములు వచ్చును

ఇన్నాళ్లు	9-425
ఎన్నాళ్లు	8-728
కొన్నాళ్లు	10 పూ 1631

3 10 3.4 బహువ్రీహి సమాసము అన్యపద అర్థ ప్రధానము

దీన వత్సం	1-109
పువ్వుఁబోడి	9-175
ముక్కంటి	1-352

3 10.3.5 ద్వంద్వ సమాసము : ఉభయ పదార్థ ప్రధానము

అక్కా చెల్లెల్రు	8-470

తల్లి దండ్రులు 1-320

పుణ్య పాపము లు 3-831

సుఖ దుఃఖములు 1-272

3 104 కారాగృహ లేదా కారాగార అనే సమాసములోని ద్వితీయావయవమైన 'గృహ' లేదా 'అగార' అనునవి "ఇల్లు" అను తెలుగు పదమునకు పర్యాయ పదములు ఈ పదములకు పర్యాయముగ "ఇల్లునువాకి" "కారాయిల్లు" అను సమాసమును మన వారు గల్పించిరి

కారా ఇంటనడంచె 10 పూ 130

ప్రయోగమును పోతన వాడెను

3 105 కారా గృహ "లేదా" కారాగార" అను సంస్కృతములో ప్రసిద్ధ ములైన సమాసములకు సాదృశ్యముగ గుర్తింపదగిన "కారాశాల" అను క్రొత్త సమస్త రూపమును ప్రయోగించిన కీర్తి పోతనకు దక్కినది.

"కారా శాలల మాకిమిత్రము మిముంగంసుందు

గాఠింపగా" 10 పూ 1393

4 క్రియారూప విజ్ఞానము (VERB MORPHGL OGY)

4 1 0 క్రియా వ్యవస్థ :

సంస్కృతమున ధాతువు, క్రియ, కృతి, వ్యాపారము, ఆఖ్యాతము అను పదములు భిన్నమైన వియతార్థములకు వాచకములుగా వాడబడినవి నిరుక్తము నందు 'నామాఖ్యాతో పసర్గ నిపాతము' అని నాలుగు రకము లుగా శబ్దములు విభజింపబడినవి ఆఖ్యాతమనగా క్రియా వాచకము. 'భావ ప్రధాన మాఖ్యాతమ్ భావ మనగా 'నామ పద వాద్యార్థాశ్రయ క్రియా వ్యంగ్యోభావ , పాకరాగత్యా గాభ్యా అని వివరణము ధాతువులనగా పాణినీయ వ్యాకరణమున పేర్కొనబడిన క్రియార్థక శబ్దములని యర్థము 'భూ'- మొదలగునవి ఇవి సామాన్యముగా ఏకాచ్కు, ద్వ్యచ్కములై యున్నవి ప్రాచీన సంస్కృత వ్యాకరణములలో సాధారణముగా ఆఖ్యా

తము [1] అను పదము శబ్ద పరముగా వాడుచుండగా తెలుగు వ్యాకరణము అందు క్రియా శబ్దము దాని స్థానమున బోధకముగా వాడబడుచున్నది

ద్రావిడ భాషలలో ప్రాచీనమైన తమిళమున క్రియ, ఆఖ్యాతములని సంస్కృత పరిభాషను పాటింపక 'వినై' యను తమిళ భాషా పరిభాషనే గ్రహించిరి ఈ పదము వలన క్రియ అను సామాన్య వ్యాపారార్థమునే గ్రహించిరి కాని దానికి లక్షణము నిర్దేశింపలేదు ఉరిచ్చొల్ [2] అను పదము ధాతువు అను నర్థమున తొల్కాప్పియనార్ వాడినట్లూహింప బడినది తమిళమున తొల్కాప్పియనారు కాల బోధకములకు క్రియా రూపములకు తమిళ పదములనే సంజ్ఞలుగా వాడెను

కన్నడ వ్యాకరణములందు సంస్కృత వ్యాకరణానుకరణము అగుటచే క్రియా విషయమున సంస్కృత సంజ్ఞ లేవాడబడినవి తెలుగున గల క్రియా పరిచ్ఛేదము కన్నడమున ఆఖ్యాత విధానము, ఆఖ్యాత ప్రకరణమని పేర్కొనిరి [3]

బాల వ్యాకరణాదికములందు ప్రాణినీయమునందువలె ధాతు లక్షణ ముగాని ధాతు పరిగణనముగాని చేయలేదు ఈ రెండును శబ్దమణి దర్ప మున చేయబడినవి తెలుగునకు క్రియ పదమును, ధావమును సంస్కృత మునుండియే వచ్చినవి ఆంధ్ర శబ్ద చింతామణి తెలుగు నందలి క్రియా వాచకములు ఉపకృతి, పరిణతి, సంవృతి అని మూడు విధములని పేర్కొనినది సంస్కృత సంజ్ఞా ప్రకరణమున ధాతువు తెలుగు వ్యాకరణ

---

1. ధాత్వర్థేన విశిష్టస్య విధేయత్వేన బోధనే "సమర్థస్యార్థయత్నస్య శబ్దో వాఖ్యాతముచ్యతే, శబ్ద మణి ఆఖ్యాత ప్రకరణము
2 పి యస్ సుబ్రమణ్య అయ్యర్‌గారి ఆంగ్ల పరివర్తనముతో శబ్ద మణి పేజీ 141, 198
3 ఆఖ్యాత విధానమ్ 11 క భాషా భూ ఆఖ్యాత ప్రక
క్రియె యర్థదమూలం ప్రత్యయరహితం ధాతు శబ్దమణి 215
క్రియార్థో ధాతు క భా భూ

మున క్రియ అనబడును [4] ఇట్లు సూత్రించినను ధాతువుల తిజంత రూపములయిన 'పోయెను' మొదలగునవి కూడ క్రియలనియే వ్యవహరింపబడుచు వచ్చినవి దీనినే కేతన తన గ్రంథమున సంగీకరించి వ్యవహరించెను [5] అర్వాచీనులు క్రియ పదమును తిజన్త బోధకముగా వాడిరి. [6] కావున క్రియా శబ్దము ధాతువునకు తిజన్త రూపమైన వచ్చెను మొదలగు శబ్దములకును గూడ తెలుగు వ్యాకరణమున బోధకమైనది ఆంధ్ర శబ్ద చింతామణి మొదలగు తెలుగు వ్యాకరణములందు క్రియా పరిచ్ఛేదము అను పేరే తిజన్త రూపములను సాధించు ప్రకరణమకు పేరైనది క్రియాపదమున కర్థమును వాక్యపదీయమున[7] అప్రధానులైన అవయవములచేనుపలక్షితమైన సమూహము, క్రమజాతములయిన వానివి కూర్చిన బుద్ధిస్థమయిన యభేదము గలది అని చెప్పబడినది కావున క్రమముగా కల్గిన మార్పును గూర్చిన యభేద భావము గలదియే క్రియయనుట సిద్ధము

క్రియ వ్యాపార బోధకమైనది పదముల గుంపును అర్థకాది భావ బోధకముల నుండి విభజింపబడి రూపభేదమును కల్గినట్టిది క్రియ అట్టి క్రియలందలి ముఖ్య భాగమే ప్రాతిపదిక క్రియా ప్రాతిపదికకు కొన్నిచోట్ల ప్రత్యయములు చేరుటయు, మరికొన్నిచోట్ల ప్రత్యయములు లేక పోవుటయు పోతన ప్రయోగములందు కనిపించుచున్నది

4.1.1 తెలుగు క్రియలన్నింటిని సమాపక, అసమాపకములని రెండు విధములుగా వింగడింప వచ్చును.

---

4 అద్య క్రియాభూతార్థ ద్యోతిసమాద్యగం వినాసర్వం సంజ్ఞా 17

5. ప్రత్యయ ఇహ వర్తక క్రియాధాతు సం 6

6. మధ్యమ పురుష క్రియలయందిత్తునకు సంధియగు బా వ్యా సంధి 7
తద్ధర్మకభూత క్రియలారాద్యర్థ పరకంబులై ప్రశ్నార్థకంబులగు వ్యతిరేక క్రియ యర్థత్రయ బోధకంబగు ప్రౌఢ క్రియ 7

7 యావత్సిద్ధమసిద్ధం వాసాధ్యత్వేనా భిధీయతే ఆశ్రిత క్రమరూపత్వాత్ సా క్రియేత్య భిధీయతే గుణభూతై రవయవైః సమూహః క్రమజన్మనామ్ బుద్ధ్యా ప్రకల్పితా భేదః క్రియేతివ్య పదిశ్యతే

సమాపకమనగా వాక్యార్థము పూర్తి అయి ఆకాంక్ష నెరవేరును అసమాపకమనగా వాక్యార్థము పూర్తిగాక ఆకాంక్ష నెరవేరక యుండును చేయుచున్నాడు—చేయుచున్నవాడు—చేయుచున్+ఉన్న+వాడు ఈ క్రమమున సమాపక క్రియారూపము లేర్పడినవి ఈ వాక్యములన్ని భావ పరిపూర్తిగల వాక్యములే చేయుచున్నవాడు అను దానియందు ధాత్వర్థము అయిన ఫలవ్యాపారము, కర్త, వచనము కాలము మొదలగునవి కలవు అది కాలక్రమమున విశేషణమైనది చేయుచున్నవాడు రాముడు అనునదియే వైయాకరణులచేత నంగీకరింపబడిన వాక్యమునందలి సమాపక క్రియారూపమైనది మొదటిది వాక్యావస్థ రెండవది విశేషణావస్థ మూడవది సమాపక క్రియారూపము తెలుగునందలి సమాపకక్రియ సమాసము వంటిదనుట ఉత్తమము ఎందుకనగా తెలుగుభాష యంతయు సంయోగాత్మకావస్థ యందును భాషారూప నిర్మాణ ప్రణాళిక సమాస రచనా విధానముపై ఆధారపడి యుండును సమాపకక్రియలో సంపూర్ణ వాక్యమేర్పడును అసమాపక క్రియలో సంపూర్ణవాక్య మేర్పడదు సమాపక క్రియయందు క్రియా ప్రాతిపదికపై కాల భావ బోధక ప్రత్యయము (Tense mood markers) పురుష ప్రత్యయము (Persona suffix) చేరును అసమాపక క్రియయందు క్రియా ప్రాతిపదికపై కాల భావ బోధక ప్రత్యయమే చేరును (Tense mood maker) పురుష ప్రత్యయము చేరదు

4 1.1.1 సమాపక క్రియలు రెండు విధములు

1 సామాన్యము (SIMPLE)

2 సంయుక్తములు (Compound)

1 కాలభావ బోధక ప్రత్యయములను క్రియా ప్రాతిపదికకు చేర్పగా సామాన్య సమాపక క్రియారూపములు గలుగును.

కోరు-దు-రు > కోరుదురు	1-80
కూడు-ఎద-రు > కూడెదరు	10 పూ 1472
చెప్పు-ఎద-రు > చెప్పెదరు	7-246
నిలుచు-Øను > నిలుచును	2-13

నేరు-అ-->నేరరు	10 పూ 70
వెదకు-ఎ-ము->వెదకెను	10 పూ 505
వచ్చు-ఎద-వు->వచ్చెదవు	10 ఉ 110
విను-Ø ము->వినుము	9-6

ఈ క్రియా నిర్మాణమున గల కోరు, కూడు, చెప్పు, విలుచు నేరు, వెదకు, వచ్చు, విను మొదలగు క్రియా ప్రాతిపదికలను అంతకంటె తక్కువ పదాంశములుగా విడదీయుటకు వీలుకాదు పై వానిలో ఒకే ధాతువును కలిగినది సామాన్య క్రియా రూపమగు చున్నది

సంయుక్త సమాపక క్రియలందు మూల ధాతురూపమునకు ఇతర విభక్తి ప్రత్యయములకు ప్రత్యక్ష సంబంధముండదు

క్రియా విశేషణము ప్రథమ పురుష సర్వనామముతో కలిపి వచ్చు చున్నది

ఉన్న-వాడు	1-214	
ఉన్న-వారు	10 పూ 1226	
ఉండు-వారము	7-324	వర్తమాన భవిష్యత్కాల

వాచక క్రియారూపములు ఈ తెగకు చెందినవి

4 1.1 2 భిన్న కాల భావ బోధక ప్రత్యయములతో ఏర్పడిన సామాన్య సమాపక క్రియానిర్మాణము క్రింది పట్టికలో [4 1 1 3] సూచింప బడినది. డాక్టరు భద్రిరాజు కృష్ణమూర్తి చూపిన పట్టిక ఉన్న దున్నట్లుగా నిచ్చట ప్రదర్శింపబడినది[8] ఈ గ్రంథమున అనుస రించిన ప్రణాళికననుసరించి మూల ధాతువును అజంతముగా తీసికొన వలెను

[7] పట్టిక యందలి 'వంద్-' మున్నగు రకములుగా గల ధాతు వును వందు అని గ్రహించిన ప్రస్తుత ప్రణాళికకు సరిపోవును

8 Bh Krishna Murthy, Te ugu Verbal Bases, P 09

మార్పు లేనిచోట Ø శూన్యపదాంశము (Zero morpheme) ఉన్నదని గ్రహింపవలెను

4.1.1.3. సామాన్య సమాపక క్రియా నిర్మాణ పట్టిక.

4 1 1 4 పట్టిక ననుసరించి ఐదు విధములుగా సమాపక క్రియా రూపములు కలవని స్పష్టపడుచున్నది

1 భూతకాలము (PAST TENSE)

2 తద్ధర్మార్థకము (HABITUAL)

3 వ్యతిరేకార్థము (NEGATIVE)

4 విధ్యాశీరర్థకము (IMPERATIVE BENEDICTIVE

5 నిషేధార్థకము (PROHIBITIVE)

వీనియందు భూతకాల, తద్ధర్మార్థక, వ్యతిరేకార్థక, క్రియాపదములకు ఎనిమిది విధములైన క్రియారూప జాతములు (Parad gms) కానవచ్చుచున్నవి

1 ఉత్తమ పురుషైక వచనము

2 ఉత్తమ పురుష బహువచనము

3 మధ్యమ పురుషైక వచనము

4 మధ్యమ పురుష బహువచనము

5 మహద్వాచక ప్రథమ పురుషైక వచనము

6 అమహద్వాచక ప్రథమ పురుషైక వచనము

7 అమహద్వాచక ప్రథమ పురుష బహువచనము

8 మహన్మహతీ వాచక ప్రథమ పురుష బహువచనము

ఇట్టి విభజన పోతన భాగవతమునకు వర్తించును :

4.1.2 క్రియా ప్రాతిపదిక : (THE VERB STEM)

క్రియా రూపములు కొన్నిటిని గ్రహించి యందలి ప్రత్యయములను పరిహరించి సమానాంశమైన దానిని ధాతువుగా వ్యాకర్తలు పేర్కొనిరి [1]మూలద్రావిడభాషలో ధాతువులు చాలావరకు ఏకాచ్కములు, [2]తెలుగులోను మూలధాతువులు చాలాభాగము ఏకాచ్కములు, క్రియారూపము లందలి

అర్థవంతమైన అల్పమైన మూలరూపములకు క్రియాప్రాతిపదికలని అందురు పోతన భాగవతమునగల క్రియా ప్రాతిపదికలను క్రింద ఉదాహరించు చున్నాను క్రియా ప్రాతిపదికలు సామాన్య, సంశ్లిష్ట, సంయుక్త ధాతు రూపములని మూడు తెఱంగులు

4.1.2.1. కాల భావ బోధక ప్రత్యయములు క్రియా ప్రాతిపదికలకు చేరు నపుడు వాని రూపముల ననుసరించి సామాన్యధాతువుల (Simple Verbal Roots) ను ఐదు తరగతులుగా విడదీయవచ్చును

4.1.2.2. క్రియా ప్రాతిపదికలకు -ఇంచు/ -ఇల్లు ప్రత్యయములు చేరుట వలన సంశ్లిష్ట ధాతువులు కలుగుచున్నవి. ఇందు-ఇంచు తాద్ధర్మ్య కరణ ప్రత్యయము, -ఇఁ/ -ఇల్లు సకర్మక ప్రేరణార్థక ప్రత్యయములు సంశ్లిష్ట ధాతువుల (Complex Verbal Roots)ను మరల అచ్ఛిక, తత్సమములని రెండుగా విడదీయవచ్చును

4.1.2.3. సంయుక్త ధాతువులు

(COMPOUND VERBAL ROOTS)

ఒకటి కంటె ఎక్కువ ధాతువులుండి ప్రత్యయములు పరమైనను, కాకున్నను సంయుక్త ధాతువు లేర్పడును "ధాత్వాదులకు ధాతువులను ప్రయుక్తంబులయి విలక్షణార్థాభిదాయకంబు లగునీయది శబ్దపల్లవంబుల నా బడు"[9] అని చిన్నయసూరి సూత్రీకరించెను సామాన్య సంశ్లిష్ట, సంయుక్త ధాతువుల విశ్లేషణము అనుబంధము-3లో ఈయబడినది

4.2.0 సామాన్య ధాతువులు .

(SIMPLE VERAAL ROOTS)

4.2.1 సామాన్య క్రియా ప్రాతిపదికలతో కూడిన రూపములు .

CANONIAL FORMS OF VERBAL ROOTS)

4.2.1.1. రెండచ్చులతో కూడిన క్రియా ప్రాతిపదికలు ;

1 [హ] అహఅ . [అ=అచ్చు, హ=హల్లు]

అను : చెప్పు 9-104

---

9 బా వ్యా. క్రియా 18

ఇడు	:	నశించు, ఇచ్చు	10 పూ 967
కను	:	చూచు	4-845
చను	:	వెళ్లు	1-50
చెడు	:	నశించు	1-272
తగు	:	యుక్తమగు	3-331
తెగు		ఖండితమగు	3-584
విడు		వదలు	1-198
విను		ఆకర్షించు	1-197

2. [హ] అ హ హ అ ।

అంటు	తాకు	9-362
అబ్బు	కలుగు, దొరకు	3-556
ఉండు	నివసించు	1-78
ఉబ్బు	పొంగు	3-185
కట్టు	బంధించు	10 ఉ 140
తెచ్చు	తీసికొనివచ్చు	1-79
పుచ్చు	పంపు	10 పూ.828
మెచ్చు	శ్లాఘించు	10 ఉ 314

3. [హ] అ హ అ

ఆడు	•	ఆడుకొను	10 పూ 920
ఓపు	:	సహించు	1-27
కోరు		వాంఛించు	10 ఉ 963
గీటు		తాకించు	9-102
దాగు	•	మఱుగుపడు	8-29
తాకు		స్పృశించు	2-115
దాటు		అటువైపు వెళ్లు	8-154
పాయు	•	వదలు	4-861
రోయు	•	బాధపడు	9-596

4. [హ] అ హ అ.

పైచు	:	ఓర్చు	7-32

5. [హ] అ హ హ అ.

అర్చు	:	అరచు	3-620
ఈడ్చు		బయటకు లాగు	1-163
ఏడ్చు	.	దుఃఖించు	1-142
ఓర్చు	:	సహింపు	7-126
పేర్చు	:	వరుసగా ఉంచు	3-763
వేల్చు		దహించు	4-122, 529

6. [హ] హ అ హ అ.

ఆది సంయుక్తకలో రేఫద్వితీయ వర్ణము

క్రోలు		సేవించు, స్వీకరించు	3-194
క్రాగు		వేడియగు	3-371
క్రోచు	:	గెంటించు	1-172
త్రావు		సేవించు	10 పూ 11
ప్రోచు		కాపాడు	4-823
మ్రోయు		ధరించు	10 పూ 1126

7. [హ] హ అ హ హ అ:

క్రమ్ము		వ్యాపించు	10 పూ 741
త్రుంచు		ఖండించు	1-58
ద్రచ్చు		వధించు	10 పూ 326
ప్రబ్బు	.	ముసురుకొను	4-58
మ్రొగ్గు	:	ముందుకుతూలు	10 పూ 1318
మ్రొక్కు		నమస్కరించు	9-214
వ్రగ్గు	:	తగ్గు	1-278
వ్రక్కు	:	దుఃఖించు	

4 2.1.2 త్రిస్వరక్రియా ప్రాతిపదికలు [ ]

1. [హ] అ హ అ హ అ

అదరు :	కోఖిల్లు, ఒప్పు	1-34
ఇరుపు :	ఉంచు	10 పూ 1590
ఒసగు	ఇచ్చు	3-25
కలగు	అభించు	4-59
చెనకు .	తాకు	1-360
తనరు .	ప్రకాశించు	1-232
పెరుగు ·	వృద్ధిబొందు	10 పూ 182
వెదకు	అన్వేషించు	4-751

2. [హ] అ హ అ హ అ :

అరయు .	వెదకు	10 పూ 559
ఏడుచు .	దుఃఖించు	7-124

3. [హ] అ హ [అ] హ అ ,

అ/ర్థ్య/లుకు	ఉక్రమము చేయు	9-468
క/ల్గ/లగు	అభించు	10 ఉ 664
కొ/ల్చు/లుచు	పూజించు	3-484
గె/ల్చు/లుచు	జయించు	1-360
తె/ల్పు/లుపు	చెప్పు	1-131
ప/ల్కు/లుకు	మాట్లాడు	4-296
స/ల్పు/లుపు	చేయు	4-764

4. [హ] అ హ [అ] హ అ ·

అ/ర్చు/రుచు	బొబ్బరించు	1-620
ఈ/డ్చు/డుచు	లాగు	1-163
ఏ/డ్చు/డుచు :	దుఃఖించు	1-142
ఓ/ర్చు/రుచు :	సహించు	7-126

ఆశ్రితే/ర్వు/రుచు కలపు 1-214
నే/ర్వు/రుచు అభ్యసించు 1-70
వే/ల్చు/లుచు దహించు

5. [హ] హ అ హ అ హ అ
ప్రబదుకు . జీవించు 7-322

6. [హ] హ అ హ [అ] హ అ
ప్రే/ల్వ/లుచు . తాపము నొందించు 10.ఉ 533

7. [హ] హ అ హ హ అ హ అ
క్రుమ్మరు : సంచరించు 3-503

4 2.1 3 చతుస్స్వర క్రియా ప్రాతిపదికలు .

1. [హ] అహ అహ [అ] హ అ
ఒన/ర్చు/రుచు చేయు 2-245
కద/ల్చు/లుచు . చలించు 10 పూ 721
చెమ/ర్చు/రుచు . ఇంకిపోవునట్లు చేయు 10 పూ 1143
తన/ర్చు/రుచు : ప్రకాశించు 2-113

4 2.2 1 వ్యతిరేకార్థమునందు వాడబడిన క్రియా ప్రాతిపదికలు

ఉడుగక	3-386	వదక	1-165
ఊరక	1-80	పొందక	4-292
ఎఱుంగక	1-321	పొరయక	3-238
కలయక	3-204	మానక	3-119
కదయక	1-65	వదలక	3-256
తోపక	2-225		

2. భాగవతమున క్రింది చకారాంత, యకారాంత ధాతువులను రెంటిని ఏకకాలమున పోతన ప్రయోగించెను

ఏచు	3-1026	ఏయు	9-448
త్రోచు	1-172	త్రోయు	3-530

4.2.3 క్రియా ప్రాతిపదికల విభజనమున సంధిగతమైన లక్షణములు (Morpho phonemic criteria for the classification of verbal stems)

కాల భావ బోధక పదాంశములకు పూర్వమున్న ప్రాతిపదికల పర్యాయ రూపము ననుసరించి ప్రాచీనాంధ్రమున గల క్రియ ఐదు ప్రత్యయాత్మక వర్గము లుగ విభజింపవచ్చును తరచుగాను వస్తితమైన కాల భావ బోధక ప్రత్యయముల సంధిగతమున ఏ, బి, సి అను మూడు తరగతులుగ పునర్విభజింప బడినది [10] ఇతరములైన పర్యాయ రూపములు కుండలీకరణమున సూచింపబడినవి

4.2.3.1 ఎ విభాగము . హలాది ప్రత్యయములు

1 -మన్ కర్త్రర్థకము
2 -చ్- . వర్తమాన కాలధాతుజ విశేషణము
3 -త- విధ్యాశీరర్థకము [ప్రథమ పురుష]
4 -డున్ . అనంతర్యార్థకము
5 --Ø- [\న్] తద్ధర్మార్థక ధాతుజ విశేషణము [బి-6]
6 -దు [\/ద్\/ఫ్] తద్ధర్మార్థకము
 -తు [-త్]
7 -బి- భూతకాలము [బి-1]

4.2.3.2 బి విభాగము తాలవ్యాచ్చాదిగా గల ప్రత్యయములు (అగ్ర స్వరము అదిగాగల ప్రత్యయములు)

1. -ఇ-, -ఎ-, -ఇతి భూతకాలము
2. -ఇ . క్త్వార్థకము
3. ఇన [\/న ఉ/అ] : భూతకాల విశేషణము
4. -ఇనన్ [\/నన్ ఈ అన్] చేదర్థకము
5 -ఎడు- / -ఎడి-/-ఎద తద్ధర్మార్థకము
6 -ఎను-/-ఎడి/- తద్ధర్మార్థక ధాతజవిశేషణము

---

10. Bh Krishna Murthy Telugu Verbal Bases, P 203, 205

4 2 3.3 'సి' విభాగము కంఠ్యాచ్చులాదిగా గల ప్రత్యయములు
(పశ్చాత్ స్వరములాదిగాగల ప్రత్యయములు)

1 -అన [ˆన] అన్నంతము

2 -అ- [ˋØ] వ్యతిరేకార్థకము

3 -అకు వ్యతిరేక ప్రార్థనాద్యర్థకము [వ్యతిరేక వవదాం
తము-అ-]

4 -అక [ˋక] వ్యతిరేక క్త్వార్థకము

5 -అవి [ˋవి] : వ్యతిరేక ధాతుజ విశేషణప

6 -ఉ-[ˊØ] విధ్యాశీరర్థకము [మధ్యమ పురుషప్రత్యయములకు
పూర్వము]

4 2 3 4 కొన్ని శూన్య క్రియలు తప్ప కాల భావ బోధక ప్రత్యయములకు
ముందుండి వర్ణ్యయరూపము పొందిన క్రియా ప్రాతిపదికంన్నియు
కొన్ని పందిగతమైన సూత్రము-ద్వారా వివరింపబడును.

1 అజంత ప్రాతిపదికలకు అచ్చుపరమైనపుడు ప్రాతిపదిక అంత్యచ్చు
లోపించును హల్లు పరమైన అంత్యాచ్చు లోపింపదు

కోరుచున్ [ఏ-1] 3-202

కోరి [బి-2] 1-234

కోరన్ [సి-1] 4-301

ఏ విభాగమునకు చెందిన ప్రత్యయముల ముందు కోరు అనియు బి,సి
విభాగ ప్రత్యయముల ముందు కోర్ అనియు ప్రాతిపదిక వచ్చును

2 త్రిస్వర ధాతువులకు తాలవ్యాచ్చులైన ఇ/ఏలు పరమైనచో ధాతువు
పందర్భి రెండవ అచ్చు 'ఉ' స్వర సామరస్యముచే మార్పుచెందును

తిరుగు-చున్ [ఏ-1] 9-210

తిరుగ్-అక [సి-4] 8-634

తిరిగ్-ఎదున్ [బి-5] 4-237

తిరిగ్+ఇ [బి-2] 9-606

[29]

హలాది ప్రత్యయములు పరమగుచో (ఏ విభాగము) తిరుగు అనియు, తాం వ్యాద్యచ్చులైన ఇ/ఏ లకు ముందు [బి - విభాగము] తిరిగ్ అనియు తంత్వాద్యచ్చులాదిగా గల ప్రత్యయముల ముందు (సి-విభాగము) తిరుగ్ అనియు క్రియాప్రాతిపదిక మూడు భాగములుగా పర్యాయ రూపములనొందును

3 -యు/-య్యు వర్ణాంత క్రియా ప్రాతిపదికలకు తాలవ్యాచ్చులైన ఇ ఏలు పరమైనపుడు ప్/ప్పుగా పర్యాయ రూపముల నొందును

చేయు-చున్ [ఏ-1] 1-241
చేప్-ఇ [బి-2] 1-34
చేయ్-అన్ [సి-1] 2-209
చేస్-ఎను [బి-1] 1-51 దీవివంన

యు వర్ణాంత ప్రాతిపదిక చేయు [ఏ-విభాగము] చేప్ [బి-విభాగము] చేయ్ [సి-విభాగము] అని మూడు పర్యాయ రూపములుగ వచ్చుచున్నది

4 [అ] చు వర్ణాంత క్రియా ప్రాతిపదికలకు తద్ధర్మార్థక ప్రత్యయములైన-తు-/-త్- పరమైనపుడు ప్రాతిపదిక మార్పుకు లోనగును తక్కినహల్లులు పరమైనచో ప్రాతిపదిక మార్పుచెందదు

-చు+దు-[ద్-1]>-తు- [-త్-]
చూచు+దు-రు>చూతు-రు 4-71
చూచు+ద్+ఉము>చూత్-ఉము 10 పూ 1481
చెఱచు+దు-రు >చెఱతు-రు 4-269
చెఱచు+ద్-ఉము>చెఱత్-ఉము 10 పూ 993
తలచు+దు-ను >తల-తు-ను 4-16

[ఆ] చ్చు వర్ణాంత క్రియా ప్రాతిపదికలకు తద్ధర్మార్థకప్రత్యయములైన -తు/-త్ పరమైనపుడు ప్రాతిపదికాంతవర్ణములకు త్ ఆదేశమగును ఈ మార్పు ఇతరములు పరములగునపుడు రాదు

-చ్చు + దు - [ద్-] > -త్తు- [త్-]
వచ్చు + దు + రు > వత్ -తు- రు : వత్తురు 2-3
తెచ్చు + దు + న్ > తెత్-తు-న్ : తెత్తున్ 1-143
వచ్చు+దు+రు > వత్-తు-రు : వత్తురు 7-67

అన్వాదులకు [అద్విరుక్త మవర్ణాంత క్రియా ప్రాతిపదికలకు] భూతకాల పపదాంతమైన -టి-, తద్ధర్మార్థక పపదాంతమైన -ద్- పరమైనపుడు ధాతు ప్రాతిపది కాంత వర్ణము ణ్ గా పర్యాయ రూపమును పొందును.

అణ్-టి-వి	:	అంటివి	3-574
అణ్-ద్-రు	:	అంద్రు	3-949
కణ్-టి-మి		కంటిమి	4-949

హ్రస్వదీర్ఘాచ్చులతో కూడిన ఏకాచ్కధాతు ప్రాతిపదికలకు కంఠ్యాచ్చు లాదిగాగల [సి-విభాగములోవి] ప్రత్యయములు పరమైనపుడు ప్రత్యయ గతమైన అచ్చులోపించును

వచ్చు :

రా+అక	రాక	[సి—4]	10 పూ 756
రా+అన్	రాన్	[సి—1]	9-331
రా+అదు	రాదు	[సి—2]	10 పూ 1727
రా+అము	రాము	[సి—2]	10 ఉ.232
రా+అవి	రావి	[సి—5]	10 పూ 498
ర+ఉ+మ్మీ	రమ్మీ	[సి—6]	7-209
ర+ఉ+ందు	రందు	[సి—6]	8-635
రా+అ+వు	రావు	[సి—2]	10 పూ 989

వచ్చు ధాతువునకు రా/ర- అనునవి పపదాంతములు

ప్రాచీనాంధ్రమున క్రియా ప్రాతిపదికలను ఐదు తరగతులుగ విభజించియున్నారు

4 2.3.5 మొదటి తరగతి (CLASS I)

పోతన భాగవతమున గల క్రియా ప్రాతిపదికలలో ఎక్కువభాగము ఈ వర్గానికి చెందినవి వీనిని రెండు అంతర్భాగములుగ విడదీయవచ్చును

[అ . 1. తను, చేయు మొదలగు ద్విస్వర ధాతువులకు, ఎసగు, తొరఁగు మొ॥ త్రిస్వరధాతువులకు కాలభావ బోధక ప్రత్యయ ములు పరములగునపుడు సంధిగత మార్పులు పొందును.

కను+ఇ	కని	[బి విభాగము]	3-971
చేయు+అకు :	చేయకు	[సి విభాగము]	3-35
చను+చున్	చనుచున్	[ఏ విభాగము]	9-224
ఎనగు+అక	ఎనఁగక	[సి విభాగము]	10.ఉ 1062
తొరగు+ఎదు	తొరగెదు	[బి విభాగము]	4-77

ప్రాతిపదిక ప్రత్యయముల ముందు పర్యాయ రూపమైన ప్రాతిపదిక

ప్రాతిపదిక	ఏ విభాగము	బి విభాగము	సి విభాగము
ఇచ్చు	ఇచ్చుచున్	ఇచ్చి	ఇచ్చు
	[1-248]	[2-819]	[1-219]
	ఇచ్చు-	ఇచ్చ్-	ఇచ్చ్-
తిరుగు	తిరుగుచున్	తిరిగి	తిరుగక
	[9-210]	[9-606]	[8-634]
	తిరుగు-	తిరిగ్-	తిరుగ్-

2 యువర్ణాంత రహితమై దీర్ఘాచ్చులేని ఏకస్వర, ద్విస్వర క్రియా ప్రాతిపదికలు ఏ వర్ణముతో ప్రారంభమగు భూత, తద్ధర్మ కాల భావ బోధక ప్రత్యయములు పరమైనపుడు వైకల్పికముగా 'ఇయ్-' ఆగమముగా వచ్చును.

కను	కన్ -ఇయ్-ఎ-న్	:	కనియెన్	10.ఉ.449
కలుగు	కలుగ్-ఇయ్-ఉ	:	కలిగియు	1-278
కొను	కొన్-ఇయ్-ఎ-దు	:	కొనియెదు	10 పూ 820
చను	చన్-ఇయ్-ఎదున్	:	చనియెదున్	1-330
	చన్-ఇయ్-ఎన్		చనియెన్	3-1042

[అ] త్రిస్వర క్రియా ప్రాతిపదికలందు రెండవ వర్ణము మున్నచో సంధి గతమైన మార్పులలో ప్రాతిపదికలు కాలభావ బోధక ప్రత్యయములు పరమగునపుడు మార్పులు పొందును

ప్రత్యయములముందు పర్యాయ రూపతనందిన ప్రాతిపదిక

ప్రాతిపదిక	ఏ విభాగము	బి విభాగము	సి విభాగము
అరుగు .	అరుగుచున్	అరిగెదు	అరుగన్
	[9-568]	[4-488]	[3-661]
	అరుగు	అరిగ్	అరుగ్

4 2 3 6 రెండవ తరగతి (CLASS II)

—చు వర్ణాంత క్రియా ప్రాతిపదికలు ఈ వర్గమునకు చెందినవి

—చు వర్ణాంత క్రియా ప్రాతిపదికలు 'వు'గ మార్పు చెందును.

గెలుచు .	గెలువన్	[సి విభాగము]	10 పూ 706
నేర్చు	నేర్తువు	[ఏ విభాగము]	1-41
కాచు .	కావవు	[సి విభాగము]	3-549

ప్రత్యయముల ముందు పర్యాయ రూపాంత రొందిన ప్రాతిపదిక

ప్రాతిపదిక	ఏ విభాగము	బి విభాగము	సి విభాగము
కాచు .	కాచు	కాచ్	కావ్
గెలుచు	గెలుచు గెలుతు	గెలిచ్	గెలువ్
నేర్చు .	నేర్చు నేర్తు	నేర్చ్	నేర్వ్

విలుచు, విడుచు క్రియాధాతువులకు విధ్యాశీరర్థక ప్రత్యయముగు 'ఉ' [సి-6] పరమైనచో ప్రాతి పదిక చివర ఆదేశముగా వచ్చు 'వ్' వైకల్పిగముగా వచ్చును

విలుచు .	విలు-వ్-అ-డు	విలువడు	9-571
	విలు-వ్-ఉ-ము	విలువుము	9-618,
	విలు-వ్-ఉ	విలువు	10 పూ 946
విడుచు	విడు-వ్-అదు	విడువదు	4-890
	విడు-వ్-అ-ను	విడువను	9-121

నేర్చు ధాతువునకు తంత్యాద్యచ్చులాదిగాగల ప్రత్యయములు పర మగునపుడు [పి-1-5] ప్రాతి పదిక భిన్నముగా నుండును

నేర్చు :	నేర్-అ-రు	నేరరు	10 పు 970
	నేర్-తు-ము	నేర్తుము	3-818
	నేర్-తు-వు	నేర్తువు	1-41

2 -చు/-ఁచు/-ంచు వర్ణాంత ధాతువులు -పు/-ఁపు/-ంపుగా మార్పును పొందును

గడచు	గడప్+	ఉ	[పి-విభాగము]	2-47
తలచు	తలప్+	అన్	[పి-విభాగము]	3-1035
తలంచు	తలంప్+	అ+రు	[పి-విభాగము]	7-126
త్రుంచు	త్రుంప్+	ఉ	[పి-విభాగము]	1-200

3 ధాతువునకు తంత్యాద్యచ్చులాదిగా గల ప్రత్యయములు పరమైనపుడు [పి-విభాగము] ధాతు ప్రాతిపదిక ఎట్టి మార్పును పొందదు

ప్రాతి పదిక	ఏ విభాగము	బి విభాగము	పి విభాగము
మెచ్చు	మెచ్చుచున్	మెచ్చి	మెచ్చక
[శ్లాఘించు]	మెచ్చు-	మెచ్-	మెచ్-

తెలుగున వ్యాకర్తలు ఈ క్రియా ప్రాతిపదికలను రెండు రకములుగా విభజించిరి

సిద్ధచకారము అనగా ధాతువునందే స్వతస్సిద్ధముగా నున్న చ కారము

చూచు 3-101

పిలుచు 3-457

2 ఆగమ చ కారము ఇది క్రియా ప్రాతి పదికకు అదనముగా చేరు ధాత్వీకరణ ప్రత్యయముగాని సకర్మక ధాత్వనుబంధముకాని కావచ్చును సిద్ధ చ కార స్థానమున ఆదేశముగ 'వు' వర్ణము వచ్చును ఆగమ చ కారముతో కూడిన ప్రాతిపదికలకు పశ్చాత్ స్వరములు పరమగునపుడు 'పు' వర్ణము ఆదేశముగ వచ్చును

[అ] అను స్వార సహిత సిద్ధ చ కార ధాతువులకు కంత్యాచ్చులాది గా గల ప్రత్యయములు పరమైన పు వర్ణము ఆదేశముగ వచ్చును.

కలుచు	10 పూ 1725
కలుచన్	3-1005
గదచు	10 ఉ 1121
గదపు	2-47

[ఆ] అరుగుచు, పలుకుచు, మునుకుచు, సలుపుచు మొదలగు రెండవ అంతర్విభాగమునకు చెందిన ప్రాతిపదికాంతమందలి చు వర్ణమునకు కంత్యాచ్చులాదిగాగల ప్రత్యయములు పరమగు నపుడు చు వర్ణ స్థానమున పు వర్ణమాదేశముగ వచ్చినది పీనిని ఆగమ చ వర్ణముగ నిరూపించుట క్లిష్ట సాధ్యము

ఓడు అను అకర్మక ధాతువునకు సకర్మకమున ఓర్చు అయించు అనియు, వారు అను అకర్మక ధాతువునకు సకర్మకమున వార్చు, సంధ్యను పాలించు అనియు వచ్చుచున్నవి పీనికి కంత్యాచ్చులాదిగా గల ప్రత్యయములు పరమైనపుడు ఓర్చ్, -వార్చ్ అని రావలసి యుండగా ఓర్వ్, వార్వ్ అని వచ్చుట వైయాకరణుల యభిప్రాయమునకు విరుద్ధము ఏ అంతర్విభాగమునకు సి- విభాగమునకు చెందిన ప్రత్యయములు పరమైనపుడు పొందు పర్యాయ రూపత గురించి వ్యాకర్తలు ప్రసంగింపలేదు

4 2 3 7 మూడవ తరగతి (CLASS I I)

-యు/-య్యు అంత మందలి క్రియా ప్రాతిపదికలకు సంధిగతమైన మార్పులలో ఒకటి మూడవ సూత్రములు వర్తించును త్రిస్వర క్రియా ప్రాతిపదికల లో 'ఉ వర్ణము రెండవ వర్ణముగాగల ధాతువులిందు లేవు కావున రెండవ సూత్రము వర్తింపదు

ప్రాతిపదిక	ఏ-విభాగము	వి-విభాగము	సి-విభాగము
చేయు	చేయు-	చేస్-	చేయ్-

4.2 3 8 నాలుగవ తరగతి (CLASS IV)

ఈ విభాగమునకు చెందిన ప్రాతిపదికలు చాల తక్కువ.

వీనికి సంధిగతమైన మార్పులలో ఐదవ సూత్రము వర్తించును అను, కను, చను, మను, విను మొ॥ అన్నవి క్రియాప్రాతిపదికలు వీటన ప్రయోగములందు కలవు

చున్, చు, దు, ద్ ప్రత్యయములు పరమైన ముందున్న ప్రాతిపదికలు పర్యాయ ప్రవృత్తిని పొందునపుడు ఉవర్ణములోపించును

అనుచున్	[ఏ-1]	1-55
అనియె	[బి-1]	1-79
అనినన్	[బి-4]	4-715
అందు	[ఏ-6]	10 ఉ 699
అందని	[సి-5]	10 పూ 861

చు ప్రత్యయము పరమగునపుడు ముందున్న ప్రాతిపదిక పర్యాయ ప్రవృత్తిని పొందునపుడు అంత్య ఉ వర్ణము కొన్నిచోట్ల వైకల్పికముగ వచ్చును

అంచు	[ఏ-2]	9 207	అనుచు	[ఏ-2]	4-925
కొంచు	[ఏ-2]	8-189	కొనుచు	[ఏ-2]	4-373

4.2 3.9 ఐదవ తరగతి (CLASS V

క్రియా ప్రాతి పదికలకు ఒకే విధమైన సంధిగత లక్షణములేవి కారణముచే వీనినన్నిటిని శూన్య క్రియలుగా ఈ ఐదవ తరగతిలో చేర్చిరి కనుక ఏ బి సి అను ఈ మూడు రకముల ముందు ఒక్కొక్క క్రియా ప్రాతిపదిక పొందు పర్యాయ రూపములను ప్రత్యేకముగా ఇచ్చుట జరిగినది సులభతరమునకై ఈ ప్రత్యయములకు అంతర్విభజన చేయుట జరిగినది

అకారాది ప్రత్యయములు : సి విభాగమునందలి ప్రత్యయములు [1-5]
వాని పర్యాయ రూపములు [6 సూత్రము

ఇకారాది ప్రత్యయములు
ఎకారాది ప్రత్యయములు | బి విభాగమునకు చెందిన ప్రత్యయములు]

ఉ కారాది ప్రత్యయములు విధ్యర్థకము [సి-6] వాని పర్యాయ రూపము.

1 అగు [అయిపట్టి]

పపదాంశములు . అగు-

అవు-

ఔ-

అయ్యే-

కా-

అమచు	[ఏ-2]	1-34
అగుటమ	[ఏ-6]	4-206
అవుదువు	[ఏ-6]	10 పూ 14 6
ఔదురు	[ఏ-6]	1-267
అయ్యెడవేవి	[బి-5]	7-371
అగునేవి	[సి-6]	3-440
అగవడె	[సి-2]	10 పూ 1299
కాదు	[సి-2]	1-170
కాకుండునె	[సి-4]	2-40

2 ఇచ్చు [సమర్పించు]

పపదాంశములు . ఇచ్చ్, ఇత్, ఇ, ఈ ఇయ్య

ఇచ్చు	[ఏ-5]	1-2 9
ఇచ్చుచు	[ఏ-2]	1-248
ఇత్తుమ	[ఏ-6]	3-804
ఇత్తురె	[ఏ-6]	8-521

3 ఉండు . [నివసించు]

పపదాంశములు ఉండు, ఉండ్, ఉన్,

ఉండు	ఉండు+∅ [ఏ-5]	1-78
ఉండుదురు	. ఉండ్+ఉ+దు+రు [ఏ-6]	1-333
ఉండిరి	: ఉండ్+ఇ+రి [బి-2]	1-217
ఉండి	ఉండ్+ఇ [బి-2]	2-136

ఉండవివాడు ఉండ్+అవి [సి-5] 2-51

ఉండగ . ఉండ్+అగ [సి-2] 10 పూ.994

ఉండనీక . ఉండ్+అన్+ఈక [సి-1] 7-184

4. ఉడుగు : నాశనమగు

సపదాంశములు ఉడుగు, ఉడుప్, ఉడిప్

ఉడుగు+ము ఉడుగుము [ఏ-5] 4-354

ఉడుగు+అ-డు ఉడుగడు [ఏ-5] 4-427

ఉడుగు+ఎ+ము ఉడిగెము [బి-1] 10 పూ 926

ఉడుగు+ఇ ఉడిగి [బి-2] 3-83

ఉడుగు+అడు : ఉడుగడు [సి-2] 7-253

ఉడుగు+అక : ఉడుగక [సి-4] 1-1026

ఉడుప్+అన్ ఉడుపన్ [సి-1] 10 పూ 1531

ఉడుప్+అ . ఉడుప [సి-2] 10 ఉ 177

ఉడుప్+Ø ఉడుపు [సి-6] 4-33

ఉడిప్+ఇన ఉడిపిన [బి-5] 10 ఉ.1135

ఉడుగు క్రియా ప్రాతిపదికకు ఇన, అన్, ప్రత్యయములు పరమైనపుడు ధాత్వంత వర్ణమగు గ కార స్థానమున ప కారము వచ్చును

ఉడుగు+ఇన ఉడిపిన 10 ఉ 1138

ఉడుగు+అన్ ఉడుపన్ 10 పూ 1531

ఉడుగు+Ø ఉడుపు 4-33

5 ఎఱుఁగు : తెలిసికొను

పపదాంశములు ఎఱుగ్, ఎఱిగ్,

ఎఱుగ్+అ · ఎఱుగ 1-178 [ఎ-5]

ఎఱుగ్+ఉన్ ఎఱుగున్ [ఎ-5] 9-617

ఎఱిగ్+ఎదు ఎఱిగెదు [బి-5] 1-99

ఎఱిగ్+ఇ ఎఱిగి [బి-2] 9-471

ఎఱుగ్+అము ఎఱుగము [సి-2] 1-251

ఎఱుగు అను క్రియా ప్రాతిపదికకు ఇ, ఎడు ప్రత్యయములు పరములగు నపుడు మూరచ్చుల ధాతువు మధ్యగత వర్ణమందలి ఉత్వము లోపించి దానిస్థానమున ఇత్వము వచ్చును

ఎఱుగు+ఇ · ఎఱిగి [బి-2] 9-471

ఎఱుగు+ఎడు ఎఱిగెడు [బి-5] 1-99

6 కలుగు/కల్గు . [పొందు, లభించు]

పదాంశములు కలుగు, కలుగ్, కలిగ్, కల్గ్, కలగ్

కలుగు+Ø · కలుగు [ఎ-5] 4-174

కలుగ్+అ+దు : కలుగదు [సి-2] 3-320

కలిగ్+ఎన్ కలిగెన్ [బి-1] 4-238

కలిగ్+ఇ · కలిగి [బి-2] 3-138

కల్గ్+అవి కల్గవి [సి-5] 7-385

కల్గ్+ఇ కల్గి [బి-2] 4-136

7 కొలుచు : పూజించు, ఆరాధించు

వ పదాంశములు కొలుచు, కొల్చ్, కొలువ్

కొలుచు+దు+రు . కొలుచుదురు [ఏ-6] 10 పూ 073

కొల్చ్+ఇ : కొల్చి [బి-2] 3-184

కొలువ్+అ+రు · కొలువరు [సి-2] 10 పూ 1073

8 చను . వెళ్లు

పదాంశములు చన్

చన్+ఇ . చని [బి-2] 1-227

చను+చున్ చనుచున్ [ఎ-1] 3-161

9 చచ్చు . గతించు

పదాంశములు · చచ్చ్, చచ్చు

చచ్చ్+ఇన చచ్చిన [బి-2] 1-100

చచ్చ్+ఇ . చచ్చి [బి-2] 1-281

చచ్చు+చున్ చచ్చుచున్ [ఎ-1] 4-48

చచ్చు+ఎదము చచ్చెదము [బి-5] 10 పూ 1754

10 _ చొచ్చు : బలవంతముగా ప్రవేశించు

- పదాంశములు చొచ్చు చొచ్చ్ చొత్

చొచ్చు+చున్ చొచ్చుచున్ [ఏ-1] 4-264
చొచ్చ్+ఇనన్ చొచ్చినన్ [బి-4] 10 పూ 1524
చొచ్చ్+ఇ చొచ్చి [బి-2] 4-261
చొచ్చ్+ఎదము చొచ్చెదము [బి-5] 10 పూ 830
చొత్+ను చొత్తును [ఎ-6] 10 ఉ 976

11 తొలఁగు ప్రక్కకు వెళ్ళు

పదాంశము తొంగ్

తొలఁగు+Ø [ఎ-5] 4-213 తొలఁగు
తొలఁగు+ఎ [బి-1] 10 ఉ 187 తొలఁగె
తొలఁగు+ఇ . బి-2] 1-66 తొలఁగి
తొలఁగు+అక [పి-4] 10 పూ 377 తొలఁగక

12 తెచ్చు తీసికొనివచ్చు

పదాంశములు తెచ్చు-, తెచ్చ్-, తెత్-

తెచ్చు+చున్ : తెచ్చుచున్ [ఎ-1] 4-251
తెచ్చ్+ఇ . తెచ్చి [బి-2] 10 ఉ 45
తెచ్చ్+ఎ తెచ్చె [బి-1] 1-79
తెచ్చ్+ఎద తెచ్చెద [బి-5] 10 పూ 1715
తెత్+ు · తెత్తు [ఎ-6] 8-521

13 నడచు

పదాంశములు నడచు-, నడచ్-, నడిచ్-, నడత్- నడవ్
నడవ్-,

నడచు+చున్ నడచుచున్ [ఏ-1] 8-411
నడచ్+ఎన్ నడచెన్ [బి-1] 10 పూ 232
నడిచ్+ఎన్ నడిచెన్ [బి-1] 9-158
నడత్+ఉరె : నడతురె [ఎ-6] 8-467

నడవ్+ఉ+పు నడతుపు [ఎ-6] 1-147
నడవ్+ఉ+దు నడపుదు [ఎ-6] -85
నడవ్+అ+రు నడవరు [సి-2] 1-332

14 పోవు వెళ్ళు

వ పదాంశములు · పోవు-/ పోవ్-/ పోయ్-/ పొ-/ పో-
పోవు+∅ పోవు ఎ-5] 2-8
పోవ్+అ+దు పోవదు [సి-2] 1-126
పోవ్+అన్ పోవన్ [సి-] 10 పూ 1139
పోవ్+అక పోవక [సి-4] 10 ఉ 965
పోయ్+ఎది పోయెది [బి-5] 1-128
పోయ్+ఎదు పోయెదు [బి-5] 1-138
పోయ్+ఎద+ము పోయెదము [బి-5] 10 పూ 329
పో+ముï పొముï [సి-6] 2-160
పో+అక పోక [సి-4] 1-18

15 వడు

వ పదాంశములు : వడు-/ వడ్-
వడు+దు+రు వడుదురు [ఎ-6] 1-397
వడు+చున్ · వడుచున్ (వి-1) 1ι ఉ 541
వడ్+ఇ వడి (బి-2) 4-183
వడ్+అక వడక (సి-4) 10 పూ 1756
వడ్+ఇతి+రి వడితిరి (బి-1) 10 పూ 403

16 ్రమొగ్గు ఒక వైపుకు వంగు

వ పదాంశము ్రమొగ్గు-/ ్రమొగ్గ్-
్రమొగ్గు+దు+రో ్రమొగ్గుదురో (ఎ 6) 10 పూ 1214
్రమొగ్గ్+ఇ . ్రమొగ్గి (బి-2 10.పూ 13 8
మొగ్గ్+ఇన ్రమొగ్గిన (బి-3) 8-334
్రమొగ్గ్+అక ్రమొగ్గక (సి-4) 10 పూ 1318

17 లేచు   నిలబడు

స పదాంశములు · లేచు-/ లేచ్-/ లేవ్-/ లే-

లేచు+చు   లేచుచు (ఎ-2) 2-986

లేచ్+ఇ   లేచి (బి-2) 10 పూ 805

లేవ్+ఉ   లేవు సి-6) 10 పూ.1614

లే+∅+చు   లేచు (సి-6) 10 పూ 85

18 వచ్చు ·   సమీపించు

సపదాంశములు . వచ్చు-/వచ్చ్-/వత్-/ర-/రా-

వచ్చు+చున్	వచ్చుచున్	[ఏ-1]	1-148
వచ్చ్+ఇ+రి	వచ్చిరి	[బి-2]	1-246
వచ్చ్+ఇతిన్.	వచ్చితివ్	[బి-1]	10.పూ 1622
వచ్చ్+ఎదన్	వచ్చెదన్	[బి-5]	10 పూ 1706
వత్+తు+వు	వత్తువు	[ఏ-6]	3-300
వత్+తు+రు	వత్తురు	[ఏ-6]	7-30
వత్+తు+న్	వత్తున్	[ఏ-6]	10 పూ 1436
ర+ఉ+మ్ము	రమ్ము	[సి-6]	7-209
రా+∅+దు	రాదు	[సి-2]	2-37
రా+∅+వు :	రావు	[సి-2]	10 పూ 989
రా+∅+దు	రాదు	[సి-2]	1-236

19 వెడలు :   వెళ్లు

సపదాంశములు   వెడల్-

వెడల్+ఎదు	వెడలెదు	[బి-5]	10 ఉ 237
వెడల్+ఇ	వెడలి	[బి-2]	4-694
వెడల్+ఎ	వెడలె	[బి-1]	1-234
వెడల్+అన్ :	వెడలన్	[సి-1]	4-822
వెడల్+అ+దు	వెడలదు	[సి-2]	10 పూ 323
వెడల్+అన్	వెడలక	[సి-4]	10 పూ 480

20   వెదకు :   అన్వేషించు

సపదాంశములు వెదకు-/ వెదక్-

వెదకు+ఆ .	వెదకు	[ఏ-5]	10 హూ 567
వెదక్+ఇ	వెదకి	[బి-2]	7-3
వెదక్+ఎ+ను	వెదకెను	[బి-1]	10 హూ 505
వెదక్+ఎరు	వెదకెరు	[బి-5]	4-751
వెదక్+అన్ .	వెదకన్	[సి-1]	4-235

పై ఉదాహరణములన్నియు ఇంచుమించుగా కొన్ని తప్ప చు/చ్చు అంతమైన కొలుచు, పదుచు, లేచు, ఇచ్చు, చచ్చు చొచ్చు, తెచ్చు, వచ్చు క్రియా ప్రాతిపదికలు రెండవవర్గమున చేరిన ధాతువులందలి ఏ, బి విభాగ ప్రత్యయముల ముందు పొందిన రూప సిద్ధికంటె భిన్నమైనవి కావు ఇవి 'సి' విభాగ ప్రత్యయముల ముందు భిన్నమైన పర్యాయ రూపములను పొందినవి

4.30 సంశ్లిష్ట ధాతువులు (COMPLEX VERBAL ROOTS)

ధాతువు అనగా మూలము లేక ప్రాథమికము ప్రత్యయ సహితములైన రూపములన్నియు ధాతువు నుండి కలుగును ధాతువుల నుండియే భాషయంతయు కల్గినదని శాబ్దజ్ఞులయూహ శబ్దజాలములో అనేకములను క్రియార్థకములైన ధాతువుల నుండి కల్పింపవచ్చును కొన్నిటికి వీలు పడదు భాషయందలి ప్రాచీన మూల రూపములను ధాతువులని వ్యవహరింపవచ్చును అవి క్రియార్థములుగా నుండనక్కరలేదు నామములుగా, విశేషణములుగా ఉండవచ్చును ఉదాహరణమునకు వెలుగు, వెల్లి, వెలయు మొదలగు రూపములలో 'వెల్' అనునది సమానాంశము.

క్రియా ప్రాతిపదికకు అనుబంధముగ స్వతంత్రతలేని BOUND) ప్రత్యయము చేరుటవలన సంశ్లిష్ట ధాతువులేర్పడును -ఇంచు, -ఇలు, -ఇల్లు, అను ప్రత్యయములు క్రియా ప్రాతిపదికాంతమున చేరి సంశ్లిష్ట ధాతువు లేర్పడును

- ఇంచు చేరుటచే ఏర్పడిన ధాతురూపములు సకర్మక, అకర్మకములుగా నుండును

- ఇలు చేరగా ఏర్పడిన ధాతురూపములు సకర్మక, అకర్మకము లుగా నుండును

- ఇల్లు చేరగా ఏర్పడిన ధాతురూపములు సర్వత్ర అకర్మకము లుగా నుండును

4 3 1 - ఇంచు ప్రత్యయము తెలుగునందు ధాతువులను ఏర్పరచును ఇది అచ్చిక శబ్దములందు, తత్సమ శబ్దములందు వచ్చును

అచ్చిక శబ్దములందు అరగించు 1-369
అదరించు 8-275

మొదలగు రూపములు గలవు

తత్సమములందు అనుగ్రహించు 1-289
అపేక్షించు 2-269 మొదలగునవి కలవు

వీనిలో ఎక్కువ భాగము నామములను ధాతువులుగా చేయుటకు -ఇంచు ప్రత్యయము వచ్చుచున్నది కనుక నామములకు -ఇంచు చేరుటచే ధాతువు లేర్పడుచున్నవి సంస్కృతమున నామములకీ పద్ధతి వర్తించును ఇది సహజ ప్రక్రియ తెలుగున ధాతురూపములకు కూడ -ఇంచు ప్రత్యయము చేర్చినట్లు కన్పించును

-ఇల్లు ధాతువు లేర్పరచు ప్రత్యయముగా (VERBALIZING SUFFIX) ప్రాచీన కాలమున ఉండి యుండవచ్చును రాను రాను కాలానుగుణముగా, భాషానుగుణముగా తొలగింపబడి దాని స్థానము -ఇంచు ప్రత్యయము ఆక్రమించి యుండును -ఇల్లుతో క్రొత్తధాతువుల సృష్టించుట కష్టము [1] సంశ్లిష్ట ధాతువులను అచ్చిక సంశ్లిష్ట ధాతువులు, తత్సమ సంశ్లిష్ట ధాతువులని రెండు రకములుగా విభజింపవచ్చును

4.3.2 అచ్చిక సంశ్లిష్ట ధాతువులు

పోతన భాగవతమునగల అచ్చిక సంశ్లిష్ట ధాతువులీ క్రింద చూపబడినవి

1 నేతి అనంత రామశాస్త్రి, శ్రీనాథ భాషా పరిశీలన, పు.253

1 క్రియా ప్రాతిపదికతో చేరి కొన్ని రూపములు అచ్చిక సంశ్లిష్ట ధాతువులుగా మారుచున్నవి

అదరించు [< అదరు+ఇంచు] భీతిల్లజేయు 0 ఉ 408
ఉఱుకించు [< ఉఱుకు+ఇంచు] వడగెత్తించు 10 పూ 317
తోలించు [< తోలు+ఇంచు] వెళ్లునట్లుచేయు -114

2 కొన్నిచోట్ల అచ్చిక సంశ్లిష్ట ధాతువులు ఆగమ, ఆదేశములకు గురియగుచున్నవి

ఇప్పించు [< ఇచ్చు+ఇంచు] ఇచ్చునట్లుచేయు 1- 76
తెప్పించు [< తెచ్చు+ఇంచు] తెచ్చునట్లుచేయు 0 పూ 1425
వప్పించు [< వచ్చు+ఇంచు] వచ్చునట్లు చేయు 10 ఉ 281

3 పోతన ప్రయోగములు కొన్ని తమిళ, కన్నడ భాషలకు సాదృశ్యములుగ గలవు

తమిళము	కన్నడము	తెలుగు
అగలు	అగలిసు	అగలించు 10 ఉ 541
అదరు	అదరిసు	అదరించు [భయపడు] 10 ఉ 408
అఱుక్కు	అఱుకిసు	అఱకించు [పూయించు] 9-320
ఆరు	అరగిసు	ఆరగించు [తిను] -369
అలు	ఆలిసు	ఆలకించు [విను] 10 పూ 408

కన్నడ భాషతో మాత్రము సాదృశ్యము కలది

ఒడిగిసు	ఉడుగించు [అణచు] 1-364
ఎదిరిసు	ఎదిరించు [పోరాడు] 3 681
కదలిసు	కదలించు [కదలు] 8- 83
కుప్పిసు	కుప్పించు [దుముకు] 3-637
గెంటిసు	గెంటించు [నెట్టు] 1-359
తాటిసు	తాటించు 3-637

పోతన తనకంటె పూర్వులు ప్రయోగించని -ఇంచు చేరిన కొన్ని అచ్చిక సంశ్లిష్ట ధాతువులను ప్రయోగించెను

ఊకించు 10.ఉ 803
పాలించు 9-462
కుయ్యాలించు 10 పూ 741
కరాళించు 10 పూ 1196
కళవళించు 3-161
కికురించు 10 పూ 458
కొప్పరించు 3-413
ప్రక్కలించు (భాగములుచేయు) 8-351

5 పోతన భాగవతమున అమూర్త పదార్థ బోధక నామముల మీద -ఇలు, ఇల్లు చేరునపుడు ఆగమాదేశములు వచ్చును

వల్లటిలు (<వల్లటము+ఇలు) క్షీణించు 1-119
పిక్కటిలు (<పిక్కటము+ఇల్లు) విందు 10 పూ 1734
పెల్లగిలు (<పెల్లగము+ఇలు) పెకలించు 8-206
బెగ్గడిలు (<బెగ్గడము+ఇలు) -182
బెగ్గిలు (<బెగ్గలము+ఇలు) భయమొందు 1-305
మ్రుచ్చిలు (<మ్రుచ్చు+ఇలు) 10 పూ 166

తల్లడిల్లు (<తల్లడము+ఇల్లు) ప్రకాశించు 3-535
దుట్టగిల్లు (<దట్టగము+ఇల్లు) 10 ఉ 455
వల్లటిల్లు (<వల్లటము+ఇల్లు) తక్కువగు 9-142
వవ్వటిల్లు (<వవ్వటము+ఇల్లు) 0 పూ 670
పాటిల్లు (<పాటము+ఇల్లు) పుట్టు 4-92
పెల్లగిల్లు (<పెల్లగము+ఇల్లు) పెకలించు 10 పూ.1135
బెగ్గడిల్లు (<బెగ్గడము+ఇల్లు) 1-182
వాటిల్లు (<వాటము+ఇల్లు) కలుగు 3-700

6 మూల ధాతువును విడదీసి చూపుటకు వీలులేని రూపము పోతనలో గలదు మూలధాతువు క్రమముగా మార్పునొంది ప్రత్యయముతో సంశ్లిష్టతను పొందియుండును

నివ్వటిలు విజృంభించు, నెరవేరు 10 పూ 1083

7. పోతన ప్రయోగమునగల క్రియా ప్రాతిపదిక తద్భవముగా నిలిచి యున్నది

ఉత్పతిల్లు [<ప్రా ఉప్పత్త>సం: ఉత్పద్] కలుగు 10 ఉ 533

4 3 3. తత్సమ సంశ్లిష్ట ధాతువులు

– ఇంచు అనునది తత్సమ ధాతునిష్పాదకము సంస్కృత ధాతు జన్యములైన నామములపై కూడ క్వాచిత్కముగా ఇంచు చేరవచ్చునని సూరి సూచించెను నామ పదములపై కూడ -ఇంచు చేరి తత్సమ ధాతువులు సిద్ధించుచున్నవని ప్రయోగముల వలన తెలియుచున్నది చిన్నయ సూరి మతి, స్తుతి శయన మొదలగు కృదంతములపై మాత్రమే 'ఇంచు' చేర్చి మతించు, స్తుతించు శయనించు మొదలగు తత్సమ ధాతు నిష్పత్తిని ప్రతిపాదించెను.

కాని చిన్నయ ప్రయోగములలో 'ఇంచు'చేరి తత్సమ ధాతువులుగా ఏర్పడిన నామములు కూడ గలవు దుఃఖ, ఉపమ, నిశ్చయ, పటువర, కరుణ మొదలగు సహజ నామములపై 'ఇంచు' చేరుటచే

దుఃఖ+ఇంచు దుఃఖించు ఆది 2-44
ఉపమ+ఇంచు ఉపమించు ఆది 2-114
నిశ్చయ+ఇంచు నిశ్చయించు సభా 1-170
పటువర+ఇంచు పటువరించు సభా 1-189
కరుణ+ఇంచు · కరుణించు అరణ్య 1-142
అని వచ్చిన రూపములు చిన్నయలో కలవు

తత్సమ సంశ్లిష్ట ధాతువులను క్రియా ధాతువులు, నామధాతువులని రెండు విధములుగ విభజింపవచ్చును

4 3.3.1 తత్సమ క్రియా ధాతువులు

క్రియా ప్రాతిపదికలపై -ఇంచు చేరుటచే క్రియాధాతువు లేర్పడును.

పోతన భాగవత ప్రయోగములు

అర్పించు	1-255
కృశించు	10 ఉ 431

వరించు	7-334
భక్షించు	4-233
రక్షించు	3-24
యజించు	4-233
వసించు	2-31
శపించు	9-237
హసించు	10 ఉ 676

4 3 3.2 తత్సమ నామ ధాతువులు

సంస్కృత నామములపై - ఇంచు చేరుట వలన తత్సమ నామ ధాతువు లేర్పడును

కాంక్షించు	10 పూ 1431
కీర్తించు	4-385
నుతించు	8-5 2
లజ్జించు	10 ఉ 335
చేష్టించు	1-443
పురాణించు	1-7
మానసించు	8-488

పురాణించు అనెడు ప్రయోగము శ్రీనాధ, నన్నయలలో కవ్పింపదు లజ్జించు, చేష్టించు అను తత్సమ నామ ధాతువులను శ్రీనాధుడు ప్రయోగించెను

లజ్జించు	శృ నై 2-90
చేష్టించు	హర 4-7

4 3 3 3 ఇ, ఉ, ఋకారాంతములైన సంస్కృత ధాతువులపై 'అ' ప్రత్యయము చేరుటచే ఏర్పడు కృదంతరూపముపై -ఇంచు చేరగా తత్సమ సంశ్లిష్ట ధాతువు లేర్పడును

జి > జే > జయ్+అ=జయ+ఇంచు . జయించు

ఇందు 'అ' ప్రత్యయము చేరుటచే గుణాది సంధులు వచ్చి ఏర్పడిన కృదంతములపై -ఇంచు చేరినది 'జయ' మొదలగు కృదంతములు,

నామములుగ తెలుగులో ప్రవేశించిన పిదప 'ఇంచు'ను అంతములో గ్రహించి తద్ధాతువులయినవని తలంచుట సమంజసము

ఇ ఉ, ఋ అంతధాతుజన్యములగు నామములపై గాక కేవల ధాతువులకు 'ఇంచు'ను మూరి విధించి ధాతువులోని స్వరములగు ఇ, ఉ, ఋ అను వానికి క్రమముగ 'అయ్, అవ్, అర్ అనునవి ఆదేశములగునని[2] ఇ, ఉ, ఋల కింపక్క పరంబగునప్పుడయు గ వు గరుక్కులగునని నిర్దేశించెను ఇక్కడ జి+ఇంచు జయ్ ఇంచు జయించు అను రూప నిష్పత్తి సంస్కృత నామములకు గాక ధాతువునకు ఇంచు చేరుచున్నది అప్పుడు ఇ అయ్ ఉ అవ్ ఋ అర్గ మారునని తలంపవచ్చును. ఇది సబబు-దని సూరియే పరోక్షముగ అంగీకరించెను 'మతి'కి 'ఇంచు' పరమైనగాగ అందలి ఇ అయ్ గా మారినదని[3] నిర్ణనామంబులకయు గాగమంబు గలుగదని' స్పష్టము చేసెను 'జి+ఇంచు' అన్నప్పుడు ఈ విశేషము సమన్వయము చేయదగును నామములపై గల ధాతువులు విన్నన్నములైనవని తలంపవచ్చును జిన్నయ అని కృదంతముగ తయారై పిదప ఇంచును గ్రహించి జయ+ఇంచు జయించు ఏర్పడి యుండును దీని కపవాదిగా గుర్తింపదగినది నిర్జి+ఇంచు నిర్జించు ఇందులో 'నిర్' ఉపసర్గ 'జి' ధాతువు దీనిపై ఏ ప్రత్యయము చేరకయే 'ఇంచు' చేరి 'నిర్జి చు' అయినది ఈ ఒక్క ఉదాహరణములో మాత్రమే సంస్కృత ధాతువుపై నేరుగా 'ఇంచు' చేసినట్లు గుర్తింపవచ్చును సంస్కృత నామములపై -ఇంచు చేరుట సామాన్యలక్షణము నిర్జించు దీని కపవాదము

అ 'జి' ధాతువు 'నిర్' అనెడు ఉపసర్గతో కలిసివచ్చినపుడు 'అయ్' ఆగమము రాదు

నిర్+జి+ఇంచు నిర్జించు 3-62

ఉపసర్గలతో కూడిన ఇతర ధాతువులతో కలిసి వచ్చినపుడు అయ్, అవ్, అర్ అనునవి వచ్చును

---

2 బా. వ్యా క్రియా 64

3 బా వ్యా క్రియా 65

అను-నీ-ఇంచు 7 అను-నయ్-ఇంచు : అనునయించు 10 ఉ 244
అప-నీ-ఇంచు>అప-నయ్ ఇంచు : అపనయించు 3-1001
నిర్-నీ-ఇంచు 7 నిర్-నయ్-ఇంచు నిర్ణయించు 7-435
అను-భూ-ఇంచు 7 అను-భవ్-ఇంచు అనుభవించు 3-980
ప్ర-భూ-ఇంచు 7 ప్ర-భవ్-ఇంచు . ప్రభవించు 1-440
అను-సృ ఇంచు>అను-సర్-ఇంచు అనుసరించు 2-269
అవ-తౄ-ఇంచు>అవ-తర్-ఇంచు అవతరించు 2-155

ఆ ఇ, ఋ వర్ణాంత ధాతువులకు -ఇంచు పరమగునపుడు అయ్, అర్లు వరుసగా వచ్చును

జి-ఇంచు>జయ్+ఇంచు జయించు 2-27
స్మృ-ఇంచు>స్మర్+ఇంచు స్మరించు 7-204
హృ-ఇంచు>హర్+ఇంచు హరించు 1-294

2 'యు' లేదా తదాదేశమైన 'అన' ప్రత్యయాంతములపై -ఇంచు చేరిన తత్సమ ధాతువులు పోతనలో కలవు

గమ్+అన+ఇంచు గమనించు 7-426
ఇట్టి ప్రయోగమే శ్రీనాథునిలోను కలదు
యజ్+అన+ఇంచు యజనించు భీమ 5-64
దృష్టి, సమాప్తి అను ఇన్నంతములపై ఇంచు చేరుటచే వచ్చిన
దృష్టించు శృం నై 7-160
సమాప్తించు హర 6-70

అను ప్రయోగములను శ్రీనాథుడు, తరువాత కవులు వాడిరి 'అన్న' ప్రత్యయాంతములపై -ఇంచు చేరుట వలన కల్గిన తత్సమ రూపములు నన్నయలో కనిపించుట లేదు

3 [4]ఉపధస్థానమున లఘు వున్న సంస్కృత ధాతువులకు -ఇంచు పరమైనచో గుణము వచ్చునని సూరి సూత్రీకరించెను ఇ, ఉ, ఋలు లఘువులు కావున

4 బా వ్యా క్రియా. 66

ఛిద్ ౼ ఛేద్+ఇంచు . ఛేదించు

పుష్ ౼ పోష్+ఇంచు పోషించు

హృష్ ౼ హర్ష్+ఇంచు హర్షించు అనునవి సూరి తెలిపిన యుదాహరణములు కాని ఛిద్ నుండి ఛేద

పుష్ నుండి పోష

హృష్ నుండి హర్ష అందు 'అ' ప్రత్యయము చేరుటవలన నామము లేర్పడును వాటిపై -ఇంచు చేరుటచే ఛేదించు, పోషించు, హర్షించు అను తత్సమ రూపములైన వనుట సమంజసముగా నుండును సంస్కృత ధాతుజన్యములైన నామములపై -ఇంచు చేరుటచే ఉద్భవించిన తత్సమ ధాతువులు పోతన భాషలో ప్రయుక్తములైనవి క్రింద చూపబడినవి

క్రుధ్+అ . క్రోధ్+అ క్రోధ+ఇంచు క్రోధించు 4-115

ముద్+అ మోద్+అ మోద+ఇంచు మోదించు 2-215

యుజ్+అ యోజ్+అ . యోజ+ఇంచు యోజించు 3-921

రుష్+అ : రోష్+అ . రోష+ఇంచు రోషించు 4-115

రుధ్+అ రోధ్+అ రోధ+ఇంచు రోధించు 10 - 281

హృష్+అ హర్ష్=అ హర్ష+ఇంచు : హర్షించు 3-567

గ్రహ్ తర్జ్, భర్జ్ మొదలగు ధాతువులు 'అ' అను ప్రత్యయము చేరుటచే వానియందు ఏ విధమైన మార్పులేక గ్రహ, తర్జ, భర్జ అను కృదంత రూపము లేర్పడును

పోతన వాడిన ప్రయోగములు

గ్రహ్+అ+ఇంచు గ్రహ+ఇంచు గ్రహించు 4-494

తర్జ్+అ+ఇంచు తర్జ+ఇంచు తర్జించు 7-277

భర్జ్+అ+ఇంచు భర్జ+ఇంచు భర్జించు 9-454

5 కొన్ని తత్సమ ధాతువులకు -ఇల్లు ప్రత్యయము చేరునపుడు రేఫాగమము వచ్చును

తేజ్+అ+ఇల్లు తేజ+ర్+ఉ ఇల్లు తేజరిల్లు 3-89

6 'సృజ్' ధాతువునకు -ఇంచు చేరునపుడు గుణమురాదు

సృజ్+అ+ఇంచు సృజ+ఇంచు సృజించు

' మహాభూత పంచక యోగమున మేనులను
పురములు సృజించి 2-68

'సృజ్' ధాతువునకు ముందు 'వి' అను ఉపసర్గ చేరుటచే 'సృజ్' గుణమును పొంది 'సర్జ్'గా మారును

వి+సృజ్+అ+ఇంచు . విసర్జ్+అ+ఇంచు విసర్జ+ఇంచు
విసర్జించు [విడుచు] 10 పూ 1641

హరిహయుండ ధ్వర హయ హరణార్థమై మించికై కొని
విసర్జించినట్టి 4-524

7. 'ఇష్' ధాతువుపై -ఇంచు ప్రత్యయము చేరగా మార్పులకు లోనగును 'ఇష్' ధాతువుపై 'ఇంచు' చేరి 'ఇషించు' రూపము వచ్చుటలేదు దీని నుండి 'ఇచ్ఛ' అను కృదంత రూపమేర్పడించుచున్నది దీనికి ఇచు చేరుటచే ఇచ్ఛించు అను తత్సమ ధాతురూపమునకు తెలుగు కావ్యములలో ప్రచుర ప్రయోగము గలదు భాగవతమున పోతన అనేక తావులందు ఈ ధాతురూపము ను ప్రయోగించెను

ఇష్+ఇంచు ఇచ్ఛ+అ+ఇంచు ఇచ్ఛించు 1-124

'ఇచ్ఛయించు' అను రూపము కూడ భాగవతమున కలదు దీనిలో 'ఇచ్ఛ' అను కృదంత రూపము నిలిచి యున్నది

8 కొన్ని సంస్కృత ధాతువులకు '-ఇంచు' పరమగునప్పుడు 'ఇయ్' ఆగమముగా వచ్చును

ఘటించు	4-303	ఘటియించు	4-686
చరించు	3-906	చరియించు	4-751
జనించు	9-8	జనియించు	10 ఉ 1071
తరించు	4-284	తరియించు	3-16
ధరించు	3- 9	ధరియించు	9-291
మథించు	1-2 6	మథియించు	4-460

పఠించు	7-134	పఠియించు	3-222
ఫలించు	10 పూ 1734	ఫలియించు	3-829
భజించు	2-39	భజియించు	3-51
భుజించు	4-401	భుజియించు	9-644
రమించు	3-154	రమియించు	3-441
లిఖించు	10 ఉ 370	లిఖియించు	10 ఉ 345
వధించు	9-203	వధియించు	10 పూ 1037
వసించు	8-111	వసియించు	2-163
సుఖించు	3-52	సుఖియించు	3-257
స్పృశించు	2-68	స్పృశియించు	3-233
స్తుతించు	3-544	స్తుతియించు	1-227
హరించు	4-276	హరియించు	10 పూ 23

'ఇయ్' ఆగమముగా రాని రూపములు :

కృశ్+ఇంచు :	కృశించు	1-422
	గ్రహించు	2-56
	తపించు	10 ఉ 886
	దహించు	1-272
	దు ఖించు	4-961
	నటించు	1-192
	నిర్జించు	3 62
	లభించు	3-440
	వహించు	1-100

9 ఒకటి, రెండు ఉపసర్గలతో కూడి తత్సమ ధాతువులు -ఇంచు ప్రత్యయము పరముగా గల ప్రయోగములు పోతన యందు కన్పించును

ఒక ఉపసర్గ .

అను+గమ్+ఇంచు	. అనుగమించు	10 ఉ 396
అను+భూ+ఇంచు	అనుభవించు	10 ఉ 994
అభి+అర్థ్+ఇంచు	అభ్యర్థించు	10 ఉ 611
ఉత్+పాట్+ఇంచు	ఉత్పాటించు	10 ఉ 159
నిర్+ఈక్ష్+ఇంచు	నిరీక్షించు	10 పూ 1434
ప్ర+దీప్+ఇంచు	ప్రదీపించు	8-188
ప్ర + భూ+ఇంచు	ప్రభవించు	10 పూ 138
ప్ర + వర్త్+ఇంచు	ప్రవర్తించు	10 ఉ 1222
ప్ర + సృ+ఇంచు .	ప్రసరించు	10 పూ 177
వి + తర్క్+ఇంచు	వితర్కించు	10 పూ 1726
వి + సృజ్+ఇంచు	విసర్జించు	3-721
సమ్ + స్కృ+ఇంచు	సంస్కరించు	3-832

రెండు ఉప సర్గలు

ఆ + నిర్ + భూ + ఇంచు	ఆవిర్భవించు	9-722
వి + నిర్ + గమ్ + ఇంచు .	వినిర్గమించు	3-760

10. 'అధః కరించు' 10 పూ.1159 అను ప్రయోగము పోతనలో ఒక కొత్తదనమును ప్రస్ఫుటము చేయుచున్నది.

అట్లే మరికొన్ని ధాతువులు ·

ఆహారించు	8-202	పెంపగగించు	4-136
ఉద్ధాడించు	8-47	ప్రచ్ఛాదించు	10 పూ 1665
కళవళించు	3-161	ప్రముచ్చలించు	8-100
గురించు	8-391	విడంబించు	1-191
చవ్వించు	10 పూ 358	విన్యసించు	2-54
		సంస్థాపించు	2-198

11. 'నిరీక్షించు' అనగా చూచు అర్థము

అతి చిర కాల సమాగత సతవి నిరీక్షించి వృష్ణి యాదవ భోజ ప్రతతులు నెదురేగి 10 ఉ.1061

అధునిక కాలమున వీక్షించు అనగా ఎదురుచూచు అనెడు అర్థమున ప్రయుక్త మగుచున్నది

12 పోతన భాగవతమున వాడిన క్రొత్త సంస్కృత ధాతువులు ఇతరులు ప్రయోగింపనివి

వవించు 4-723 ?

కవకించు 10 పూ 1220 ?

440 సంయుక్త ధాతువులు

(COMPOUND VERBS)

రెండు లేక అంత కంటె అధికముగా క్రియా ప్రాతిపదికలు కలిసి సంయుక్త ధాతువులుగా ఏర్పడును భాషలో శబ్ద జాలమును నిర్మించు పద్ధతి ఇదియే క్రియా ప్రాతిపదిక, అన్నంత క్త్వార్థక, విశేష్య, విశేషణ, ధ్వన్యనుకరణ శబ్ద, అవ్యయములకు అదనముగా ఒకటి లేక రెండు అనుబంధ క్రియలు చేర్పగా సంయుక్త ధాతువులు వచ్చును ఈ ధాతువులు సాధారణముగా విలక్షణార్థమును కలిగియుండును వీనిని జాతీయములుగా, ప్రయోగార్హమైన సంయుక్త క్రియా ప్రాతి పదికలుగా స్వీకరింపవచ్చును వీనిని మూడు భాగములుగా వర్గీకరింప వచ్చును

1 ధాతు పల్లవములు క్రియా ప్రాతిపదిక, అన్నంత, క్త్వార్థక రూపములు

2 నామ పల్లవములు : విశేష్య, విశేషణ రూపములు

3 ఇతరములు : ధ్వన్యనుకరణ, అవ్యయ రూపములు

4411 ధాతు పల్లవములు క్రియా ప్రాతిపదిక అన్నంత, క్త్వార్థక రూపములు

మొదటి పదము క్రియా ప్రాతి పదికగా, రెండవ అంశము ధాతువుగా నుండి విలక్షణమైన యర్థమును బోధించు పదములకలయిక ధాతు పల్లవమందురు.

1 క్రియా ప్రాతిపదిక రూపములు :

అడు	తమమాడు	2-165
అరు	ఒప్పారు	1-83
కొను	ఈడ్చుకొను	10 పూ 400
	పుచ్చుకొను	10 ఉ 144
కొలుపు	వీడు కొలుపు	10 పూ.1164
తన్ను	కూలదన్ను	10 పూ 930
	అరుగుదెంచు	10 ఉ.2 8
తెంచు	ఏగుదెంచు	10 పూ 124
తేరు	అరుగుదేరు	3-523
త్రొక్కు	పెడత్రొక్కు	10 పూ 931
నేర్చు	కావనేర్చు	9-64
	చేరనేర్చు	10 పూ 990
పఱచు	చిక్కువఱచు	10 ఉ 10
మఱచు	ఆడమఱచు	7-122
	చూడమఱచు	7-122
వచ్చు	చేరవచ్చు	10 పూ 1533
వలయు	చేయవలయు	7-416
వైచు	: ఎగురవైచు	8-399

2 అన్నంత రూపములు :

కలుగు	చేర గలుగు	10 ఉ 1057
	పొంద గలుగు	10పూ 1702
కూడు	. మాయ గూడు	3-232
కొట్టు	: దుల్లఁగొట్టు	4-120
	తెగఁగొట్టు	4-355
చను	చేయఁజను	10 పూ 1407
తోలు	. పాఱఁదోలు	10 పూ 1720
త్రోచు	. కూలఁద్రోచు	9-568
	పడఁద్రోచు	10 ఉ 140

పంచు	ఉండఁబంచు	7-199
	కొలువఁబంచు	19 ఉ 809
పలుకు	ఎఱుంగఁబలుకు	4-907
పెట్టు	కొలువ పెట్టు	9-536
	కూడ బెట్టు	10 పూ 128

3 క్త్వార్థక రూపములు

ఆడు	కొనియాడు	2-211
ఆర్చు	ఏసియార్చు	9-454
ఇచ్చు	కోరియిచ్చు	0 ఉ 47
	తెచ్చియిచ్చు	10 ఉ 45
ఎత్తు	. క్రుచ్చియెత్తు	10 ఉ 103
కూల్చు	ఒత్తి కూల్చు	10 పూ 1144
కొను	: ఇడికొను	10 ఉ 447
చూచు	పట్టిచూచు	7-238
తెచ్చు	తోడితెచ్చు	7-159
నిలుచు/నిల్చు	మ్రొక్కి నిలుచు	9-214
	లేచినిల్చు	10 ఉ 170
పడు	అదరిపడు	9-514
పాఱు	విపరిపాఱు	10 పూ 1170
పుచ్చు	: కాల్చిపుచ్చు	7-238
పోవు	కొనిపోవు	2-48
వచ్చు	కొనివచ్చు	1-500
వైచు	· పఱికివైచు	10 ఉ 1306

4 4 1 2 నామపల్లవములు విశేష్య, విశేషణ రూపములు. మొదటి పదము విశేష్య, విశేషణములలో నొకటి, రెండవ పదము విధిగా క్రియా ధాతువై యుండును అట్టివానిని నామ పల్లవములందురు

1 విశేష్య రూపములు ·

అగు	కంటకమగు	2-166
అడగు .	ఒక్కడగు	3-124
అడచు	గర్వమడచు	3-113
అలరు	పెంపలరు	3-262
ఆడు ·	మాటలాడు	1-86
ఆరు	పాలుపారు	3-135
ఆర్చు	పొలార్చు	3-669
ఇచ్చు	అనతిచ్చు	1-171
ఇడు	మేకలిడు	1-268
కను ;	పొడగను	3-293
చెడు	వనచెడు	8-179
తన్ను ;	కాలుదన్ను	3-44
పట్టు	పగబట్టు	4-707
పఱచు	ఎగులుపఱచు	9-193
పుచ్చు	మోవపుచ్చు	10 పూ 1148
పెట్టు	మొఱపెట్టు	10 ఉ 62
పోయు	తలపోయు	3-317

2. విశేషణ రూపములు

అఱు	సొంపఱు	3-626
ఆరు	ఏపారు	3-476
ఎక్కు :	మున్నెక్కు	1-361
ఎత్తు	ఎలుంగెత్తు	1-477
ఏగు	వెంటనేగు	1-317
ఒత్తు	చక్కనొత్తు	8-303
నడుచు	తెగనడుచు	9-449
ముట్టు	చుట్టుముట్టు	4-327
రేగు .	పెచ్చురేగు	8-232

4 4 1 3 ఇతరములు : ధ్వన్యను కరణ శబ్ద, అవ్యయ రూపములు :

1 ధ్వన్యను కరణ శబ్ద రూపములు .

చిట్టిపట్టి యాపురవి వాపోవ 10 పూ 152
జనులు హా హా యనుచు చలివేళ గుత్తుక
బంటిలో యముతలోపల వసియించి 4-650

2 అవ్యయ రూపములు

చే-కొంటి . తీసికొంటివి 3-146
జో-కొట్టు నిద్రించుటకు జో జో అని కట్టు 10 పూ 193
ఢీ-కొలుపు ఎదురుపడు 10 పూ 1317

4 4 2 తత్సమ సంయుక్త ధాతువులు

తత్సమ శబ్దములపై కొన్ని అనుబంధ ధాతువులు చేరుటవలన రెండంశ ముల సంయుక్త ధాతువులు ఏర్పడుచున్నవి

. ధాతుపల్లవములు క్రియా ప్రాతిపదిక, అన్నంత క్త్వార్థక రూపములు

1 క్రియా ప్రాతిపదిక రూపము
చేయు . ఘటింపజేయు 2-629

2 అన్నంత రూపము :
త్రొక్కు : త్రమక్కు-(త్రొక్కు 8-55

3 క్త్వార్థక రూపము
వశించిపోవు 3-483

2 నామపల్లవములు విశేష్య, విశేషణ రూపములు

1. విశేష్య రూపములు

అగు . రాజగు 1-34
తేజంబగు 2-32

ఆడు జలంబులాడు 1-143

ఇచ్చు శాపంబిచ్చు 8-123

ఒప్పు : జలమొప్పు 3-419

కట్టు : పట్టంబుగట్టు 4-368
పెట్టు : భంగపెట్టు 10 ఉ 838

2. విశేషణ రూపములు.

చేయు శుద్ధిచేయు 1-59
స్తుతిసేయు 2-54

4431

1 పోతన భాగవతమున వ్యతిరేకార్థమున క్రింది సంయుక్త ధాతువులు గలవు ఇందు వ్యతిరేకార్థమునకు సూచకముగ 'అక' వచ్చును

తుష్టి బొందక 4-292	సంతృప్తిపడక
తెలంగెలుగక 1-32	మార్గముతెలియక
పట్టు వడక 10 పూ 1620	దొరకక
పాల్పడక 1-483	ఇష్టపడక

2 'పుచ్చు' ధాతువు కొన్ని సకర్మక క్రియలక్త్వార్థక రూపములకను ప్రయుక్తమగుచున్నది

కొల్చి పుచ్చు 7-238
క్రోసిపుచ్చు 8-596

3 'ఉచ్చు' ధాతువునకు 'పోవు' గమనార్థక ధాతువు అను ప్రయుక్తమగుచున్నది

ఉచ్చిపోన్ (అ క్రి) చెడునట్లు పలుకు 10 ఉ.565

443.2 సంయుక్త ధాతువు లేర్పడునపుడు వచ్చు ఆగమ, ఆదేశాదికార్యములు పోతన భాషలో కలిపి క్రింద చూపబడినది

1 [1] ద్రుత ప్రకృతికము మీది పరుషములకు సరళములగునవి సూరి మాత్రికరించెను

ఉదా. కోచెను+చుక్కలు. కోచెను జుక్కలు పోతన భాగవత ప్రయోగములు:

---

1. బా వ్యా సంధి 16

ఎడబాపు   ఎడన్+పాపు   తొలగింపచేయు 3-869
కూలఁద్రోచు   కూలన్+త్రోచు   పడగొట్టు 7-96
చేరఁగలుగు   చేరన్+కలుగు   దగ్గరకువచ్చు 0 ఉ 1057
పొందఁజేయు   పొందన్+చేయు   సిద్ధించునట్లుచేయు 3-1008
మాయఁగూడు   మాయన్+కూడు   మాయతో కలిసి 3-232

2 గసడదవా దేశము వైకల్పికము

దీనిని [2]ప్రథమ మీది పరుషములకు గసడదవలు బహుళముగానగు నని సూరి వ్రాక్రుచ్చెను.

అరుగు దెంచు 10 ఉ 218
కాపు వెట్టు 8-452
సందడిగొల్పు 3-651

3 కొన్నిచోట్ల పదమధ్య సంధి సంయోగమున స్వరసంధి వచ్చుచున్నది

అనతి+ఇచ్చు : అనతిచ్చు 1-171 ఇత్తులోపము
కోరు+అడు   కోరాడు 10 పూ 1 59 ఉత్తులోపము
చక్క+అడు   చక్కాడు 10 ఉ 482 పదాంతమందు అత్తులోపము
చెండు+అడు . చెండాడు 1-79 ఉత్తులోపము

4 ప్రాచీన, అర్వాచీన రూపములు రెండును కలిగిన కొన్ని సంయుక్త ధాతువులు పోతన భాగవతమున కలవు

ప్రాచీన రూపములు	అర్వాచీన రూపములు
అరుదెంచు 10 ఉ 155	అరుగుదెంచు 10 ఉ 2 8
అరుదేర 3-523	అరుగుదేర 9-7 0
ఏతెంచు 3-532	ఏగుదెంచు 10 పూ 214

1433 క్త్వార్థక, వ్యతిరేకార్థక, శత్రర్థక అసమాపక క్రియా ప్రాతిపదికలకు 'ఉండు' ధాతువు యొక్క సమాపక క్రియా రూపము అనుబంధముగా చేరి సంయుక్త ధాతువులుగా ఏర్పడుచున్నవి

---

2 బా వ్యా సంధి 13

1 క్త్వార్థకము+ఉండు .

అడగియుండు (∠అడగు) 1-516

కలిగియుండు (∠కలుగు) 2-251

ఒక పని కొంత వరకు జరిగి, ఆ విధముగనే యున్నదని తెలుపును

2 వ్యతిరేకార్థకము+ఉండు

అలగకుండు	అలగక+ఉండు	1-188
కావింపకుండు	కావింపక+ఉండు	4-149
దాపకుండు	దాపక+ఉండు	1-88
చెదకుండు	చెదక+ఉండు	2-210
జవింపకుండు	జవింపక+ఉండు	2-31
తాకకుండు	తాకక+ఉండు	3-616
పోవకుండు	పోవక+ఉండు	3-520

పని జరిగి పూర్తి అయిన దానికి వ్యతిరేకము.

3 శత్రర్థకము+ఉండు .

ఒప్పుచునుండు ∠ ఒప్పుచున్+ఉండు	1-226
కుందుచునుండు ∠ కుందుచున్+ఉండు	1-209
చేయుచునుండు < చేయుచున్+ఉండు	1-241
నడపుచునుండు < నడపుచున్+ఉండు	10 ఉ 965
పలుకుచునుండు ∠ పలుకుచున్+ఉండు	2-218
వెలుగుచునుండు < వెలుగుచున్+ఉండు	2-100

ఇతరము లు

కనుకొనుచుండు 4-291

గడుపుచుండు 2-47

4434 అన్నంత క్రియలమీద అనుబంధ క్రియలు చేరి భిన్నార్థములలో సంయుక్త ధాతువు లేర్పడుచున్నవి

1 సంయుక్త ధాతువులకు అన్నంత క్రియలపై వచ్చు అనుబంధ క్రియ ననుసరించి మూడు విధములుగా విభజింపవచ్చును.

1 అన్నంత క్రియ ప్రధాన క్రియగా కలిగిన సంయుక్త ధాతువులు :

ఎఱుఁగఁజెప్పు 1-148

కల్గఁజేయు 4-284

చూడఁగోరు 10 ఓ 151

2 అనుబంధ క్రియ ప్రధానముగా గల సంయుక్త ధాతువులు

అందఁజేయు 3-109

బిగియఁబట్టు 2-29

3 పూర్వాంగము అస్వతంత్ర రూపముగా నుండి అనుబంధముచేరి సంయుక్త ధాతువుగా మారుచున్నది

ఒడంబఱిచి 1-171

ఒనఁగూర్చి 9-553

ఒందఁజేయు 2-101

కట్టఁబంపు 7-199

దుల్లఁగొట్టు 4-120

2 'వలయు' ధాతువు సామాన్యముగా అన్నంత క్రియలపై వచ్చు న్యూన క్రియ ఇది వాక్యమందలి కర్తతోగాక అన్నంత క్రియతోనే అన్వయము కలిగియుండును

'శృంగారమే ప్రౌఢ్ద జేయవలయు

ప్రాణేశుచిత్తంబు ప్రేమ రంజింపవలయు

మేధాదుల దైవతమని ప్రియు దలప వలయు

సద్బంధుజన దవ వలయు

ప్రాతి ప్రవత్యమహిమ బుణ్య జేన మనువవలయు 7-417

3 'పాఱు', పెట్టు ధాతువులు అన్నంతములపై చేరి అరంభార్థమున అను ప్రయుక్తమగును

కుటుకఁబాఱు 8-303

కోయఁబాఱు 9-51

చేయ బాఱు 3-194

చొఱఁబాఱు 8-29
తిరుగం బాఱు 1-72
కాలియఁబెట్టు 4-221
కూడఁబెట్టు 10 పూ 1208
కొల్వఁబెట్టు 9-536
కొలంగఁబెట్టు 10 పూ 128

4 కొన్ని సంయుక్త ధాతువులు పర్యాయ రూపత పొందుచుండును

కూలఁదన్ను మూఁడవనేఁట నాఁడు ముద్దుల బాలుఁడై
కోపించి శకటంబు 'గూలఁదన్నె'

కూలఁగఁదన్ను జం
ఘాలుండొక్కఁడు శూద్రుఁ డాసురతిం గారుణ్య విరు
క్షుడై
'నేలంగూలఁగదన్నె బంచితల గావిర్భూత పాదాహతిన్

అఱుదేర ఈ
శ్వరుభజియింప గోరి యని వారల 'నిఱందఱుదేఱ
విచ్చుటన్ 3-523

అఱుగుదేర మఱియు చూతుము దగ్గర 'నఱుగుదేర'
నరులలో బ్రదుకంచు మన్నతు డులే దు 9-710

పాలఁదోలు బంధుల గూడి కృష్ణ బల భద్రులు వచ్చిన బాల
దోలిరి' రక్షంధర వృత్తి 10 పూ 1720

పాలఁగదోలు 'బాలురవింతులంబసుల బాలఁ గదోలట బంటుపంతమే
చాలు' 10 పూ 1139

కావనేర్చు కాపు పెట్టి కొంత గావనేర్చు, గడ గి 9-64

కావంగనేర్చు కడగి మునలితపసి గావంగ నేర్చునె 9-64

కూలఁద్రోచు మాతిలోపలికి జాతి
లో గెడి ఛాగినాలోకించి కామియై కొమ్మన
దరి గొంత గూలఁద్రోచి 9-568

కూలఁగఁ ద్రోచు ... గో

పురముల్ 'గూలఁ గ్రద్రోచి' సౌధ భవనంబుల్ మాకి
10 ఉ 398

4435 'కొను' సాహాయ్యక క్రియగా చేరునప్పుడు ధాతువు పొందు మార్పులు

1 'కొను' ఆత్మార్థకముగా వచ్చినపుడు ప్రయోగములు

ఈడ్చు కొను	10 పూ 400
అరసికొను	10 పూ.212
తమ్మికొను	10 పూ 1173
పుచ్చుకొను	10 పూ 826

2 'కొను' సామాన్య ధాతువుగా మారినపుడు వచ్చు ప్రయోగములు :

కావుకొను	10 పూ 1060	ముట్టుకొను
పట్టుకొను	8-696	గ్రహించు
మేలుకొను	4-157	లేచు
వేడుకొను	9-572	ప్రతిమాలు

3 అంచు, కొంచు ప్రయోగములు భాగవతమున పోతన రచనలో గలవు

కూర్చెదమంచు	10 పూ 1720
కైకొందువంచు	10 పూ 1719
మూసి కొంచు	10ఉ 793

4436 సంయుక్త ధాతువులు కొన్నిచోట్ల అర్థ విశేషముతో మరికొన్ని చోట్ల అర్థ విశేషము లేక యుండును

ఒప్పారు	3-795	ప్రకాశించు
తనరారు	2-239	ప్రకాశించు
ముదమారు	2-162	ఆనందించు
ఏపారు	3-476	వృద్ధిపొందు
పెంపారు	3-125	అతిశయించు
సాపారు	3-476	అధికమగు

4 4 3 7 అకర్మక ధాతువుల అన్నాంత రూపములపై -కొట్టు, -పెట్టు -చేయు, -వ్రేయు అను సకర్మక అనుబంధ క్రియలు చేరి సకర్మక సంయుక్త ధాతువులగుచున్నవి

-కొట్టు దుల్లగొట్టు . నాశనముచేయు 4-120

తెగఁగొట్టు , ముక్కలగునట్లు చేయు 4-335

-పెట్టు

కూడు [అ క్రి]+పెట్టు [స క్రి] కూడబెట్టు 10 పూ 1208

తొలంగ [అ క్రి]+పెట్టు [స క్రి] . తొలంగ బెట్టు 10 పూ 128

-చేయు

కల్గు [అ క్రి]+చేయు [స క్రి] కల్గజేయు 4-84

తొలగు [అ క్రి]+చేయు [స క్రి] తొలగజేయు 9-113

పడు [అ క్రి]+చేయు [స క్రి] పడజేయు 7-219

పుట్టగ [అ క్రి]+చేయు [స క్రి] పుట్టగ జేయు 4-505

-వ్రేయు :

తెగు [అ క్రి]+వ్రేయు [స క్రి] తెగవ్రేయు 10 పూ 1768

పడు [అ క్రి]+వ్రేయు [స క్రి] , పడవ్రేయు 10 పూ 1318

4 4 3 8 పైచు : ఈ పదము కొన్ని అకర్మక, సకర్మక, స్వార్థముల మీద ప్రయోగింపబడును

ఎగురపైచు 8-399 ఎగురునట్లుచేయు [ఎగుర[అ.క్రి]

కలిచిపైచు 10 ఉ 544 · కలుచునట్లుచేయు [కలుచు [అ క్రి]]

త్రుంచిపైచు 10 పూ 945 : ముక్కలుచేయు [త్రుంచు [అ క్రి]

4 5 0 సార్వనామికాను బంధములు

(PRONOMINAL TERMINATIONS)

తెలుగు సర్వనామముల యంతములు క్రియా విభక్తులుగా మారిన వని చెప్పవచ్చును తెలుగు భాషయందలి అనేక శబ్దములు పరిణతినొంది లోకములో వాడుక యందుండగా తమ కాలమున గల ఆ రూపములను గుర్తించి సంస్కృత వ్యాకరణమును చదువుట వలన గలిగిన సంస్కార మున లాఘవము, అనేక రూపముల అగమము మొదలగు విషయములను

ననుసన మంచుకొని పండితులు పదములను ముక్కలుచేసి విడదీసినవే ఈ సార్వనామికానుబంధములు, వీనినే క్రియా విభక్తులని అందురు నేను-మేము, నీవు-మీరు వాడు-వారు, అది-అవి [అమహత్తు] అను నీ సర్వ సర్వనామముల యొక్క పరిశిష్ట రూపములే ను, ము, వి, మి, వు, రు, వి, రి, డు రు, ను, రి, ది దు, ను, వి, వు ను అనునవి ఇకారముపై వచ్చినపుడు ప్రత్యయములు ఇత్వమునొందును వీనినే సార్వనామికాను బంధములని, క్రియా విభక్తులని అందురు

4. 5. 1

ఉ పు. ఏక వచనము		బహువచనము	
ఇచ్చెదను	8-580	ము చదివిత్తుము	7-154
త్రుంతును	3-557	చింతింతుము	3-227
విడువను	9-121	చేసెదము	10 పూ 809
వినిపించెదను	1-74	వచ్చెదము	10 పూ 830
		వెఱతుము	7-75
-వి.		-మి	
కంటివి	2-93	కంటిమి	3-545
గ్రసించితివి	4-494	గెలిచితిమి	4-33
		చేసితిమి	10 ఉ 110
		మింటిమి	10 పూ 3

మధ్యమ పురుష

-వు.		-రు :	
గైకొనవు	4-185	చత్తురు	2-3
చేసెదవు	10 పూ 1518		
పడతువు	1-147		
-వి		-రి	
కొంటివి	10 పూ 822	కంటిరి	10 పూ 16 4
చొచ్చితివి	10 ఉ 432	పడితిరి	1-208
తెలిపితివి	10 పూ 3		
పట్టితివి	1-91		

ప్రథమ పురుష

మహద్వాచకము

-డు :	-రు .
ఎఱుగడు 10 పూ 958	గెల్తురు 4-313
కవడు 1-37	చెప్పెదరు 7-246
చాలడు 1-123	వెఱతురు 10 పూ 1258
- మ :	-రి :
ఎక్కేమ 9-298	చూచిరి 1-256
చూపెమ 1-158	తాకిరి 10 ఉ 1106
కోరెమ 9-261	నడపిరి 10 ఉ.1061
	పడసిరి 3-266

అమహద్వాచకము

-ది :	
ఉన్నది 1-482	—
-దు :	
ఎవయదు 1-251	
కదలదు 9-576	—
తిరుగదు 4-187	
-మ ·	
ఇచ్చెమ 10పూ 32	
ఒడిగెను 10 పూ 926	
తాల్చెను 4-407	

మహతీతరా మహద్వాచకము :

—	-వి :
	చదివినవి 7-166
	-వు
—	కుడువవు 1-340
	కూడవు 1-340
	మానవు 1-340

4511 ఏకవచన [ప్రథమేతర] పురుష ప్రత్యయములు పాక్షికముగ లోపించును ప్రథమ పురుష మహతీతర రామహద్వాచక బహువచనము [-ను] లోపము పాక్షికము, ఏకవచన [ప్రత్యయ రూపముతో సదృశ్యమే]

ఉత్తమ పురుషైక వచనము .

పుట్టితి	-Ø	3-859
పోయితి	-Ø	1-489
పొందుదు	-Ø	8-689
విడుతు	-Ø	2-217
వెదకెదు	-Ø	4-751

మధ్యమ పురుషైకవచనము

గెల్చితి	-Ø	7-83
చెప్పితి	-Ø	10 పూ 1245

ప్రథమ పురుషైకవచనము [మహతీతరా మహద్వాచకము]

క్రోపించె	-Ø	9-523
మెలంగె	-Ø	10 ఉ 1327

4512 కొన్ని సందర్భములలో మధ్యమ పురుషైక వచనమున-వు ప్రత్యయము యొక్క వ కారము లోపించును

త్రుంచెదు	[< త్రుంచెదవు]	4-476
పోయెదు	[< పోయెదవు]	10 పూ 635
ప్రేలెదు	[< ప్రేలెదవు]	10 పూ 1546
మనలెదు	[< మనలెదవు]	4-482

460 సామాన్య సమాపక క్రియలు (SIMPLE FINITE VERBS)

కాల భావ బోధక ప్రత్యయములు (TENSE-MOOD MARKERS)

పరిపూర్తియైన ఒక వ్యాపారమును, భావమును తెలియజేయు ఉచ్చారణ భాగములను లాక్షణికులు సమాపక క్రియలని పేర్కొనిరి, వీనిపై చేరు కాల భావ బోధక ప్రత్యయములు క్రిందిచూపబడినవి

461 భూత కాలిక ప్రత్యయములు :

తెలుగున రెండు విధములైన రూపములు గలవు చేయుచున్న వాడు అను [క్రియాజన్య విశేషణ] రూపమునుండి వర్తమాన రూపము కల్గినట్లే చేసినవాడు అను భూతార్థక క్రియాజన్య విశేషణము నుండి కలిగిన చేసినాడు, చేగాడు అను రూపముల వంటివి మొదటి జాతివి ఇవి నవ్యములు తెలుగున మాత్రమే కలిగినవి ఈ రూపములు ప్రాచీనపు తెలుగు శాసనములలో కలవు కాని యివి విశేషణ మాత్రములు కాల భేదమును చూపునవి కావు

ఉదా. [స్థితి చెఱిఞ్చి న వాణ్డుభారణాసి] స్థితి చెఱిచినవాడు వారణాసి యందు వధ చేసినవాడు ఇందు చెఱిచిన వాడు భవిష్యదర్థకమేగాని భూతార్థకము కాదు

చేసితివి, చేసితిమి, చేసితి, చేసెను, చేసిరి ఇత్యాదులు ప్రాచీనములు రెండవ జాతి ఇందలి ఇ వర్ణము భూతార్థమని తివర్ణము ఆగమమని మూరిమతము ఇవి ప్రాచీన ద్రావిడమునుండి తెలుగు పేరు వరకమునందు గల తమిళ, కన్నడములందలి రూపములతో నమానము

కన్నడమున-ద, -ఇ వర్ణములు భూతార్థకములుగా వచ్చునని శబ్దమణి దర్పణము పేర్కొనినది 2

ఉదా - పడెదం . పడసెను
గెల్దం గెలిచెను
ఇడిద పెట్టెను
కేళ్దం : అడిగెను

ఉకారాంత ధాతువులపై ఇకారము నిత్యముగా వచ్చును కన్నడమున ఎత్తి నోడి, అది మొదలగు క్త్వార్థక రూపముల తుదిని ఇకారము కన్పట్టుచున్నది

తమిళమున పెయ్ + ద్ + ఏన్ > పెయ్‌దేన్=చేసితిని,

1 ద్రా వ్యా క్రియా 17, 18

2 శబ్దమణి దర్పణము సూ 220

వరు+న్ద్+ఏన్ > వందేన్,=వచ్చినాడు

ఇందు -దు వర్ణము భూతార్థముగా వచ్చినది

పాడ్+ఇ+న్ ఏన్ పాడినేన్ పై రూపములలో -దు -ఇ వర్ణములు రెండును భూతార్థకములే భూతకాలిక వర్ణములు పోతన భాషలో -ఇతి-/-టి-/-ఎ-/-ఇ- అనునవి వచ్చును

4611 మధ్యమ, ఉత్తమ పురుషైకవచనములను తెలియజేయు సార్వనామిక ప్రత్యయములు -వి/-మి/-వి/-రి అనునవి ఇవి చేరుటకు పూర్వము -ఇతి-ప్రత్యయము పోతన భాషలో వచ్చుచున్నది

మధ్యమ పురుషైక వచనము

ఓడు	• ఓడు+ఇతి+వి	ఓడితివి	1-354
కోరు	కోరు+ఇతి+వి	కోరితివి	4-20
గెల్చు	. గెల్చు+ఇతి+వి	గెల్చితివి	10 ఉ 41
చేయు	చేయు+ఇతి+వి	చేసితివి	2-76
తెలుపు	తెలుపు+ఇతి+వి	తెలిపితివి	10 పూ 3
పట్టు	పట్టు+ఇతి+వి	పట్టితివి	1-91

బహువచనము

కొట్టు	కొట్టు+ఇతి+రి	కొట్టితిరి	1-312
పడు	• పడు+ఇతి+రి	పడితిరి	10 పూ 493
పట్టు	పట్టు+ఇతి+రి	పట్టితిరి	1-312

మధ్యమ పురుష ఏకవచన ప్రత్యయమగు 'వి చేరుటకు ముందు 'ఇతి' చేరును 'ఇతి' భూత కాలిక ప్రత్యయమునకు పూర్వము కొన్ని చోట్ల 'ఇంచు' ప్రత్యయము పోతన భాషలో గలదు

త్రావు+ఇంచు+ఇతి+వి త్రావించితివి 1-444

ఉత్తమ పురుషైక వచనము

పాయు	పాయు+ఇతి+ని	పాసితిని	3-856
చంపు	చంపు+ఇతి+ని	చంపితిని	1-365

ఉత్తమ పురుష బహువచనము .

గెలుచు	గెలుచు+ఇతి+మి	గెలిచితిమి	4-333
చేయు	చేయు+ఇతి+మి	చేసితిమి	10 ఉ 110
విలుచు	విలుచు+ఇతి+మి	విలిచితిమి	1-51
వచ్చు	వచ్చు+ఇతి+మి	వచ్చితిమి	10 ఉ 1156

4612 నాల్గవ తరగతికి చెందిన అన్వాది ధాతువుల ఉత్తమ మధ్యమ పురుషైక వచన, బహువచనములకు ముందు భూతకాలిక పర్యాయ రూప ప్రత్యయమగు -టి- పోతన భాషలో కన్పట్టుచున్నది

ఉత్తమ పురుషైక వచనము

కను	కం-టి-∅	3-146	కం-టి-ని,	1-265

ఉత్తమ పురుష బహువచనము .

కను	కం-టి-మి	1-52
మను	మం-టి-మి	7-220
విను	విం టి-మి	10 పూ 3

మధ్యమ పురుషైకవచనము			మధ్యమ పురుష బహువచనము	
అను	అం-టి-వి	4-82	అం-టి-రి	10 ఉ 12 1
కను	కం-టి-వి	7-342	కం-టి-రి	3 523
కొను	కొం-టి-వి	10 పూ 822	కొం-టి-రి	1ι పూ 470
విను	విం-టి-వి	10 ఉ 1142	విం-టి-రి	4-30

4613 ప్రథమ పురుషైక వచనమునకు, మహతీతర మహద్వాచక బహువచనమునకు ముందు భూతకాలిక ప్రత్యయమైన 'ఎ' వచ్చును

ప్రథమ పురుషైక వచనము

మహద్వాచకము

ఎక్కెను	8-298	తిరిగెను	10 ఉ 225
చూపెను	1-158	తేర్చెను	10 పూ 1497
చెప్పెను	10 పూ 638		

మహతీ వాచకము

కాంచెను 4 81

మహతీతరామ మహద్వాచకము

ఇచ్చెను 1-1 1

ఉడిగెను 10 పూ 926

ఎనగెను 10 ఉ 805

కలెకెను 0 పూ 773

తాల్చెను 1-407

తొలఁగెను 3-86

ప్రథమ పురుష బహువచనము

మహతీతరా మహద్వాచకము

అదరెను 3-604

తేల్చెను 10 పూ 1497

వండెను 9-318

4 6 1 4 మహతీ, మహన్మహతీ వాచక ప్రథమపురుష బహువచనము కు అందు భూతకాలిక ప్రత్యయమైన '-ఇ-' వచ్చును

ప్రథమ పురుష బహువచనము

మహద్వాచకము •

ధాత్రీవరనందమల్ రాజీవ దళాక్షు దాకిరి 10 ఉ 1106

మహతీ వాచకము

ఆడిరి రంభాది కాంత లానందనమువం 10 పూ 107

పొగడిరి కృష్ణునయ్యబ్జముఖులు 10 ఉ 692

మహన్మహతీ వాచకము

మునిశ్రేష్ఠునే శ్రోతల్ గోరిరి 1-75

4 6) తద్ధర్మార్థక ప్రత్యయములు ,

-ఎడు, -∅, -ఎద, /-దు/తు/ద్

తమిళ కన్నడ వైయాకరణులు వారవి తద్ధర్మార్థకములను ఒక

విభాగమును తెలుగు వైయాకరణులు కల్పించిరి[3] నన్నయ నుండి చిన్నయసూరి వరకు భూతభవిష్యద్వర్తమానంబులు కలవు సహజముగా ను, వు రు, ము అనునవి ప్రత్యయములు మధ్యమ ఉత్తమ పురుషంలో ప్రథమ పురుష బహువచనమున ఒకచో 'దు' ఆగమము కొన్నిచోట్ల 'ఎద' ఆగమము ప్రథమ పురుష ఏకవచనమున ఒక్కెడ, వండును అగు రూపమును రెండవసారి ఎదు, ఎడి అను అంతమున గల రూపములు వచ్చును

తద్ధర్మ మనగా భూతభవిష్యద్వర్తమానముల కంటె విలక్షణమైన ఒకానొక ధర్మము ఆధాతువు యర్థమే యది యగుటచేత తద్ధర్మ సంజ్ఞ యన్వర్థకము అని బాలసరస్వతి యభిప్రాయము దీనినే అహోబలపతియు నంగీకరించెను తద్ధర్మార్థక రూపములేవి అను విషయమున వైయాకరణులలో కొన్ని అభిప్రాయ భేదములు కలిగినవి చింతామణి కర్త మతమున కారికాకారుని మతమునను 'తద్ధర్మ' మనగా భూతభవిష్యద్వర్తమాన రూపముల కంటె భిన్నమైన అర్థము కలదనుట స్పష్టము కేతనయు, పెద్దనయు తమ గ్రంథములలో తద్ధర్మార్థకములను పేర్కొనలేదు దు, డి వర్ణములంతమందు కలవి తద్ధర్మ ప్రథమపురుషైక వచనంబులని కారికలు చెప్పుచున్నవి[4] చిన్నయసూరి క్రియలను తద్ధర్మార్థకము లనియు, తచ్ఛీల సంభావనా సంప్రశ్న సాతత్య వర్తమాన భావ్యత్కాలాదులాది పద గ్రాహ్యంబులు అని వర్ణించెను[5] సూరి తద్ధర్మాద్యర్థకములను పరిగణించుచు వర్తమాన భావ్యర్థకత్వములు రెండింటినే స్వీకరించిరి కాని అహో

---

3 ఆ. క. చిం. క్రియా 9 తద్ధర్మ వర్తమానా తాగామ్యర్థకా · క్రియాజ్ఞేయా.

4 తద్ధర్మ ప్రథమేస్యాత్తాం దు, డి వర్ణే చనాంతకా, అ. కా. క్రియా 9

5 తద్ధర్మాదులందు లాట్టగు బా. వ్యా. క్రియా 5 లాట్టు రు ఋ పరం బగునపుడు దుగాగమంబగు క్రియా 22 లాట్టు రు ఋ పరంబగునప్పు డెదగాగమంబును ప్రథమ మవర్ణకంబు పరంబగునపుడు ఎడి, గెడిగా గమంబులును బహుళంబుగానగు క్రియా 23.

బలి వత్సాదులవలె భూతార్థకత్వమును తీసికొనలేదు కాని 'వచ్యర్థంబుల కొకానొకచో భూతంబున లాట్లు గానంబడియెడి' అని చెప్పెను

4621 ప్రథమ పురుష ఏకవచన ప్రత్యయమునకు పూర్వము 'ఎదు' వచ్చును

అడరెదు	Ø	10 ఉ 55
ఈనెదు	Ø	1-257
కలిగెదును		4-508
కొట్టెదును		4-335
చేరెదు	Ø	1-218

4622 తద్ధర్మార్థము ప్రథమపురుషైక వచన మహతీతరా మహద్వాచక బహు వచన ప్రత్యయములకు ముందు కాల భావ బోధక ప్రత్యయరహితముగ నుండును

ఇచ్చు-ను	6 పూ 31
చచ్చు-ను	1-281
పెరుగు-ను	10 పూ 881

4623 ఉత్తమ, మధ్యమ పురుష ఏకవచన బహువచనములకు ముందు, మహన్మహతీ వాచక ప్రథమ పురుష బహువచనమునకు పూర్వము 'ఎద' వచ్చును

చెప్పెదను	1-327	ఉత్తమ పురుష ఏకవచనము
కావిపోయెదను	10 పూ 1704	ఉత్తమ పురుష ఏకవచనము
చూచుచుండెదము	1-5 1	ఉత్తమ పురుష బహువచనము
చొచ్చెదము	9-830	ఉత్తమ పురుష బహువచనము
కుడిచెదవు	1-313	మధ్యమ పురుష ఏకవచనము
వచ్చెదరు	7-262	మధ్యమ పురుష బహువచనము
చూచెద-రు	7-46	మహన్మహతీ వాచకము

4624 ఉత్తమ, మధ్యమ పురుష ఏకవచన, బహువచనములకు ముందు మహన్మహతీ బహువచనమునకు ముందు -దు, -తు ప్రత్యయములు వచ్చును. చవర్గాంత ధాతువులపై వచ్చు -దు, -చు వర్ణముతో

సమీకరణము నొంది తు గా మారును మిగిలినచోట్ల -దు గానే యుండును

ఉత్తమ పురుష ఏకవచనము

-తు- కలతును 4-1?9
కాల్తును 3-561
తీర్తును -656
క్రుంతును 3-557
విడుతును 1-214

ఉత్తమ పురుష బహువచనము

-తు- కదతుము 10 పూ 998
నేర్తుము 3-818
వెలుతుము 7-75
-దు- పొక్కుదుము 10 పూ 1053

మధ్యమ పురుష ఏకవచనము

-తు- వత్తువు 3-300
-దు- వెగడుదువు 4-197
పరగుదువు 4-276
వెలుగుదువు 3-868

మధ్యమ పురుష బహువచనము

-తు- కలతురు 7-462
-దు- పలుకుదురు 4-925
బ్రదుకుదురు 10 పూ 879
మెలగుదురు 4-777

ప్రథమ పురుష బహువచనము

మహన్మహతీ వాచకము	-దు-	ఉండుదురు	1-333
		ఎత్తుదురు	2-25
		ఒత్తుదురు	2-25
		ఓడుదురు	7-258
		కోడుదురు	1-80
మహద్వాచకము :	-తు-	కదుతురు	10 పూ 328
	-దు-	కట్టుదురు	10 పూ 328
		చెప్పుదురు	1-424
		జాఱుదురు	10 పూ 431
		దూరుదురు	10 పూ 431
		విలుపుదురు	-405
మహన్మహతీ వాచకము	-తు-	కొలుతురు	10 పూ 1506
		చూతురు	4 71
		మఱతురు	4-285
		వత్తురు	7-38

46.25 ద్విరుక్తమ వర్ణాంత ధాతువులకు తద్ధర్మార్థక ప్రత్యయమైన -తు పరమైనపుడు త్తు ఆదేశవులకు ఒక హల్లుకు ముందు అదే హల్లు ద్విత్వము పొందుట భాషా శాస్త్ర విరుద్ధము కనుక ద్విత్వము ఒక హల్లును కోల్పోవును

వచ్చు   వచ్చ్-> వత్-> వత్త్-> వత్-తు-రు=వత్తురు 7-38
-తు-   తద్ధర్మ [భవిష్యత్కాలమునకు ముందు]
వత్తువు 3-300

ఇచ్చు   ఇచ్చ్ > ఇత్త్-> ఇత్-
-తు   ఇత్-తు-ను : ఇత్తును   2-804
[తద్ధర్మ/భవిష్యత్కాలమునకు ముందు]

తెచ్చు   తెచ్-> తెత్త్-> తెత్-> తెత్+తు+రు   తెత్తురు
[8-521]
[తద్ధర్మ/భవిష్యత్కాలము నకు ముందు]

మెచ్చు   మెచ్చ్-> మెత్త్-> మెత్+తు+రు   మెత్తురు 2-3
[తద్ధర్మ / భవిష్యత్కాలమునకు ముందు]

4626 కను, విను, మొదలగు వర్ణాంత ధాతువులకు తద్ధర్మకమునందు కన్, విన్ మొదలగు హలంత రూపములపై -తు-దు- ప్రత్యయములు ఆగమముగా చేరుట పోతన భాషలో కలదు

కను	కన్+తు+రు .	కాంతురు	10 ఉ 829	-తు-
	కన్+దు+Ø ·	కందు	3-318	-దు-
కాను .	కాన్+దు+రు	కాందురు	10 పూ 89	-దు-
విను :	విన్+దు+ము	విందుము	10 పూ 1487	-దు-

4627 శత్రర్థమునకు చు వర్ణమునకు పూర్వము ధాత్వి కరణ ప్రత్యయము -ఇంచునకు బదులు ఇంపు పోతన ఉపయోగించెను

ఆలింపుము	8-219		
ఎఱింగింపుము	1-45	తెప్పింపుము	10 ఉ 771
కలింపుము	7-268	మన్నింపుము	1-222
చాలింపుము	7-207	పరికింపు	2-103

4.6 3.1 ఉభయ ప్రార్థనమున (HORTATIVE)

-త-/-దు- అను ప్రత్యయములు వచ్చును

-త-	క్రీడింతము	10 పూ 729
	రక్షింతము	3-721
-ద-	ఆడు-ద-ము	7-248
	కూడు-ద-ము	7-248
	పాడు-ద-ము	7-248
	బ్రదుకు-ద-ము	8-182
	పీడు-దము	7-248

4 6 4 వ్యతిరేకార్థమున -అ- అను కాలభావ బోధక ప్రత్యయమునకు రూపాంతర ప్రత్యయముగ దీర్ఘము మీద - Ø - వచ్చును

కావఁడు	1-320	రా-Ø-డు	2-31
కోరఁడు	1-486	రా-Ø-దు	1-236
కా-Ø-డు	1-170	రా-Ø-వు	10 పూ 16 5
కా-Ø-రు	8-590	లే-Ø-దు	1-193
తే-Ø-రు	2-130	లే-Ø-రు	1-147
		లే-Ø-వు	10 పూ 1614

4 6 5.1 విశేషార్థమున - అకు ప్రత్యయమునకు మారుగా దీర్ఘము మీద అరాదు

పాఱకుఁడు	10 పూ 1670	పోకు	10 పూ 1622
పొందకుము	10 పూ 1518	పోకుము	10 పూ 1124
పోక	1-104		

4652 విలుచు ధాత్వంతమందు చవర్ణ స్థానమున వ్యతిరేకార్థమున 'వ' వచ్చును

కాచు :	కాచు+అకు	కావకు	1-154
కుడుచు	కుడుచు+అవు	. కుడువవు	1-340
గెలుచు :	గెలుచు+అ+వు	గెలువవు	10 పూ 1580
తుడుచు :	తుడుచు×అ-దు	తుడువదు	10 పూ 1729
నడచు	నడుచు+అరు	: నడవరు	1-372
విడుచు :	పిడుచు+అక	విడువక	3-385

4661 విధ్యర్థకమున -ఉ- అనుకాల భావ బోధక ప్రత్యయమునకు రూపాంతరముగ -Ø- వచ్చును

అరుగుము	9-73	తె-Ø ము	8-699
ఏయుము	1-150	పొ-Ø-ము	10 పూ 59
వినుము	1-131		

4662 వలయు అను బంధము అన్నంతముల మీద చేరుట వలన విధ్యర్థక రూపము ఏర్పడుచున్నది

విలయంబు పాటించి విరళితదేహమై శృంగారమే ప్రొద్దు
జేయవలయు 7-416

సీ, రక్షత్వంబున జక్కి జేయవలయున్ 7-251

బుద్ధినెగ డెడి, వందా క జరింప వలయునాతనిజలమువన్ 10పూ 36

4663 కొను ధాతువు వ్యతిరేకార్థక రూపములందు కొ, కోలు గా రూపాంతరమునందును

తన్నొ క యింత గైకొనరు తప్పిరి యాగము చేసిరి
10 పూ 909

కులాచార్యుని వలన మరణం గైకొలువడసి 9-39

4671 అతిరాద్యర్థక ప్రత్యయము -త- పోతన భాగవత భాగమున తలవు.

దేహము వడుగాత 7-367

4 7.0 సంయుక్త సమాపక క్రియలు :

(COMPOUND FINITE VERBS)

పోతన భాగవతమందలి సంయుక్త సమాపక క్రియలను నాలుగు భాగములుగా వర్గీకరింప వచ్చును

1 అసమాపక క్రియకు 'వాడు', 'అది' అను వాని రూప భేదములు చేరుట.

2 అసమాపక క్రియకు సమాపక క్రియా రూపమగు క్రియ అనుబంధము గా నుండి 'వాడు' 'అది' అను వాని రూప భేదములు చేరుట

3 అసమాపక క్రియాకుసమాపక క్రియా రూపమగు అనుబంధ క్రియ చేరుట

4 సమాపక క్రియకు సమాపక క్రియ రూపమగు అనుబంధ క్రియ చేరుట

4 7 1 అసమాపక క్రియకు 'వాడు' 'అది' అనువాని రూప భేదములు చేరుట

4 7 1 1 భూతకాల ధాతుజ విశేషణము నుండి భూతకాలమేర్పడుచున్నది

	ఏకవచనము		బహువచనము
ఉ,పు మహ	అరసినాడను	9-173	ఉన్నారము 1-250
మ పు మహ.	ఉన్నాడవు	4-532	
	చెప్పినాడవు	7-173	
	తెప్పించినాడవు	10 పూ 1425	
	జయించినాడవు	7-267	

ప్ర పు. మహ .

ఇచ్చి-నాడు	10 ఉ 82	అయిన-వారలు	7-364
ఉన్న-వాడు	3-622	చచ్చిన-వారలు	4-303
కలిగించినవాడు	9-382	తగులని-వారు	10 ఉ 346
విచినవాడు	8-737		
ఇచ్ఛగించినవాడు	1-437		

ప్ర పు మహన్మహతీ. :

	—	ఉన్నవారు	10.ఉ 1076
	—	కొల్చినవారలు	10 పూ 1041
		తలచిన-వారలు	9-73
		పొందిన-వారలు	7-67
		మరగిన-వారలు	7-310

ప్ర పు అమహ

కల్గుచున్నది 4-884 తోచుచున్నయవి 10 ఉ 887

ప్ర పు. మహతీ మహ. ·

4 7.1.2 తద్ధర్మార్థక ధాతుజ విశేషణము నుండి తద్ధర్మార్థక మేర్పరు చున్నది.

	ఏకవచనము		బహువచనము	
ఉ పు. మహ	ఉన్న-వాఁడ	7-437	ఎంతవారము	10.ఉ.441
	ఎంత-వాఁడ	4-161	చేయంగలవారము	10 ఉ 615
	ఒంటివాఁడ	8-566	చేయు-వారము	10 పూ 989
	భజించు-వాఁడ 10 పూ 127			
ఉ పు మ	—		—	
మ పు మహ.	ఓర్చు — వాఁడవు	9-300	—	
ప్ర పు మహ	అడరు-వాఁడు	8-87		
	ఎంచు-వాఁడు	9-188		
	చేయు-వాఁడు	7-115		
	మొఱఁగు-వాఁడు	8-87	—	
	చింతించువాఁడు	7-115		
ప్ర పు మహన్మహతి	—		కల్గువారు	3-243
			చూచు-వారలు	8-87
			సేవించు-వారలు	10 ఉ 998
ప్ర. పు. అమహ	—		—	
ప్ర. పు. మహతీ మహ.	—		—	

4 7 1 3 వ్యతిరేకార్థము వ్యతిరేక ధాతుజ విశేషణము నుండి ఉద్భవించుచున్నది

ప్ర పు	మహ	చూడని-వాడు	10 పూ 1124	—
ప్ర. పు	మహన్మహతీ	—		—
మ పు		కానబడవు	3-546	—

4 7 2 అసమాపక క్రియకు సమాపక క్రియారూపమగు క్రియ అనుబంధముగా నుండి 'వాడు' 'అది' అనువాని రూపభేదములు చేరుట

4 7 2 1 కర్త్రర్థమునకు ఉండు అను సమాపక క్రియానుబంధమునకు పరముగ వాడు, అది అనువాని రూపభేదములు చేరి వర్తమాన కాలమేర్పడు చున్నది

		ఏకవచనము		బహువచనము
ఉ పు	మహ	చనుచున్నవాడను	10 పూ 1301	వచ్చుచున్నవారము 4-212
మ పు	మహ	తలచుచున్నవాడవు	4-486	—
		వెనుతగులుచున్నవాడవు	4-474	—
ప్ర. పు	మహ	చనుచున్నవాడు	10 పూ 1222	చనుచున్నవారు 4-65
		చూచుచున్నవాడు	10 పూ 1301	
		చేయు-చున్-ఉన్న+వాడు	8-413	
ప్ర పు	మహన్మహతీ	—		తెచ్చు-చు-ఉన్న-వారలు 10 పూ 538
ప్ర పు	అమహ-	కల్గు-చు-ఉన్న-అది	4-884	
		తోచు-చుఉన్న-అది	10 పూ.529	—
		పొరలు-చు-ఉన్న-అది	4-783	
ప్ర. పు	మహతీ మహ	—		తోచు-చు-ఉన్న-అవి 10 ఉ 887

ఉన్న అను క్రియా విశేషణమునకు వాడు చేరగా ఉన్నవాడు అను రూపమేర్పడును పోతనలో దీని హ్రస్వీకరణ రూపములు కనిపించు చున్నవి

ఉ పు	—		ఉన్నారము	3-202
మ పు.	ఉన్నావు	4-741	ఉన్నవి	1-84
ప్ర పు	ఉన్నది	9-254	ఉన్నారు	10 పూ 527
	ఉన్నాడు	7-185		

4.7.2.2 భవిష్యత్కాలము

అన్నంతములకు -కల అను ప్యాన సమాపక క్రియానుబంధము నకు పరముగ వాడు, అది అనువాది సవదాంశములు చేరి భవిష్య త్కాల మేర్పడుచున్నది

1	అశ్వమేధంబు సేయంగలవాడు	9-679
2	అతని వంపుసేయ గలవారము	8-182
3	పరితృప్తినొంద జేయంగలవారము	10 ఉ 615
4	బ్రహ్మంబు చెంద గలవాడు	7-367
5	మేలు సేయంగలవాడు	9-114
6.	శ్రీమహితము సేయగలరు	4-21

4 7.3 అసమాపక క్రియకు సమాపక క్రియా రూపమగు అనుబంధ క్రియ చేరుట.

కర్మణ్యర్థక ప్రయోగములు ప్రాచీన భాషలో విరళముగా కన్పిం చును. ఈ ప్రక్రియ నాసనభాషలో నన్నయచే ప్రయోగింపబడి తెలుగున స్థిరపడినదని తెలియుచున్నది నేడు తెలుగున కర్మార్థక ప్రయోగము పడు ధాతువును అన్నంత క్రియలపై అనుబంధముగా చేర్చుట వలన ఏర్పడుచున్నది ఈ పద్ధతి ఆంధ్ర శబ్దచింతామణి యందును గలదు [1] నన్నయ వాడిన ప్రయోగములను పరిశీలింపగా వానిలో దేశ్య, తత్సమ ధాతువులు, సమాపక క్రియలు, ధాతుజన్య విశేషణములు, వ్యతిరేకార్థక ములు మొదలగునవి కన్పించును తెలుగున పడు ధాతువును అనుబంధ ముగా జేర్చకయే కర్మార్థకమును తెలుపుట స్వభావమనియు, వాడుకలో కర్మార్థము వినబడుట నేటికి తక్కువని ప్రయోగముల మూలముగా తెలియుచున్నది ఈ పద్ధతియే ఇతర ద్రావిడ భాషలలోను కలదు

4 7 3 1 కర్మణ్యర్థకము. (PASSIVE VOICE)

అన్నంత క్రియలకు పడు ధాతువు అనుబంధముగా చేరుటచే కర్మణ్యర్థక రూపమేర్పడుచున్నది

---

1 కర్మణ్యాను బంధస్స్యాత్ పతి ధాతు కర్తృవచ్చ
తద్విధయః నన్నయ, చింతామణి క్రియాప్రకరణము

చెప్పఁబడియె	7-420
పలుకఁబడియె	10 పూ 87
వినఁబడియెను	8-3
కల్పింపంబడియె	9-419
నిగదింపఁబడియె	2-37
సృజియింపఁబడియె	3-501

4 7 3 2 సమాపక క్రియానుబంధము అన్నంత క్రియపై చేరినపుడు అనుమతి, నిషేధము, విధి, వ్యతిరేకార్థము వచ్చుట పోతన ప్రయోగమునందు కవ్పించుచున్నది.

అనుమతి :	తొలఁగింపు	1-484
నిషేధము	చనగ-రాదు	1-50
విధి .	చేరవలయును	10 ఉ 72
	జరుపవలయు	10 ఉ.98

వ్యతిరేకార్థకము	కలుగ నేరవు	10 ఉ 1071
	చేయనొల్లరు	2 209
	తెలియనేరరు	10 పూ 940

4 7 3 3 వ్యతిరేకక్త్వార్థకము . వ్యతిరేకక్త్వార్థకమునకు 'ఉండు' ధాతువు యొక్క సమాపక క్రియారూపము అనుబంధము గా చేరగా వ్యతిరేక క్త్వార్థకమునేర్పడుచున్నది.

కావింపకుండు	4-149
మాదకయుండన్	3-104
చెదకుండవ్	2-210
చెందకుండె	1-278
వలగకుండె	1-188

4 7 4 సమాపక క్రియకు సమాపక క్రియారూపమగు అనుబంధ క్రియచేరుట

4.7.4.1 వ్యతిరేకార్థకము

వ్యతిరేక సమాపక క్రియకు 'అగు' ధాతువు యొక్క సమాపక రూపము అనుబంధముగా చేరుటచే వ్యతిరేకార్థకమగుచున్నది ధాతువు

చివర 'అ' అను ఆగమము వ్యతిరేకార్థకమునందు వచ్చును దీనిని చిన్నయసూరి ల జీ, క జీ, సి జీ, మి జీ అను ప్రత్యయములను విధించి జీత్తులకు, జీ కర్ణ మిత్తుగా నలయాగమములకు ముందున్న ధాతువుయొక్క ఉకారమునకు అకారము వచ్చునని విధించెను దీనిని బట్టి సూరిమతమున అకారమే వ్యతిరేకార్థమని తెలియుచున్నది వ్యతిరేకార్థకమున 'అ' యాగమమని చింతామణి యందు గలదు [2]

తెలుగునందలి వ్యతిరేకార్థక రూపములు కాలత్రయబోధకంబులు మట వ్యాకరణ ప్రసిద్ధము [3]

ధాతువు చివర 'అ' చేరిన వ్యతిరేకార్థక రూపములు పోతన ప్రయోగములలో గలవి క్రింద చూపబడినవి

ఎఱుగు+అ+డు	ఎఱుగడు	3-224
ఓపు+అ+రు	ఓపరు	1-327
కూడు+అ+వు	. కూడవు	1-340
కోరు+అ+డు	కోరడు	1-486
చాలు+అ+డు	చాలడు	2-106
చేయు+అ+రు	చేయరు	1-162

4742 ధాతువుల చివర -అ -చేర్చుటమేగాక లేదు రాదు వ్యతిరేక రూపము అను అన్నంత క్రియలపై వాడుచుండుట పోతన భాషలో కలదు

నేర్చలేదు	1-203
దాటగరాదు	1-489

---

2 వ్యతిరేకాదోభావిని చ లత్స్యాత్ . ఆ క చిం క్రియా 14

3 వ్యతిరేక క్రియ యర్థత్రయ బోధకంబగు, అర్థ త్రయము భూత భవిష్యద్వర్తమానార్థములు ప్రౌఢ వ్యా క్రియా 8 కాలత్రయ పరిణామిగాలెవిసినె గల్గు మూలుంక్రియె యొక్ విరళం ప్రతిషేద క్రియె మాదం -చేయదు మూడుకాలములను అర్థము క మ ద 221

4743 అ కారము లేకయే వాడబడు వ్యతిరేకార్థక రూపములు గలవు వ్యతిరేకార్థకమైన 'అ' అంతర్లీనమై యున్నదని వేత్తలమతము

రాదు 2-31 లేదు 1-93

రాదు 1-238 లేరు 1-47

రావు 10 పూ 1614

4744 వ్యతిరేకార్థకమునందు వాడబడు మరికొన్ని రూపములు

ఏ తేరవు	10 పూ 1625
ఒల్లము	6-44
ఒల్లరు	7-252
కాదు	1-237
కారు	8-590

4.7 5. నామితక్రియలు (APPELLATIVE VERBS)

4751 విశేష్యములకు ఉత్తమ, మధ్యమపురుష ప్రత్యయములు చేరుటచే నామిత క్రియలగుచున్నవి వీనినే విధేయ విశేషణములందురు

పోతన ప్రయోగములు

ఏకవచనము		బహువచనము
ఉత్తమ పురుష యోగ్యుడను	10 పూ 625	పాత్రులము 7-177 తామసులము 10 ఉ 590

మ పు

బంధుండ-వు 10 పూ 1506

బాలుండవు 4-248

4752 నామ ప్రాతి పదికలకు పురుష ప్రత్యయములు చేరునపుడు రూపాంతరతనందును

ఉ.పు		మ పు	
ఏ వ	బ వ	ఏ వ	బ.వ

అకారాంత ప్రాతిపదికలపై	ను	ము	వు	రు[Ø]
ఇకారాంత ప్రాతిపదికలపై	ని	ము	ని	—
ఉకారాంత ప్రాతిపదికలపై	ను	ము	వు	—

4 8.0 అకర్మక – సకర్మక – ప్రేరణార్థకములు (INTRANSITIVE – TRANSITIVE – CAUSATIVES)

క్రియలు అకర్మకములు, సకర్మకములని రెండు విధములు ఈ రెండింటికి భేదము ఒకటి ఆకాంక్ష సమాపకము రెండవది అనాకాంక్ష సమాపకము అనగా కర్మయొక్క ఆకాంక్ష లేనివి అకర్మకములు కర్మయొక్క ఆకాంక్ష కలవి సకర్మకములు ప్రశ్నలు వేయుటకు వీలుగల క్రియలు సకర్మకములు ప్రశ్నలు వేయుటకు వీలుపడని క్రియలు అకర్మకములు మొదటి దానియందు వాక్యార్థము పూర్తి అయి ఆకాంక్ష ఉడుగును రెండవ దానియందు అట్టి శక్తిలేదు అనగా దాని ప్రయోగమున అట్టి ఆకాంక్ష జనింపదని భావము అకారాదులు సకర్మక ధాతువునకు కర్త్రర్థమునందును కర్మార్థమునందును సగును ఉదా వండు, ఇది సకర్మకధాతువు ఏలన ఇది కర్మాకాంక్షను పుట్టించును దేవదత్తుడు వంటకమును వండెను వండెను అను క్రియ వంటకమును – అను కర్మ పదమునాకాంక్షించుచున్నది దేనిని వండెను ? అను నాకాంక్షరాగా వంటకమును కర్మయాకాంక్షను పూరించును కనుక వండు – సకర్మకము దీనికి వండెను అను కర్త్రర్థక రూపమేర్పడును

దేవదత్తుడు వచ్చెను వచ్చు–అకర్మక ధాతువు ఏలన విది కర్మయొక్క ఆకాంక్ష కలిగించుట లేదు కర్త్రర్థకమున వచ్చెను అను రూపమేర్పడును ఈ విధముగా పరిశీలించిన సకర్మక, అకర్మక క్రియలు రెండును విడివిడిగా ఉన్నట్లు కనిపించును కాని సకర్మక క్రియలను ప్రేరణార్థకములుగా గ్రహించుట జరిగినది కొన్నిచోట్ల ప్రేరణార్థకమునకును, సకర్మకమునకును స్పష్టమైన భేదము గోచరము కాక కొంత

క్లేశము నాపాదించుటయు గలదు[1] చిన్నయసూరి అకారాదులు సకర్మకంబులనం గర్తృ కర్మంబులందును లాతికిం గర్తయందునగు

సకర్మకంబులనాగర్మ కాంక్షోత్థాపకంబు అకర్మకంబునా గర్మకాంక్షను త్థాపకంబు[2] అని సూత్రీకరించెను

481 సకర్మక ధాతువులుగా అకర్మక ధాతువులను చేయుటకు కొన్ని మార్గములు కలవు అకర్మక క్రియా ప్రాతిపదికలకు -ఇల్లు అను ప్రత్యయము చేరును -చు, -పు [రూపాంతరములు -ంచు, -చ్చు -వ్పు] -ఇంచు అనెడు సకర్మక ప్రత్యయములు అకర్మక క్రియా ప్రాతిపదికలందలి చివరి వర్ణమునకు బదులుగా గాని, ప్రత్యక్షముగా ప్రత్యయములు అదనముగా చేరుట వలనగాని సకర్మక క్రియ లేర్పడుచున్నవి కాని అన్ని అకర్మక ధాతురూపములకు సమానమైన సకర్మక రూపములు కన్పింపవు

తెలుగు వ్యాకరణ కర్తలు సకర్మకములను, ప్రేరణార్థకములను విడివిడిగా విభజించి చూపలేదు అన్ని సకర్మక క్రియలను ప్రేరణార్థకములుగానే ఉపయోగించిరి సకర్మకములకు కొన్ని అకర్మక ధాతువులకు 'ఇంచు' అను ప్రత్యయము చేర్చుటచే ప్రేరణార్థక ధాతువు లేర్పడుచున్నవి సకర్మక క్రియలకు సమానమైన ప్రత్యయములు చేరి ప్రేరణార్థకములు విధిగా మారవలెనను పట్టింపు లేదు

48.2 సకర్మకాధాతు ప్రత్యయములు .

4821 -డు, -ము, -వు -లు చివరగల అకర్మక ధాతువులకు సకర్మక ప్రత్యయమైన -చు అగమముగా చేరి, దానికి ముందున్న స్వరము వైకల్పికముగా లోపించుచున్నది పోతన ప్రయోగములు

అకర్మక క్రియా ప్రాతిపదికలు			సకర్మక క్రియా ప్రాతిపదికలు	
1 —డు .	ఈడు	:	ఈడ్చు	10 పూ 400
	ఏడు		ఏడ్చు	10 పూ 148
	కూడు		కూడ్చు	0 ఉ 639

1 స్వారిశ్రీ తెలుగు భాషా చరిత్ర పుట 340

2 బా వ్యా క్రియా 48

2 — మ	పూమ		పూమ్చు	10 ఉ 802
	మను		మనుచు	9-10
	మాను		మాన్చు	9-249
3 — ర :	ఒనరు		ఒనర్చు	10 ఉ 690
	చేరు		చేర్చు	0 పూ 248
	తనరు		తనర్చు	1-61
	తీరు		తీర్చు	?-184
	నేరు	:	నేర్చు	8-310
	పేరు	:	పేర్చు	1-273

శకట రేఫసాధు రేఫగా మార్పుచెందుట [ఈ మార్పు వ్రాతలోనే కన్పించును]

	అఱు		అర్చు	3-620
	మాఱు		మార్చు	10 పూ 1162
4 — ల	అదలు		అదల్చు	10 ఉ 561
	కదలు		కదల్చు	9-290
	కూలు	.	కూల్చు	2-177
	కొలు		కొల్చు	3-484
	తగిలు		తగిల్చు	10 ఉ 1098
	తాలు		తాల్చు	3-182
	తేలు		తేల్చు	10 పూ 1117
	విలు	:	విల్చు	3-457
	పిలు		పిల్చు	3-45
	పెలు		పెల్చు	3-451
	ప్రేలు	:	ప్రేల్చు	10 ఉ 533

4522 బిందు పూర్వకమైన -గు, డు అంతమందు గల అకర్మక ధాతు ప్రాతిపదికలకు సకర్మక ప్రత్యయమైన చువర్ణమాదేశముగా వచ్చును

	అకర్మకధాతువులు		సకర్మక ధాతువులు	
1 —గు	అఱఁగు		అఱచు	10 పూ.720
	ఊఁగు	:	ఊఁచు	1 పూ 861
	కదగు	.	కదచు	10 పూ 205
	కఱగు	:	కఱచు	19 ఉ 544
	కాగు	:	కాచు	1-223
	తఱగు		తఱచు	10 పూ 1725
	పఱగు	:	పఱచు	4-339
	రేగు		రేచు	10 పూ 1345
	లేగు		లేచు	10 పూ 85
	వెఱగు	.	వెఱచు	10 పూ 1099
2 —దు	ఉందు	.	ఉంచు	
			ఉమచు	3-848

4 8 2 3 అకర్మక ధాతువు యొక్క తొలియచ్చు మీది వర్ణములన్నియు లోపించి -ంచు/ -చ్చు అను సకర్మక రూపాంతర ప్రత్యయము చేరి క్రింది రూపములు సకర్మకములుగా పరిగణింపబడు చున్నవి

1 —ంచు .

దిగు		దించు	10 పూ 494
తెగు	:	త్రెంచు	10 పూ 1196

2 —చ్చు :

కుర్రియు		క్రుచ్చు	10 ఉ 621
క్రెయ్యు	.	క్రెచ్చు	9-419
ముయ్యు	:	ముచ్చు	8-100
వ్రయ్యు	.	వ్రచ్చు	9-280

4 8.3 -గు, -చు, -దు, -యు చివరగల అకర్మక క్రియా ప్రాతిపదికలకు సకర్మక ప్రత్యయమైన పువర్ణ మాదేశమగును

1 —గు .	అఱఁగు	:	అఱపు	3-433
	తెగు	:	తెంపు	10.పూ 131

రేగు	:	రేపు	10 పూ 721
లేగు	:	లేపు	10 ఉ.509
వెఱగు	:	వెఱపు	10 పూ 224
2 —చు :			
ఆర్చు	:	ఆర్పు	10 పూ 1049
ఈడ్చు	:	ఈడ్పు	10 పూ 391
గడచు	:	గడపు	10 ఉ 494
గెలుచు		గెలుపు	10 ఉ 297
చూచు	.	చూపు	10 ఉ 265
తలచు		తలపు	3-330
తీర్చు		తీర్పు	4-68
త్రుంచు		త్రుంపు	10 పూ 937
3. -డు :			
కూడు	.	కూర్పు	9-553
4 -యు .			
కఱయు	.	కఱపు	10 ఉ 180
కాయు	:	కాపు	9-64
గఱయు	.	గఱపు	10 పూ 1689
నెఱయు	:	నెఱపు	10 ఉ 178
వఱయు	:	వఱపు	10 ఉ.562
పాయు	.	పాపు	9-344
మఱయు		మఱపు	10 పూ 224
మాయు	.	మాపు	7-200
మేయు	:	మేపు	10 పూ 524

అకర్మక ధాతువు నందలి 'ఇ'వర్ణము సకర్మకమున 'ఉ' వర్ణముగా మార్పు చెందినది

కడియు	.	కడుపు	7-162
తెలియు	:	తెలుపు	9-43

వడియు	వడుపు	8-433
పొలియు	పొలుపు	10.ఉ 1158

6. క్రియా ప్రాతిపదిక సకర్మకత్వమున పర్యాయ రూపత పొందును.

కొను	కొలుపు	8-303
చచ్చు	చంపు	10.ఉ 1129

7 కొన్ని అకర్మక ధాతువులకు 'పు' అను సకర్మక రూపాంతర ప్రత్యయము చేరునపుడు ధాతువు వర్ణవత్యయమును పొందును

తిరుగు	త్రిప్పు	10 ఉ 195

4841 క్రింది అకర్మక క్రియా ప్రాతిపదికలకు -ఇంచు అను సకర్మక ప్రత్యయము చేరి సకర్మకత్వము పొందుట కలదు.

కదియు	కదియించు	8-273
కుదియు	కుదియించు	9-189
కురియు	కురియించు	3-658
గదియు	గదియించు	8-273
పుట్టు	పుట్టించు	2-56
పొందు	పొందించు	10 పూ 1172

4842 కొన్ని ధాతువులు సకర్మములుగా మారునపుడు రెండు రూపములు పొందును

అడఁగు	:	అడచు	10.పూ 720
		అడగించు	3-492
అదలు	:	అదల్చు	10 ఉ 561
		అదలించు	8-484
ఒనరు		ఒనర్చు	10 ఉ 690
		ఒనరించు	4-844

4843 కొన్ని అకర్మక ధాతువులు సకర్మకత్వము పొందునపుడు రూపాంతరమును పొందును

అగు	కావించు	2-11
వచ్చు	రావించు	7-37

4844 కొన్ని ధాతువులు పోతన భాగవతమున సకర్మక క్రియలుగానే వాడబడినవి

అగలించు	9-434	త్రెంచు	10 పూ 1196
ఊడ్చు	1-172	త్రోచు	9-545
ఇచ్చు	4-454	నెలచు	4-69
కలపు	10 ఉ 180	ప్రోచు	4-823

485 ప్రేరణార్థకములు (CAUSATIVES)

ప్రేరణము అనగా ఉత్తేజపరచు అను అర్థము గలదు. ఒక కార్యమును ఒకరిచే చేయించుట ప్రేరణము. కనుక భావమును బట్టి, కార్యమును బట్టి ప్రేరణ మేది, ఎచ్చట నున్నది చెప్పుట సులభము

తెలుగున ప్రేరణార్థకములు నాలుగు విధములుగా ఏర్పడుచున్నవి

1 చేయుధాతువు అన్నంత క్రియలపై చేర్చుట

2 ధాతువు చివర -ఇంచు ప్రత్యయము చేరుట

3 చువర్ణమును చేర్చుట

4 పువర్ణమును చేర్చుట వలన ఏర్పడును.

4851 'చేయు' ధాతువు అన్నంత క్రియలపై చేర్చుట వలన ప్రేరణార్థక రూపము లేర్పడును

'చేయు' ధాతువు ప్రేరణార్థకముగా అన్నంత క్రియలపై వచ్చుట నన్నయ కాలమునందే గలదు

శుక్రు వశ మందజేయుము వారిన్ భార అర 1-188

ఇట్లు 'చేయు' ధాతువుతో సమానమైన తమిళ ధాతువులను అనుబంధములుగా చేర్చి ప్రేరణార్థకములను చేయుట నేటి వ్యావహారిక తమిళ భాషలో గలదు 'హొడచ్చెయ్ దేన్ కట్టప్పణ్ణి నేన్' ఇందు చెయ్, పణ్ అను ధాతువులు, అనుబంధములు తెలుగునందలి చేయు, పన్ను అను వానితో సమానములు

పోతన ప్రయోగములు .

అలరఁజేయు	3-219
అలవడఁజేయు	3-317
ఒందఁజేయు	2-101
పొందఁజేయు	2-179
పండఁజేయు	3-109

4 8 5 2 ధాతువుల తుదిని -ఇంచు చేరుట

ధాతువుల చివర ఇంచును చేర్చుట జరుగును సంస్కృత ధాతువులపై, తెలుగు నామములపై, తెలుగు ధాతువులపై ఈ ఇంచు వచ్చుచున్నది తెలుగు ధాతువులపై ఇది ప్రేరణార్థకముగా గుర్తింపబడుట నన్నయకు ముందు ప్రాచీన శాసన భాషలోనే స్థిరపడినట్లు తెలియుచున్నది[3]

పోతన ప్రయోగములు :

అకర్మక క్రియ	సకర్మక క్రియ	ప్రేరణార్థకము	
అగలు	అగల్చు	అగలించు	10 ఉ 541
అడగు	అడచు	. అడగించు	3-492
అదలు	అదల్చు	అదలించు	8-484
ఎగయు	ఎగచు	. ఎగయించు	4-97
ఒసరు	ఒసర్చు	ఒసరించు	4-84
తగిలు	తగిల్చు	తగిలించు	1-465
మరపు	మరచు	మరపించు	10 పూ 189
మెప్పు	మెచ్చు	. మెప్పించు	8-561

4.8.5 3 ధాతువులపై చువర్ణము చేర్చుట

ధాతువుల చివర 'చు'వర్ణము చేర్చుట ప్రాచీన కాలమునందే స్థిరపడినది. నన్నయ భారతమున చువర్ణాంత రూపములు గలవు

3 ఎత్తిచ్చి కట్టిచ్చి, వెల్వరించినన్ . యుద్ధమల్లుని బెజవాడ శాసనము 9వ శతాబ్ది

కట్టిచ్చి : పండరంగుని అద్దంకి శాసనము

పోతన ప్రయోగములు :

రేగు [స్వార్థము]	రేచు [ప్రేరణార్థకము] 10 పూ 1345
లేగు	లేచు [ప్రేరణార్థకము] 10 పూ 85

4854 పు వర్ణమును చేర్చుట

ధాతువుల తుదిని 'పు'వర్ణమును చేర్చుట కూడ ప్రాచీన కాలము నుండి స్థిరపడినదే

స్వార్థము	ప్రేరణార్థకము
రేగు	రేపు 9-406

4855 -చు వర్ణాంత సకర్మక ధాతు రూపములకు ప్రేరణార్థక ప్రత్యయమైన -ఇంచు చేరినపుడు -పు వర్ణమాదేశముకాగా సంధిగత మార్పునకు లోనగును.

సకర్మకములు	ప్రేరణార్థకములు	
కలచు	కలపించు	10 పూ.1572
కోర్చు	కోర్పించు	9-523
వదచు	వదపించు	7-199
మెచ్చు	మెప్పించు	9-261
విడుచు	విడిపించు	10 పూ 845

4856 కురియు మొదలగు అంతర్గర్భిత ప్రేరణార్థకములు పోతనలో కలవు

కురియు   కురిపెన్

కంటకంబున బాదు సరక్తంబు గురిపె నేవిధంబున గురిపెనో యెఱుగు మీవు   9-54

కడియు   కడిపెన్

కృష్ణుండంత   గురిపెన్   10 ఉ 24

4857 అన్వాదులగు ధాతువులకు -ఇపించు చేరిన ప్రేరణార్థక ధాతువులగును

విను   వినిపించు   7-8

4858 అన్నంత ధాతువునకు పనుచు అనుధాతువు అను ప్రయుక్తమై ప్రేరణార్థకమగు చున్నది

అలిమందలనమంద గమనంబున ముందర నడవంబంచి

పిలుందం 10 పూ 425

పరలోక నమస్కారంబులు సేయంబనిచి 10 పూ 138

తెలుగున ఇంచు, చువర్ణము, పువర్ణము చేరుటచే ప్రేరణార్థక రూపము లేర్పడుచున్నవని పై యుదాహరణములను బట్టి తెలియుచున్నది

ప్రాచీన కాలమున తమిళ, కన్నడములందు వ, వి అనునవి ప్రేరణార్థకమైన ఆగమములుగా వచ్చుట కలదు తెలుగున గించు, పుల భావార్థకములుగా కృత్ప్రత్యయములుగా స్వీకరింప వచ్చును చువర్ణాంత పువర్ణాంత రూపములు కాలక్రమమున స్వార్థములుకాగా మరల ఇంచు చేర్చగా వినిపించు, తినిపించు మొదలగు రూపములు బయలు వడినవి ఇట్లు భిన్నకాలములలో, భిన్న అవస్థా భేదములను పొందుచు వచ్చినవి చివరకు వీని కన్నిటికి సమన్వయము కుదర్పలేక చిన్నయసూరి 'ఇంచుక్పు క్పు గాగమంబులు పరంబులగునపుడు ఆగమ, ఆదేశ లోపంబులు పెక్కు తెఱంగులంగా నందఁబడియెడి[4] అని వ్యాకరించెను

ఇంచు అనునది ప్రాచీన శాసనములందు ఇచ్చు అను రూపముతో గూడ నున్నది[5]

కన్నడమున ఇసు అను ఆగమము ప్రాచీన భాషలో ఎక్కువగా ప్రేరణార్థకముగా వాడబడుచుండెను[6] ఈ ఆగమములలోని ముఖ్య భాగము [ఈ -ఇచ్చు, ఇంచు - ఇసు] ఈ ధాతు రూపమే మూలద్రావిడ ధాతువైన 'ఈ' ప్రేరణార్థకముగా వాడ బడుచుండుట నిర్వివాదము ఈ

---

4 బా వ్యా క్రియా 77

5 పరియిచ్చువారు ద హ శా 5 నెం. 1011 కాలము క్రీ శ 1063
పరియించువారు ద హి శా 1009 క్రీ శ 1082

బిడిసిదర్ - [బిడు+ఇసు+ఇదర్] - విడిపించిరి
విరసిదోమ్ - విరు+ఇసు+దోమ్ [6, 7 శతాబ్దముల కన్నడ శాసనములు · ఏ ఎస్ నరసింహయ్య మైసూరు

ధాతువు యొక్క పర్యాయవాచి రూపములే ఇచ్చు, ఇంచు, ఇను మొద లగునవి అనుట యుక్తముగా నుండును దీనిని బట్టి తెలుగు తక్కిన ద్రావిడ భాషలతో ప్రేరణార్థ నిర్మాణ పద్ధతి యందు అభిన్నమని చెప్ప వచ్చును తెలుగున ప్రేరణార్థక రూపములోను, పు వర్ణములు చేరుట ప్రాచీనము ఇంచు చేరుట అర్వాచీ దశ, చేయు అనుబంధముగా చేర్చుట అర్వాచీనము

490 అసమాపక క్రియలు NON-FINITE VERBS)

తెలుగు క్రియలను సమాపక అసమాపకములని రెండు విధ ములుగ విభజింప వచ్చును చేసెను చేయగలదు చేయును, చేసితివి, చేయను మొదలగునవి సమాపక క్రియలు చేసినన్ చేయ, చేయక, చేసి, చేయని, చేసెడు, చేసిన మొదలగునవి అసమాపక క్రియలు ఇందు మొదటిది వాక్యమున ఆకాంక్ష సమాపకము రెండవది వాక్యమున అనా కాంక్ష సమాపకము పోతన భాగవత భాగమున గల అసమాపక క్రియలు ఈ క్రింద ఉదాహరింపబడినవి

491 క్త్వార్థకము (PAST PARTICIPLE)

4911 భూతకాలిక అసమాపక క్రియ క్త్వార్థకంబని వ్యాకరణకారులు సూచించిరి క్త్వార్థంబునందు ప్రాతిపదికకు 'ఇ ప్రత్యయము వచ్చి చేరును చిన్నయసూరి ఏకకర్తృకంబులగు క్రియలలోపల నెయ్యది పూర్వ కాలికంబగు దద్వాచియగు ధాతువునకు వర్ణంబగు ఇదియె క్త్వార్థంబు నాఁబడు[1]నని పేర్కొనెను

అరిగి	1-153	గెలిచి	10 పూ 1659
ఇడి	1-264	చొక్కి	9-450
ఉండి	2-136	ద్రొబ్బి	10 ఉ 398
ఎఱింగి	3-815	పిల్చి	3-975
కట్టి	10 పూ 660	పుచ్చి	9-162
భాషించి	4-59	ఆశ్రయించి	2-56

1 బా వ్యా. క్రియా 38

4.9.1.2 య కారాంత ధాతువులకు 'ఇ' ప్రత్యయము చేరునపుడు సకార మాదేశముగా వచ్చును

అరయు+ఇ	అరసి	4-760
ఏయు+ఇ+న: ఏసిన		1-276
ఏయు+ఇ+నన్	ఏసినన్	10 ఉ 857
కోయు+ఇ	కోసి	1-315
చేయు+ఇ	• చేసి	10 పూ 1160
నడయు+ఇ	నడసి	1-233
మెఱయు+ఇ	మెఱసి	9-164

4 9.2 వ్యతిరేక క్త్వార్థకము (NEGATIVE PARTICLE)

4 9 2.1 ధాతువునకు అక అను ప్రత్యయము చేర్చగా వ్యతిరేక క్త్వార్థకమగును ఏకస్వర ధాతువులపై బిందుగం అ కారములోపించును

ఉరుగు+అక	ఉరుగక	3-386
పడు+అక	పడక	1-165
పోవు+అక	పోవక	1-511
మాను+అక	మానక	3-119
వచ్చు+అక	రాక	10 పూ 756

4 9 2.2 బిందు పూర్వక చ వర్ణాంత ధాతువులపై వ్యతిరేక క్త్వార్థక అక ప్రత్యయము పరమగు నపుడు చ కారస్థానమున వకార మాదేశముగా వచ్చును

కొంచు+అక	. కొంవక	2-225
నడచు+అక	: నడవక	10 ఉ 1282
తలంచు+అక	తలంపక	10 పూ 171
ఊహించు+అక	ఊహింపక	10 పూ 855
సహించు+అక	: సహింపక	1-318
సంతసించు+అక	సంతసింపక	1-479

4 9 2 3 చ వర్ణాంత ప్రాతి పదికపై వ్యతిరేక క్త్వార్థక అక ప్రత్యయము చేరునపుడు చ కారమునకు వ కారమాదేశమగును.

కొలుచు+అక : కొలువక 8-737
తెలుచు+అక . తెలువక 10 పూ 224
విలుచు+అక : విలవక/విల్వక 10 ఉ 793
మలుచు+అక మలువక 8-130
విడుచు+అక విడవక 3-386

4924 చ్చు వర్ణాంత ధాతువులకు వ్యతిరేక క్త్వార్థక ప్రత్యయమైన అక చేరినపుడు క్త్వార్థక రూపములు అనేక విధములుగ వచ్చును

ఇచ్చు+అక : ఈక 8-609
వచ్చు+అక రాక 10 పూ 756

4925 వ్యతిరేక క్త్వార్థక ప్రత్యయము చేరునపుడు కొన్ని ధాతువులు రూప పరిణతి పొందును

కను+అక కానక 3-181
నేర్చు+అక నేరక 9-303
పోవు+అక పోవక 1-511
పోక 1-104

4926 యువర్ణాంత ధాతువులపై అక ప్రత్యయము చేరునపుడు యుకార స్థానమున వకార మాదేశమగును

కురియు+అక కురవక 3-42

4927 ఊరు+అక ఊరక 1-80 అనునది ఊరు అను ధాతువు నుండి వస్థ ధాతువు నుండి ఉద్భవించినదని ఊహించ వచ్చును.

49.3 శత్రర్థకము (PRESENT PARTICIPLE)

4931 ధాతువులపై -చున్ ప్రత్యయము చేరుట వలన శత్రర్థక మేర్పడును

అను+చున్ , అనుచున్ 3-643
అడు+చున్ అడుచున్ 4-683
ఊర్చు+చున్ ఊర్చుచున్ 10 పూ 1756
చచ్చు+చున్ : చచ్చుచున్ 4-28
వడు+చున్ : వడుచున్ 4-339

4 9 3.2 అవ్వాదులపై క్త్వర్థక చువర్ణము చేరునపుడు ధాతువు తుది యత్వము వైకల్పికముగ లోపించును దాని స్థానమున ంచు, న్చు, మ లుగ వ్రాయుట సంభవించును కటు సంరంభముతో విదర్భతనయుం

గైకొందునంచున్ 10 పూ 1719

కర్ణ రంధ్రముల్

బలువుగ మూసి కొంచు జన బాడి యటందురు 4-90

కై కొందువంచున్ 10 పూ 1719

వీరుమా

వారలటంచుబుద్ధి ననవద్య తలంచిన 4-923

4.9.4 అన్నంతములు (INFINITIVES)

4 9 4 1 ప్రాతిపదికకు -అన్ ప్రత్యయము చేరగా అన్నంత రూపమేర్పడును

ఎనయు+అన్	ఎనయన్	4-860
ఎఱుగు+అన్	ఎఱుగన్	3-249
తలచు+అన్	. తలవన్	3-1035
దొరగు+అన్	దొరగన్	4-223
మిగులు+అన్	మిగులన్	3-54
వెడలు+అన్	. వెడలన్	4-822

4 9 4 2 చు వర్ణాంత ధాతువులందలి 'చ' కారస్థానమున వ కారమాదేశముగ వచ్చును

కఱచు+అన్	కఱవన్	10 పూ 711
గెలుచు+అన్	గెలువన్/గెల్వన్	10 ఉ 706
వగచు+అన్	: వగవన్	1-43

4 9 4 3 ఇంచుక్కు మీద అన్ ప్రత్యయము చేరగా 'చు' స్థానమున వ కారమాదేశమగును

కావించు+అన్	కావింపన్	2-96
కురియించు+అన్	కురియింపన్	9-438
గెంటించు+అన్	గెంటింపన్	10 ఉ 887

వంచించు+అన్	వంచింపన్	8-47
పొందించు+అన్	పొందింపన్	7-126
అగ్గించు+అన్	అగ్గింపన్	3-116
ఉచ్చరించు+అన్	ఉచ్చరింపన్	4-516
చింతించు+అన్	చింతింపన్	10 ఉ 22

4.9 4 4 'అగు' దాతువునకు -కాన్ అనునది అన్నంత రూపము -కాన్ అనునది కన్ గా మారి అదే యర్థమున ఉపయోగింపబడును

అంటఁగన్	10 ఉ 426
చూడఁగన్	10 ఉ 1047
దీవింపఁగన్	3-429
పట్టఁగన్	4-164
పోరంగన్	10 ఉ 849
మానుఁగన్	1-256

4 9 4 6 అన్నంతములు మరియొక దాతువునకు పూర్వాంశములు గా వర్తించును.

తెగన్+వేయు	తెగ వ్రేయు	10 ఉ 22
తెలియన్+నేరరు	తెలియనేరరు	10 పూ 940
త్రుంపన్+వచ్చు	త్రుంప వచ్చు	10 పూ 1532
ఒగన్+వైచు	ఒగవైచు	10 పూ.1747
పడన్+ద్రొబ్బు	పడద్రొబ్బు	10 పూ 1374

4 9.4 7 కొన్ని వష్ట ధాతువుల అన్నంత రూపములపై ఇతర దాతువుల చేరగా దాతువులేర్పడు చున్నవి

ఒదన్ + కూర్పుము		ఒనగూర్పుము	9-553
ఒదన్ + పడు+అక	:	ఒదంబడక	9-344
ఒడిన్ + పఱిచి	.	ఒదంబఱిచి	10 పూ 18

4948 ఈ క్రింది అన్నంత రూపములు కేవలము అవ్యయములుగ ప్రయోగింపబడెను.

ఉల్లిపిల్లిన్	3-536
ఒల్లిన్	3-188
పంధిల్లిన్	3-746

4949 తెంచు ధాతువునకు అన్నంత రూపమగు తేరన్ పోతన ప్రయోగములలో కలదు

అరుగుదెంచు+అన్	అరుగుతేరన్	10 ఉ 533
పుత్తెంచు+అన్	పుత్తేరన్	10 ఉ 645

4.9.5 చేదర్థకము (CONDITIONAL) అప్యర్థకము (CONCESSIVE

ప్రాచీన కాలమున నన్నయకు పూర్వము చూపినన్, చేసినన్ మొదలగు ఇనన్ అంత చేదర్థకరూపములు శాసనములలోమన్నట్లు తెలియుచున్నది [2] దీని ననుసరించి చిన్నయసూరిచేదర్థంబున నపర్ణంబు ద్రుతాంతంబగునని సూత్రీకరించెను [3] ఇవి నన్నయ భారతమువందుమ గలవు ఏని అనునది సమాపకక్రియారూపములపై చేర్చుటచే నన్నయ భారతమున చేదర్థకములైనవి చాల గలవు [4]

. తెలుగున చేదర్థక మీ క్రింది విధముగా నేర్పడినదని తలంపవచ్చును.

---

2 పయివారల వెల్వతించినన్ అశ్వమేధంబు ఫలంబు అగు ఉపేక్షించి వాలింగంబతిసిన పాపంబు పగలుగని పైతురేనియు మ 900 క్రి వె యుద్ధమల్లుని బెజవాడ శాసనము

3 బా. వ్యా క్రియా 41

4 వల్లలేదయ్యేనేని భార 2-32
వల్లసేసితిరేని భార ఆది 2-34
మమ్ము విడిచితేని యప్పుడ ప్రాణంబులు విడుతుము భా. 5-61

1 వకారము చేరుటచే చేదర్థకమైనది చేసినన్

2 చోన్, ఎడలన్ అను అవ్యయములు క్రియాజన్య విశేషణములపై చేర్చుట, వచ్చినచో, రాని యెడలన్

3 వాడు, అప్పుడు, అను శబ్దములను క్రియాజన్య విశేషణములపై చేర్చుట, చేసినాడు వచ్చినయప్పుడు

4 ఆ అనుదానిని సమాపక క్రియా రూపముపైని చేర్చుట, వచ్చినా జరుగును

5 చే, తే అనువానిని క్త్వార్థకములపై చేర్చుట చేసితే, పలికితే, వింటే

పోతన ప్రయోగములు :

4951 -ఇనన్ ప్రత్యయము ధాతువులపై చేరుటచే తెలుగున అవ్యర్థక చేదర్థకము లుద్భవించుచున్నవి

విల్చు+ఇనన్	విల్చినన్	10 ఉ 456
మ్రగ్గు+ఇనన్	మ్రగ్గినన్	9-296
వ్రాలు+ఇనన్	వ్రాలినన్	10 ఉ 414

4952 -ఏని ప్రత్యయము భూతకాలిక సమాపక క్రియకు చేర్చుటచే చేదర్థక మేర్పడును

అలిగెద+ఏని	అలిగెదవేని	10 పూ 42
ఏగెన్+ఏని	ఏగెనేని	2-33
చెప్పెన్+ఏని	చెప్పెనేని	1-306
చేసితివి+ఏని	చేసితివేని	10 పూ 1515

4953 చోన్ అను అవ్యయము క్రియాజన్య విశేషణములపై చేరి చేదర్థక మగుచున్నది

వ్రక్కలు చేయుచో

"వక్షః కవాటంబు వ్రక్కలుసేయుచో ఘనకుఠారంబుల కరణి నొప్పు గంభీర హృదయ పంకజము భేదించుచో గుద్దాలములభంగి గొమరు మిగులు ధమనీ వితానంబుదవిలి ఖండించుచో బటుల విత్రంబుల పగిది

మెఱయు నితర విశాలాంధ్ర జాతంబు ద్రెంచుచో గ్రీక చ వంపుకణం
గరిమఁజూపు 7-297

ఉత్పాదించుచోన్ .

జగమును త్పాదించుచోఁ ద్రావి 7-289

4.9.6 భూతార్థక ధాతుజ విశేషణము (PAST ADJECTIVE)

4.9 61 -ఇన ప్రత్యయము ధాతువుపై చేర్చుట వలన భూతార్థక ధాతుజవిశేషణ మేర్పడుచున్నది [ఇది భూతకాలికమైన -ఇన్, విశేషణ చిహ్నమైన అ అను రెండు పదాంశముల కలయికచే ఏర్పడినది]

ఆడు+ఇన	:	ఆడిన	4-221
ఒనర్చు+ఇన		ఒనర్చిన	4-372
త్రొక్కు+ఇన		త్రొక్కిన	3-662
పడు+ఇన		పడిన	4-632
వచ్చు+ఇన	.	వచ్చిన	7-852

4 9 6 2 న, ద కారాంత ధాతువులకు అ ప్రత్యయము పరమగునపుడు ధాత్వంత వర్ణమునకు ద్విత్వము వచ్చును ఇన పరమైన ద్విత్వము రాదు

అను+అ	:	అన్న [అనిన]	10 పూ 150
కను+అ	.	కన్న [కనిన]	8-484
విను+అ		విన్న [వినిన]	3-551

4 9 6 3 యు/- య్యువర్ణాంత ధాతువులపై -ఇన చేరుటచే యువర్ణ స్థానమున స కారమాదేశముగ వచ్చును

దయ్యు+ఇన	—	దస్సిన	10 ఉ 114
వేయు+ఇన	—	వేసిన	9-572
ప్రేయు+ఇన	—	ప్రేసిన	3-681

4 9 6 4 అగు, పోవు ధాతువులకు -ఇన ప్రత్యయము చేరునపుడు వాని తుది వర్ణముల స్థానమున 'యు'కార మాదేశముగా వచ్చును

అగు+ఇన	అయిన	10 పూ.1245
పోవు+ఇన	పోయిన	10 ఉ 845

4.9.7 తద్ధర్మార్థక ధాతుజ విశేషణము
(HABITUAL ADJECTIVE)

4.9.7.1 -ఎడి/- -ఎడు/- Ø అనునవి తద్ధర్మార్థక ధాతుజ విశేషణ ప్రత్యయములు. ఇది పర్యాయ ప్రవృత్తిని పొందును.

కల్గు+ఎడి	కల్గెడి	2-251
తూఱు+ఎడి	తూఱెడి	2-45
వచ్చు+Ø	వచ్చు	1-516
విను+Ø	విను	3-944
కదలు+ఎడు	కదలెడు	1-341
క్రోలు ఎడు	క్రోలెడు	10 పూ "83
చేరు+ఎడు	చేరెడు	1-218
పాఱు+ఎడు	పాఱెడు	8-334

4 9 7 2 ఉదంతమగు తద్ధర్మార్థ విశేషణమున కచ్చు పరమగునపుడు నగాగమంబగు[5]నని సూరి సూత్రీకరించెను ధాతువునకు -ఎడు అను తద్ధర్మార్థక విశేషణము పరమగునపుడు -న్ ఆగమముగా వచ్చును

తొరగు+ఎడు+అశ్రు	తొరగెడు నశ్రు పూరంబుల	4-77
పుట్టు+ఎడు+ఎఱిగింపు	పుట్టెడు నెఱిగింపు	1-45
సలుపు+ఎడు+అనఘాత్మక	సలిపెడునన ఘాత్మ	3-303

4 9 7 3 -ఎడు ప్రత్యయము పరమైన ధాత్వంతవర్ణ పూర్వస్వరము ఇకారముగా మారును.

ఎఱుగు+ఎడు	ఎఱిగెడు	1-99
తిరుగు+ఎడు	తిరిగెడు	4-237
బ్రదుకు+ఎడు	బ్రదికెడు	1-393
సలుపు+ఎడు	సలిపెడు	3-303

4 9 7 4 యువర్ణాంత ధాతువులకు -ఎడి ప్రత్యయము పరమైనచో ధాత్వంత వర్ణమగు 'యు'కార స్థానమున పకార మాదేశమగును

వెలయు+ఎడి	వెలపెడి	3-253

---

5 బా వ్యా సంధి 33

4975 ధాతువులకు తద్ధర్మార్థక ధాతుజ విశేషణ ప్రత్యయమగు -ఎడు పరమైనచో ఇయ్ ఆగమముగా వచ్చును

చను+ఎడు - చను+ఇయ్+ఎడు - చనియెడు 1-330

498 వర్తమానార్థక ధాతుజ విశేషణము :

(BOUND PRESENT ADJECTIVES)

4981 ధాతువులపై -చున్న అను ప్రత్యయము చేరుట వలన వర్తమానార్థక ధాతుజ విశేషణ మేర్పడుచున్నది

చను+చున్న	చనుచున్న	4-737
చూచు+చున్న	చూచుచున్న	9-100
తోచు+చున్న	తోచుచున్న	10 ఉ 990
వలుకు+చున్న	వలుకుచున్న	4-433

4982 చున్న అనుదానిలో చువర్ణము వర్తమానార్థమును సూచించుచున్నది ఉన్న కేవలము అనుబంధమే

[చ్+ఉన్న - చున్న]

చనుచున్నవాడవు	10 పూ 1301
మేపుచున్న కొడుకులు	10 పూ 524

499 వ్యతిరేకార్థక విశేషణములు :

(NEGATIVE ADJECTIVE)

4991 ధాతువునకు -అని అను ప్రత్యయము చేరుటచే వ్యతిరేకార్థక ధాతుజ విశేషణ మేర్పడుచున్నది

చూపు+అని	చూపని	1-511
త్రిప్పు+అని :	త్రిప్పని	7-63
పాయు+అని	పాయని	10 పూ 131

4992 చు వర్ణాంత ధాతువులపై వ్యతిరేకార్థక ప్రత్యయము -అని పరమైన చకారస్థానమున వకారము వచ్చును

కొలుచు+అని . కొలువని 8-483

4 9.9 3 ధాతువులపై -అమి ప్రత్యయముచేరుటచే వ్యతిరేకార్థక ధాతుజ విశేషణ మేర్పడుచున్నది

కమ+అమి	కానమి	3-510
పోరు+అమి	పోరామి	10 పూ 727

[పోరమి కావలసియుండగా పోరామిగా మారినది]

4 9 9 4 వ్యతిరేకార్థక ధాతుజ విశేషణ ప్రత్యయము -అని చేరుటచే -కను ధాతువు రూపాంతరమును పొందును

కను+అని	కానని	8-724

4. 0.0 క్రియా విశేషణములు (ADVERBS)

నామ విశేషణము, క్రియా విశేషణములని విశేషణములు రెండు విధములు నామమును గూర్చి విశేషించునది నామ విశేషణము నేడు దీనిని విశేషణ (Adject ve) మని సంక్షేపములో పిలుచుచున్నాము. క్రియల అర్థమును విశేషించునవి క్రియా విశేషణములందురు ఆంగ్లమున వీనినే (Adverbs) అని వ్యవహరింతురు విశేషణ భాగములైన నామ విశేషణములకును, క్రియా విశేషణములకును గల రూపభేదము అల్పమనుటలో సందేహము లేదు

ద్రావిడ భాషలలో క్రియా విశేషణములనందగు ఒక జాతిపదములు లేవు, అట్టి క్రియా విశేషణములుగా వాడబడుచున్న పదములన్నియు నవిభక్తికములో లేక అవిభక్తికములో అయిన నామములుగాని, ధాతు మూలరూపములుగాని, తుమున్నర్థక రూపములుగాని అయి ఉన్నవి అని వ్రాసియున్నారు [1]

---

1. Every word that is used as an adverb in the Dravid an Languages is either a noun decl nab e or indeclinab e or a verbal theme or the infin tive or gerund of a verb.

C G D PP 553-554

తెలుగున క్రియా విశేషణములను ఈ క్రింది విధములుగా విభజింపవచ్చును

1 దేశ వాచకములు [స్థల వాచకములు]

2 కాల వాచకములు

3 గుణవాచకములు

4. పరిమాణ వాచకములు

5 పరిణామ వాచకములు

6. ప్రకార వాచకములు

ఈ విభజన స్థూలముగా చెప్పబడినది.

4.10.1 పోతన వాడిన క్రియా విశేషణములు

4 10 1 1 స్థల వాచకములు

స్థలము నుద్దేశించి తెలుపబడినవి

అచట   దక్షసిన్

బరువడి ద్రుంపు మీపచట బ్రాహ్మణతేజము
జేయపంటివే   4-109

అచ్చట . తోయములం గ్రుంకి విష్ణుతో నచ్చటనా
రాయణునకును నమస్కృతులు   4-247

అవ్వల : ఘను డుత్తరించి యవ్వల దనరెడు   4-378

ఇక్కడ ఇక్కడనున్న బాంధవుల కెల్లను   10 పూ 1402

ఇచ్చటన్ . ఇచ్చటఁ బొమ్మనక నివారించిన   4-76

ఎక్కడ భూభాగాన భోగాగంబుల నెక్కడ జనియె 4-474

ఎందు . అత డెందు బోయెను   9-62

దాయ దాయవచ్చిన గలంగి   3-723

దాయన్ తానును దాయనేగి యతియోదంబొప్ప 10 ఉ 498
ద్వారకా నగరంబు దాయఁజని   10 ఉ 599

బయలు భయవశినెగసి బయల బడు   8-212

వెనుక . ఇట్లు రక్కసులు తన వెనుక జొచ్చిన 7-392

4.10 1 2 కాల వాచకము

ఇపుడు ఏమ విషమస్థలనై యిపుడున్నదానను 4-498

ఇప్పుడు . నరనాథా యిది యిప్పుడు, వారవిన 4-397

ఎప్పుడు తాము జరింపనాత్మలఁ దలఁతు రెపుడు 3-489

ఎప్పుడున్ విశేషగతిన్ వెలుఁగొందు నెప్పుడున్ 4-627

4.10 1.3 గుణ వాచకములు

అల్లనల్లన అంత అల్లనల్లన లేచినిలుచుండి 9-418

చక్కన తొంటి విధముగ నుండ
దెలిసి చక్కనవచ్చి దేవకి పిల్లాడెరమ్మని
10 పూ 148

4.10.1.4 పరిమాణ వాచకములు

ఎన్ని దప్పి
గొన్నబాలకు దబ్బి పీకెన్ని గ్రోలు 4-925

కొంత వానవర్ధకి వాడిగా జెలిచిన కుద్దాల ముఖముల గొంత
త్రవ్వి 4-890

పెక్కు . పరవిభయంకరంబులగు పద్మములుల్
దగ బెక్కుసేసి 4-809

పెచ్చు పెచ్చు పెరిగి విచ్చలవిడిం 9-230

4 10.1.5 పరిణామ వాచకములు .

అంత అంతమీద విష్ణు యాజ్ఞయొదలఁదాల్చి 3-790

ఇంత ఆ, దరమున నెఱిగింతు మింత ధర్మ చరిత్రా
4-397

4.10.1.6 ప్రకారార్థకము

అట్లు మారిరేగినట్లు పిడుగుమార్చి 10 ఉ 861

ఇట్లు ధృతరాష్ట్రునుద్దేశించి యిట్లనియె 3-23

4 10 2 1 అగు ధాతువన్నంత రూపమైన కాన్ చేరుట వలన నామములనుండి క్రియా విశేషణములు ఏర్పడుచున్నవి

-కాన్ -గ/- గన్/- గాన్

-గ	పొలుపుగదాల్చి	10 ఉ 958
	బలువుగమూసి	4-90
	మానుగవిభజించి	8-310
-గన్	తిరముగనుండు	4-923
	పొందుగనెఱిగింపుము	3-717
-గాన్	ఏడుగడయుగా నెఱింగి	3-803

4 10 2 2 వ్యతిరేక క్త్వార్థకములు క్రియా విశేషణములుగా వాడబడినవి

ఉడుగక వినరు	10 ఉ 1001
ఎఱుంగక దూఱు	10 పూ 330
కాల్పకపోయి	10 పూ 38
తిరుగక చప్పు	8-588
పొరయక తొలగును	3-311
మాఱుమాట పలుకకయుండు	4-85
ముసుగు పడక దవరి	10 పూ 681

4 10 2 3 శత్రర్థకములు క్రియా విశేషణములుగా వాడబడినవి

ఉలికించు కొమచునరిగెదను	10 పూ 3 7
పొందుచునుందురు	3-555

4.10 2 4 అన్నంత రూపములు క్రియా విశేషణములుగా గల రూపములు

చయ్యన జవన్	3-660
ఢాల నొప్పారి	3-795
చూడనొప్పగు	4-689
చేయంబడియె	4-419

4 10.3 1 కొన్ని నామములకు -న్/ -న అదనముగా చేరి క్రియా విశేషణ అగు చున్నవి.

-న్ ·	ప్రాప-న్	10 పూ 1044
	విలువ-న్	3-406
	విల్వగ-న్	3-623
	వగుల-న్	10 ఉ 733
	పదగ-న్	8-609
	మానుగ-న్	3-333
-న	గ్రక్కున	7-49
	మెల్ల-న	10 పూ 892

4 10 4 1 ధ్వన్యనుకరణ రూపములు (ONOMATOPOEIA FORMS) క్రియా విశేషణములుగా వాడుట గలదు

		మిస మిస	10 పూ 754
కోయని	10 పూ 1184	పదపదపదకెన్	10 ఉ 237
తమ్మని	4-615	గిరగిర	10 ఉ.540
దిర్దిర	10 ఉ 887	ఘల్లని	10 పూ 367
బగ్గన	0 పూ 386	జుంజుమ్మని	8-104
మిటమిట	4-650	భగభగమని	10 పూ 673

4 11.0 పదకల్పములు (CLITICS)

పదములకు లేక పద బంధములకు చేర్చు ప్రత్యయరహిత శబ్దముల సమూహమును పద కల్పములందురు [1] ఒకటి రెండక్షరముల ప్రమాణము కలిగి పదములతో, పద బంధములతో, లేదా వాక్యములతో నిర్మాణాత్మక సంబంధము కలిగి కారక సాధనములైన శబ్దముల జాతిని పద కల్పములందురు [2] వీనిని అ పదము అనియు వ్యవహరింతురు అవి ధ్వన్యాత్మకములగా అస్వతంత్రము లైనను వానికి పదస్థితి కలదు విశిష్ట ప్రాతిపదికల వర్గములకు నియతములై యున్న ఉత్పాదక పదాంశములకు ఇట్టి పదస్థితి లేదు ఇవి అనేక భావ భంగు

---

1 Clitics are a class of Uninf ected words which are suffixed to wards or phrases - Wil am Bright An outline of Colloqu al Kannada P 45.

2 Konda or a dravidian Language, P 317

లను సూచించును ఇవి వివిధ భావ భంగులను సూచించునపుడు పదములకు పర ముందు చేరును ఇవి ప్రత్యయములు కావు

పదములలో సమానమైన ప్రత్యయములు ప్రత్యయములు నిర్దిష్ట ప్రాతి పదికలపై చేరవలసి యుండును కాని ఇవి ఆ విషయమున స్వతంత్రములు వీనికి విస్తృత పరిధి కలదు స్వతంత్ర ప్రయోగార్హత లేదు

ఈ పద కల్పములను ఆరు విధములుగా విభజింపవచ్చును [3]

1 ఏ వార్థకము (Emphatic Particle)
2 ప్రశ్నార్థకము (Interrogative Particle)
3 సందేహార్థకము (Expressive of doubt or surprise)
4 సముచ్చయార్థకము (Conjunctive Porticle)
5 కిలార్థకము (Assertive Particle)
6 కొన్ని అవ్యయములు (Indeclinables)

పోతన భాషలోగల పదకల్పములు వివిధ రూపములుగ, భిన్నార్థము లందు వాడ బడినవి

4 11 1 ఏ వార్థకము (Emphatic Particle)

ప్రాచీన కాలమున యించు మించు 11, 12 శతాబ్దులలో ఏవార్థక పదకల్పము 'అ' నన్నయ భారతమున ఇదియే ప్రయోగింపబడినది సుమారు అదేకాలమున ఏ అను పద కల్పమును సాహిత్యమున వాడి నట్లు తెలియుచున్నది ఆనాటి శాసనములలో అ/ఏలు ప్రక్క ప్రక్కన వాడబడి ఉండుటను బట్టి ఈ రెండు పద కల్పములు ఆనాడు వ్యవహార ములో నున్నవని తెలియును ఆధునిక సాహిత్యమున ఏ అను పద కల్పము ప్రచురముగా వ్యాప్తిలోనికి వచ్చినది క్రమ క్రమముగా 'అ' పదకల్పము లోపించుట ప్రారంభించి నేటికి పూర్తిగా నాశన మైనది పోతన భాగవతమున -అ/-/ఎ/-ఏ అను పదకల్పములు పద ములచివర చేరుటచే ఏ వార్థకములుగా మారుచున్నవి

4 11.1 1 /-అ/ నామ, సర్వనామ, పదబంధ, అవ్యయ, క్రియా పదము లకు చివర-అ చేరుటచే ఏ వార్థక మేర్పడుచున్నది

3. డా నేతి అనంతరామశాస్త్రి శ్రీనాథ భాషా పరిశీలన పు 320

పాల్పడక : భూ

మరుత్రుడు ధాగ్ని పాల్పడక శోభన మా 3-483
అన్న శమింపు మన్న తగదల్లుడు
మన్నన సేయుచున్న . 10 పూ 150
వెలుగంది కుజములు ప్రుక్కడేయ 10 పూ 635
కంచములోని దొడిసి దయ్యన మ్రింగి 10 పూ 496
చెల్వలు మాన ధనంబుఁ దెచ్చెనో 10 పూ 1010
చిత్రమెలియఁగఁ జెక్కుటఁ జెయ్కి సేర్చి 10 ఉ.236
ఏ దేవుని బొమ పడి మాత్రనలోల పాలకులు
లోకములను నాశమొందుదురు 4- 31
చిత్రమగు రొత్రవాయ్యన సేద దీర్చి 10 ఉ 241
వచ్చ త్రింబుగాఁ దార్చెబో
రన గోవర్ధన శైలముందట చర 2-116

4 11 1 2 -ఎ/-ఏ · నామ, సర్వనామ అవ్యయ, క్రియాపదములకు చివర చేరుటచే ఏ వార్ధకము లేర్పడుచున్నవి

-ఎ . ఇప్పించుమనె 1 పూ 1513
ఏసియార్చె 9-454
కననేర్చునె 4-778
కవించె 8-495
కౌగిలించె 10 పూ 1094
ద్రావె 10 పూ 1328
పీడె 3-462
వలలవె 4-599
మడివడియె 7-292
సొక్కుదుమె 0 పూ 1457

ఇదియే 4-551 ఏవవే 3-456
కాలవే 1-50 ఏంటిరే 7-30
కాల్పనే 10 ఉ 78

చెప్పవే 3-194
చూడవే 8-87
చెల్లరే 1-468

4.11.2 ప్రశ్నార్థకము . (Interrogative Particle)

నన్నయ్య భాషలో ప్రశ్నార్థకమున -ఎ/-ఏ అను పదకల్పము లను, నన్నెచోడుని కవిత్వమున వీనితోపాటు -అయ్య అను పూజ్యార్థకామబంధమున చేరినవి తిక్కన కాలమున -ఎ/-ఏలకు తోడుగా -ఆ అనుపద కల్పము వాడుకలోనికి వచ్చినది క్రమ క్రమముగా ఇది వ్యాపించి 'ఏ' లోపించినది పోతన భాషలో కల ప్రశ్నార్థకములు

4 11.2 1 -ఎ/-ఏ/-ఆ పదకల్పములు నామవాచకములకు, క్రియలకు చేరును

/-ఎ/

మధు న ప్రభువేగునె నే పచెల్లకున్ 3-442
నత్తురె విప్రులు పేరగ నిత్తురెనాకలను 8-523
భావమున నందలచునె 3-548
దైవమొ కడుగలదెభువిని 10 ఉ 1032
తాఁ బ్రతికూలంబైనఁ గలరె బంధువులు 10 ఉ 1056

/-ఏ-/ :

కృష్ణునిమతింపన్ శక్యమే యేరికిన్ 2-189
అతిపాపము బ్రాహ్మణ హింస మానరే 1-165
వచ్చు నేహరి మేమున్న వనము 10 పూ 1481
కొన్ని దినంబులంగ భవలీలందేల్పవే 10 పూ 1495
ఈదురహంకారునిందఱుఁ గంటిరే 9-101
కావవే బాలమునిని 9-129

/-ఆ/ . దయనిటు చూడుమా 10 ఉ 2C4
మానుగఁగుశలమా పరామర్శింపన్ 4-777
ఎవ్వనిదాన నెకందెవందునగచెదవేలా 4-846

4 11.3 సందేహార్థకము (Expressive of doubt or surprise)

4 11 3.1 నామములకు, క్రియలకు -ఒ/-ఓ అను పదకల్పములు చేరుటచే సందేహార్థకము లేర్పడుచున్నవి

/-ఒ/ వీరెవ్వ రలెట్టి రొకో
యెందే తెంచిరో కృష్ణుతో మెలగువారు 10 పూ 530
ఈ లీలా పతింజేరఁగా
నేకాంతుదు గలండొ క్రీడలకు నాకే యింతి సిద్ధించునే 8-395
వంగం
దేవెరవున ఘటియించెనొ, యావిధమంతయును 4-686
పుట్టి నేర్చుకొనెనొ 8-619

/-ఓ/
ఏదిక్కొలరఁ జూచినేదలఁగునో 7-100
సుకరాలాపములాడదో సొలయునో 1-262
సమరక్షింప నెఱుంగునో యెఱుగదో 10 పూ 1725
ఏదిక్కొగము మీద దాడి చనునో 7-100
ముమ్మరమైన తాపమున గ్రుమ్మగుదురో 10 పూ 1214

4 11 3 2 -ఒకొ/- ఒకో/-ఒక్కొ/ అను పదకల్పములు నామములకు, క్రియలకు చేరుటచే సందేహార్థక, ప్రశ్నార్థక, ఆశ్చర్యార్థక, సంభావనార్థక ములుగా మారుచున్నవి

/-ఒకొ/
సందేహార్థకము ఎట్టి తపంబు చేసెనొకొ 10 పూ 676
ఎ ట్టివిభంబు సల్పెనొకొ 10 పూ 676

/-ఒకో/ : ఎక్కడవోయెరొకోయెఱుగన్ 1-324
ఎఱు వోయెనొకో 1-324
కుందుటకు హేతువెయ్యదియొకో 10 ఉ.929
మరియు పాయం బెట్లొకో యుంచు 10 పూ.1210
ఈ కాంతా జనరత్న మెవ్వరిదొకో 8-395

/-ఒకొ్క-/

ఈ ఉభయమ్మరాలికెవ్వఁడొకొ్క, మగడు 9-72

ఏమ రాముఁడొట యెఱుగఁడొకొ్క 9-442

4.11.4. సముచ్చయార్థకము (Conjunctive Particle)

నన్నయ భాషలో -ఉన్ అను సముచ్చయార్థకము పద కల్పము -ను, వి అనునవి వాని రూపాంతరములు సముచ్చయన కారమా లోపించి పూర్వ స్వరమునకు దీర్ఘము వచ్చుట శాసనములలో 11వ శతాబ్ది నుండి కావ్య భాషలో 13వ శతాబ్ది నుండి కనబడుచున్నది [4]

తిక్కనలో నమ్మినమ్మవి [భార శాంతి 2-351]

శ్రీనాధుని చాటువులలో చల్లాయఁబలి ద్రావితిన్

4 11 4 1 పోతన కావ్యభాషలో అకారాంత, ఇకారాంత నామములకు, క్రియలకు ఉన్, ఉను, ఉనున్ అను నవియు, ఉదాంతనామములకు న్, ను, నున్ అనునవియు సముచ్చయ పదకల్పములు చేరుచున్నవి

/-ఉన్‌/ :

వినుమడియుఁగాక ప్రాణులకు 3-321

మూర్యుండు వెక్కెడలఁగానంబడి యునొక్కరుండయిన తెఱగున 7-7

వివియునెవ్వారిన్ మదింగోర 3-781

/-ఉను/ .

అదియును జలాంతర్వర్తియై వృద్ధి బొందుచుండె 3-719

అవియును తమలోనఁ బ్రత్యేకంబ 3-719

.. ఆకలియును మిక్కి లొదవఁ జూచే 9-642

/-ఉనున్/

అదియునుంగాక లోకంబు వారలకుం 3-725

ఇదియునుంగాక 4-926

/-న్/

. చెడకుండవనున్ రక్షింపుదీనవత్సల 8-697

4 కె మహాదేవశాస్త్రి కావ్యభాషా పరిణామము తెలగు భాషా చరిత్ర, 1974 పుట - 231

సప్తముని మండలమున్ 4-378
మేలు నమకుఱు నచటన్ 4-246
అవిశమునమ్మదీయ గురుడైన 4-730

/-ము/

తామను మోదమందు 4-769
అసితేక్షణయైన కూతును 4-830

/-మన్/ .

ఉగ్ర గతిమొత్తె వాడుమునోనరించె 3-673
ఆదరమున నీవుమం బలెను 4-809

2 -ఉన్ అనుసముచ్చ యార్థకమునందలి -ఉన్ అను పదకల్పము మీద తిరిగి -ఉన్ అనునది ఆగమమగుచున్నది

'అదియుమంగాక లోకంబు వారలకుగ్లేశంబులు' 3-725
ఇదియుమంగాక 4-926

4 11 4 2 -ఏవి అను పదకల్పము భిన్నార్థములలో ప్రయోగింపబడు చున్నది.

1. -ఏవి అను పద కల్పము సామాన్యముగా చేదర్థకమును సూచించును

అచటికేగ గనోపుదువేని నేగుము 3-630
బలిమికలదేని నాతోగలనను నెదిరించి 3-656
గగన వాణి పలికెనం
చలిగెదవేని మృగాక్షికి 10 పూ 42
అతిథిజనుల కర్థ మాడకయి రేని 8-467
ధర్మంబనితో చేసేని జనకా 10 పూ 889
లోకులందు సమభావన చేసితివేని కీర్తియున్ 10 పూ 1518

2 నామ, విశేషణంబుల మధ్య -ఏవి చేరుటచే విశేషణార్థమునకు అధిక్యము కలుగుచున్నది

బలం

బుసగలవేవి విల్వ రణభూమిని 3-660
స్త్రీపురుషపశుచయములలో నెవ్వరేవి భూత దయలేక 4-477
విస్ఫురదవ, ధామండై యెవ్వదేవి తవరిన భక్తిన్ 4-667

3 ప్రశ్నార్థక సర్వనామములపై -ఏని అను పదకల్పము చేరి అనిర్దిష్టార్థము విచ్చుచున్నది

ఎందేని

ఇట్టి యాశ్చర్యమెందేనివి గనుఁగొంటిరే 4-661

ఎక్కడేని

ఆకాలకతోడనెక్కడే నరుగుటయును 10 ఉ 424

4 11 4 3 అనుధాతువుకు క్త్వార్థక రూపము అని రెండువాక్యములను కొన్ని విశేషార్థములలో అనుసంధించుటకు ఈ అని శబ్దము పదకల్పముగా ప్రయుక్తమగును

1 అనుకరణమునందు, ధ్వన్యనుకరణమునందు 'అని' అనుబంధముగా నుపయోగింపబడును

కల కలమని పలికెఁ బక్షిగణ మెల్లెడన్ 10 ఉ 1002
అలివోకపలె ఛణిల్లని అంకెపై చిన 10 ఉ 403
గజ్జలు ఘల్లని మ్రోయగ 10 పూ 368
ధళ ధళమని మెఱుంగులు 10 ఉ.368
మిల మిలని మించుతో దంబురుణించు 10 ఉ 346
భగ భగమని మంటలొదవె భయదములగుచున్ 10 పూ 1674

2 హేత్వర్థము

భయముకల్గని లోకముఁజెందు భూవరా 7-385
ఓడకుండుదని సంగరకౌతుకమొప్ప 10 ఉ 842

3 ఉద్దేశార్థము :

-అని/ -అనుచు/ అంచు

పలికెదనని గమకముఁగొను

పలుకదని నిలుచు 7-343

నన్ను వధించెననుచు బుద్ధిఁదలచు చున్నారద' 4-486
దుష్పురుష సఖ్యము దుర్గతి హేతువంచు 3-831
తమచిత్తములం దలఁదంచు 7-459

4 11 5 కిలార్థకము (Assert ve Particle)

4 11 5 1 పోతన ప్రయోగించిన కిలార్థకములు

-కదా/ కదే/ -గాదా/ -గాదె/ కదయ్య

అనుపదకల్పములు సందర్భమున ననుగుణముగ సంతాపము, సందేహము, ఆశ్చర్యము, ప్రశ్నము, ప్రార్థనములను సూచించును

/-కదా/

రాజ సతామహాత్ములకు రాదు గదా వినుఁగాని 10 ఉ 1147

సంతాపమునకు

/-కదే/

అప్పటి జనంబు
పోయెబోయెఁగదేయని బొబ్బలిడగ 10 ఉ 1293
ఇటేల వచ్చితి భయంబెల్లో కదే యీశ్వరా 8-72

/-గాదా/ :

సందేహమునకు :

మహిమఁదేలినవేళ సుఖింతునేన గాదా 3-69

/-గాదె/ :

ప్రశ్నము

1 తన్మూర్తిని దర్పక చూచిరిగాదె తత్పథా
జనులెల్లన్ 3-90
భవ వృద్ధిలయము లా పరమేశుచేనగు
నీవెఱుంగుదుగాదె 1-102
హరిదయావలోక, నమునఁజేసికా దెనటినాఁడు
సన్నిధి, కర్థినగుచు 10 ఉ 1029

/-కదయ్య/ :

ప్రార్థనము

మేలు మేలు గదయ్య 10 పూ 738

ప్రశ్నము .

కొడుకునీగదయ్య కొవరులేక 9-194

పెంపలరగ బ్రోది వెట్టుదుగదయ్య 3-262

4.11 6 ఇతర అవ్యయములు , (Indecl nables)

4 11 6 1 పోతన ప్రయోగించిన -కాక/ -కావి అవ్యయపములకు వ్యంజకత్వము పెక్కు రీతులుగా కల్పించును

4 11 6 2 -కాక అను అవ్యయము అగు ధాతువు యొక్క క్త్వార్థక రూపము ఇది సందర్భానుసారముగా పెక్కు విధముల ప్రయోగింపబడు చున్నది

1. భుజ శక్తినాకోడ(బోరాద శంకించి
మున్నిట మునిగిన మునుగుగాక 7-32 వికల్పార్థము
అచల సంభ్రమమున కెఱిగి
వెన్నెచ్చిన విచ్చుగాక 7-32

2 ఇదియుమంగాక 4-926 అదనముగా వనుపర్థమున

3 రాజు రాచకూతు రతి సేయ(
దగు గాక 9-512 కావి అను అర్థమున

4. క్లేశంబుల పనయింపను
నీవకాక యితరులు గలరే 3-725 విశ్చయము

5 వహ్ని శిఖాపరం పరలచే
దగ్ధుండు గాకుండునే 2-24 భావమును తెలుపును

6 భద్రమగుగాక నీకు 2-243 ఆశీర్వాదమును తెలుపును

7. వినుమదిగాక యాభువి 3-885 కావి అను అర్థము
వినుమదియు గాక 3-321 కావి అను అర్థము

8 రోగనిదాన దేహమునకో విరక్తుడుగాక 7-358

లక్ష్యపెట్టక అను అర్థమున

9 కొంత కాల మరుగుగాక 8-641 వికల్పార్థము

10 పుండరీకాక్షుదాకద కాక గణుతింప 10 ఉ 1279 నిశ్చయము

11 నాకు గాక పరులకు వశమే 10 పూ 375

అదనముగా ననునర్థమున

4 11 6 3 -కావి అను అవ్యయము అగు ధాతువు యొక్క వ్యతిరేకార్థ విశేషము

మునిముఖ్యుడు గాకీకు యోగి గానగాఁ జాలడు -125

4 11 6 4 -అయ్యె అనుపదకల్పము కొన్నిచోట్ల పోతన ప్రయోగములలో కనిపించుచున్నది

/-అయ్యె/

వాయువుం గూడిన పట్టిదయయ్యెను 3-903

శమింపఁగఁ జాలదయ్యె జగతీనాథ 8-213

బొజ్జ దిరిగి రాదయ్యె 10 పూ 385

ఈపురి లేదయ్యెనయ్య 10 ఉ 1284

5 వాక్య విజ్ఞానము (SYNTAX)

గరిష్ఠ పరిమాణముగల ఉచ్చారణ భాగము వాక్యము అర్థ దాహకమైన కనిష్ఠభాగము పదాంశము MORPHEME) ఇది సంపూర్ణ భావ బోధకము ఒక వాక్యమునందు ఇన్ని వర్ణములు, ఇన్ని పదములుండవలెనను నియమములేదు ప్రాయికముగా వర్ణములు, పదములు సంపూర్ణ భావ బోధకములు కావు కాని కొన్ని యెడల ఒకే వర్ణము [ఆ, ఊ మొదలైనవి] సంపూర్ణ భావ ప్రకాశన సమర్థము కావచ్చును ఒకే పదమే వాక్యము కావచ్చును [తే, పో, రా మొదలైనవి] బోధన కవకాశము కల్పించునది వాక్యము అందుచలన వాక్యమును భాషయందు పరమ ప్రమాణముగా స్వీకరింతురు

వాక్యమును గూర్చి అనేకులు అనేక విధములైన అభిప్రాయములను వ్యక్తము చేసిరి

"వాక్యము నాయోగ్యతా కాంక్ష సహితంబగు నర్థము
గల యాసత్తి యుక్త పద సముదాయము"
వాక్యమని ప్రౌఢ వ్యాకర్త సూత్రించినాడు [1]

దీనిని ప్రౌఢ వ్యాకర్త సాహిత్య దర్పణము నుండి యున్నదు న్నట్లు తెలిగించుట స్పష్టము [2]

విషయ బోధకము వాక్యము

ఉద్దేశ్య విధేయ భిన్నంబు విషయంబు" అని సూత్రీకరించెను కందుకూరి వీరేశలింగము పంతులుగారు "ఒక్క క్రియతో నన్వయించు పదసముదాయము వాక్యమనంబడును"[3] అని లక్షణ మేర్పరచెను " రెండు విరామముల మధ్య సహజమైన వ్యవహారములో ఏర్పడేవా గ్రూపం" వాక్యం అనవచ్చు [4]

తెలుగునందలి వ్యాకరణ కర్తలు వాక్య నిర్మాణమున కవసరమైన విషయములను విడి విడిగా చూపించిరి. కాని వాక్య స్వరూపమును నిరూపించుటకు ప్రయత్నింపలేదు ఆంగ్ల వ్యాకరణములలో వాక్యలక్షణ ముండుట వలన ప్రాచీనాంధ్ర వ్యాకరములందు అంతకు ముందులేని ఈ వాక్య ప్రకరణమును ప్రత్యేకముగ ప్రౌఢ వ్యాకర్త చేర్చెను కాని విభజన ప్రణాళికయును, లక్షణ నిర్వచనమును సంస్కృతమునుండి మాత్రమే గ్రహించుట స్పష్టము

చేకూరి రామారావు గారు రచించిన తెలుగు వాక్యం" అను గ్రంథమునందు తెలుగునందలి అనేక వాక్యముల స్వరూప స్వభావము లను గూర్చి వివరింపబడినది "సంపూర్ణము సంపూర్ణమని వాక్యంబు ద్వివిధంబు" అను ప్రౌఢ వ్యాకరణ సూత్రము ఆంగ్లమున వాక్యములు మూడు విధములు

---

1. ప్రౌఢ వ్యాకరణము వాక్య పరిచ్ఛేదము 5.
2 "వాక్యం స్యాద్యోగ్యతా కాంక్ష సత్తియుక్త పదోచ్చయం"
సాహిత్య దర్పణము
3 సంగ్రహ వ్యాకరణము 63వ పుట
4 భద్రిరాజు కృష్ణమూర్తి భారతి

1. Simple Sentence
2. Complex Sentence
3. Compound Sentence

పై మూడింటిని గ్రహించి తెలుగున సామాన్య, సంశ్లిష్ట, ద్వంద్వ వాక్యములను పేర్లను సంగ్రహ వ్యాకరణకారుడు కందుకూరి వీరేశలింగము పంతులుగారు ప్రవేశపెట్టినారు ఉప వాక్యమను పేరు Subordinate Sentence అను నాంగ్లపదమునకు పరివర్తనముగాగూడ వాడెను పై మూడు వాక్యములను కువ్వప్పయ్యంగారు లఘు వాక్యము, అలఘు వాక్యము క్లిష్ట వాక్యము అను మూడు పరిభాషలతో తన సర్వలక్షణ సార సంగ్రహమున వ్యవహరించెను

ఆధునిక భాషలలో కనుగుణముగ వాక్యములు సామాన్య సంశ్లిష్ట, సంయుక్త వాక్యములని మూడు విధములుగ విభజింపవచ్చు "ఒక వాక్యములో నిర్దిష్ట స్థానములో ఇంకొక వాక్యమును చేర్చిన సంయుక్త వాక్యమని[5] అనవచ్చును ఒక వాక్యమును ఇంకొక వాక్యముతో చేర్చినపుడు కొన్ని మార్పులు జరుగును ఈ మార్పుల తరువాత సంశ్లిష్ట సంయుక్త వాక్యములు ప్రయోగార్హములగును ఈ రెండు వాక్యములలోనే సామాన్య వాక్యములుండుటకు వీలు కలుగును

పోతన భాగవతమునందలి వాక్య నిర్మాణ విధానము ఆచార్య చేకూరి రామారావుగారి "తెలుగు వాక్యం" అను గ్రంథమననుసరించి రూపింపబడినది వాక్య నిర్మాణ విశ్లేషణము పద్య విషయమున కంటె వచన నిర్మాణ విషయమున ఎక్కువగా సమన్వయించును

5.1.1 సామాన్య వాక్యములు (S mple Sentences)

సామాన్య వాక్యములలో పలు భేదములున్నవి అతి సామాన్యమైన దానిని నిశ్చయార్థకము అందురు సామాన్య వాక్యమును కొన్ని మార్పులు చేయుట వలన వ్యతిరేక, ప్రశ్న, కర్మణి మొదలగు భేదములు వచ్చును వీనితో పాటు విధి, సంప్రార్థ నాద్యర్థక వాక్యములు నేర్పడును.

5 చేకూరి రామారావు తెలుగు వాక్యం పు 1

ఒక వాక్యమునకు కిం, సంబుద్ధ్యాద్యర్థక ప్రత్యయములు చేరుటచే సామాన్య వాక్యములమరల కొన్ని అర్థభేదములు కలుగును

సామాన్య వాక్యములు రెండు విధములు

1 క్రియారహిత వాక్యములు

2 క్రియాసహిత వాక్యములు సామాన్య వాక్యములలో అసమాపక క్రియలవకాశములేక సమాపక క్రియలకు మాత్రమే చోటుండును

1 క్రియారహిత వాక్యములలో కొన్ని సహజముగా క్రియలేని వాక్యములు మరికొన్ని క్రియలోపించిన వాక్యములుండును ఇందు రెండు నామ బంధములుండును

క్రియా రహిత వాక్యము

	ఉద్దేశ్యము (Subject)	విధేయము (Predicate

ఉద్దేశ్యము ఉద్దేశించి చెప్పునది ఈ నామము ఏనామములైనను కావచ్చును సర్వనామములు కూడ కావచ్చును.

విధేయము ఉద్దేశ్యమును గూర్చి ఏది విశేషము చెప్పబడునో అది విధేయము ఇవి సిద్ధనామములు విశేష్యములనుండి సాధించిన నామములు కావచ్చును విశేషణపద పూర్వకమై యుండవచ్చును

పోతన ప్రయోగములు

అల్లుడికండు	9-66
ఇక రెయికందు	10 ఉ 779
ఈగొంతి	1-209

5.1.2.1 క్రియారహిత వాక్యములు

1 ఇవి ప్రథమ, మధ్యమ, ఉత్తమపురుష బోధకములును కావచ్చును అపుడు విధేయ నామము పురుష వచన భేదమునుబట్టి తద్బోధక మైన ప్రత్యయమును గ్రహించును

ఎవ్వండు దండ్రి	10 పూ 640
ఏనుభవుడు	9-111

ఏనేనీవు 4-851
నేమబాలుఁడ 7-359

2 ప్రాధాన్యవివక్ష ననుసరించి వాక్యములలో ఉద్దేశ్య విధేయముల వ్యత్యాసము జరుగవచ్చును పదక్రమములో ఈ మార్పుప్రాధాన్య వివక్ష కొరకు వచ్చును దీనివలన ఆఖ్యాత స్థానమునకు (Predicate-Position) చేరిన నామము అధిక ప్రాధాన్యమును వహించును

ఇంద్రియగుణార్థ చిదాభాసజ్ఞానమందైన నేను 3-994
బాలుండితఁడు 10 పూ 686

3 క్రియారహిత వాక్యములలో విధేయములుగ వచ్చిన కొన్ని విశేషములు నామములుగ మారకయే ప్రయుక్తములగును ఇటువంటి వాక్యములలో విధేయ నామము మానార్థకముగ నుండును

దివ్య పదము వాడు 8-77
పెద్దవారవు 1-311
మావిత చరితుఁడుత్తానపాదుఁడు 2-136

4 కొన్ని విభక్తి బంధములు కూడ క్రియారహిత వాక్యములలో కన్పించుచున్నవి

హరికిం వట్టపు దేవివి 7-340

5 విభక్తి బంధము లేకనే క్రియారహిత వాక్యములలో సంబంధ బోధకములు కనిపించును.

నామమెయ్యది 10 పూ 1114

6 (1) కొన్ని వాక్యములలో క్రియతోపాటు కాలబోధకత లేకపోవుట గమనించవచ్చును ఆ సమయమున కాలమును బోధింపవలసి వచ్చినపుడు అట్టి వాక్యములకు "అవు" అనెడు క్రియను చేర్చుదురు

తగదని యెఱుగవు 10 ఉ 234

అవుగదే, లావణ్య మవుగదే, మాధుర్య మవుగదే 8-305

(2) ఇట్టి వాక్యములకు వ్యతిరేకార్థమున కాలబోధకత లేనపుడు 'కాదు' అను వ్యతిరేక రూపము చేరును

కాదనరు వొమ్మ 8-657

పెనిమిటి చేతను బెండ్లామనికాదు 4-230

(3) పురుష భేదమును వివక్షింపవలసినపుడు 'కాను' అను రూపము చేరును.

సత్యమో

తలవన్ నేరకయున్నదాననో యశోదాదేవి గానోవర, స్థలమో

10 పూ 342

7 (1) క్రియారహిత వాక్యములకు చివర 'ఆ' అను దీర్ఘాచ్చును చేర్చిన ప్రశ్నార్థక వాక్యము ఉద్భవించును

ఏల బాలకులారా ? 7-246

(2) పై వాక్యార్థమును వివిధ రకములుగ మార్చిన కిలార్థకాది రూపములు కూడ ఇటువంటి వాక్యముల చివర చేరవచ్చును

కొడుకుసీ గదయ్య 9-194

ఫలముగాదె 1-102

5.1.3 క్రియా సహిత వాక్యములు

1. క్రియాసహిత వాక్యములో కర్తృ పదము వాక్యాదిని క్రియాపదము వాక్యాంతములో, కర్మపదము, కర్మపదము క్రియకు పూర్వము వచ్చును దానికంటె ముందు స్థలబోధక పదము దానికి పూర్వము కాలబోధక పదము, క్రియా విశేషణము క్రియకంటె ముందు కర్మ పదము తర్వాత వచ్చును ఈ వరుసలో ఏ పదమునకు ప్రత్యేక ప్రాధాన్యముండదు ప్రాధాన్యము చెప్పవలసి వచ్చినపుడు ఆ పదమును క్రియాపదమునకు దగ్గరకు జరుపుట ఒక పద్ధతి.

అరయలేదు విధాత 3-404

కర్మపశంబునన్ జగము గల్గును 4-581

కంటిన్ నేటికి విన్న 9-146

కల్లల చన్న బాలుడును ద్రావు 10 పూ 788

నారదుండు చెప్పెను 7-8

నీరాట వనాటములకు బోరాటం బెట్లు గల్గె 8-19

కర్తృ పదము క్రియా సన్నిహితమైనపుడు కర్తకు కూడ ప్రాధాన్యము వచ్చును

క్రేపుల వాటె గోవులకు 10 పూ 1137

చలమున నమదాసి 10 పూ 1340

2 (1) కర్త, కర్మ క్రియలు గల వాక్యములు

జగనాథుండమరేంద్రు గెల్చి 10 పూ 1680

మునివరులు కామపాలుని వినుతించిరి 10 ఉ 945

ధనహీనుండు నృపాలు జేరి 4-300

(2) కర్త, క్రియలు మాత్రమే గల క్రియాసహిత వాక్యములు

ధరణి గంపించె 3-603

నీవపావకుఁడవు 9-129

మగువల్ సిక్కరె 10 పూ 993

మునివరుండు కాంచె 10 ఉ 613

పదక్రమ వ్యత్యయము వలన ఉద్దేశ్య విధేయములు మారునని తెలుగులో క్రియా పదమునకు సన్నిహితముగ జరిగిన పదమునకు ప్రాధాన్యము కల్గునని తెలియుచున్నది కర్తృ, కర్మపదములు నామబంధములే యని చెప్పవచ్చును

ఉద్దేశ్య, విధేయములకు ఈ రకమైన నిబంధన లేదు

కొవ్వులు బిగి వీడి 9-306

ఇందు "కొవ్వులు" ఉద్దేశ్యము దీనిని బిగి వీడె కొవ్వులు, బిగి కొవ్వులు వీడె" అని మార్చిన బిగి" అనునది ఉద్దేశ్యముగ మారును

చిత్రమున భార్య దడసిన 9-470

ఇందు చిత్రము ఉద్దేశ్యము" దీనిని "భార్య చిత్రమున దడసిన" అని మార్చిన "భార్య" ఉద్దేశ్యముగ మారును

4 కొన్ని తావులకర్త స్థానము క్రియకు దగ్గరగా మార్చినను ప్రయోజన ముండదు.

వీథుల నక్కఁ గావించి 9-321
[కావించి వీథుల నక్కన్]
ఎండఁ గాయవెలుచు 9-309
[కాయ ఎండన్ వెలుచు]

దీని కర్త స్థానము క్రియకు దగ్గరగా చేర్చిన భావములో మార్పును గమనింపవచ్చును

5 [1] ఆఖ్యాత బంధమున ప్రధానమైనది క్రియా పదము దీని వలన కాల బోధకత తెలియును. కాల బోధక ప్రత్యయములు కాలాను గుణముగ చేరును. ఈ ప్రత్యయముల తరువాత కర్తృ పదములో గల లింగ, వచన, పురుషభేదమునననుసరించి క్రియా విభక్తులు చేరును

తనయుని నీట బోవిడిచి తానరిగెం బృథ 9-721
క్షితినాథకూతురును యోగ ప్రీతి చిత్తంబులో
నందిల్లం బతివెంటనేగె I-317
ముష్టి కుందు ఘోరముష్టి సత్త్వముసెడి
కూలెగాలి ధరవు గూలినట్లు 10 పూ 1363

6 [2] తెలుగులో భవిష్యదర్థ, తద్ధర్మ బోధ ఒకే క్రియద్వారా జరుగును. నన్ను గావనేయయ్య గలండు గర్భజనితావన నెవ్వ డెఱుఁగు 1-280

6 ప్రశ్నార్థక వాక్యములు ఇవి రెండు విధములు

[అ] విశేష విషయాపేక్షకములు

[ఆ] విశేష విషయనిరపేక్షకములు

[అ] విశేష విషయాపేక్షకములు : ఇవి ప్రత్యేక పదార్థక పదముల ద్వార వ్యక్తమగును ఈ ప్రశ్నలు ఎవ్వడు, ఎందుకు, ఎక్కడ ఏవి మొదలగునవి ఇవి క్రియకు దగ్గరగా పూర్వస్థానములో వచ్చును. భూభాగాన భోగాగంబుల నెక్కడ జనియె 4-474

అత డెందు బోయెను 9-62

ఏమికతమున మన్నదో యెఱుగమేము 4-784

అంభోరుహనేత్రు దేమిటికినై పాద్రశయన్ పేద 9-437

[అ] క్రియారహిత వాక్యముల మద్దేశించి చెప్పినపుడు పేర్కొను ప్రశ్నలు విశేష విషయ నిరపేక్షకములు ఇవి వాక్యాంతములో 'అ' చేరుటవలన ఏర్పడును

2 మొత్తము వాక్యమును ప్రశ్నించు 'ఆ' అను రూపము వాక్యాంతములో చేరును. 'ఆ' అనునది వాక్యములో సౌలభ్యము కొరకు మధ్యలోకూడ ఇతర పదములకు చేరవచ్చును అ విధముగ చేరుటచే క్రియనామ్ని కృత మగుచున్నది

" మావితమగు మత్పదముం

బూనదురా యోగ ధర్మములనెటి గింతున్ 3-920

ఆరామ కృపవడ మెలగు 'దురా' 4-777

దరువిట మూడు 'మా' 10 ఉ 294

కొన్ని ఉదాహరణములందు ఏ కూడ కనిపించును

మంగళప్రద గుణ కీర్త నామృతము బాయక క్రోలెద 'జెప్పవే'? 3-194

పరిరక్షించిన యట్టి కృష్ణుని నుతింపన్ 'శక్యమే' యేరికిన్ 2-189

ఎట్టెట్టా మనుజేంద్రు చేలములు మీకి 'బాడియే' 10 పూ 1257

ఈ 'రే'కోర్కులు 8-590

7. విధ్యర్థ బోధక క్రియలందు కర్త ఎప్పుడును మధ్యమ పురుష సర్వ నామముగ కనిపించుచున్నది ఇది ఏకవచనమైనపుడు క్రియధాతు రూప ములో నుండును ఈ ధాతువులకు ఆదేశ రూపములున్నచో ఆ రూప ములే మపయోగింపబడును

తెచ్చు-తెమ్మ ఒండొకటి దెమ్మ భూసురోత్తమయనుడున్ 8-699

పోవు-పో   యదువంశో_త్తమ పోకు పోకు రణమీనర్హ_ంబు
10 పూ 1622

"ఓరీ గుహ్యక పోకుపోకుమవి రోషో_క్తిన్
బు కారాతివా డు   10 పూ 1124

"   బాలుర కడకే
యాటలకు బోక యొక బం
బాటంబుమ లేక భ_క్తి నలుపు దును   1-104

వచ్చు-రా

నీపాద కమలంబు నెమ్మిదగ్గలి గావి తరలి పోవంగ
బాదములు రావు"   10 పూ 989

ఇచ్చు-ఈ   దూడలకున్ గోవు లీవు దుగ్ధములు   1-340

చచ్చు-చావు · దుర్భావంబున బొంది చావడు భవద్దో దర్ప
విభ్రాంతుడై   7-231

5.1.4 కర్మణి వాక్యములు (Passive Vo ce Sentcnces)

తెలుగునందు కర్మణి వాక్యముల ప్రయోగపద్ధతి చాలా తక్కువ
వీనిలో క_ర్తరి వాక్యములలోని క_ర్తృ కర్మ పదములు వ్యత్య_స్తమగును
అప్పుడు క_ర్తకు చేత వర్ణకము వచ్చును కన్నారాలోకులచే, విన్నారా
మీరు వారి విధమెట్టిదియో   1-304

అన్య ప్రాణంబులచేత రక్షణము సేయన్   1-156

"   లోకులచేత సంప్రార్థింతుడైన జలరుహనుభుందు   3-173

ప్రజలచే జగము లెట్లుండెన్   3-247

5 1 5 ఆత్మార్థక వాక్యములు . ధాతువులకు 'కొను' "అను" ధాతువులు
చేరుటవలన ఏర్పడును "కొను" పరిగ్రహణములో ప్రవ_ర్తించు విధి
విశేషములు గు_ర్తించుట సాధ్యపడును ధాతువునకు "కొను" చేరు
నపుడు వ్యాపారమును క_ర్తృ ప్రయోజనముగా అన్వయింప వలెను

"అశ్వత్థామ శిరోజముల్ దలి గి చూడాంతరత్న హా
రత్నమున్, శశ్వత్కీ_ర్తి వెలుంగ బుచ్చుకొని పాశ
వ్రాతబంధంబులన్ విశ్వాసంబున మాడ్చిత్రోచె   1-172

"తొండంబులఁ బూరించుచు,
గండంబులఁ జల్లు కొనుచు గళగళరవముల్
మెండుకొన 8-45

"మాయపెడి తన్నుకొమచును,
గూయుచు నశ్వాసురుండు గూలెన్ నేలన్ 10 పూ 1173

5 1 6 [1] "కొనువంటి ధాతువులను క్రియలకు చేర్చుటవలన కొన్ని విశేషార్థములు వ్యక్తమగును ఇదంత క్రియలకు పెట్టు చేర్చుటచే వర ప్రయోజనార్థముగవచ్చును
"ప్రతి వానరంబు బెం
వలరగ ద్రోది పెట్టు దుగదయ్య 3-762
"భూలోకంబెల్ల గ్రుమ్మరి ఓవంబునకు దాడి పెట్టియందు వమర విముఖులయిన బర్హిర్ముఖులం గనుంగొని" 3-612

2 పోవు వేయు చేర్చుటచే పరిపూర్ణార్థము వచ్చును
పోవు తండ్రి వకిన నతని తనయులు పదివేలు
దలగి పోయి రతని దాకలేక" 9-459
భూమి గోరూపయై బ్రహ్మ జేర బోయి
కన్నీరు మున్నీరుగా రోదనముసేయ" 10.పూ 14
వేయు ' కన్యలలా పంబు ద్రొక్కినదుకిక్కందెగ ద్రేయ
లోకమగిడెం కృష్ణుండు 10 పూ 1768
" భాగవృషణంబులు ద్రెంచివేసిన వద్భాగంబు
గ్రింద బడి 9-572

5.1.7 సామర్థ్యార్థము కల, కలుగు,

1 'కల' ప్రయోగించినపుడు వాక్యమున ప్రత్యేకముగ కాలబోధ లేని యెడల వాక్యము తద్ధర్మార్థకమగును
శిష్యకుండనువొక దొడ్డరాజు గలడు 10 పూ 1685
పాపము గలదని నొడివిన
పాపాత్ముని పాపమునకు పారముగలదే 10.ఉ 77

2 దీనిని భవిష్యత్కాలములో కూడ ప్రయోగింపవచ్చును కాలబోధ ప్రత్యేకముగ చెప్పవలసి వచ్చినపుడు 'కల' కు "కలుగు" ఆదేశ మగును

ఏనీ శుభాకార మీక్షింప గన్నంత కలిలార్థ లాభంబు గలుగు
చుండు భువనోన్నతత్వంబు బొందగలుగు 10 పూ 1702

3 వ్యతిరేకములో 'కల'కు 'లే' ఆదేశముగ వచ్చును

వగయు జెలిమి లేక వరగిన 10 పూ 877

కాదనదు పొమ్మి లేదీ రాదనదు 8-657

' తెమ్మానివాంఛితంబు లేదనకిత్తుం 8-602

518

సంభావన , అనుమతి వచ్చు

"అందఱు గూడి వివాహమైరి
గడవవచ్చునె దైవ సంకల్ప మెందు 4-943
ఏలాగున నోచవచ్చు నెఱిగింపగదే 10 పూ 783
బ్రదుకవచ్చు నొరత బ్రాణంబులుండిన 10 పూ 1758
'వను గొల్వ ముక్తికి నడవవచ్చు' 10 పూ 848

2 'వచ్చు'నకు వ్యతిరేకార్థములో 'రాదు' అను రూపము ఆదేశముగ వచ్చును ఈ అర్థములో క్రియకు కాలబోధక ప్రత్యయములు గాని, క్రియావిభక్తులు గాని చేరవు

"ఈరాదు రాజ్య మెల్లను
బోరాదు రణంబు సేయబోయితిమేవిన్
రారాదు దనుజ చేతను
జారాదిట మీదనేమి జాడ' 8-454

519 సంవిధి

దీనియందు తప్పనిసరి 'అను' అర్థము వచ్చును. ఈ క్రియా రూపము సహజముగా భవిష్యదర్థబోధకము

శృంగారమేర్పొద్దు జేయవలయు
ప్రాణేశు చిత్తంబు ప్రేమరంజింపవలయు

ప్రియుఁదలఁప వలయు
సద్బంధుల నడపవలయు
శయనపాన రతులు జరుపవలయు 7-417

2 సామర్థ్యమును చెప్పుటకు 'చాలు' అను క్రియ నుపయోగించెదరు.

' సాయ జాలనముం గొన్ని దినంబులంగ భవలీలం
దేల్పవే నావుడున్' 10 పూ 1494

5 1 10 తక్షణ భవితవ్యము పోవు

ఈ క్రియను అనుసంధించునపుడు మిగిలిన క్రియలకువలె దీనికి అన్ని కాలములందును రూపములుండును

'మామ యెఱింగిన మనువెల్ల జెడిపోవు' 10 పూ 978

' నీ కృప నెప్పుడు నెఱయుగల్గు
నప్పుడు బంధంబులన్నియు దెగిపోవు' 10 పూ 1661
కంబరుండు కుమారుని గొనిపోవు 10.ఉ 38

5.1 11. నిషేధార్థము వలదు

'నవితా ముట్టకు మమ్మ చన్ను గుడువన్ వల్దమ్మ
నీ చన్ను మాకనయుం దొల్లెదు' 10 పూ 223
'విషధిలోన నొక్క విషము పుట్టు గలిగి వెఱవ వలదు 8-175

5 1 12 తెలుగు వాక్యములలో కొన్ని రకముల అర్థప్రభేదములను కలిగింపగల శబ్దములు కొన్ని గలవు ఇవి ప్రత్యేక పదములు కావు ఇవి సామాన్యముగ వాక్యముల చివర చేరును వీనిని వాక్యమున ఏ పదముల కైనను తగిలింప వచ్చును

1 అట.

అట ప్రయోగించిన తరువాత ఏ శబ్దములైనను రావచ్చును వక్త ప్రయోగించిన వాక్య విషయము తాను స్వయముగా చెప్పుచున్న వాక్యము గాదని ఇంకొకరు చెప్పిన విషయమును తాను చెప్పుచున్నట్లు భావింప వలసి యుంటుందని వక్త ఉద్దేశించినపుడు అట ప్రయోగము జరుగును

వాక్యంలో విషయానికి వక్తకు ప్రత్యక్ష జ్ఞానరాహిత్యాన్ని సూచించటానికి అట ప్రయోగింపబడుతుంది [6]

'రాజట ధర్మజుండు సురరాజు సుతుడంట' 1-211

' వైష్ణవతేజో, లవనమున బుట్టినారట'
పసిబిడ్డలనంగ జనదు 10 పూ 1327

2 కిలార్థకములు

[అ] కదా .

రాజసతా మహాత్ములకు రాదుగదా విను గాన 10 ఉ 1147

[ఆ] కాదా

ఇద్దేవుని సత్కృపామహిమ దెలిసినవేళ సుఖింతునేన కాదా' 3-69

[ఇ] గదే :

' అప్పుడచ్చటి జనంబు పోయె బోయె గదే యని
బొబ్బలిడగ' 10 ఉ 1293

[ఈ] కాదె .

విశ్వమునకు, భవ వృద్ధిలయములా పరమేశుచే
నగు నీ వెఱుంగుదు గాదె నీముఖమున 1-102

'యుగ యుగమున, నలవసముదయింతు గాదెయ
భవయనంతా' 10 ఉ 649

[ఉ] గదయ్య

'మేలు మేలు గదయ్య రాముడు మేటిరక్కసు నొక్కరుడున్
నేల గూలిచెన్' 10 పూ 738

3 సంబుద్ధ్యర్థకములు :

' ఇదినీ కనయంబును వలవదుడుగుమయ్య కుమారా 4-354

4 సందేహార్థకములు

/ఒ/ ఎందేతెంచిరో కృష్ణతో మెలగువారు 10 పూ 530

/ఓ/ 'ఏదిక్పాలుర జూచినే దలగునో యేదేవు
బంధించునో' 7-100

---

6 చేకూరి రామారావు, తెలుగు వాక్యం పు 22

/ఒకా/ : ఎట్టి తపంబు సేసెనొకా 10 పూ 676

ఎట్టి విజయంబు పల్కెనొకా 10 పూ 676

/ఒకో/ ఈ కాంతాజనరత్న మెవ్వరిదొకో 8-395

/ఒక్కో/ ఏమరాముదౌట యెఱుగ దొక్కో 9-442

5 ప్రశ్నార్థకము

/-ఎ/ వత్తురెవిప్రులు వేడగ
విత్తురె దాతలును వేడ్క విష్టార్థములం
దెత్తురె మీరలు సంపదలు 8-521

/-ఏ/ . కృష్ణుని మఱింపన్ శక్యమే 2-189
శత్రు ముఖ్యుమ కావవే 9-129

/-అ/ దయనిటు చూడుమా 10 ఉ 204

6 కర్మపదములు ప్రాతి వాచకములైన ద్వితీయా విభక్తి ప్రత్యయము లైనను, ని అను గ్రహించును వీనితోపాటు భిన్నార్థములందు భిన్న ప్రత్యయములు నామములకు చేరును

[అ] కు, కి

సంబంధార్థము .

'దేవర్షి పితృాదిలోకములకు ధర్మాదులకు మహాధార
మతడె' 7-34

సామ్యార్థము

'గరళంబు గంఠబిలమున హరుడు ధరియించుటకు
మెచ్చి 8-249

సంప్రదానార్థము :

'నీ ప్రేమకు వచ్చు దాసులకు గ్రించు తపంబున నెగ్గు
చేసితిన్ 9-116

ప్రయోజనార్థము

సురలు హరికి మొఱలు వెట్టిరి 8-297

తరుణికి మంగళస్నానంబు సేయింతమని 8 269

[అ] తో

కరణార్థము

'వినబడియెను స్వాయంభువమను వంశము వర్ణ ధర్మ

మర్యాదలతో' 8-3

సహార్థము

'వింగిక వడితో గొబ్బున నెగసి' 9-35

రీత్యర్థము :

హరితో బద్ధ విరోధముండొరదు 4-75

దేహమనఃస్థితి

'భాస్కర శశిమండలంబుల విజద్యుతితో

వెలుగొందెను' 3-710

[ఇ] లో

అధికరణార్థము

'గట్టిగ బుద్ధిలో విలిపికంటిమపాయము' 2-93

'భూదారములు నేలబొఱియలలోదాఁగు 8-29

[ఈ] లోపల .

'కుత్సుక బంటితోయములలోపల వసించి' 4-648

[ఉ] మీదట

'నీపీకాయంబు విడిచి మీదట, మాయను మతి

బట్ట గలవు మద్భక్తుడైన' 1-127

5.20 సంశ్లిష్ట వాక్యములు (Complex Sentences)

ఒక ప్రధాన వాక్యమునకు కొన్ని ఉపవాక్యములు చేరుటచే సంశ్లిష్ట వాక్యము లేర్పడును సంశ్లిష్ట వాక్యములలో ప్రధాన వాక్యము క్రియా సహితమైన యెడల ఒకటికంటె ఎక్కువ క్రియలను గమనించుటకు వీలుకలుగును ఉపవాక్యములలో క్రియ సాధారణముగ అసమాపక క్రియగ నుండును మరికొన్నిటిలో క్రియ భావార్థక నామముగ గాని క్రియాజన్య విశేష్యముగ గాని యుండును వీనిలో పురుషబోధ ఉండదు అసమాపక క్రియలలోనైన వ్యాపారము జరుగు తీరుననుబట్టి యుండును

5 2 1 అసమాపక క్రియ :

తెలుగునందు ప్రధాన క్రియకంటె ముందు జరిగినట్లు భావించెడు వ్యాపారములను సూచించుటకు అసమాపక క్రియల నుపయోగించెదరు దీనినే క్త్వార్థకమందురు ధాతువునకు 'ఇ' ప్రత్యయము చేర్చుటవలన క్త్వార్థక మేర్పడును క్రియాంత భాషలలో ప్రధాన క్రియకు పూర్వమే ఇది కల్పించును పూర్వాపూర్వ వ్యాపారముల ను తెలుపుటకు ఇది యుపయోగబడును వాక్యములో క్త్వార్థక, శత్రర్థక క్రియలున్నపుడు ప్రధాన అప్రధాన క్రియలకు రెండింటికి ఒకే కర్త యుండును వీనిని దృష్టిలో పెట్టుకొని చిన్నయసూరి 'సమానాశ్రయంబులం బూర్వకాలంబు నందిక్త్వార్థకంబగు'[7] అని సూత్రీకరించెను

'కోట కొమ్మలు నేల గూల ద్రోచి' 9-290

'ధనంజయుండు ద్రోణునందనుంగూడ నరిగి పట్టుకొని' 1-153

1 క్త్వార్థక క్రియతోనున్న వాక్యము కొన్నిచోట్ల ప్రధాన క్రియకు విశేషణముగ ప్రవర్తించును

'కుడిచి కూర్చుండి మొదవుపై గోర్కి జేసి
సంపద యడేల యీ యావు చాలుగాక
ఇట్టి గోవుల నెన్నండు నెఱుగమనుచు
బట్టి తెండని తన యొద్ది భటుల బనిచె' 9-348

2 క్త్వార్థక రూపముల కొన్ని క్రియలు ప్రధాన క్రియకు సన్నిహిత ముగ నుండి వ్యాపార భంగిని బోధించును అప్పుడు ఉప వాక్య ములను విడదీయుట కష్టమగును

'మా ప్రాణవల్లభు ప్రాణమిచ్చి కావు భక్తవరద' 10 పూ 688

'అక్కడ వచ్చి పెద్దకడనయ్యెను' 9 468

'ధర్మనందను జూచి యుత్కలిక తోడ బలికె' 10 ఉ 714

3 ప్రధాన క్రియతోగల ఉప వాక్యములు ప్రధాన వాక్యమునకు క్రియార్థక విశేషణములుగా ప్రవర్తించుట గమనింపవచ్చును

---

7. బా వ్యా క్రియా 3

'చలమున నను డాసి జలరాశి జొరరాదు' 10 పూ 1340
అక్షణవతులార అజ్ఞించి చెప్పరు' 10 పూ 848

4 క్త్వార్థక క్రియ కొన్ని సందర్భములందు ప్రధాన క్రియకు హేత్వర్థకమగును
'కొందరు గలదని లేదని కొందలమందుదురు' 8-225

5 క్త్వార్థక క్రియ తరువాత కొన్ని పరిమితి వాక్యములు సర్వసాధారణముగ వ్యతిరేకార్థక ప్రతిపాదికములుగా నుండును
'నిర్వక్రత్వంబునఁ గృష్ణుఁబెట్టి తన క్రోవంబో
విచారింపదే' 10 పూ 1215

5.2 2 శత్రర్థకము

ప్రధాన క్రియ తెలుపు వ్యాపారముతోపాటు జరుగుచున్న వ్యాపారములను బోధించు క్రియ శత్రర్థక క్రియ అందురు క్త్వార్థక క్రియకుగల విశేష ప్రయోజనములు దీనికి లేవు ఒకే కర్తగా, ఒకే కాలములో జరుగు వ్యాపారములను తెలుపుట ఈ క్రియ ప్రధాన ప్రయోజనము

1 క్త్వార్థక క్రియవలె ఇదియును ప్రధాన క్రియకు రీతిబోధక విశేషణముగా ప్రవర్తించును
'కరి బృందము బోలె జవిరి కళకళపడుచున్' 4-339

2 స్థూలదృష్టితో పరిశీలించిన శత్రర్థక ప్రధానక్రియలు ఏకకాలములో జరుగుచున్నట్లు తోచినను అది నిజముకాదు రెండు వ్యాపారముల నడుమ వ్యవధి లేనపుడు కూడ శత్రర్థక క్రియ ప్రయోగింపబడును
కర్ణ రంధ్రముల్
బలువుగ మూసికొంచు జనబాడియటందురు" 4-90

5.2 3 చేదర్థకము

ధాతువుకు 'తే' అను రూపము చేర్చిన యెడల చేదర్థక రూపమేర్పడును కొన్నిచోట్ల 'తే' రూపము లేకనే చేదర్థక భావములను సూచించు వాక్యములును గలవు చేదర్థక క్రియ ఉన్నపుడు ప్రధాన వాక్యములో

భవిష్యదోృదక క్రియ యుండుట సాధారణము 'చోన్' అను అవ్యయము క్రియాజన్య విశేషణములపై చేరి చేదర్థక మగుచున్నది

"జగముస శాృదించుచోఁ ద్రావి" 7-289

5 2.4 అవ్యర్థకము

ధాతువునకు "ఇనన్" ప్రత్యయము చేర్పుటవలన అవ్యర్థక క్రియా రూప మేర్పడును

' కాం, చన రుచిమేన గల్గు పురుషత్వముతో
బొద సూపి విర్చినన్' 10 ఉ 456
'ఈ ఘనక్రేణి పధింతు నేదని మొనన్
సోకోర్చి వర్తించినన్' 3-655

5 2.5 నామ్నీకరణములు

ఒక వాక్యమును మరొక వాక్యమందలి నామపదస్థానమున ప్రయోగించినప్పుడు కొన్ని మార్పులు వచ్చును ఈ మార్పులను నామ్నీకరణము లందురు

భావార్థక నామ్నీకరణము

సామాన్య వాక్యములను భావములో మార్పుచేసిన భావార్థక నామ్నీకరణము లేర్పడును ధాతువునకు భావార్థకమున 'ట' చేరును

'కొందఱుర్విపై గూలుట కంటిరే' 7-212
'వక్త్రభామృతము మాపగ గ్రోలుటమాని' 3-1022

5.2.6 పరోక్ష ప్రశ్నలు

ఇవి విషయాపేక్షక ప్రశ్నలు, విషయావిరార్థక ప్రశ్నలని రెండు విధములు ఎవరు, ఎక్కడ, ఎప్పుడు మొ॥ విషయాపేక్ష ప్రశ్నలు అ-అను పదాంత శబ్దముతో వచ్చునవి విషయవిర్దేశకములు

'ఏమివిమిత్తమై భూమిగోరూపిణియయ్యె' 4-467
'వెరవు నాకెట్లు గలుగు' 3-311

"నీవెవ్వతె వెవ్వని వితంచెదవందు" 4-846
మత్పదముం బూను దురాయోగ ధర్మము ల
నెటిగింతున్ 3-920
మన్నారద్వారకలో, మన్నారాడుదువుల
గన్నారా లోకుంచే విన్నారా " 1-304
కొన్నిచోట్ల 'ఆ' అనుటకు బదులు ఎ, ఏ లు వచ్చును
దైవమొకరు గల దెఘువిని 10 ఉ 1032
సిరి మూట గట్టికొని పోవంజాలిరే 8-590

530 సంయుక్త వాక్యములు (Compound Senteces)

కొన్ని సమాన ప్రతిపత్తిగల వాక్యము లు కలిసి ఒక వాక్యముగ ఏర్పడినయెడల అది సంయుక్త వాక్యముగా మారును [8] ఆంగ్లమున and, హిందీలో ఔర్, యా, మగర్ అను శబ్దములను ప్రయోగించెదరు తెలుగులో అన్నిచోట్ల యిట్టి శబ్ద ప్రయోగములేదు తెలుగున రెండు వాక్యములను ప్రయోగించి వాని సంబంధములను అర్థమును బట్టి గ్రహింపగలము వాక్యపు చివర స్వరోచ్చారణ ద్వారమున ఈ సంబంధము వ్యక్తమగును

531 స్థితి బోధకమైన అవ్యయములున్నపుడు ఇటువంటి పరివర్తన అర్థభేదమును కలిగింపదు వాక్యములను విడి విడిగ ఉంచినను, కలిపినను అర్థ వ్యత్యయము ఒక విధముగ నుండును

వి, వావమునవ సింతురెన్నటికి జావును బుట్టువులేవు వీరికిన్ 3-704
"వీరింట వీనుతుండిరి, వారికి వీరికివి దొడ్డ వాదయ్యెనతీ" 10 పూ 312

532 భిన్న ప్రశ్నార్థక శబ్దములు గల వాక్యములను కలుపునపుడు సమ క్రియల లోపము జరుగదు

"ఎవ్వరు విశ్వంబునెల్ల సలీలుడై పుట్టించు రక్షించు బొలియ జేయు
నెవ్వని చేష్టలనెఱుఁగరు బ్రహ్మాదులెవ్వనిమాయ మోహించు
10 ఉ 88

---

8 చేకూరి రామారావు తెలుగువాక్యం పు 98

533 రెండు వాక్యముల మధ్య వైరుధ్య సూచనకు కాని శబ్దము ఉపయో
గింప బడును

"బాల భంగిని కదు భావల్లుగాని సర్వాత్మకుదు 10 పూ 343

"ఏమటిటిమిగాని యీ ఒడికడుమాకన" 10 పూ 346

540 అనుకృతి

ఒకసారి ప్రయోగింపబడిన భాషాంశములను మరల ప్రయోగించుట అనుకృతి [9] అందరు అనుకృత అంశమునకు భాషా పరిధిలేదు వర్ణ, శబ్ద పద, వాక్య సమూహములలో నేదైన కావచ్చును

541 అనుకృతి ప్రత్యక్ష పరోక్ష అనుకృతులని రెండు విధములు ఉన్నదున్నట్లు అనుకరించి చెప్పుట ప్రత్యక్షానుకృతి విషయమును అనుకరించి చెప్పుట పరోక్షానుకృతి తెలుగున ప్రత్యక్ష పరోక్షానుకృతులందు "అని- రూపము ప్రయోగింపబడును ఇది "అను ధాతు నిష్పన్న క్త్వార్థక క్రియారూపముతో సమానము

"కావలివారు మేల్కొని చూచి తలపుల తాళముల్" 10 పూ 148

"తోబుట్టువుండిట్టి చిట్టి పట్టి యావురని వాపోవ" 0 పూ 153

5.4.2 హేత్వర్థము

1. 'అని' అనునది హేత్వర్థమును బోధించును
   "ఓహో వెలవకు మని" 10 పూ, 206
   "వేయి విశ్వంబులపైఁ బడ్డ నాగినఁ గదలని యట్టి కాళ్ళు 8-202
2 కొన్ని ప్రశ్నార్థక శబ్దములకు కూడ 'అని' ప్రయుక్తమగుచున్నది
   "నీకు నేమని విన్నవింతుము 8-168
   "త గవేలని చంపితి" 10 పూ 80
3 "ఏని"తో కూడిన ధ్వన్యము కరణ పదములు కూడ ఇందు కల్పించుచున్నవి

---

9 చేకూరి రామారావు, తెలుగు వాక్యం పు 74

కం కంటమని పలికె 10 ఉ 1002

మిలమిలని మించుతోరంబురుడించు ధళ ధళమను 10 ఉ 346

542 విశేష్య విశేషణములకు లింగ బోధ విభక్తి వచనములలో సమరూపత యుండుట కటస్థించును

"తరుణుండు దీర్ఘ దోర్దండుడు గంబుకందరుడు
పీతాంబరధారి వేల్పు పేళ్ల గదలి వెడలివచ్చె" 8-293

6. లోకోక్తులు, నుడికారములు

(PROVERBS, IDIOMS & USAGES)

610 లోకమున అనగా జనులలో రూఢమైన ఉక్తి లోకోక్తి లోకోక్తి అనగా వాడుకమాట, పుకారు అని ఆంధ్ర వాచస్పత్యమున శ్రీ కొట్ర శ్యామల కామశాస్త్రి పేర్కొనెను లోకోక్తి అను సంస్కృత పదమునకు సామెత అనునది తెలుగుమాట ఈ సామెతలు జనవ్యవహారములో వినవచ్చు మణి పూసలవంటి వాక్యములు సమాజమునందలి వ్యక్తుల అనుభవసారము పారము పుట్టిన సత్య పరమార్థములు ముద్దకట్టిన మూర్తులివి అన్నమునకు కూరల వలె సామెతలను ప్రసక్తాను ప్రసక్తముగా జనులు వాడుకొందురు సామెతలు తరతరాల అనుభవములకు అక్షర రూపములు సామెత లేని మాట ఆమెత లేని ఇల్లు ఉండదని సామెత గలదు సామ్యమను అర్థములోనే సామెత అను పదము వ్యవహరింపబడినట్లు పెద్దల అభిప్రాయము. సామెత అను పదము 15వ శతాబ్దములోని వరాహపురాణములో తొలిసారిగా ప్రయోగింపబడినదని సంపత్ రాఘవాచారి అభిప్రాయము [1] సామెతకు సరియైన నిర్వచనము కల్పించుట కష్ట సాధ్యము. సామెతలు సృష్టించినది జానపదులు సామెతలు సమతా శబ్దభవమని బ్రౌణ్యనిఘంటువు పేర్కొనినది సామెతలు మరో పేరు 'సాటువ, సాటవ, చాటువ, చాటప' అని నెల్లూరు, రాయలసీమ ప్రాంతములలో కలదు 'సాటిక' అని దివాకర్ల వెంకటావధాని, [2] సమానత్వ లక్షణం

1 సంపత్ రాఘవాచారి తెలుగు సామెతలు, పీఠిక పు 2.

2 తెలుగు సామెతలు తెలుగు సాహిత్య అకాడెమి ప్రచురణ

దృష్టిలో పెట్టుకొని నడుప గల్గినది' అని నేదునూరి గంగాధరం,[3] సామెత జీవితానుభవం యొక్క సూత్రప్రాయ సంగ్రహరూపం,[4] అని ఆచార్య బిరుదురాజు రామరాజు పేర్కొనిరి. జాన్ క్రిష్టియన్ సామెత ప్రజాజీవనమును స్ఫుటముగా తెలియజేయు ముఖ్యసాధనమని,[5] బేకన్ "సామెతలు పదునైన వాక్పరికరములని,[6] హోమిడ్" భాషలో సామెత భోజనములో ఉప్పువంటిదని[7] పేర్కొనిరి. సామెతల లక్షణము తాము చెప్పదలచిన విషయమును ఎదుటి వ్యక్తికి సులభముగా అర్థమగునట్లు పోలికలతో కొన్ని మాటలు చెప్పుదురు. ఇందలి మాటల పొందికయే సామెత. ఇక వీని పుట్టు పూర్వోత్తరములను గూర్చి చెప్పుట అంత సులభమైన పనికాదు. సామెతలు అనేక విధములుగ రూపొందనగును. కొన్ని సూక్తులుగా, కొన్ని దృష్టాంతములుగా, కొన్ని సాదృశ్యములుగా, కొన్ని విదర్శనములుగా, కొన్ని ఏగాథనో, ఏ జానపద గేయమునో పురస్కరించుకొని పుట్టిన జనశ్రుతులుగా వాడుకలో నలిగి యుండును. సామెతలలో ఉపయోగింపబడిన భాషా పదములు, వస్తువుల పేర్లు, ఆభరణములు, వాహనముల ఆధారముగా సామెతల కాలమును కొంత వరకు ఊహింపవచ్చును. సామెతలు లౌకికములు. అన్ని సూక్తులు, సుభాషితములు, నిత్య వ్యవహారములో తరుచుగా వాడుటచే సామెతలుగా చెల్లిపోవుచున్నవి. ఇట్టి సుభాషితములు, నీతి వాక్యములు, సూక్తులు ప్రయోగమందు కొంత వ్యంగ్య మర్యాద సంపాదించి వాక్యగతమైన శబ్దములకంటె విలక్షణమైన అర్థమును సూచన చేసినప్పుడు సన్నివేశ బలము వలన

---

3. పసిడి పలుకులు : నేదునూరి గంగాధరం.

4. తెలుగు సామెతలు : తెలుగు సాహిత్య అకాదమీ.

5. Proverbs of a people are the index of their lives -Into. Beihari Proverbs.

6. Edged tools of speech - Bacon

7. A Proverb is to speech what salt is to food - Homid.

వానికి సామెత గౌరవము సంక్రమింపను ఇట్టి అర్థ విశేషము సూచింపబడుచుండును సామెతల అర్థము వానిలోని మాటలకు చెందినది కాక ఇతర అర్థమేదియో ఉండునని తెలియుచున్నది

సామెతలు సామాన్యముగా జన సామాన్యమునుండి పుట్టుకొని వచ్చును కొన్ని సామెతలలో సామాన్య జనులు ఆయా వృత్తులపట్ల వానికి చెందిన వ్యక్తులపట్ల తమ అభిప్రాయములను ప్రకటించుచు వచ్చినారు కన్న తల్లి బంగారమైనా కంసాలి వదలడు, దేవుడు వరమిచ్చినా పూజారి వరమీయడు, బారసేద్యం బత్తెం చేటు, కాపులచదువులు కాసుల చేటు ఆదాయం లేనిదే సెట్టి వరద బడిపోడు రెడ్డివచ్చె మొదలాడు, మంగలి పాత చాకలి కొత్త, పూటకూళ్లమ్మకు పుణ్యంతో పని లేదు నేసే వాణ్ణి నమ్మి పొలిమేర జగడము ఒప్పుకోవద్దు వంటివి ఆయా వ్యక్తుల పట్ల, వృత్తులపట్ల ఒకనాటి ప్రజాభిప్రాయములను తెలుపు జన వాక్యములు కొన్ని సామెతలలో ఆయా ప్రాంతీయ నామములు ఆయా ప్రాంతములలో వ్యవహారములో నుండును అనంతపురం జిల్లాలో రొద్దానికి ఎద్దును, పెనుగొండకు పిల్లను ఇవ్వకూడదు అని కృష్ణాజిల్లాలో 'ఎల్లటూరికి ఎద్దును పరుమాళికో పడుచును ఇవ్వకూడదు అని ఒకే అభిప్రాయమును వ్యక్తము చేయుటకుగాను ప్రాంతీయములైన జనపదముల పేర్లు వాడుట సర్వసాధారణము ఇట్లే లంక మేత గోదావరి ఈత సామెతలు స్పృశించని మానవ జీవితానుభవము లేదు

ఇవి భాషను జీవన స్రవంతివలె ప్రవహింప జేయును అందులో సంతర్గర్భితములైనవి లోకోక్తులు మన జాతి, మత సంప్రదాయ సాహిత్య చరిత్ర, సంస్కృతులకు నీ లోకోక్తులు దర్పణము వంటివి

సామెతల వర్గీకరణమును ఎవరికి తోచిన విధముగా వారు చేసిరి కొందరు అకారాది క్రమమున, మరి కొందరు విషయ ప్రాధాన్యముగా వర్గీకరించిరి విషయ ప్రాధాన్యముగా వర్గీకరించుట పరిశోధనాత్మకముగా యుక్తమైనది డాక్టరు నాయని కృష్ణకుమారిగారు బంధు సంబంధి, వ్యక్తి వివేచనా సంబంధి, సత్య విషయ సంబంధి అని మూడు విధములుగా వర్గీ

కరించిరి భాగవతము ప్రచారముగా అనువాద రచనము అందును భగవ
ద్భక్తి పారమ్యము సామాన్య జన జీవన చిత్రణమునకంతగా అస్కారము
లేని భగవల్లీలా విలాస విన్యాసములకును ప్రాధాన్యము ఇచ్చిన సహజ
పాండిత్య శోభితుడగు పోతన కైవారమునందలి సామెతల తీరు తీయము
అను దొరకినంత వరకు పరిశీలితము

విషయాను సారి వర్గీకరణము

61 . మానవ పరముగా

1 పాపోత్పన్నులకు వరములిచ్చుట, పన్నగములకు అమృతమిడుట
వంటిది గర్హ్యము 7-383

హిరణ్యకశిపుని వధానంతరము నరసింహదేవుడు బ్రహ్మదేవునితో
పలికిన పలుకులలోనిది సామెత దేవతల శత్రువులైన రాక్షసులు
చేయు తపస్సులకు లొంగి వారిని మన్నించి హిరణ్యకశిపునకిచ్చిన
వరముల వంటివి ఇక మీదట ఈయవలదు పాపములచే క్లిష్టులైన
వారికి వరములిచ్చుట సర్పములకు అమృతము సమర్పించుట అని
పల్కెను సర్పములు సహజముగానే విషభరితములు ఎప్పుడు ఏ
సన్నివేశములో కాటువేయునో ఎవ్వరికి తెలియదు అట్టి వానిని దూర
ముగా నుండి సంహరింపవలెనే కాని మృత్యువును జయింప గలుగు
సాధనమైన అమృతమును వానికి సమర్పించుట పాపమును కలిగిన
దేవతలకు వరము లిచ్చుట సమానముగునని వృత్తాంతమును ఈ
సామెత యందు బ్రహ్మదేవునితో విష్ణువు చెప్పెను

2 పొలతి దావవహ్ని పురుషునాజ్యఘటంబు 7-422

నారదుడు ధర్మరాజునకు వర్ణాశ్రమ ధర్మంబులు తెలుపు
పట్టునలోని దీసామెత. స్త్రీ దావాగ్ని పురుషుడు నేతికుండ ఈ
రెండును కలిసిన నేయి కరగకుండ ఉండదు అట్లే కాముకత్వము
కల్గిన యెడల బ్రహ్మమైన కూతురును వదలక మానడు బ్రహ్మచారికి
ఇంతి పొత్తువలదు దీనిని బట్టి వర్ణాశ్రమ ధర్మములు వ్యక్తమగు
చున్నవి

3 మహానిధింగోలుపోయిన పేద చందంబున 1-357

అర్జునుడు ద్వారకనుండి వచ్చి శ్రీకృష్ణుని నిర్యాణంబు సోదరులకు చెప్పుచు పల్కినది అర్జునుడు దుఃఖించుచు కరతలంబునందుడిచి కొనుచు గద్గద స్వరంబున మహానిధింగోలు పోయిన పేద చందంబుని నిట్టూర్పులు నిగిడించుచు అన్నతో పల్కెను పేద వాడు తాను పేద రికము ననుభవించుచు ఒకసారి అకస్మాత్తుగా మహానిధి లభించినది అట్టి నిధిని పదులుకొనుట పేద వానికెట్టి కష్టము కల్గునో దానిని వర్ణించుట దుర్లభము అర్జునునికి లభించిన నిధి శ్రీకృష్ణుడు అట్టి నిధిని శాశ్వతముగా దూరమగుట భరింపలేని దుఃఖమునకు హేతువైనది మహానిధి శ్రీకృష్ణుడు సమానము పేద వాడు అర్జునుడు సమానము

4. ముంగల నిలుకురు నియతిని వెంగిలిక్రియ 1-105

నారదుడు వ్యాసునితో తన పూర్వ జన్మ వృత్తాంతమును తెలుపు సందర్భమున ఈ సామెత చెప్పబడినది యోగి జనులకు పరిచర్యలు సేయుచు ఎండకు వానకు ఇచ్చగింపక బయటకు వెళ్లక ఇతర పనులను ఆచరింపక అవివేకివలె ముంగల భాగమున నిలబడి ఉండుదును అవివేకి ప్రవర్తన నారదునిలో కన్పించుచున్నది ఎంగిలి మెతుకులను తినుట మూఢుని లక్షణము అట్లే నారదుడు ఎంగిలి మెతుకులను భక్షించుచున్న వానిగా స్పష్టము చేయబడినది

5 పుత్రేణ లోకాన్ జయతి 4-594

సత్పురుషులు పృథుచక్రవర్తిని అభినందించి పలుకుపట్టునందలి దీసామెత. ఇది వేదవచనము పుత్రుడు పున్నామ నరకము నుండి తల్లి దండ్రులను రక్షించునని పుత్రుని ఔన్నత్యమును వేనోళ్ల చాటుచు పుత్రుని వలన లోకములను జయించునని వచింపబడినది అనెడి వేదములందు చెప్పిన మాట నిశ్చయమగునని సత్పురుషులు పృథు చక్రవర్తితో పలికిరి

6.1.2 జంతువులు సరీసృపములు, కీటకముల పరముగా .

1 ఎద్దు క్రొవ్వి పెలుచన్నాబోతువై బంకె పైచిన చందంబున 10 ఉ 521

పౌండ్రక వాసుదేవుడు శ్రీకృష్ణునితో కయ్యమునకు కాలు ద్రవ్వగా పలికిన సందర్భములోనిదీ సామెత ఓ పౌండ్ర భూవసుత

నీమానము, నీబీరము యుద్ధములో మాన్పగలను దూత చేత నన్నా
పేక్షించితివి అది ఎట్లున్నదనగా మదించిన ఆబోతుపై ఎద్దు క్రొవ్వి
అంకె వైచిన చందముగా నున్నది ఇక్కడ ఆబోతు శ్రీకృష్ణుడు ఎద్దు
పౌండ్రక వాసుదేవుడనెడు భావము స్ఫురించుచున్నది ఎద్దు క్రొవ్వి
ఆబోతుపై తలపడినను పారిపోవలసినదే కాని ఎదురు నిల్వలేదు. అట్లే
నీవు కూడ నా యెదుట నిల్వ లేవు అని శ్రీకృష్ణుడాతనితో పల్కెను

2 పసిడి కాయలోని ప్రాణిబ్రతుకు 2-51

పరమ భాగవతుడైన పాండవేయునితో వాసుదేవ పరాయణుడైన
శుకుడు చెప్పు సందర్భములోని దీపామెత విష్ణుకీర్తన చేయనివారు
గాలిలో మండి కదలు శవముతో సమానము అట్లే విష్ణు పాదముల
గాంచని వాని బ్రతుకు బంగారు కాయలో నున్న ప్రాణి బ్రతుకుతో
సమానమని చెప్పెను కూపస్థమండూకము వలె నుండి బంగారు కాయ
లో నున్నాననెడు ప్రీతి ఆ ప్రాణికి కలుగునే గాని బయట ప్రపంచ
ముతో సంబంధములేకుండును ఆ బ్రతుకు వ్యర్థమైనది, నిష్ప్రయోజన
మని సూచించును

3 పాములకు పాలుపోసిన మాడ్కిన్ 8-316

ముకుందుడు స్త్రీ రూపమును ధరించి అమృతమును దేవాసుర
లకు పంచుపెట్టు సన్నివేశములో గల దీపామెత పాములకు పాలు
పోయుట దోషము విష సర్పములకు పాలు పోయుటవలన వానికి
కృతజ్ఞతాభావము కలుగదు పాలు పోసిన వానినే కాటు వేయు గుణము
వానికి కలదు కనుక అట్టి అవివేకపు పని కూడదు. రాక్షసులు సహజ
ముగా క్రూరులు దేవతలపై ఎన్నోసార్లు దండ యాత్రలు కావించిన
వారు అట్టి వారికి అమృతము పోయుట పాములకు పాలు పోసిన దానితో
సమానమని సుందరి తలంచి దేవాసురులను వేరువేరు వరుసలలో
కూర్చొనపెట్టెను ఇచ్చట పాములు రాక్షసులు పాలు అమృతము అని
తెలియుచున్నది

4 బడుగు ముసలెద్దు రోసిన పగిది 3-981

కపిలుండు దేవహూతికి భక్తియోగమును తెలియ జేయు సన్ని
వేశము నందలి దీపామెత కుటుంబ పోషణమందు బలిమిచాలక మంద

భాగ్యుడై కుమతియై పూర్వక్రియా హీనుడై వృధా ప్రయత్నంబులు సేయుచు మూఢుడై ఉన్నట్టి వాని జూచి తద్దారసుతాదులాత్మలను పడుగరు పశక్తుడు ప్రోడగా బాలిశదని పెగ్గింతురు అట్టివాడు సుఖముము బొందలేడు అదెట్లన కృషీవలుడు బడుగు ముసలెద్దు రోసిన పగిది. కృశించిన ముసలి ఎద్దు బాధపడిన విధముగా అశక్తుడును బాధ పడునని తెలియుచున్నది.

5 సింహము పాలిసొమ్ము గోమాయువు గోరుచందము 10 పూ 1701

రుక్మిణి అగ్నిద్యోతనుడను బ్రాహ్మణుని కృష్ణుని వద్దకు బంపు సమయములోని దీసామెత రుక్మిణి శ్రీకృష్ణుని వేడుకొనుచు పలికిన మాటలు సింహము సొత్తును నక్క కోరు విధమున నీకు దక్క వలసిన సొమ్మును ఇంకొక నీచునికి దక్కుతున్నదని రుక్మిణి మాటలందు ద్యోతకమగుచున్నది ఇక్కడ సింహము శ్రీకృష్ణుడు గోమాయువు మత్తుడు, చైద్యుడు అయిన శిశుపాలుడు

6 1.3 ప్రకృతి పరముగా

1 ఎవ్వనికి నెండ మావుల నీళ్ళ గా చాదులు అన్యోన్య బుద్ధిదానదరువట్లు 1-34

శ్రీమహాభాగవత పురాణంబునకుం గదా ప్రారంభెట్టిదని వివరించు సందర్భములోనిదీసామెత ఎండమావుల నీళ్ళయందు కాచాదుల అన్యోన్య బుద్ధివలె ప్రకాశించునట్లు విశ్వజన్మ స్థితి విలయంబులెవ్వని వలన యేర్పడునో వానిని కోరి చింతించెదను,

2 ఘన సింధువు జేరెడి గంగభంగి 1-199

కుంతీదేవి శ్రీకృష్ణుని నుతించు సందర్భమునందలిదీ సామెత శ్రీకృష్ణుని గొప్పతనమును వేనోళ్ళ చాటుచు, నీవులేని పాండవులు, యాదవులు జీవుని బాసిన ఇంద్రియముల చందంబున కీర్తి సంపదలు లేక తుచ్ఛత్వంబు నొందుదురు ఈ భూ మండలము నీవు లేక ప్రకాశింపదు అట్టి పాద పద్మముల చింతనముపైనా బుద్ధి ఎల్లప్పుడు కూడు కొని ఉండునట్లు చేయుము అదెట్లనగా గొప్ప సముద్రమును చేరు గంగవలె అని సామెత చెప్పబడినది సముద్రమును చేరవలెననేది

ఉత్సాహము గంగాదేవికెట్లు గలదో నాకు నీ పాద పద్మములను సేవింప వలెనను కుతూహలము అట్లు కలదని కుంతి పేర్కొనెను

6.1.4 ద్రవ్యము పరముగా

1. ఇనుమయస్కాంత సన్నిధినెట్లు భ్రాంతమగు 7-149

తండ్రి మాటలకు పురోహితునిరీక్షించి ప్రహ్లాదుండు పలుకు సందర్భములో విదీసామెత ఇనుము అయస్కాంతమునెట్లు ఆకర్షించునో నా మనస్సు భగవంతుని యట్లాకర్షించును ఇక్కడ అయస్కాంతము భగవంతుడు ఇనుము నా మనస్సు అను విషయమును ప్రహ్లాదుడు వ్యక్తము చేసెను

6 1 0 నుడికారములు

మానవుని మనోగత భావములను విస్పష్టపరచు ప్రముఖ సాధనము భాష అనాదిగా నది చిత్ర విచిత్ర పరిణామములు పొందుచు ఒక విలక్షణత్వమును సముపార్జించుకొనుచున్నది భాషకు విసర్గ రామణీయకమును, అర్థగాంభీర్యమును కల్గించుటలో నుడికారములు ఒక సముచిత స్థానమును పొందుచున్నవి స్థూల దృష్టికివి కొన్ని పదముల సమాహారముగా గానవచ్చినను నిశితముగా పరిశీలించినచో ఒక వైశిష్ట్యమును మనమిందు దర్శింపగలుగుచున్నాము

ఇంగ్లీషున నుడికారములను Id oms అందురు [9] Idiom is a form of expres s on construct on phrase etc pecu l ar to a Language, a pecul arity of Phraseology approved by usage, and often having a meaning other than its grammatical or log cal one 1628 Usage is a Hab tual use, establ shed practice, Customary mode of act on, on the part of a number of persons [10]

---

9 The oxford universal Dict onary illustrated P 1016

10 The oxford universal Dictionary i lustrated P. 2441

తెలుగున మడికారము అనగా మాటలందలి చమత్కారము, సరసత్వము [11] తెలుగులో మడికారములు నానుడులుగాను, జాతీయ ములుగాను, పలుకుబడులుగాను మానవులదై పండిన వ్యవహారములో చోటు చేసికొనుటచే క్రాంతదర్శులైన మహాకవులు సారస్వతములో వీనికి సముచితముగా స్థానమును ఒసగుట పరిపాటి

నా మడి అనగా నాదు మడి అని యర్థము నాదుల యందు జనులచేత ప్రయుక్తములైన మడులను నానుడులుగా లాక్షణికులు పేర్కొనుచున్నారు నామడి, మడి కారము దేశీయ పదములు ఒక జాతి సంస్కృతిని పట్టి యిచ్చు పదములను పలుకు బడులుగా పేర్కొందురు ఒక జాతి జనులు ప్రత్యేకముగా వ్యవహరించు మాట లను జాతీయములందురు జాతీయము సంస్కృతము భాషకు విలక్ష ణము అయిన అర్థ స్ఫూర్తిని కలిగించు పదములను మడి కారములు అందురు మడి కారము భాషా సంప్రదాయమునే గాక జాతి సంప్రదా యమును గోచరింపజేయుటలో మణిదర్పణముగా భాసిల్లుచున్నది లోకోక్తులవలెనవి భాషా ప్రవాహగతికి నిత్యచైతన్యమును సమకూ ర్చును సాధారణముగా ప్రతివ్యక్తి తన మనోభావములను ఎదుటి వానికి వివరించుటలో తన యొక్క భాష పటుత్వముగలదైనపుడు క్రొత్త పలుకు బడులు, క్రొంగొత్త ఛాయలు, మనోజ్ఞ భావనలు ప్రతీయమానమగుచుండును పొడి పొడి మాటలవలె నున్న విచిత్ర పద సమ్మేళనము వలన అతిలోక భావనాసౌష్ఠవమును ప్రదర్శించి భాషలో విశిష్ట పదబంధములుగా రూపుదిద్దుకొనును ఉదాహరణకు "వాడుకంట వత్తిడుకొని చదివెను" అను వాక్యములో కంట, వత్తి, ఇడుకొను అను మాటలు వేరువేరు అర్థములతోగావచ్చు చున్నను అవన్నియు కలసి ఒకే మాటగా రూపొందినపుడు ఒక విచిత్రార్థము ద్యోతకమగుచున్నది "కంటవత్తిడుకొను" అనగా అహోరాత్రములు పరిశ్రమించుట, విశేష పరిశీలనము చేయుట అను విశిష్టార్థములు స్ఫురించును. ఈ దృక్పథముతో పరిశీలించినచో సహజ పాండిత్య

---

11 సు.రా వి పు 801

నిరుదాంకితుడైన బమ్మెరపోతరాజు కృతమగు శ్రీమదాంధ్ర మహాభాగవతమున మడికారపు సొంపులు సహృదయ పాఠకుల మనస్సునకు ఆనందమును గల్గించును పోతన భాగవతమున సంతరించబడిన నుడికారములను ఈ క్రింద అకారాద్యను క్రమమున వివరించుట జరిగింది

1. ఇంకఁబాఱు ఇంకిపోవు

' పారావారముఁ బింకఁబాఱిన లోలో
ధారుణిరజమై పోయిన ' 8-595

యశస్వి శుక్రాచార్యునితో మాట్లాడు సందర్భములోనిదీ నుడికారము ఇందలి పదములకు వేరువేరుగా అర్థములు చెప్పిన ఇంక ఇకమీదట, పాఱు పాఱును అని వచ్చును కాని ఇచట 'ఇంక బాఱు' అనుటచే 'ఇంకిపోవు' అనెడు విశేషార్థము ద్యోతకమగుచున్నది.

2 ఊరక రారు మహాత్ములు

"ఊరక రారు మహాత్ములు వారథముల యిండ్ల కడకు వచ్చుటలు"
10 పూ 284

రేపల్లెకు విచ్చేసిన గర్గ మహామునినిగాంచినందుడు పలికిన పలుకులలోని దీపలుకుబడి ఎంతటి వారైనను నిష్కారణముగారారు. ఒక ప్రత్యేక ప్రయోజనమును ఆశించియే వత్తురనెడు విషయమును చెప్పుటలో నిది చమత్కార ధారువుగా వాడబడినది నేడు ఇది ప్రచురముగా వాడబడుచు ప్రసిద్ధిగాంచినది ఇప్పుడు లోకమున వ్యంగ్యముగ కూడనిది ప్రయుక్తము

3. ఎడమడుగు వైషమ్యము, భేదము, అరమర

"ఎడమడుగులేని నెచ్చెలి
బొడగాంచుట చచ్చి మరల బుట్టుగాదే 10 పూ 202

'దేవకి దేవుల పూర్వ జన్మముల వృత్తాంతము' అను ఘట్టము లోనిది వసుదేవుడు నందుని కౌగలించుకొని ఆసీనునింజేసి అతనితో చెప్పుమాటలలోని దీపలుకుబడి ఎడము+అడుగు ఎడమడుగు ఎడము అనగా దూరము అడుగు అనగా పాదము అను అర్థములు వచ్చును. ఎడమడుగు అనగా దూరముగా మన్న చెరువు అను అర్థముకూడ

లోకములో కలదు రెండు పదముల సమ్మేళనము వలన ఆ అర్థములు గాక విష్కళంకము అను విశేషార్థముద్యోతకమగుచున్నది ఇట్టి విశేషార్థమును కల్గియుండుట మకిరారము యొక్క సొంపుగా మనము చెప్పవచ్చును

4 కడుపుదిగు గర్భస్రావమగు

"కడుపు దిగెనంచు బొరలు గలగ బడగ" 10 పూ 62

శ్రీకృష్ణ కథా ప్రారంభము ఘట్టములో విశ్వ రూపుడగు హరియుదుపులకు కంసుని వలన భయంబు గలుగునని యెరింగి యోగమాయా దేవికి చెప్పుసందర్భములోని దీపలుకుబడి, దీనిని విడి విడి పదములుగా తీసికొనిన కడుపుదిగు అనగా కడుపు క్రిందకు వచ్చు అనునది సామాన్యముగా వచ్చు అర్థము కాని ఇచ్చట రెండు పదములను సమ్మిశ్రమము చేయగ" గర్భస్రావమగు" అనెడు విచిత్రార్థము వచ్చును

4. కనుమాయ తెలియకుండ జరుగుట

'ఏమికనుమాయయో కాని యెఱుగమధిప' 10 ఉ 378

ఉష గర్భవతియైన వృత్తాంతమును చెలికత్తెలు బాణాసురునకు నివేదించు సన్నివేశములోని దీ మడికారము 'కను మాయ' ఇందలి పదములను విడి విడిగా తీసికొనిన వచ్చు అర్థము వేరు సమ్మేళనము చేసిన వేరొక అర్థము వచ్చును. కను అనగా చూచు, శ్రవనవించు, కన్ను మాయ అనగా మోసము. సమ్మేళనము పొందిన 'కను మాయ' అనగా తెలియకుండ జరుగుట అను క్రొత్త విషయమును ఈ పదబంధము చెప్పును.

6. కంటువడు ద్వేషముగొను, విరోధముగొను,

'అచ్చరలయాట పాటలకు మెచ్చుచు మింట మండి కంట బడి కంటువడగం సునకిట్లనియె' 10 పూ.153

కంసుడు దేవకి కికల్గిన ఏడవ సంతానము బాలికైనను విడువక నేంపై వినరగా నా బాలిక పైకెగిరి కంసునితో చెప్పిన మాటలలోని దీ మడి కారము సామాన్యార్థము కంటువడు అనగా బాధవడు ఇందలి విశేషార్థము "విరోధముగొను" అని స్ఫురించుచున్నది

7. కరంబు క్రిందగు

"నూత్నమర్యాదం జెందు కరంబు క్రిందగుటనా హస్తంబు మీదౌట
మేల్గాదె" 8-425

'కరంబు క్రిందగు' అనగా చేయి క్రిందకు వచ్చు' ననెడునది సామా
న్యార్థము ఈ మడి కారమునకు ఒకరిచే దానము పొందు స్థితిలో నుందు
ననెడు విశేషార్థము వచ్చుచున్నది

8 కుప్పిగంతులు

క్రేళల్ సూడగ గుప్పిగంతులిడుచే
వీక్షింపు గోపార్భకా" 10 పూ 1337

శ్రీకృష్ణ బలరాములు చాణూర ముష్టికులను ముష్టి యుద్ధమున
నిర్ధించుటకు తలపడిన ఘట్టములో చాణూరుడు కృష్ణునితో పలికిన
పలుకులలోని దీ పలుకుబడి కుప్పిగంతులు అనునది బాల్య క్రీడా
విశేషము కుప్పి గంతులు అనగా చిన్న చిన్నగంతులు అని సామాన్య
అర్థము గొల్ల బాలులను చూడగానే కుప్పిగంతులు వేయుట, చిన్న
చిన్న అడుగులు వేయుచు దుముకుట కాదు ఇది యుద్ధము "నాతో
యుద్ధము చేయుట నీ తరము కాదు అను విశేషార్థమును ఈ పలుకు
బడి పట్టి ఇచ్చుచున్నది.

9 కుయ్యో మొఱ్ఱోయను

తయమః ఖాదులందు చేయు ఆర్తధ్వనియొక్క అనుకరణము
"అయ్యో దేవ జనార్ధన, కుయ్యో మొఱ్ఱోయటంచు గూ యిడిరమరుల్
8-340

దేవాసురుల యుద్ధమందు అసురుల చేత చిక్కి, తెరువుగానక అమరులు
దేవ జనార్ధన అని వాపోవు సందర్భములోని దీ పలుకుబడి బాధలు వచ్చి
నపుడు యాచించు స్థితిలో కుయ్యో మొఱ్ఱో యనెడు కేకలు వేయుట అల
వాటు కుయ్యో మొఱ్ఱో అనగా బాధకు సంకేతములనెడు సామాన్యార్థము
వినిపించును కాని ఇచ్చట మొరపెట్టుకొను అను విశేషార్థము వచ్చు
చున్నది

10. కూడు గుడుచు

భీష్ముండొలుగొద్దెము లాడంగ గూడు గుడిచెదవధిపా 1-313

గాంధారీ ధృతరాష్ట్రుల దేహత్యాగము చేసికొనుట అను ఘట్టములో విదురుడు ధృతరాష్ట్రునితో చెప్పిన మాటలలోని దీ నుడికారము దీనిని వేరు వేరు పదములుగా తీసికొనిన కూడు అనగా అన్నము కుడిచెదవు అనగా తినెదవు కూడు గుడుచుట అనగా భోజనము చేయుట అను సామాన్యార్థము వచ్చును కాని ప్రయోగమును బట్టి 'కూడు గుడుచు' అనగా నీచస్థితిని అనుభవించు అనెడు విశిష్టార్థము వ్యక్తమగుచున్నది

11. గజి బిజి బడు కలతనొందు

గుజ గుజలు పోవువారును.

గజి బిజి బడు వారు ణాం గల కలవడుచున్ 8-534

వామనుని రాకతో సభావేదిక తీరు తెన్నులను తెలుపు ఘట్టములోని దీ పలుకుబడి, 'గజి బిజి పడు' అనగా 'సందేహములను వెలిబుచ్చు' నని సామాన్యార్థము కాని ఇచ్చట 'గజి బిజి పడు' అను ఈ పలుకుబడికి 'కలగు' అనెడు విశిష్టార్థము స్ఫురించుచున్నది

12. గుఱు పెట్టు. గుఱక పెట్టు

తెప్పలు మూసి కేల్ దలగడై యుండంగ నిద్రించుచున్, గుఱు
పెట్టం దొడఁగెం గలల్ గనుచు విర్ఘోషించుచున్ భూవరా 8-713

బ్రహ్మ నిద్రావస్థను తెలుపు వృత్తాంతమును విశదీకరించు సన్నివేశములోని దీ నుడికారము 'గుఱు పెట్టు' అనగా 'గురిచూచు' అనునది సామాన్యార్థము ఇచ్చట 'గుఱు పెట్టు' అనగా 'గుఱకపెట్టు' అనెడు విశిష్టార్థము వ్యక్తమగుచున్నది

13. చల్లడము క్రింద దూఱు

నా, చల్లడము క్రింద దూఱని మల్లురు లే రెందు

10 పూ 1339

శ్రీ కృష్ణ బలరాములు చాణూర ముష్టికులతో బాహాబాహి పెనగిన ఘట్టములో చాణూరుడు కృష్ణునితో పలికిన పలుకులలోని దీ పలుకుబడి.

సామాన్యముగా 'చల్లడము' అనగా 'అర్ధోరుకము' ఊరు భాగము వరకు కప్పునది అను అర్థము గలదు కాని ఇచ్చట "నా చల్లడము క్రింద దూఱని మల్లురు లేరెందు అనుటలో 'నాతో సమానులు లేరు, అందరు నాకు దిగదుడుపు, నా కాలి క్రింద దూఱిపోవు, నాకు లొంగి పోవు అను క్రొంగొత్త అర్థములు సూచితములగు చున్నవి

14 తగులంగట్టు [తగులన్+కట్టు] తగిలించు, కూర్చు

"ఈ యిద్దఱిం, దగులం గట్టిన బ్రహ్మ నేర్పరి గదా" 10 పూ 1738

విదర్భ పుర ప్రజలు విదర్భరాజ సుత వివాహంబునకు రామ కృష్ణులు వచ్చుట విశేషముగా భావించుచు పలికిన పలుకులలోని దీ పలుకు ఇది ఇందలి పదములకు విడి విడిగా అర్థములు చెప్పిన తగులం తగులు నట్లు, కట్టు బంధించు అని వచ్చును తగులునట్లుగా బంధించు అనునది సామాన్యార్థము. తగులంగట్టు అనగా బలవంతముగా అంటగట్టు అను విశేషార్థము గోచరించుచున్నది

15. తలచెదు

'తలచెది సాలక బాహా, బలమొప్పగ వాడు దృష్టి పథమున
ధృతితో 10 ఉ 895

సాల్వుడు శివ ప్రసాదంబున సౌభక విమానంబు వడసి ద్వారకా పురిపై దండెత్తు ఘట్టములో సాల్వుడు కృష్ణునితో యుద్ధమునకు వచ్చిన దీ సందర్భము. తలచెదు అనగా తలచెదిపోవు, మతిభ్రమించు అను సామాన్య అర్థము వచ్చును కాని ఇచట 'తలచెదు' అనగా 'భయపడు' అను విశిష్టార్థము ద్యోతకమగుచున్నది

16. తలల్ వంచు కొనంగజేయు అవమానపడునట్లు చేయు.

అసురేంద్రుని ముందట మాకు నౌదలల్ వంచుకొనంగ
జేసితివి వైరి భూషణ వంశ దూషణా' 7-152

పురోహితుడు ప్రహ్లాదుని గాంచి అతని ప్రవర్తనకు విసుగు చెంది అనిన మాటలలోని దీ సందర్భము తలల్ తలలు, వంచు కొనంగజేయు వంచుకొనునట్లు చేయు అనునవి సామాన్యార్థములు "తలల్వంచుకొనంగ

జేయు" అను ఈ నుడి కారమునకు 'అవమాన పరజేయు' అనెడు క్రొంగొత్త అర్థము విశదమగుచున్నది

17. నట్టేట త్రోయు

పీదు దోసిలి సొచ్చి వచ్చిన నన్ను న
ట్టేట ద్రోప గ బాడియే కృపయింతలేక దయానిధీ 8-695

'నట్టేట త్రోయు' అనగా ఏరుమధ్యలోనికి గెంటివేయు అను సామాన్యార్థము వచ్చును కాని ఇచ్చట సర్వనాశనము చేయు అనెడు విశేషార్థము స్ఫురించుచున్నది.

18. నీటిలో జాడ పుట్టించు .

"నీటిలో జాడ బుట్టించు నేర్పునీక
కాక గల్గనె మూడు లోకముల యందు 10 ఉ 370

